అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గురువారం 25-07-2024

సంపుటి : 10 | సంచిక : 206 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



ఇదేం తీరు ?

రైతులకు, ప్రభుత్వానికి మధ్య విశ్వాసం లోపించింది

ఒక అంపైర్ ఉండాల్సిందే : సుప్రీంకోర్టు

ఢిల్లీ: " రైతుల సమస్యల పరిష్కారం కోసం కేంద్రం కొన్ని చర్యలు చేపట్టాలి. లేదంటే వారు ఢిల్లీకి ఎందుకు రావాలనుకుంటారు? ఇక్కడి నుంచి మీరు మంత్రులను పంపిస్తున్నారు.. కానీ, మీపై వారికి విశ్వాసం లోపించినట్టు కన్పిస్తోంది. స్థానిక సమస్యలను విస్మరించి స్వప్రయోజనాల గురించి మాత్రమే చర్చిస్తున్నారని అన్నదాతలు భావిస్తున్నారు. ఇలాంటి ...13లో



కేంద్రం వివక్ష వీడాలి

బడ్జెట్‌పై ఇండియా ఫోరం డిమాండ్

- పార్లమెంట్‌లో ప్రతిపక్షాల ఆందోళన
- రాజ్యసభలో వాకౌట్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వివక్షతో కూడిన కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రతిపక్ష 'ఇండియా' ఫోరం నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. బుధవారం ఉదయం సమావేశాలకు ముందు 'ఇండియా బ్లాక్'కు చెందిన ఎంపీలంతా పార్లమెంట్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. 'కుర్చీ బచావో బడ్జెట్ ముర్దాబాద్' అంటూ నినాదాలు హోరెత్తించారు. ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకే ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇది అని ఆరోపించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, సీపీఐ(ఎం), సీపీఐ ఎంపీలతో సహా 'ఇండియా బ్లాక్' నేతలంతా నిరసన తెలిపారు. 'ఇది అన్యాయం. న్యాయం కోసం దీనిపై మేము పోరాడుతాం' అని ప్రకటించారు. ఈ మేరకు నేతలంతా ప్లకార్డులను ప్రదర్శిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సైతం బడ్జెట్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు హోరెత్తించారు. రాజ్యసభలో ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. ప్రతిపక్ష సభ్యుల నిరసనల మధ్యే ఉభయ సభలు కొనసాగాయి.

లోక్‌సభలో కాంగ్రెస్ పక్ష ఉపనేత గౌరవ్ గొగొయ్ మాట్లాడుతూ బడ్జెట్ వివక్షతో కూడుకుందని, దార్శనికత లోపించిందని విమర్శించారు. బడ్జెట్‌పై యావత్ దేశం ఉలిక్కి పడిందని, ప్రాథమిక సమస్యలు పరిష్కరించడంలో బీజేపీ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అఖిలేశ్‌యాదవ్ మాట్లాడుతూ ఎన్‌డీఏ కీలక భాగస్వామ్య పక్షాలను ప్రసన్నం చేసుకునేందుకు మోడీ సర్కార్ ఆయా రాష్ట్రాలకు బడ్జెట్‌లో ప్యాకేజీలను వడ్డించిందని విమర్శించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్నప్పటికీ యూపీని ఈ బడ్జెట్ విస్మరించిందని దుయ్యబట్టారు. రైతుల సంక్షేమంపై బడ్జెట్ ఏమాత్రం దృష్టి సారించలేదని మండిపడ్డారు. రాష్ట్రాలకు ప్యాకేజీలు ఇచ్చేందుకు తాము వ్యతిరేకం కాదని, కానీ వివక్ష పాటించడం తగదని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ తమ పార్టీకి ఓటు వేసిన వారి కోసం కూడా పనిచేయడం లేదని, కేవలం తనకు మద్దతిస్తున్న పార్టీల కోసమే పనిచేస్తున్నారని డీఎంకే ఎంపీ దయానిధి మారన్ అన్నారు. తమిళనాడు సీఎం ఎంకె ...13లో



అసెంబ్లీలో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి

సమాఖ్య వ్యవస్థకు విఘాతం

కేంద్ర బడ్జెట్‌పై అసెంబ్లీ తీర్మానం ఆమోదం

కేంద్రం తీరుకు నిరసనగా నిటి ఆయోగ్ భేటీ బహిష్కరణ

- రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం
- బీఆర్ఎస్‌లా రాజకీయాల కోసం రాజీపడం : సీఎం రేవంత్‌రెడ్డి
- సభలో బీఆర్ఎస్ సభ్యుల నిరసన
- బీజేపీ వాకౌట్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందనే అంశంపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిందనీ, బడ్జెట్‌ను సవరించి తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఈసందర్భంగా సీఎం డిమాండ్ చేశారు. 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం భారతదేశం రాష్ట్రాల సమాఖ్య. అన్ని రాష్ట్రాల సమీకృత అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ బాధ్యత. ఈ ఫెడరల్ స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం విస్మరించింది. బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేసింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇదే ధోరణి కొనసాగించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల సుస్థిర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి. కానీ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను అమలుచేయడంలో విఫలమైంది. పార్లమెంటులో చేసిన విభజన చట్టంలోని హామీలు ఇప్పటికీ అమలుకాకపోవడం తెలంగాణ ప్రగతిపై తీవ్ర ప్రభావం చూపింది. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి, మంత్రులు పలుదఫాలుగా ప్రధానమంత్రిని, కేంద్ర మంత్రులను కలిసి వివిధ విజ్ఞప్తులు చేశారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు ఆర్థికసాయం కోరడంతో పాటు చట్టప్రకారం రావాల్సిన నిధులు, అపరిష్కృతంగా ఉన్న అంశాలపై అనేకసార్లు అభ్యర్థనలు అందించారు. కానీ కేంద్ర ప్రభుత్వం వీటిని పట్టించుకోకుండా బడ్జెట్‌లో తెలంగాణ పట్ల వివక్ష చూపించింది. అందుకే తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్రం అనుసరించిన తీరుపై ఈ సభ తీవ్ర అసంతృప్తిని, నిరసనను తెలియజేస్తోంది. ప్రస్తుతం కొనసాగుతున్న బడ్జెట్ చర్చల్లోనే కేంద్ర బడ్జెట్‌కు సవరణలు చేసి తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగేటట్టు తగిన చర్యలు తీసుకోవాలి" అని రాష్ట్ర శాసనసభ తీర్మానం చేసింది. ఈ తీర్మానానికి అధికార కాంగ్రెస్‌తోపాటు బీఆర్ఎస్, ఎంఐఎం, సీపీఐ సభ్యులు మద్దతు తెలపగా, బీజేపీ సభ్యులు వాకౌట్ చేశారు.

కేసీఆర్‌ను రమ్మనండి..దీక్షకు నేను సిద్ధం
బీఆర్ఎస్‌కు సీఎం చురకలు

శాసనసభలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌పై జరిగిన చర్చ సందర్భంగా రాష్ట్రానికి నిధుల కోసం ఢిల్లీలో దీక్ష చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు చేసిన డిమాండ్‌కు సీఎం రేవంత్ స్పందించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీలోని జంతమంతర్ వద్ద దీక్ష చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే, ప్రతిపక్షనేతగా కేసీఆర్ వస్తే ప్రభుత్వాధినేతగా తాను వస్తానని రేవంత్ చెప్పారు. రాష్ట్రానికి నిధుల కోసమైనా కేసీఆర్ ముందుకు రావాలని అన్నారు. మీరే తారీఖు నిర్ణయించండి. దీక్షకు మేం సిద్ధం. తెలంగాణకు నిధులు తెచ్చుడో.. సచ్చుడో తేల్చుకుందామని సవాల్ విసిరారు. 'చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చామని మేమెప్పుడూ పదే పదే చెప్పలేదు. రూ.100 పెట్టి పెట్రోల్ కొని మీద పోసుకుని అగ్గిపెట్టె మర్చిపోయినట్టు నటించి అమాయక విద్యార్థులను బలిగొనలేదు.. శ్రీకాంతాచారి, ఈషాన్‌రెడ్డి, యాదయ్యను చంపలేదు.. శవాల మీద మేము రాజకీయం చేయలేదు' అని రేవంత్‌రెడ్డి విమర్శించారు. దీనికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ తదితరులంతా సభలోనే లేచి నిలబడి నిరసన తెలిపారు. ఒకవైపు స్పీకర్ ప్రసాద్‌కుమార్, మరోవైపు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు సముదాయిస్తున్నా పట్టించు కోకుండా లేచి నిలబడ్డారు. గుంపుగా నిలబడి సీఎం మా మీద ఆరోపణలు చేశారనీ, వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. మేము అధికార పక్షాన్ని ప్రశ్నించాలి గానీ, అధికార పక్షమే మమ్మల్నీ ప్రశ్నిస్తున్నదని అన్నారు. మైక్ ఇవ్వాలని పట్టుబట్టారు. దీనికి స్పీకర్ ప్రసాద్‌కుమార్ స్పందిస్తూ ఉపముఖ్యమంత్రి మాట్లాడాక సమయం ఇస్తానని అన్నారు. అయినా బీఆర్ఎస్ సభ్యులు ససేమిరా అన్నారు. దీంతో స్పీకర్ తీవ్రంగా స్పందించారు. 'మీరు ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు.. మంత్రులుగా ఉన్నారు. శాసనసభ ...6లో

పూర్తిస్థాయి పద్దు రూ.2.90 లక్షల కోట్లు?

- ముహూర్తం నేటి మధ్యాహ్నం 12 గంటలు
- శాసనసభలో ప్రతిపాదించనున్న డిప్యూటీ సీఎం భట్టి, మండలిలో శ్రీధర్‌బాబు
- సాగునీటి పారుదల, వ్యవసాయానికి పెద్దపీట
- ఉదయం 9 గంటలకు బడ్జెట్‌కు మంత్రివర్గం ఆమోదం

వివరాలు 5లో

బడ్జెట్‌లో పేదల సబ్సిడీలకు కోతలు

పుట్టపాక అమరుల సభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్

ప్రజా పోరాటాలే కమ్యూనిస్టుల ఆయుధం :సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

"బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం పేదల సబ్సిడీలను తగ్గించింది.. అది పెట్టుబడిదారులకు మాత్రమే ఉపయోగపడే బడ్జెట్.. ఎరువులపై సబ్సిడీలకు కోత పెట్టారు. పేదలు, మధ్యతరగతి ప్రజల కోసం కేటాయింపుల్లేవు.. ఉద్యమాల ద్వారానే పాలకుల ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టగలం.. ఆ ఉద్యమాల ద్వారానే అమరుల ఆశయాలూ నెరవేరుతాయి.. పుట్టపాక కామ్రేడ్స్‌కు రెడ్ సెల్యూట్ చేస్తున్నాం.." అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో బుధవారం సీపీఐ(ఎం) నాయకులు మర్రి నర్సిరెడ్డి, సుక్క అబ్బయ్య, నడికుడి శంకరయ్య, నడికుడి బచ్చయ్య 25వ వర్ధంతి సభ నిర్వహించారు. అమరవీరుల స్మారక భవనంపై ఎర్రజెండా ఎగరవేశారు. చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. 'అమరుల స్మృతి గీతాలు' పాటల సీడీని విడుదల చేశారు. అనంతరం వెంకట్ మాట్లాడుతూ.. నాయకులు చనిపోయి 25 ఏండ్లవుతున్నా వారి ఆశయ సాధనలో మమేకమై పనిచేయడం అభినందనీయమని, పుట్టపాక కామ్రేడ్స్ ...13లో




పుట్టపాకలో అమరవీరుల వర్ధంతి సభలో సీడీ ఆవిష్కరణ

మోడీ పాలనలో ఉద్యోగ సంక్షోభం

యువతపై అసమాన ప్రభావం

- ప్రతీ రంగంలోనూ ఉపాధి క్షీణత
- నిపుణులు, విశ్లేషకుల ఆందోళన

న్యూఢిల్లీ : మోడీ పాలనలో భారత్‌లో నిరంతర ఉద్యోగాల సంక్షోభమనేది యువకులను అసమానంగా ప్రభావితం చేస్తున్నది. అనేక దశాబ్దాలుగా దేశ ఆర్థిక విధానాలపై ఆధిపత్యం చెలాయించిన నయా ఉదారవాద విధానాలు ఈ సమస్యను తీవ్రతరం చేస్తున్నదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. దేశంలోని ప్రతి రంగంలోనూ ఉపాధి క్షీణత నమోదవుతున్నదని చెప్తున్నారు. చిన్న తరహా పరిశ్రమలతో కూడిన అసంఘటిత రంగం, నోట్ల రద్దు, వస్తు సేవల పన్ను (జీఎస్టీ), కోవిడ్-19 మహమ్మారిపై ప్రభుత్వం సరిగా స్పందించకపోవటం వంటి విధానపరమైన చర్యల కారణంగా తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొన్నదని చెప్తున్నారు. దేశంలోని కార్మికుల సగటు వేతనాలు, ఆదాయాలలో కూడా క్షీణతకు దారితీసిందని నిపుణులు చెప్తున్నారు. మహిళలు ఈ సంక్షోభ అసమాన భారాన్ని భరించారనీ, విస్తరిస్తున్న లింగ వేతన అంతరాలు , సామాజిక పునరుత్పత్తిని బలహీనపరిచే శ్రామిక శక్తి భాగస్వామ్య రేటులో ప్రతికూల పోకడలు ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అణగారిన సామాజిక వర్గాలు, ఇతరుల మధ్య పెరుగుతున్న వేతన అసమానత అనేది ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ ద్వారా శాశ్వతంగా ఉన్న లోతైన అసమానతలను ప్రతిబింబిస్తుందని నిపుణులు తెలిపారు. ఈ సంక్లిష్ట ఉద్యోగాల సంక్షోభం ఆర్థికవృద్ధి ధోరణులతో సంబంధం లేకుండా కొనసాగుతుందనీ, ...13లో



సింగరేణిని ప్రయివేటీకరించం

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సింగరేణిని ప్రయివేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం లోక్‌సభలో సింగరేణి ప్రయివేటీకరణ, ప్రస్తుతం ఉన్న ఉద్యోగాల కొనసాగింపు, ప్రభుత్వ రంగంలోనే ఉంచే అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సింగరేణి బొగ్గు గనులను ప్రయివేటీకరించొద్దని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రశ్నకు స్పందించిన మంత్రి కిషన్‌రెడ్డి సింగరేణిని ప్రయివేటీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అలాగే దేశంలోని ఏ బొగ్గు గనినీ ప్రయివేటు పరం చేసే ఆలోచన కేంద్రానికి లేదన్నారు. సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం, కేంద్ర ప్రభుత్వం వాటా 49 శాతంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ప్రయోజనాలను కాపాడే ఆలోచనతో.. అవసరమైన అన్ని చర్యలను కేంద్ర ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే.. ఇటీవల ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను సింగరేణికి ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుందన్నారు. ఏడాదికి 10 మిలియన్ టన్నుల సామర్థ్యం కలిగిన నైని కోల్ బ్లాక్ సింగరేణికి వస్తే తెలంగాణలో విద్యుత్ అవసరాలు తీరతాయన్న ఉద్దేశంతో.. ఆగస్టు, 2015న సింగరేణికి ఈ బ్లాక్‌ను ...13లో

పీఎంఓ పోర్టల్‌కు దండిగా ఫిర్యాదులు



కేంద్ర ప్రభుత్వ విభాగాలకు సంబంధించి 12 వేలకు పైగా కంప్లైంట్లు

30 రోజుల్లో పరిష్కరించాలి..

అపరిష్కృతంగా వేలల్లోనే.. 13లో

రన్‌వేపై అదుపు తప్పి...

నేపాల్‌లో కూలిన యుద్ధ విమానం

18 మంది మృతి

గాయాలతో బయటపడిన పైలట్ 13లో



ఏపీలో ప్రజాస్వామ్యం ఉందా?

రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు

జంతర్ మంతర్ ధర్నాలో ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ 6లో

రాష్ట్రంలో దాడులు, శాంతి భద్రతల క్షీణతపై ఢిల్లీలో వైసీపీ ధర్నా



సభాపర్వం..గరం గరం..



అధికార, ప్రతిపక్షాల వాగ్వివాదం

సర్కారును ఇరుకున పెట్టేందుకు ప్రధాన ప్రతిపక్షం యత్నం

అధికారపక్షం ఎదురుదాడి

ప్రభుత్వంపై కేటీఆర్, హరీశ్ విమర్శనాస్త్రాలు

తిప్పికొట్టిన సీఎం రేవంత్

బీఆర్ఎస్‌పైనా, కేసీఆర్‌పైనా వాగ్బాణాలు

వైఎస్, బాబు జమానాను తలపించిన శాసనసభ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో చెణుకులు, చెమక్కులు, వ్యంగాస్త్రాలు, వాగ్బాణాలు లేకుండా ఏకపక్షంగా సాగిన శాసనసభ... బుధవారం ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీని తలపించింది. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా జరిగిన చర్చల్లో రెండోరోజు శాసనసభ హీటెక్కింది. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే గతంలోని వైఎస్, చంద్రబాబు జమానాలను గుర్తుకు తెచ్చింది. అధికార పక్షాన్ని అడుగడుగునా ఇరుకున పెట్టేందుకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రయత్నించగా, ఆ దాడిని తిప్పికొట్టేందుకు ప్రభుత్వం ఎదురుదాడిని కొనసాగించింది. ప్రశ్నోత్తరాలు, కేంద్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ప్రధాన ప్రతిపక్షం నుంచి కేటీఆర్, హరీశ్‌రావు... సీఎం రేవంత్‌పైనా, ఇతర మంత్రులపైనా విమర్శనాస్త్రాలు సంధించగా.. ప్రతిగా ప్రభుత్వం వైపు నుంచి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ అంతే స్థాయిలో వాగ్బాణాలు విసిరారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ శాసనసభకు రాకపోవటాన్ని ప్రస్తావిస్తూ సీఎం రేవంత్ సెటైర్ల మీద సెటైర్లు విసిరారు. ఈ సందర్భంగా ఆయన కేటీఆర్‌ను ఉద్దేశించి... 'మీరు మేనేజ్‌మెంట్ కోటాలో సీటు పొందారు...' అని వ్యాఖ్యానించారు. ప్రతిగా కేటీఆర్... 'అయితే మీది పేమెంట్ కోటానా...?' అంటూ ఘాటుగా స్పందించారు.

పదేండ్ల బీఆర్ఎస్ పాలనను, కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని కేటీఆర్ ఏకరువు పెడితే, అప్పటి నుంచి ఇప్పటి వరకూ అప్పులు, ఆర్థిక విధ్వంసం, అస్తవ్యస్థ విధానాలే కొనసాగాయంటూ రేవంత్ ఎదురుదాడి చేశారు. కేంద్రాన్ని అడుక్కుంటే అక్కడి నుంచి ఏమీ రాదనీ, పోరాడటం ద్వారా హక్కులు సాధించుకోవాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుత్వానికి సూచించగా... గత పదేండ్ల నుంచి మోడీ సర్కారుకు బీఆర్ఎస్ అన్ని విషయాల్లోనూ మద్దతునిచ్చిందని పీసీసీ చీఫ్ గుర్తు చేశారు. రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ముఖ్యమంత్రి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన చేస్తే బాగుంటుందంటూ కేటీఆర్ ...13లో

త్వరలోనే కొత్త రేషన్‌కార్డులు

మంత్రివర్గ ఉపసంఘంలో చర్చించి విధివిధానాలు ఖరారు

బియ్యంతోపాటు నిత్యావసరాలు ఇస్తాం
ఆరోగ్యశ్రీకి ప్రత్యేక కార్డులిస్తాం
మండలిలో మంత్రి ఉత్తమ్


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో త్వరలోనే కొత్త రేషన్‌కార్డులను జారీ చేస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. అయితే రేషన్‌కార్డు, ఆరోగ్యశ్రీకి ప్రత్యేక కార్డును వేర్వేరుగా ఇస్తామని స్పష్టం చేశారు. శాసనమండలిలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడుతూ రేషన్‌కార్డు ద్వారా బియ్యంతోపాటు ఇతర నిత్యావసర వస్తువులను ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నామని వివరించారు. బీపీఎల్ కుటుంబాలకే ఈకార్డును ఇస్తామన్నారు. ప్రస్తుతం కార్డు ఉన్న వారందరికీ కొత్త కార్డులను ఇస్తామని చెప్పారు. కొత్తగా అర్హులైన వారికి ఏ ప్రాతిపదికన ఇవ్వాలనే దానిపై మంత్రివర్గ ఉపసంఘం చర్చించి విధివిధానాలను ఖరారు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేంద్రం 54 లక్షల కుటుంబాలు, రాష్ట్ర ప్రభుత్వం 35 లక్షల కుటుంబాలు కలిపి 89 లక్షల కుటుంబాలకు రేషన్‌కార్డులున్నాయని వివరించారు. పదేండ్లలో ఒక్క రేషన్‌కార్డునూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. దీనిపై బీఆర్ఎస్ సభ్యులు సత్యవతి రాథోడ్ అభ్యంతరం చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ఆరు లక్షల కొత్త రేషన్‌కార్డులిచ్చామని అన్నారు. బీపీఎల్ కుటుంబాలను నిర్వచించడంలో తేడా ఉందని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చెప్పారు. అయితే బీపీఎల్ పరిధిలో ఉన్న కుటుంబాల్లో ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం వస్తే వారికి కొత్త రేషన్‌కార్డు ఇస్తారా? ఇవ్వరా?అనేది పరిశీలించాలని సూచించారు. కాంగ్రెస్ సభ్యుడు జీవన్‌రెడ్డి మాట్లాడుతూ బీపీఎల్ కుటుంబాలకు ఇచ్చే రేషన్‌కార్డును ఆహార భద్రతకే పరిమితం చేయెుద్దని కోరారు. సంక్షేమ పథకాలకు వర్తింపచేయాలని సూచించారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ బీపీఎల్ కుటుంబాలకు గుర్తించడానికి సీలింగ్ ఏమైనా ఉందా?అని అడిగారు. మంత్రి ఉత్తమ్ సమాధానమిస్తూ ప్రస్తుతం ఉన్న రేషన్‌కార్డులు కొనసాగుతాయనీ, కొత్తగా అర్హులకు ఇస్తామని చెప్పారు. బీపీఎల్ కుటుంబాలకు రేషన్‌కార్డును తప్పకుండా ఇస్తామన్నారు. బీపీఎల్ కుటుంబ నిర్ధారణకు



సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలకు కొంత తేడా ఉందని అన్నారు.

తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మిస్తాం : ఉత్తమ్



తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీని నిర్మిస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. ఇందుకు సంబంధించి ప్రజాప్రతినిధులు, నిపుణుల సలహాలు తీసుకుని ముందుకెళ్తామన్నారు. గందమల్ల రిజర్వాయర్ భూసేకరణపై అధ్యయనం చేస్తున్నామని వివరించారు. 1.5 టీఎంసీల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. 4.28 టీఎంసీలతో నిర్మిస్తే గందమల్ల గ్రామం మునిగిపోతుందనీ, ఆ గ్రామ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. వీటిపై స్పష్టత వచ్చాక గందమల్ల రిజర్వాయర్ పనులను రెండు, మూడు నెలల్లో ప్రారంభిస్తామని అన్నారు. గత ప్రభుత్వం ఒక్క రూపాయి ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు చేయలేదన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీని నిర్మిస్తే తెలంగాణ సస్యశ్యామలం అవుతుందని కాంగ్రెస్ సభ్యుడు జీవన్‌రెడ్డి చెప్పారు. తద్వారా ఎల్లంపల్లి, మల్లన్నసాగర్, గందమల్ల రిజర్వాయర్లకు నీరు వస్తుందని వివరించారు. గత ప్రభుత్వం మేడిగడ్డ రిజర్వాయర్‌ను నిర్మించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. ఈ బడ్జెట్‌లో తుమ్మిడిహెట్టి బ్యారేజీకి రూ.ఐదు వేల కోట్లు కేటాయించాలని సూచించారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ కొండపోచమ్మ సాగర్ నుంచి గందమల్ల రిజర్వాయర్‌కు నీరు రావాలని చెప్పారు. కాలువలు తవ్వారా? అని ప్రశ్నించారు. ఈ రిజర్వాయర్‌ను 4.28 టీఎంసీలకు నిర్మిస్తారా?, 1.5 టీఎంసీలకు తగ్గిస్తారా? స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాన్ని మూసీ నదికి అనుసంధానం చేయాలని కోరారు. గందమల్ల రిజర్వాయర్ పనులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని కాంగ్రెస్ సభ్యుడు తీన్మార్ మల్లన్న అన్నారు. ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టిసారించాలని సూచించారు. గందమల్ల రిజర్వాయర్ సహజంగా నీరు వచ్చే స్వభావం ఉందని మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి చెప్పారు. దాన్ని ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలని కోరారు.

బీఆర్ఎస్ కార్యాలయాలకే ఎక్కువ భూమి కేటాయింపు : పొంగులేటి



రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కోసం 11 ఎకరాల భూమిని గత ప్రభుత్వం కేటాయించిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. చదరపు గజం రూ.వంద చెల్లించిందని వివరించారు. మార్కెట్ విలువ ఎకరానికి రూ.3.41 కోట్ల చొప్పున 11 ఎకరాలకు రూ.37.53 కోట్లు విలువ గల భూమికి బీఆర్ఎస్ చదరపు గజం రూ.వంద చొప్పున కేవలం రూ.53.24 లక్షలు చెల్లించిందని అన్నారు. అయితే బీఆర్ఎస్ ఒక్కటే పార్టీ కార్యాలయాల కోసం భూమిని తీసుకోలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి కూడా కేటాయించిందని వివరించారు. కాంగ్రెస్ కంటే అత్యధిక స్థలాన్ని బీఆర్ఎస్ కార్యాలయాల కోసం తీసుకుందని అన్నారు.

బహు పేదలకే ఇందిరమ్మ ఇండ్లు : పొంగులేటి

రాష్ట్రంలో ఉన్న పేదల్లో బహు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలకతీతంగా లబ్దిదారులను ఎంపిక చేస్తామన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 1,58,860 ఇండ్లు నిర్మించి 1,36,146 మంది లబ్దిదారులకు ఇచ్చిందని వివరించారు. తాము బేషజాలకు పోకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.

రుణమాఫీ తర్వాతే రైతుభరోసా : తుమ్మల



రుణమాఫీ ప్రక్రియ పూర్తయ్యాకే ఉభయ సభల్లో చర్చించి త్వరలోనే రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. గత ప్రభుత్వం రూ.25 వేల కోట్లు రైతుబంధు పేరుతో దుర్వినియోగం చేసిందన్నారు. తాము పంట వేసిన రైతులకే భరోసా కల్పిస్తామని అన్నారు. రైతులు, నిపుణులు, ప్రజాప్రతినిధులతో చర్చించి విధివిధానాలను ఖరారు చేస్తామని వివరించారు. పెట్రోల్ బంకులు, రియల్ ఎస్టేట్ భూములు, పంటలు వేయని భూములకు రైతు భరోసా ఇవ్వొద్దని కాంగ్రెస్ సభ్యుడు తీన్మార్ మల్లన్న సూచించారు. బీఆర్ఎస్ సభ్యుడు తాతా మధు మాట్లాడుతూ జూన్, డిసెంబర్‌లో రైతు బంధు ఇవ్వాలని చెప్పారు. రైతుభరోసా విధివిధానాలు రూపొందించే వరకు రూ.పది వేల చొప్పున రైతుబంధు నిధులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గృహజ్యోతి దరఖాస్తు నిరంతర ప్రక్రియ : భట్టి



రాష్ట్రంలో 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వాడితే వారికి గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లు వస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మండల కార్యాలయాలు, పట్టణాల్లో డివిజన్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవడం నిరంతర ప్రక్రియ అనీ, ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఏదైనా పండుగ ఉంటే ఆనెల 200 యూనిట్ల కంటే ఎక్కువ బిల్లు వస్తే దాన్ని కట్టాలని వివరించారు. ఆ మరుసటి నెల 200 యూనిట్ల కంటే తక్కువ వస్తే గృహజ్యోతి పథకం వర్తిస్తుందని సూచించారు. మార్చి నుంచి ఇప్పటి వరకు 1,79,33,430 జీరో బిల్లులు వచ్చాయనీ, రూ.640.94 కోట్లు డిస్కంలకు ప్రభుత్వం చెల్లించిందని వివరించారు.

గిరిజన విద్యార్థినికి సర్కార్ చేయూత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం గోనేనాయక్ తండాకు చెందిన గిరిజన విద్యార్థిని బాదావత్ మధులతకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనందించింది. ఐఐటీ పాట్నాలో సీటు వచ్చినా, ఆర్థిక ఇబ్బందులతో కాలేజీలో చేరలేకపోతున్న విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే సహాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో ఐఐటీలో చదువును కొనసాగించడానికి కావాల్సిన మొత్తాన్ని గిరిజన సంక్షేమ శాఖ మంగళవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా సీఎం ఎక్స్ (ట్విట్టర్) ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. 'పేదరికంలో కష్టాలను ఎదుర్కొంటూ ప్రఖ్యాత ఐఐటీలో సీటు సాధించినందుకు ముందుగా మధులతకు మనస్ఫూర్తిగా నా అభినందనలు. ఇకముందు కూడా తను ఇలాగే రాణించి, తెలంగాణకు మరింత మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా' అని రేవంత్ పేర్కొన్నారు. .

యూకో బ్యాంక్ లాభాల్లో 147 శాతం వృద్ధి



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని యూకో బ్యాంక్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 147 శాతం వృద్ధితో రూ.551 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.223 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ1లో బ్యాంక్ వ్యాపారం 11.46 శాతం పెరిగి రూ.4,61,408 కోట్లకు చేరింది. స్థూల అడ్వాన్సులు 17.64 శాతం వృద్ధితో రూ.1,93,253 కోట్లుగా చోటు చేసుకుంది. మొత్తం డిపాజిట్లు 7.39 శాతం పెరిగి రూ.2,68,155 కోట్లకు చేరాయి. క్రితం ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో యూకో బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 116 బేసిస్ పాయింట్లు తగ్గి 3.32 శాతానికి పరిమితం కాగా.. నికర ఎన్‌పిఎలు 40 బేసిస్ పాయింట్లు తగ్గి 0.78 శాతానికి దిగివచ్చాయి.

నేటినుంచి దోస్త్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్

- ఆగస్టు 2 వరకు రిజిస్ట్రేషన్
- 3 వరకు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశం
- 6న సీట్ల కేటాయింపు
- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఏ, బీఎస్సీ, బీకాం, బీకాం ఒకేషనల్, బీకాం ఆనర్స్, బీఎస్‌డబ్ల్యూ, బీబీఏ, బీసీఏ, బీబీఎం, బీసీఏ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్రత్యేక విడత కౌన్సెలింగ్ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం నుంచి వచ్చేనెల రెండో తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గడువుందని తెలిపారు. ఈనెల 27 నుంచి వచ్చేనెల మూడో తేదీ వరకు వెబ్‌ఆప్షన్లను నమోదు చేసేందుకు అవకాశముందని వివరించారు. అదేనెల రెండున ప్రత్యేక కేటగిరీ విద్యార్థుల ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. వచ్చేనెల ఆరో తేదీన ప్రత్యేక విడత సీట్ల కేటాయింపు ఉంటుందని వివరించారు. అదేనెల ఏడు నుంచి తొమ్మిదో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలనీ, ఫీజు చెల్లించాలని కోరారు. ఆయా తేదీల్లోనే కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని తెలిపారు. విద్యార్థులు పూర్తి వివరాలకు https://dost.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వానికి, వికలాంగులకు సంధానకర్తగా 'వికలాంగుల వాయిస్'

పదో వార్షికోత్సవ పోస్టర్‌ను అవిష్కరించిన ముత్తినేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రభుత్వానికి, వికలాంగులకు మధ్య సందాన కర్తగా 'వికలాంగుల వాయిస్' పత్రిక పనిచేస్తుందని తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య వర్మ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని వికలాంగుల కార్పొరేషన్ కార్యాలయంలో వికలాంగుల వాయిస్ మాస పత్రిక దశాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను ఆయన అవిష్కరించారు. వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. వారి హక్కుల పరిరక్షణ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. కార్పొరేషన్ ద్వారా వారికి అవసరమయిన పరికరాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. వారి కోసం ప్రత్యేకంగా మాస పత్రిక తీయటం తెలుగు రాష్ట్రాల్లోనే మొదటి సారన్నారు. ఆ పత్రిక పదో వార్షికోత్సవ ఉత్సవాలు జయప్రదం చేయటానికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని చెప్పారు. పత్రిక గౌరవ సలహాదారులు పి ఉమ్మర్ ఖాన్ మాట్లాడుతూ వికలాంగులను చైతన్యం చేసేందుకు 2014 నుంచి వికలాంగుల వాయిస్ మాస పత్రిక నడుపుతున్నామని తెలిపారు. చట్టాలు, జీవోలు పత్రిక ద్వారా వికలాంగులకు చేరవేస్తున్నామని చెప్పారు. పత్రిక ప్రారంభించి పదేండ్లు అవుతున్న సందర్భంగా ఆగష్టు 12న దశబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వికలాంగుల కళాకారులతో సంస్కృతిక ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య, కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు పి శశికల, జె మల్లేష్, హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి పి నాగమణి, నాయకులు అదర్శ్, స్వరూప తదితరులు పాల్గొన్నారు

యుద్ధ నేరస్తుడా.. వెనక్కి పో

నెతన్యాహు పర్యటనకు వ్యతిరేకంగా గళమెత్తిన అమెరికన్ యూదులు

వాషింగ్టన్: అమెరికాలో నెతన్యాహు పర్యటనను వ్యతిరేకిస్తూ యూదు శాంతి కార్యకర్తలు మంగళ, బుధవారాల్లో ఇక్కడి కేపిటల్ హిల్స్ ఎదుట పెద్దయెత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. 'జ్యూయిష్ వాయిస్ ఫర్ పీస్' బ్యానర్‌పై జరిగిన ఈ ప్రదర్శనలో నెతన్యాహు యుద్ధ నేరస్తుడని, ఆయన కోసం పన్నుచెల్లింపుదారుల సొమ్ము ఒక్క సెంట్ కూడా వెచ్చించకూడదని నిరసనకారులు నినదించారు. ఈ సందర్భంగా వందలాది మంది కార్యకర్తలను కేపిటల్ పోలీసులు అరెస్టు చేశారు. అమెరికన్ పార్లమెంటునుద్దేశించి ఇజ్రాయిల్ ప్రధాని బుధవారం మాట్లాడారు 'నాట్ ఇన్ మై నేమ్' అన్న సందేశంతో కూడిన ఎరుపు టీషర్టులు ధరించిన నిరసనకారులు గాజాలో ఊచకోతను తీవ్రంగా ఖండించారు. ఇంత జరుగుతున్నా ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, నిధులు అందజేస్తున్న బైడెన్ ప్రభుత్వ చర్యల్ని వారు తప్పుబట్టారు. అందరికీ స్వేచ్ఛ లభించేంతవరకు ఎవరూ స్వేచ్ఛగా ఉండలేరు అని యూదులు అమెరికన్ కాంగ్రెస్‌నుద్దేశించి రాసిన వారు పిలుపునిచ్చారు. యుద్ధ నేరాలకు గాను నెతన్యాహును అరెస్టు చేయాలని అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసిసి) చీఫ్ ప్రాసిక్యూటర్ కోరిన రెండు మాసాలకు నెతన్యాహు అమెరికా పర్యటనకు రావడం గమనార్హం.

ప్రధాని నియామకంపై నాన్చుడు

- మాక్రాన్ పై లెఫ్ట్ విమర్శ

పారిస్: ఎన్నికల్లో అధికార పార్టీ ఓడిపోయినా, ప్రభుత్వంపై తన ఆధిపత్యాన్ని కొనసాగించేందుకే అధ్యక్షుడు మాక్రాన్ కొత్త ప్రధాని నియామకంపై జాప్యం చేస్తున్నారని వామపక్షాలు విమర్శించాయి. మాక్రాన్ విధానాలు ఇక చెల్లవని అవి హెచ్చరించాయి. అంతకుముందు రోజే ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్ ఓ టీవి చానెల్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ పారిస్ ఒలింపిక్స్ పూర్తయ్యేదాకా కొత్త ప్రధాని నియామకం చేపట్టబోనని చెప్పారు. క్రీడలు విజయవంతంగా నిర్వహించాలంటే ప్రభుత్వ సుస్థిరత చాలా అవసరమని ఆయన చెప్పారు. ప్రపంచ నలుమూలల నుంచి 10,500 క్రీడాకారులు, ఇంకా వేలాది మంది క్రీడాభిమానులు వస్తున్నందున ఇప్పుడు ప్రధానిని మార్చితే అంతా గందరగోళమవతుందని అన్నారు. ఒలింపిక్స్ సమీపించే దాకా ప్రధాని నియామకాన్ని జరపకుండా ఇప్పుడు క్రీడలను సాకుగా చూపుతున్నారని మాక్రాన్‌పై లెఫ్ట్ పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వామపక్షాలు ప్రధాని పదవికి 37 ఏళ్ల ఆర్థిక వేత్త, పారిస్ సిటీ కౌన్సిల్ సీనియర్ అధికారి లూసీ కేస్టెట్స్ పేరును ఎప్పుడో సూచించాయి. అయినా మాక్రాన్ తేల్చకుండా జాప్యం చేస్తూ వచ్చారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని లూసీ చెప్పారు. మాక్రాన్ పన్నుల అక్రమాలపై తమ పోరాటం సాగుతుందని ఆమె చెప్పారు. మొన్నటి ఫ్రాన్స్ పార్లమెంటు ఎన్నికల్లో వామపక్షాలు, ప్రగతి శీల శక్తులతో కూడిన న్యూ పాపులర్ ఫ్రంట్ (ఎన్‌పిఎఫ్) అతి పెద్ద కూటమిగా అవతరించిన సంగతి తెలిసిందే.

అందరికీ నిరాశే

మధ్య తరగతి నడ్డి విరిచారు

- ట్యాక్స్ పేయర్స్‌పై అదనపు భారాలు
- విద్య, ఆరోగ్య రంగాలపై అలసత్వం
- రాజకీయ అవసరాల కోసం ప్రజా ప్రయోజనాలు తాకట్టు
- సంపన్నులకు మాత్రమే ఊరట ఇచ్చిన కేంద్ర బడ్జెట్



న్యూఢిల్లీ : కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటుకు సమర్పించిన బడ్జెట్ పన్ను చెల్లింపుదారులను పూర్తిగా నిరుత్సాహపరచింది. కర్ణుడి చావుకు ఆరు కారణాలు అన్న చందంగా ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఓటమికి అనేక కారణాలు కన్పిస్తున్నాయి. గత పది సంవత్సరాల మోడీ పాలనలో ప్రజల ఆదాయం పెరగక పోగా తగ్గింది. నిరుద్యోగ సమస్య యువతను పట్టిపీడిస్తోంది. ఫలితంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వినియోగ స్థాయి పడిపోయింది. పొదుపు మొత్తాలు గణనీయంగా తగ్గాయి. ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ఈ అంశాలను కొంతమేర ప్రస్తావించారు. అయితే చివరికి ఏ ఒక్క వర్గం ప్రజల సమస్యలకు పరిష్కారం చూపలేకపోయారు.

వినియోగ డిమాండును పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై బడ్జెట్ దృష్టి సారించలేకపోయింది. మధ్యంతర బడ్జెట్‌లో చూపిన 5.1 శాతం ద్రవ్యలోటును 4.9 శాతానికి తగ్గించడం పైనే బడ్జెట్ కసరత్తు యావత్తూ నడిచినట్లు కన్పించింది. ఇందుకు పన్ను చెల్లింపుదారులే గరిష్టంగా మూల్యం చెల్లించాల్సి వస్తోంది. అట్టడుగు శ్లాబుల్లో ఉన్న పన్ను చెల్లింపుదారులకు మాత్రం కొంత ఊరట లభించింది. వారి పెట్టుబడులపై విధిస్తున్న అధిక పన్నులను తగ్గించారు. స్వల్ప, దీర్ఘకాలిక మూలధనపు ప్రయోజనాలపై పన్ను పెంచారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాటల్లో చెప్పాలంటే ఇదే 'పన్ను విధానం సరళీకరణ'.

వీరిపై పన్ను భారం అధికం

బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి చేసిన ప్రతిపాదనలు రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న వారికి తీవ్ర నష్టం కలిగిస్తాయని పరిశీలకులు ఇప్పటికే అంచనా వేశారు. చట్టబద్ధమైన ఒప్పందాలు చేసుకునే మదుపరులు నగదు లావాదేవీల వైపే మొగ్గు చూపుతారు. పూర్వీకుల నుండి వారసత్వంగా ఆస్తిని కలిగి ఉన్న వారు కూడా గతంలో కంటే ఎక్కువ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆస్తులపై పది సంవత్సరాలకు పైబడిన దీర్ఘకాలిక ఇన్వెస్ట్‌మెంట్లకు ఇకపై కాలం చెల్లుతుంది. స్టాక్ మార్కెట్‌లో స్వల్ప వ్యవధిలో వాటాలు కొనుగోలు చేసి, విక్రయించే వ్యాపారులు కూడా గతంలో కంటే ఎక్కువ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ వ్యాపారుల్లో అనేక మంది నెలసరి ఆదాయం రూ.50,000 కంటే తక్కువగానే ఉంటుంది.

సామాన్యులకే శిక్ష

పన్ను చెల్లింపుదారుల నడ్డి విరుస్తున్న మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలపై మాత్రం అపారమైన ప్రేమ కనబరుస్తోంది. విదేశీ కంపెనీలు చెల్లించాల్సిన కార్పొరేట్ పన్నును 40 శాతం నుంచి 35 శాతానికి తగ్గించింది. ఇదంగా విదేశీ మదుపరులను ప్రోత్సహించడం కోసమేనని చెబుతోంది. ఏది ఏమైనప్పటికీ మోడీ ప్రభుత్వం గత దశాబ్ద కాలంలో పెద్ద మొత్తంలో కార్పొరేట్ పన్నులను మాఫీ చేసింది. గత పన్ను వ్యవస్థలో ఉన్న అనేక పన్నులను కూడా తొలగించింది. ఆర్థిక అవకతవకలను కొనసాగిస్తూ సంపన్నుల కంటే సామాన్యులనే ఎక్కువగా శిక్షించాలని చూస్తోంది.

అసమానతలు మరింత పెరుగుతాయి

దేశంలో ఇప్పటికే అసమానతలు పెరిగిపోతున్నాయి. దురదృష్టవశాత్తూ తాజా బడ్జెట్ వాటిని మరింత పెంచేలా ఉంది. నిత్యావసరాల కొనుగోలు కోసం పేద, మధ్య తరగతి ప్రజలు జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. దీర్ఘకాలిక పొదుపు కోసం పెట్టే పెట్టుబడులపై కూడా భారీగా పన్నులు చెల్లించాల్సి వస్తోంది. పేదలు, అట్టడుగు వర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకు బడ్జెట్ ఎంతగానో దోహదపడుతుందని ప్రధాని మోడీ గొప్పలు చెప్పుకున్న ప్పటికీ వారికి న్యాయం చేసే దిశగా అందులో ఎలాంటి చర్యలు కన్పించలేదు. విద్య, ఆరోగ్య రంగాలకు ప్రభుత్వ మద్దతు కరువైంది. పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు, అప్రెంటీస్‌షిప్పులు, నైపుణ్యాభివృద్ధి వంటి చర్యలతో ఉపాధి రేటును పెంచుతామని ప్రభుత్వం చెబుతోంది. కానీ ప్రభుత్వం ఆ చర్యలు చేపడుతుందన్న ఆశలేవీ లేవు. విద్య, ఉద్యోగ రంగాలను ప్రభుత్వం ఎప్పటి నుండో చిన్నచూపు చూస్తోంది. ప్రభుత్వం పాక్షిక ఆర్థిక మద్దతు ఇస్తున్నప్పటికీ కంపెనీలు ఎక్కువ మంది యువతను ఇంటర్న్‌షిప్ కోసం ఎందుకు తీసుకోవని కొందరు ప్రశ్నించవచ్చు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ఆర్థిక రంగం ఎలాంటి విశ్వాసాన్ని కల్పించడం లేదు.

ఒరిగిందేముంది?

మోడీ ప్రభుత్వం తన రాజకీయ అవసరాల కోసం, ప్రభుత్వ మనుగడ కోసం బడ్జెట్‌లో ప్రజా ప్రయోజనాలను ఫణంగా పెట్టింది. కనీసం బడ్జెట్‌ను 'కొత్త సీసాలో పాత మద్యం' మాదిరిగా కూడా సమర్పించలేక పోయింది. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలు, కార్యక్రమాలను ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ఏకరువు పెట్టారు. ఎన్డీఏ సభ్యుల కరతాళ ధ్వనుల మధ్య వాటిని పునరుద్ఘాటించారు. బడ్జెట్ ప్రసంగాన్ని వీక్షించిన యువత, రైతులు, మహిళలు, మధ్య తరగతి జీవులు, పేదలు సైతం ఈ బడ్జెట్ తమకేదో ఒరగబెడు తుందని ఆశించారు. ఎన్నికల పరాజయాల నుండి బీజేపీ కోలుకొని, తిరిగి విజయపథంలో పయనించేందుకు పాలక పక్షం ఏదో ఒకటి చేస్తుందేమోనని ఎదురు చూశారు. అయితే వారి ఆశలన్నీ అడియాసలయ్యాయి.

ఆ ఇద్దరి కరుణ కోసం...

మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పుడు మిత్రపక్షాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి మనుగడ సాగిస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ రాజకీయ అవసరాలు బడ్జెట్‌లో స్పష్టంగా కన్పించాయి. చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్, నితీష్ కుమార్ నాయకత్వంలోని బీహార్ రాష్ట్రాలపై వరాల జల్లులు కురిశాయి. ఈ ఇరువురు నాయకులు తమ రాష్ట్ర ప్రయోజనాల కోసం బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయింపజేసుకోవడంలో సక్సెస్ అయ్యారు. ఉక్కు మనిషిగా బీజేపీ గణంతో కీర్తించబడుతున్న మోడీపై తీవ్ర ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టుకోగలిగారు.

ఇప్పటి వరకూ ఆయనకు ఇలాంటి అనుభవం ఎన్నడూ ఎదురు కాలేదు. ప్రధానిని చంద్రబాబు కలిసినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోసం పట్టుబట్టలేదు. కానీ నూతన రాజధాని, ఆయన కలల ప్రాజెక్ట్ అమరావతి కోసం ప్రత్యేక ప్యాకేజీ పొందారు. అంతేకాదు...రాష్ట్రంలోని వెనుకబడిన రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, ఉత్తర కోస్తా ప్రాంతాల అభివృద్ధికి నిధులు పొందారు. ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే తెలుగుదేశం పార్టీ సాపేక్షంగా బలహీనంగా ఉన్న ఈ ప్రాంతాల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఇది ఉపకరిస్తుందని చంద్రబాబు భావిస్తూ ఉండవచ్చు. ఇక నితీష్ కుమార్ విషయానికి వస్తే బీహార్ కోసం ఓ 'తీపి' ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ రాష్ట్రంలో రోడ్ల అనుసంధానం, పట్టణ మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ఆర్థిక మంత్రి భారీగానే నిధులు కేటాయించారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాలైన నలంద, రాజగిరి, గయ అభివృద్ధికి ఉద్దేశించిన ప్రాజెక్టులకు ఆర్థిక చేయూత అందించారు. ప్రతిపాదిత అమృతసర్-ఢిల్లీ-కొల్‌కతా పారిశ్రామిక కారిడార్‌లో గయను 'ఇండస్ట్రియల్ నోడ్'గా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.

ప్రతిపక్షాల ఆగ్రహం

బడ్జెట్‌లో సంకీర్ణ అనివార్యతలు స్పష్టంగా కన్పించిన నేపథ్యంలో ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ఇది 'బీహార్ బడ్జెట్' అని తృణమూల్ కాంగ్రెస్ ఆరోపించింది. సామాన్యులకు ఈ బడ్జెట్ పెద్దగా ఉపయోగపడదని, ఉత్తుత్తి హామీలతో ప్రజలను మభ్యపెట్టారని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. ఇది 'కుర్చీని కాపాడుకునే బడ్జెట్' అని వ్యాఖ్యానించారు.

శుష్క నినాదాలే

ఆర్థిక మంత్రి ప్రసంగంలో సామాజిక రంగం ప్రస్తావన దాదాపు లేదనే చెప్పాలి. కానీ సంబంధిత అంశాలు మాత్రం చాలానే కన్పించాయి. ప్రధాని గృహ నిర్మాణ పథకం లేదా అంతగా విజయవంతం కాని ముద్రా రుణాల పరిమితిని పెంచడం లేదా ఉచిత రేషన్...ఇవన్నీ ఇప్పుడు 'బ్రాండ్ మోడీ' ఇమేజ్‌ని పెంచడానికి బీజేపీకి నినాదాలుగా మారాయే తప్ప మరేమీ కావు. సాధారణ బడ్జెటరీ కేటాయింపులు కూడా నిర్మలమ్మ ప్రసంగంలో గొప్పగా వినిపించాయి. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దీర్ఘకాలిక దృక్పథం ఏదీ ఈ బడ్జెట్‌లో కన్పించలేదు. మోడీ ప్రభుత్వ విధానపరమైన అచేతన స్థితిని అది ప్రతిబింబించింది.

సంపన్నులకు మాత్రం పన్ను రాయితీల కొనసాగింపు ఊరట ఇచ్చి ఉండవచ్చు. బడ్జెట్ పత్రాలను అందమైన కాగితాల్లో చుట్టి అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నించినప్పటికీ పేద, మధ్యతరగతి ప్రజల దైనందిక జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పు ఉండబోదు.

విదేశీ సంస్థలకు రాయితీలు



న్యూఢిల్లీ : దేశీయ అవసరాల కోసం విదేశీ పెట్టుబడులను ఆకర్షించే పేరుతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌లో విదేశీ కంపెనీలపై కార్పొరేట్ పన్ను రేటును 40 శాతం నుంచి 35శాతానికి తగ్గించారు. దీనితో పాటు ప్రస్తుతం అమలులో ఉన్న 2 శాతం ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్నును ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించారు. ద్రవ్య బిల్లులో ఈ మేరకు ప్రతిపాదన చేశామని, ఆగస్ట్ ఒకటవ తేదీ నుండి ఈ లెవీ ఉండదని ఆమె తెలిపారు. స్థానిక డిజిటల్ వ్యాపారాలకు సమానావకాశాలు కల్పించేందుకు 2016లో ఈ లెవీని ప్రవేశపెట్టారు. భారతీయ కంపెనీలకు సేవలు అందించే నాన్-రెసిడెంట్ డిజిటల్ కంపెనీలపై ఈ లెవీని విధించారు.

కార్పొరేట్ పన్నును తగ్గించడంతో విదేశీ మదుపుదారులు సంతోషిస్తున్నారని ట్యాక్స్, డెలాయిట్ దక్షిణాసియా అధ్యక్షుడు గోకుల్ చౌదరి చెప్పారు. సాధారణ ఆదాయంపై విదేశీ కంపెనీలు ప్రస్తుతం 40 శాతం పన్ను చెల్లిస్తున్నాయని, భారతీయ కంపెనీలపై విధిస్తున్న పన్నుతో పోలిస్తే ఇది చాలా అధికంగా ఉన్నదని రస్తోగీ ఛాంబర్స్ వ్యవస్థాపకుడు అభిషేక్ రస్తోగీ తెలిపారు. మన దేశంలో బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించాలని అనుకుంటున్న విదేశీ కంపెనీలకు, దేశంలో వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలని భావిస్తున్న దేశీయ కంపెనీలకు సమాన అవకాశాలు లభిస్తాయని శార్దూల్ అమర్‌చంద్ మంగళ్‌దాస్ అండ్ కంపెనీ భాగస్వామి గౌరీ పూరి వివరించారు.

నూతన ఎల్‌టీసీజీపై రియాల్టీ ఆందోళన

- నిర్మలమ్మ బడ్జెట్‌లో నయా బాదుడు

న్యూఢిల్లీ : రియల్ ఎస్టేట్ విక్రయాలపై ఇండెక్సేషన్‌ను తొలగిస్తున్నట్లు బడ్జెట్‌లో మంత్రి సీతారామన్ ప్రకటించడంపై ఆ రంగం వర్గాలు ఆందోళన వ్యక్త చేస్తున్నాయి. రియల్ ఎస్టేట్ రంగంలో దీర్ఘకాలంలో ఎల్‌టీసీజీ పన్ను రేటును 20 శాతం నుంచి 12.5 శాతానికి కుదిస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉన్న ద్రవ్యోల్బణ సూచీ సర్దుబాటు (ఇండెక్సేషన్)ను తొలగిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కొత్త ప్రతిపాదనలు రియాల్టీ విక్రేతలకు ప్రతికూలంగా ఉన్నాయని ఆ రంగం వర్గాలు అసంతృప్తి వ్యక్తం చేస్తోన్నాయి. ఇప్పటివరకు రియల్ఎస్టేట్ పెట్టుబడులపై ఇండెక్సేషన్‌ను సర్దుబాటు చేసి దానికనుగుణంగా ఆస్తి విక్రయం సమయంలో 20 శాతం పన్ను విధించేవారు. ఉదాహరణకు పదేండ్ల కిందట కొనుగోలు చేసిన స్థలాలను విక్రయించేపుడు ఆ పదేండ్లకు అనువుగా ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేసి (ఇండెక్సేషన్), ఆ స్థలానికి ప్రభుత్వ విలువను లెక్కించి దానిపై 20 శాతం పన్ను విధించేవారు. కొత్త నిబంధనల ప్రకారం ఇండెక్సేషన్‌ను పూర్తిగా తొలగించారు. ఇకపై మార్కెట్ విలువ ప్రకారం స్థలాన్ని విక్రయిస్తే దానిపై 12.5 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ నిబంధనలు 2024 జులై 23 నుంచి అమల్లోకి వచ్చింది. ఐదేండ్ల కంటే తక్కువ కాలవ్యవధితో పెట్టుబడి పెట్టే వారికి ప్రభుత్వ నిర్ణయం ప్రతికూలంగా ఉంటుందని ఆ రంగం నిపుణులు భావిస్తున్నారు.

కొత్త మార్పులతో లాభమే : ఐటీ శాఖ

దీర్ఘకాల మూలధన లాభాల పన్ను రేట్ల (ఎల్‌టీసీజీ)లో చేసిన మార్పులతో రియాల్టీ రంగానికి లాభమే ఉంటుందని ఆదాయపు పన్ను శాఖ పేర్కొంది. ఎల్‌టీసీజీని తగ్గించడంతో రియాల్టీ రంగానికి ప్రయోజనం చేకూరుతుందని పేర్కొంది. ఈ రంగంలో రాబడులు సాధారణంగా సంవత్సరానికి 12-16 శాతం మధ్య ఉంటాయి. ఇది ద్రవ్యోల్బణం కంటే చాలా ఎక్కువ. ఆస్తి మన అధీనంలో ఉన్న కాలాన్ని బట్టి ద్రవ్యోల్బణ సూచీ 4-5 శాతంగా ఉంటుంది. ఫలితంగా చాలామంది పన్ను చెల్లింపుదారులకు మార్పుల వల్ల ప్రయోజనమే ఉంటుందని పేర్కొంది. రాబడులు తక్కువగా ఉన్నచోట మాత్రమే పాత పన్ను రేటు ప్రయోజనకరంగా ఉంటుందని.. కానీ రియాల్టీలో అంత తక్కువ రాబడి చాలా అరుదుగా ఉంటుందని తెలిపింది.

మార్కెట్‌లో 70 శాతం మందికి నష్టాలు

- ఇంట్రాడేలో మెజారిటీ బాధితులు
- 2022-23లో నగదు కోల్పోయిన ఇన్వెస్టర్లు: సెబీ రిపోర్ట్



ముంబయి : స్టాక్ మార్కెట్లలో ఇంట్రాడేలో మెజారిటీ ఇన్వెస్టర్లు నష్టపోతున్నారని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇంట్రాడే ఈక్విటీ క్యాష్ విభాగంలో 70 శాతం మంది రిటైల్ ఇన్వెస్టర్లు నష్టాలు చవి చూశారని తెలిపింది. 2018-19 నాటితో పోల్చితే ఇంట్రాడే ఇన్వెస్టర్లలో 300 శాతం పెరుగుదల ఉందని పేర్కొంది. 2018-19 నుంచి 2022-23 వరకు కోవిడ్ ప్రభావాలు, ట్రేడింగ్ తీరుతెన్నులపై విద్యావేత్తలు, బ్రోకర్లు, మార్కెట్ నిపుణుల అభిప్రాయాలను సేకరించి సెబీ విశ్లేషించింది. ఇంట్రాడే ట్రేడింగ్‌లో ఉన్న ఆర్థిక నష్టాల గురించి అవగాహన పెంచడం, మార్కెట్ల తీరు తెన్నులపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ రిపోర్టును విడుదల చేసినట్లు తెలిపింది.

దాదాపు మూడింట ఒకవంతు మంది ఈక్విటీ క్యాష్ విభాగంలో ఇంట్రాడే ట్రేడింగ్‌పై ఆసక్తి కనబర్చుతున్నారు. 2018-19 నాటితో పోల్చితే 2022-23 నాటికి ఇంట్రాడే ట్రేడర్ల సంఖ్య 300 శాతం పెరిగింది. 30 ఏళ్ల లోపు యువ ఇంట్రాడే వ్యాపారుల వాటా 2018-19లో 18 శాతంగా ఉండగా.. 2022-23 నాటికి 48 శాతానికి చేరింది. ఇంట్రాడే ఇన్వెస్టర్లలో 71 శాతం మంది నికర నష్టాలను చవి చూశారు. ఏడాదిలో 500 పైగా క్రయ, విక్రయాలు చేసే వారిలో 80 శాతం మంది నష్టాల పాలయ్యారు. యువ ఇన్వెస్టర్లలో 76 శాతం మంది నష్టాన్ని పొందారు. సగటు లాభార్జన చేసిన వారికంటే నష్టార్జన కలిగిన వారే ఎక్కువ లావాదేవీలు చేశారు.

కేటాయింపుల్లో అంకెల గారడీ

కేంద్ర బడ్జెట్‌లో గిరిజనులకు అన్యాయం - తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌లో గిరిజన సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించినట్టు మోడీ ప్రభుత్వం అంకెల గారడీ చేసిందని తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) రాష్ట్ర కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మనాయక్, ఆర్ శ్రీరాం నాయక్ బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో అవాస్తవాలు మాట్లాడారని పేర్కొన్నారు. గిరిజన సంక్షేమానికి గతేడాది రూ.7,273 కోట్లు కేటాయించగా ఈ ఏడాది రూ.13,000 కోట్లు కేటాయించి నట్టు చెప్పడం పార్లమెంటు సాక్షిగా గిరిజన సమాజాన్ని తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. గతేడాది బడ్జెట్‌లో రూ.12,461 కోట్లు కేటాయించిన వాస్తవాన్ని చెప్పకుండా, సవరించిన అంచనా రూ. 7,273 కోట్లు మాత్రమే చెప్పి అంకెల గారడీకి పాల్పడిందన్నారు. గిరిజనుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించామని నమ్మించే ప్రయత్నం చేసిందని విమర్శించారు. కేవలం రూ.539 కోట్లను మాత్రమే పెంచిందని తెలిపారు. గిరిజన తెగల్లో నిరుద్యోగం, ఉపాధి లేమి తీవ్రస్థాయిలో పెరిగిన నేపథ్యంలో వారికి ఎన్ఎస్ఎఫ్‌డీసీ ద్వారా ఆర్థిక అభివృద్ధికి రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. అరకొరనిధులను కేటాయించి వారిని మరింత పేదరికంలోకి నెట్టే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎన్నికల ముందు గొప్పగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం భవనాలు, ఉద్యోగులు, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించకుండానే బడ్జెట్‌లో ఒక్క రూపాయి కేటాయించకుండా సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్లలో విలీనం చేశామని చెప్పడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తామన్న బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించలేమని చేతులెత్తేయడం వారికి ద్రోహం చేయడమేనని విమర్శించారు. గిరిజన తెగల ఉనికికే ప్రమాదం ఏర్పడుతున్న నేపథ్యంలో అత్యంత వెనుకబడిన గిరిజన తెగల అభివృద్ధికి గత బడ్జెట్‌లో రూ. 256 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్‌లో కేవలం రూ.20 కోట్లు మాత్రమే కేటాయించడం వారి పట్ల ఉన్న నిర్లక్ష్యమేనని పేర్కొన్నారు. బీజేపీ అధికారంలో కొచ్చిన పదేండ్ల కాలంలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఒక్క కొత్త పథకాన్ని ప్రకటించ లేదని తెలిపారు. బడ్జెట్‌లో గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను సైతం దారి మళ్లించిందని ఆరోపించారు.

సబ్ ప్లాన్‌కు గత బడ్జెట్‌లో 102 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో రూ.లక్షా 19 వేల కోట్లు కేటాయించగా ఇందులో కేవలం 25 శాతం నిధులను మాత్రమే ఖర్చు చేసి, మొత్తం ఖర్చు చేశామని దొంగ లెక్కలు చూపుతోందని విమర్శించారు.

ఈ ఏడాది సబ్ ప్లాన్ కింద రూ.లక్షా 24 వేల కోట్లు కేటాయించిందనీ, సబ్ ప్లాన్ నిధులు నేరుగా గిరిజనుల అభివృద్ధికే ఖర్చు చేయాలనీ, ఇతర జనరల్ పథకాలకు దారి మళ్లించకూడదనీ, రాజ్యాంగ నియమాలు ఉన్న వాటిని పరిగణనలోకి తీసుకోకుండా కార్పొరేట్లకు రాయితీలు ఇవ్వడానికి వేలకోట్లు దారి మళ్లిస్తున్నదని విమర్శించారు.



(ఫైల్)

ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల కేటాయింపుల్లో అన్యాయం

కేంద్ర బడ్జెట్ పై కేవీపీఎస్ విమర్శ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల కేటాయింపుల్లో కేంద్రం దళితులకు అన్యాయం చేసిందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్ వెస్లీ, టీ.స్కైలాబ్‌బాబు ఒక ప్రకటనలో విమర్శించారు. దేశంలో 20 శాతమున్న దళితులకు కేంద్ర బడ్జెట్లో దామాషా ప్రకారం కాకుండా రూ.165492.72 మాత్రమే కేటాయించారని విమర్శించారు.

రూ.48.2 0 లక్షల కోట్ల బడ్జెట్లో కేవలం16 శాతం నిధులు మాత్రమే కేటాయించిందని ఆరోపించారు. వాటిని సైతం పూర్తి స్థాయిలో ఖర్చు చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న మోడీ సర్కార్ అంకెల్లో నిధులను పెంచుతూ ఆచరణలో తుంచుతున్నదని వ్యాఖ్యానించారు. దళితుల కోసం వెచ్చించిన నిధులను దారి మళ్లించకుండా వారికే ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. ఇందు కోసం ప్రతి రాష్ట్రానికి ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించాలని సూచించారు. మోడీ ప్రభుత్వం దళితుల అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి ఉంటే విద్య, వైద్య తదితర మౌళిక వసతులు కల్పించాలని కోరారు. సాంఘిక సంక్షేమ శాఖ, అంబరిల్లా పేరిట బడ్జెట్ కేటాయింపులు చేసినా, అవి కూడా ఖర్చుకు నోచుకోవటం లేదని విమర్శించారు. బడ్జెట్లో కేటాయించిన ప్రతి పైసా చిత్తశుద్ధితో దళిత సంక్షేమానికి ఖర్చు చేయాలని వారు డిమాండ్ చేశారు.

మైనారిటీ పథకాల్లో కోతలు

- మోడీ బడ్జెట్ దెబ్బ
- సంబంధిత శాఖ బడ్జెట్‌లో స్వల్ప పెరుగుదల
- కేంద్రంపై మైనారిటీ వర్గాల ఆందోళన



న్యూఢిల్లీ : మోడీ పాలనలో మైనారిటీ వ్యతిరేక విధానాలు బడ్జెట్ రూపంలో స్పష్టమవుతున్నదని నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పలు కార్యక్రమాలు బడ్జెట్ కోతలను చూశాయని చెప్తున్నారు. సంబంధిత మంత్రిత్వ శాఖ మొత్తం బడ్జెట్ 2.7 శాతం స్వల్పంగా పెరిగి రూ. 3,098 కోట్ల నుంచి రూ. 3,183 కోట్లకు పెరగటం గమనార్హం.

అయితే, ఈ శాతం పెంపునకు ప్రధానంగా దేశవ్యాప్తంగా మైనారిటీలు అధికంగా ఉండే దాదాపు 1,300 ప్రాంతాలలో అభివృద్ధి లోటును పూడ్చేందుకు ఉద్దేశించిన కార్యక్రమం ప్రధాన్ మంత్రి జన్ వికాస్ కార్యక్రమ్ (పీఎంజేవీకే)కు జరిగిన కేటాయింపులేనని విశ్లేషకులు చెప్తున్నారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమమైన పీఎంజేవీకేకు కేంద్రం బడ్జెట్‌లో రూ. 300 కోట్ల మేర సహాయం అందించినందున కేంద్ర మైనారిటీ మంత్రిత్వ శాఖకు జరిపిన కేటాయింపుల్లో స్వల్ప పెరుగుదలకు కారణమైందని వారు వివరిస్తున్నారు. ముఖ్యంగా, 2022-23తో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరానికి మంత్రిత్వ శాఖ బడ్జెట్ కేటాయింపులు 38 శాతం తగ్గాయి. అనేక స్కాలర్‌షిప్‌లు, నైపుణ్యాభివృద్ధి పథకాలు నిధులలో పెద్ద కోతలను చూశాయని నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు.

కాగా, పార్లమెంటరీ వ్యవహారాలను కూడా చూస్తున్న కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కేంద్ర బడ్జెట్‌ను 'అన్ని వర్గాలకు కలల బడ్జెట్'గా పోల్చటం గమనార్హం. "ఇది అన్ని వర్గాలకు, ముఖ్యంగా యువత, మహిళలకు కలల బడ్జెట్. రూ. 11 లక్షల కోట్లకు పైగా మూలధన వ్యయం కేటాయించారు. బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఏపీ, ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించిన ప్రకటనలు తూర్పు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయి. నైపుణ్యం, ఉపాధి కల్పన కోసం చేసిన ప్రకటనలు చారిత్రాత్మకమైనవి. మహిళలకు ఆసరా పథకాలు అభినందనీయం. ఈశాన్య ప్రాంతంలో బ్యాంకింగ్ సేవలపై జాగ్రత్తలు తీసుకున్నారు. ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక ప్రధాన స్రవంతి జరుగుతుంది" అని ఆయన మీడియాతో అన్నారు.

కొత్త ఎన్డీఏ ప్రభుత్వ తొలి బడ్జెట్‌లో, కేంద్ర రంగ పథకాల కింద, కేవలం పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ మాత్రమే రూ.1,065 కోట్ల నుంచి రూ.1,145 కోట్లకు పెరిగింది. నైపుణ్యాభివృద్ధి, జీవనోపాధి పథకాలు గతేడాది మంజూరు చేసిన రూ.64.4 కోట్లతో పోలిస్తే కేవలం రూ.3 కోట్లకు తగ్గాయి. నేషనల్ మైనారిటీస్ డెవలప్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కార్పొరేషన్(ఎన్ఎమ్‌డీఎఫ్‌సీ)కి చివరిసారిగా రూ.61 కోట్లు మంజూరు చేయగా.. ఈ సారి ఎటువంటి మొత్తాన్నీ కేటాయించకపోవటం గమనార్హం. మొత్తం విద్యా సాధికారత రూ.1,689 కోట్ల నుంచి 1,575 కోట్లకు తగ్గింది.

ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం గతేడాది కేటాయించిన రూ.433 కోట్లతో పోలిస్తే రూ.326.2 కోట్లకు తగ్గింది. మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్‌కు గతేడాది రూ.96 కోట్ల ఇస్తే.. ఈ సారి రూ.45 కోట్లు కేటాయించారు. ఉచిత కోచింగ్, అనుబంధ పథకాలకు గతసారి కేటాయించిన రూ.30 కోట్లతో పోలిస్తే కేవలం రూ.10 కోట్లు మాత్రమే కేంద్రం ఇచ్చింది. విదేశీ చదువుల కోసం విద్యా రుణాలపై వడ్డీ రాయితీని రూ.21 కోట్ల నుంచి రూ.15.3 కోట్లకు తగ్గించింది.

మైనారిటీల అభివృద్ధి పథకాల పరిశోధన, ప్రచారం, పర్యవేక్షణ మరియు మూల్యాంకనం మరియు చిన్న మైనారిటీ కమ్యూనిటీ జనాభా క్షీణతను నియంత్రించే పథకం వంటి ప్రత్యేక కార్యక్రమాలు చాలా వరకు అలాగే ఉన్నాయి. మైనారిటీల సంస్కృతి, వారసత్వ పరిరక్షణ, పరిరక్షణ కార్యక్రమం హమారీ ధరోహర్‌కు గతేడాది రూ.10 లక్షలు మంజూరు కాగా.. ఈసారి ఎలాంటి నిధులూ ఇవ్వకపోవటం గమనార్హం. మొత్తం-చట్టబద్ధమైన మరియు నియంత్రణ సంస్థలకు నిధులు రూ.2 కోట్లు తగ్గించబడ్డాయి. మైనారిటీల జాతీయ కమిషన్ బడ్జెట్‌లో రూ.1కోటి రూపాయలు తగ్గించారు.

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల(యూటీ)కు బదిలీలతో కూడిన కేంద్ర ప్రాయోజిత పథకాలలో, ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమ్ ద్వారా అత్యధికంగా రూ.600 కోట్ల నుంచి రూ.910 కోట్లకు ఖర్చు పెరిగింది. ఇంతకు ముందు భారీ నిధుల కోతలో, మదర్సాలు, మైనారిటీల విద్యా పథకం గతేడాది 93 శాతం క్షీణతను చూసింది.

2014లో మోడీ ప్రభుత్వ తొలి బడ్జెట్‌తో పోలిస్తే గతేడాది బడ్జెట్‌లో మంత్రిత్వ శాఖ కేటాయింపులు 17 శాతం తగ్గాయి. గతేడాది మోడీ ప్రభుత్వం అధికారంలో ఉన్న తొమ్మిదేండ్లలో అత్యధిక మొత్తాన్ని కేటాయించగా, కేవలం 48 శాతం మాత్రమే ఖర్చు చేసింది. ఇది కేటాయించిన మొత్తంలో సగం కంటే తక్కువ కావటం గమనార్హం. మైనారిటీ విద్యార్థులు విదేశాల్లో చదువుకోవటానికి తీసుకున్న విద్యా రుణాలపై వడ్డీ రాయితీలు మంజూరు చేసే పఢో పరదేశ్ పథకం రద్దు చేయబడిన కేంద్ర రంగ పథకాలలో ఒకటి. విద్యార్థులకు నెలకు రూ.1,000 వరకు అందించే ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్ 1 నుండి 8 తరగతులకు రద్దు చేయబడింది. కాగా, మోడీ ప్రభుత్వం ఎప్పటిలాగే తమ పట్ల వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నదని మైనారిటీ వర్గాలు ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి.

సంపాదకీయం

వారి చేతుల్లో పూలు పెట్టొస్తే..!

ఎక్కే గుమ్మం, దిగే గుమ్మంగా కేంద్ర మంత్రులందరి చుట్టూ తిరిగి.. తిరిగి పుష్పగుచ్ఛాలిచ్చి వస్తే సదరు బీజేపీ నేతలు మాత్రం తెలంగాణ చెవుల్లో క్యాబేజీలు, క్యాలీఫ్లవర్లు పెట్టారు. పట్టణ ప్రగతికి పట్టం కట్టామన్న బడ్జెట్‌లో హైదరాబాద్ లేకపోవడం శోచనీయం. సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ళ లోక్‌సభ సభ్యులంతా బీజేపీ వారే. వీరిలో ఒకరు కేంద్ర మంత్రి కూడా. అదనంగా డా.లక్ష్మణ్ రాజ్యసభ సభ్యులు. ఇందరున్నా 'మెట్రో' అన్న పదమే బడ్జెట్‌లో భూతద్దం పెట్టి వెతికినా కనపడదు. మూసీ సుందరీకరణకు రాష్ట్రం కోరిన రూ.పదివేల కోట్ల జాడే లేదు.

అందుకే నిన్నటి దినపత్రికలన్నీ 'మొండి చేయి', 'గుండుసున్నా' వంటి శీర్షికలతో నిండి పోయాయి. విభజన హామీల ఊసే ఎత్తని కేంద్ర ప్రభుత్వమని సీపీఐ(ఎం) నేతలు ధ్వజమెత్తారు. దాదాపు గంటన్నర సాగిన నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ అన్న పదం పలికిన పాపాన పోలేదు. బీజేపీకి ఎనిమిది సీట్లిచ్చింది ఇందుకేనా? అని జనం గొల్లుమంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకడుగు ముందుకెళ్ళి కేంద్ర మంత్రులుగా ఉన్న ఇద్దరు బీజేపీ నేతలూ రాజీనామా చేయాలన్నారు. కేంద్రం వివక్షపై అసెంబ్లీలో తీర్మానం చేస్తామనడం, ఆ మేరకు ఆమోదింపజేయడం సముచితంగా ఉంది.

ఇది ఉత్ప్రేరక బడ్జెట్ అని ప్రధాని చెప్పడం ఒకింత సాహసమే. ఎరువుల సబ్సిడీని కుదించారు. అమోనియా దిగుమతిపై 20శాతం దిగుమతి సుంకాలు పెంచారు. ఇక వ్యవసాయం సాగేదేమిటి? దేనికిది ఉత్ప్రేరకం? ఉపాధి హామీ పనులకు కేటాయింపులు తగ్గిపోయాయి. నిరుద్యోగ సంక్షోభానికి పరిష్కారాల్లేవు. ఇక ఉత్ప్రేరకాలు ఎవరికి? అందుకే సీతారాం ఏచూరి అన్నట్టు ఇది ఫక్తు తిరోగామి బడ్జెట్.



గతంలో 'తల్లిని చంపి బిడ్డను బయటికి తీశార'ని వ్యాఖ్యానించిన మోడీ ఆలోచనకు తగిన రీతిలోనే బడ్జెట్ ఉందనడం కరెక్టే! మోడీ మాటలు నమ్మి బీజేపీకి ఎనిమిది సీట్లు కట్టబెట్టిన తెలంగాణకు ఆయన ఇచ్చిన 'రిటర్న్ గిఫ్ట్' అనే వ్యాఖ్యలు రాష్ట్రంలో విస్తృతంగా వినపడుతున్నాయి.

ప్రధాని మొదలు అనేకమంది చిన్నా, పెద్దా మంత్రులను ఢిల్లీలో మన రాష్ట్ర మంత్రులు కలిశారు. 2015 నుండి 2019 వరకు రావల్సిన వెనకబడ్డ ప్రాంతాల నిధులను విడుదల చేయాలని ప్రధానినే కోరారు. పీఎం ఆవాస్ యోజన కింద 25 లక్షల ఇండ్లు మంజూరు చేయాలన్నారు. సింగరేణికే నేరుగా బొగ్గు గనులు కేటాయించాలని కోరారు. ఐటీఐఆర్ కారిడార్ కావాలన్నారు. 'విన్నపాలూ వినవలె' నంటూ ఇటువంటి ఎన్నో విజ్ఞప్తులు చేశారు. నేషనల్ హెల్త్ మిషన్ బకాయిలు రూ.693 కోట్లు చెల్లించాలని కేంద్ర వైద్య శాఖామంత్రి జె.పి.నడ్డాను కోరారు. ఐపీఎస్‌ల కేటాయింపులపై కేంద్ర హోంమంత్రిని కోరారు. ప్రాణహిత - చేవెళ్ళ గాని, పాలమూరు రంగారెడ్డి ఊసుగాని బడ్జెట్‌లో కనపడదు. హైదరాబాద్-కరీంనగర్, హైదరాబాద్ - నాగపూర్ ఎలివేటెడ్ కారిడార్లపై నితిన్ గడ్కరీకి చేసిన విజ్ఞప్తులు చెవిటివాడి ముందు శంఖమూదిన చందంగానే మిగిలాయి. ఇవన్నీ వేల కోట్ల రూపాయలు ఖర్చయ్యే ప్రాజెక్టులు. ఏ రాష్ట్రమూ ఇంత ఖర్చు భరించలేదు. కేంద్ర బడ్జెటరీ కేటాయింపులు లేకుండా వాటిని అమలు చేయలేవు. రియల్ ఎస్టేట్ పునరుజ్జీవానికి ఉపయోగపడే ఆర్ఆర్ఆర్ వంటివి కొన్ని ఉన్నా వేలాది మంది ఆశాలు, ఎ.ఎన్.ఎమ్‌లు వంటి ఎందరో కార్మికుల వేతనాలకు సంబంధించిన ఎన్.హెచ్.ఎమ్ బకాయిల గురించిన అంశాలపై కేంద్రం మాట్లాడదు.

రాష్ట్రం నుండి కేంద్రానికి పన్నుల రూపంలో వెళ్లే ప్రతి రూపాయికి మనకొచ్చేది 43 పైసలే. అదే బీహార్‌కి ఏడు రూపాయిలైతే, ఉత్తరప్రదేశ్‌కు ఆరు రూపాయలు. ఈ వివక్షనే నేడు తెలంగాణ ప్రశ్నిస్తున్నది. దక్షిణాది రాష్ట్రాలపై సాగుతున్న వివక్షపై కేరళ, తమిళనాడు, కర్నాటక, పుదుచ్చేరిలను కలుపుకుని కార్యాచరణకు పూనుకుంటానని తెలంగాణ ముఖ్యమంత్రి చెప్పడం ఆహ్వానించదగిన అంశం.

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని బండి సంజయ్ చెప్పడం చూసి దేంతో నవ్వాలో తెలీక తెలంగాణా సమాజం అట్టుడుకుతోంది. ఇది అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని శ్రీమాన్ కిషన్‌రెడ్డి చెప్పడం చూసి బొగ్గుగనులు సొంతం చేసుకున్న యజమానులు ముసిముసి నవ్వులు నవ్వుకుంటున్నారు. ఇక ఇది ఉత్ప్రేరక బడ్జెట్ అని ప్రధాని చెప్పడం ఒకింత సాహసమే. ఎరువుల సబ్సిడీని కుదించారు. అమోనియా దిగుమతిపై 20శాతం దిగుమతి సుంకాలు పెంచారు. ఇక వ్యవసాయం సాగేదేమిటి? దేనికిది ఉత్ప్రేరకం? ఉపాధి హామీ పనులకు కేటాయింపులు తగ్గిపోయాయి. నిరుద్యోగ సంక్షోభానికి పరిష్కారాల్లేవు. ఇక ఉత్ప్రేరకాలు ఎవరికి? అందుకే సీతారాం ఏచూరి అన్నట్టు ఇది ఫక్తు తిరోగామి బడ్జెట్.

రెండు వలస ప్రాంతాలు-తేడా



ప్రభాత్ పట్నాయక్

'జాతుల సంపద' గ్రంథాన్ని ఆడమ్ స్మిత్ 1776లో రచించాడు. అందులో మూడు రకాల ప్రభుత్వాలు ఉంటాయని చెప్పి వాటి మధ్య తేడాలను వివరించాడు. మొదటిది: పురోగమించే రాజ్యం, రెండవది: ఎదుగూ బొదుగూ లేని రాజ్యం, మూడవది: దిగజారుతున్న రాజ్యం. పురోగమించే రాజ్యంలో జనాభా పెరిగే వేగం కన్నా ఎక్కువ వేగంతో పెట్టుబడి పోగుబడుతూ వుంటుంది. దాని వలన వేతనాలు పెరుగుతూ పోతాయి. దిగజారుతున్న రాజ్యంలో దానికి పూర్తి వ్యతిరేక దిశలో జనాభా పెరుగుదల వేగం ఎక్కువగా ఉండి పెట్టుబడి పోగుబడే వేగం తక్కువగా ఉంటుంది. అందువలన వేతనాలు అక్కడ దిగజారిపోతూ వుంటాయి. ఇక ఎదుగూ బొదుగూ లేని రాజ్యంలో పెట్టుబడి నిల్వలు గాని, జనాభా గాని వేతనాలు గాని మార్పు లేకుండా అలాగే ఉండిపోతాయి. ఐతే అక్కడ వేతనాలు పురోగమించే రాజ్యంలోని వేతనాలకన్నా తక్కువ స్థాయిలో ఉంటాయి. "అందుచేత దేశ సంపద ఎంత ఎక్కువగా ఉంది అనేదానిని బట్టి గాక, ఆ సంపద నిరంతరాయంగా ఎంత వేగంగా పెరుగుతూ పోతుంది అన్న దానిని బట్టి అక్కడ వేతనాలు పెరుగుతాయి" అని ఆడమ్ స్మిత్ వాదించాడు. అంతేగాక, "పురోగమించే రాజ్యం వివిధ తరగతుల ప్రజలందరికీ ఆనందదాయకంగా, సుఖదాయకంగా ఉండే రాజ్యం. ఇక ఎదుగూ బొదుగూ లేని రాజ్యంలో ప్రజలు స్తబ్దుగా ఉండిపోతారు. మరి దిగజారే రాజ్యంలో అన్ని తరగతుల ప్రజలూ విషాదమయమైన జీవితాలను గడుపుతారు" అని అన్నాడు. పురోగామి రాజ్యానికి ఉత్తర అమెరికా ఉదాహరణగా ఉంటుందని, బెంగాల్ దిగజారుతున్న రాజ్యానికి, చైనా ఎదుగూ బొదుగూ లేని రాజ్యానికి ఉదాహరణలుగా ఉంటాయని అతడు చెప్పాడు.

ఆడమ్‌స్మిత్ బెంగాల్‌కు, ఉత్తర అమెరికాకు మధ్య ఉన్న తేడాను వివరించడం ఆనాటికి చాలా సముచితమైనది. అతడి అవగాహన ఎంత లోతైనదో అది సూచిస్తుంది. వాస్తవానికి ఆడమ్ స్మిత్ తన గ్రంథం రాసే నాటికి బెంగాల్ పరిస్థితి అతడు ఊహించినదానికన్నా ఇంకా ఘోరంగా ఉండేది. మొఘల్ చక్రవర్తి షా ఆలం నుండి బెంగాల్ రాజ్యంలో పన్నులు వసూలు చేసే హక్కును ఈస్ట్ ఇండియా కంపెనీ కొనుక్కుంది. ఆ తర్వాత పన్ను రేట్లు ఎంతగా పెరిగాయంటే 1770-72 మధ్య కాలంలో బెంగాల్‌లో తీవ్రమైన కరువుకు అది దారితీసింది. అందులో సుమారు కోటి మంది మరణించారు. అప్పటి బెంగాల్ జనాభాలో అది మూడో వంతు! అయితే ఉత్తర అమెరికాను వేగంగా పురోగమిస్తున్న రాజ్యానికి, బెంగాల్‌ను దిగజారుతున్న రాజ్యానికి ఉదాహరణలుగా ఆడమ్ స్మిత్ ఎంచుకోవడానికి వెనుక కారణం వేరు. అప్పటికి ఉత్తర అమెరికా బ్రిటిష్ ప్రభుత్వ పాలనలో ఉంది (ఆడమ్ స్మిత్ తన గ్రంథం రాసేనాటికి అమెరికా స్వతంత్ర పోరాటం ఇంకా జరగలేదు). బెంగాల్ ఈస్ట్ ఇండియా కంపెనీ అనే వాణిజ్య సంస్థ పాలనలో ఉంది. ఆడమ్ స్మిత్ స్వేచ్ఛా, సమన్యాయ సూత్రాల మీద ఆధారపడిన పెట్టుబడిదారీ విధానానికి సమర్థకుడు. గుత్త వాణిజ్య సంస్థలకు వ్యతిరేకి. అందుచేత అతడు ఈస్ట్ ఇండియా కంపెనీని తీవ్రంగా ద్వేషించాడు. అందుచేత అతడు బెంగాల్‌కు, ఉత్తర అమెరికాకు తేడా ఎందుకు ఉందో తన అవగాహన ప్రకారం వివరణ ఇచ్చాడు. ఐతే అతడి వివరణ మాత్రం పూర్తిగా తప్పు.

అప్పటికి ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో ఉన్న బెంగాల్, ఇతర భారత భూభాగాలు, 1857 తిరుగు బాటు తర్వాత 1858 నుంచీ బ్రిటిష్ ప్రభుత్వ పాలన కిందకు వచ్చాయి. ఆ తర్వాత కూడా బెంగాల్ దిగజారుడు ఆగలేదు. కరువు కాటకాలు ఆగలేదు. వలస పాలకుల దోపిడీ దాహం ఏ మాత్రమూ తగ్గలేదు. మరి బెంగాల్‌కు, ఉత్తర అమెరికాకు తేడా ఎక్కడుంది? బెంగాల్ బ్రిటన్ ఆధీనంలోకి పోయిన వలస రాజ్యం. ఉత్తర అమెరికా బ్రిటిష్ ప్రజలే ఆ ప్రాంతానికి వలసలు పోయి అక్కడ స్థిరపడడం ద్వారా ఏర్పడిన రాజ్యం. రెండూ బ్రిటన్‌కు వలసలుగానే ఉన్నా, ఆ రెండింటికీ మధ్య తేడా ఇక్కడే ఉంది.

ఉత్తర అమెరికా లోని సమ శీతోష్ణ మండల భూభాగాలకు యూరప్ నుండి జనాభా వలసలు పోయి అక్కడ జీవించే స్థానికులను తరిమివేసి వారి భూములను ఆక్రమించుకున్నారు. ఆ స్థానికులలో ఇంకా జీవించి వున్నవారిని కొద్దిపాటి భూభాగాలకు పరిమితం చేశారు. తక్కిన భూములను తమ మధ్య పంచుకున్నారు. ఆ విధంగా యూరప్ నుండి వలసలు వచ్చినవారు ధనవంతులైన రైతులుగానో, ఇతరత్రా ఉన్నతాదాయాలు పొందే వృత్తులు చేసేవారి గానో ఉత్తర అమెరికా ప్రాంతంలో స్థిరపడ్డారు. ఆ విధంగా యూరప్ నుండి అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా దేశాలలోని సమ శీతోష్ణ ప్రదేశాలకు వలసలు పోయినవారు ఐదుకోట్ల మందికి పైనే ఉంటారని పండితులు అంచనా వేశారు. 1815 నుంచి 1914 మధ్య కాలంలో ఈ వలసలు ప్రధానంగా జరిగాయి (అంతకు ముందు నుంచీ కూడా వలసలు ఉన్నా అవి కొద్ది మోతాదులోనే ఉండేవి). అదే కాలంలో ఇవే ప్రాంతాలకు భారత దేశం నుంచి, చైనా నుంచి కూడా ఒప్పంద కార్మికులుగా, కూలీలుగా అనేకులు వలసలు వెళ్ళారు. ఇక్కడ ప్రత్యేకంగా గమనించవలసినది ఏమంటే, భారత్, చైనా తదితర ఉష్ణ దేశాల నుండి వలసలు యూరోపియన్ వలస ప్రజల అనుమతి మేరకే జరిగాయి తప్ప నిర్నిబంధంగా, ఎటువంటి పరిమితులూ విధించకుండా వీరిని వలస రావడానికి అనుమతించలేదు (యూరప్ నుండి వెళ్ళినవారి విషయంలో అటువంటి నిబంధనలు, ఆంక్షలు లేవు). ఇప్పటికీ, ఆ సమశీతోష్ణ ప్రదేశాలకు భారతదేశం, చైనా తదితర ఉష్ణ మండల దేశాల నుండి వలసలు పోడానికి ఆంక్షలు కొనసాగుతూనే వున్నాయి.



అప్పటికి ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో ఉన్న బెంగాల్, ఇతర భారత భూభాగాలు, 1857 తిరుగు బాటు తర్వాత 1858 నుంచీ బ్రిటిష్ ప్రభుత్వ పాలన కిందకు వచ్చాయి. ఆ తర్వాత కూడా బెంగాల్ దిగజారుడు ఆగలేదు. కరువు కాటకాలు ఆగలేదు. వలస పాలకుల దోపిడీ దాహం ఏ మాత్రమూ తగ్గలేదు. మరి బెంగాల్‌కు, ఉత్తర అమెరికాకు తేడా ఎక్కడుంది? బెంగాల్ బ్రిటన్ ఆధీనంలోకి పోయిన వలస రాజ్యం. ఉత్తర అమెరికా బ్రిటిష్ ప్రజలే ఆ ప్రాంతానికి వలసలు పోయి అక్కడ స్థిరపడడం ద్వారా ఏర్పడిన రాజ్యం. రెండూ బ్రిటన్‌కు వలసలుగానే ఉన్నా, ఆ రెండింటికీ మధ్య తేడా ఇక్కడే ఉంది.

యూరప్ నుండి ఆ సమ శీతోష్ణ ప్రదేశాలకు వలసలు పోవడం జరుగుతున్నప్పుడే సమాంతరంగా యూరప్ నుండి పెట్టుబడికూడా తరలి వెళ్లింది. ఆ విధంగా యూరప్ నుండి పారిశ్రామిక కార్యకలాపాలు ఉత్తర అమెరికాకు, తక్కిన యూరోపియన్ సెటిల్మెంట్లకు విస్తరించాయి. దీనికి పూర్తి భిన్నంగా యూరోపియన్ దేశాల వలసలుగా ఉన్న ఉష్ణ దేశాలకు (భారత్ తదితర ఆసియా, ఆఫ్రికా దేశాలు) యూరప్ నుండి ఎటువంటి పారిశ్రామిక కార్యకలాపాలూ విస్తరించలేదు. ఈ వలస దేశాల్లో యూరోపియన్ ఆధిపత్య రాజ్యాలు ఏవైనా పెట్టుబడులు పెట్టాయంటే అవి కేవలం ఇక్కడ దొరికే ముడి సరుకులను మరింతగా తయారు చేసుకోడానికి మాత్రమే. ఉదాహరణకు బ్రిటన్‌కి ఉన్న వలసల్లో అతి పెద్దది, అత్యంత కీలకం అయినది భారత ఉపఖండం. అటువంటి ప్రాధాన్యత ఉన్నప్పటికీ, మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమయ్యే నాటికి (1914) బ్రిటన్ తన మొత్తం విదేశీ పెట్టుబడిలో కేవలం పదిశాతం మాత్రమే భారత ఉప ఖండంలో పెట్టింది. అది కూడా తేయాకు, జనపనార తదితర ఉత్పత్తుల కోసం, వాటి రవాణా కోసం మాత్రమే.

నిజానికి ఇక్కడ జరిగినది బ్రిటన్ నుంచి భారత దేశానికి పెట్టుబడులు రావడం కాదు. దానికి విరుద్ధ దిశలో ఇక్కడి నుంచి మిగులును తమ దేశానికి తరలించుకుపోయారు. పన్ను రూపంలో వసూలు చేయడం, ఇక్కడ పండిన పంటలను కొనుగోలు చేయడానికి ఆ పన్నుల ద్వారా సమకూరిన ధనాన్నే ఖర్చు చేయడం బ్రిటిష్ వారి విధానం అయింది. అంటే ఇక్కడి నుంచి ముడిసరుకు అంతా ఒక విధంగా "ఉచితంగా" యూరోపియన్ దేశాలు పొందాయన్న మాట. బహుశా అటువంటిది జరిగి వుండకపోతే యూరప్‌లో ఆ పారిశ్రామిక విప్లవం సాధ్యపడేది కాదేమో! బ్రిటిష్ వారి దోపిడీ అక్కడితో ఆగలేదు. తమ దేశం నుండి పారిశ్రామిక ఉత్పత్తులను ఇక్కడికి తెచ్చి కుమ్మరించారు. ఆ తాకిడికి తట్టుకోలేక ఇక్కడి సాంప్రదాయ వృత్తులు అన్నీ చితికిపోయాయి. చేతివృత్తుల వారు, చిన్న వ్యాపారులు భారీ సంఖ్యలో ఉపాధి కోల్పోయారు. ప్రత్యామ్నాయ జీవనాధారంగా వారంతా వ్యవసాయం వైపు మళ్ళారు. దాంతో భూమి మీద ఒత్తిడి పెరిగింది. భూముల కౌళ్ళు పెరిగిపోయాయి. కూలి రేట్లు తగ్గిపోయాయి. ప్రజా బాహుళ్యం పేదరికంలో కూరుకుపోయింది. బెంగాల్‌లో తగినంత పెట్టుబడి పోగుబడకపోవడం వల్లనే బెంగాల్ దిగజారిందని ఆడమ్ స్మిత్ భావించినది తప్పు. అలాగే ఈస్ట్ ఇండియా కంపెనీ వల్లనే బెంగాల్ దిగజారిందని అతడు భావించినదీ తప్పు. బ్రిటన్‌లో పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందాలంటే బెంగాల్ మీద ఈస్ట్ ఇండియా కంపెనీ గుత్తాధి పత్యాన్ని బద్దలుగొట్టి ఇక్కడికి బ్రిటన్ నుంచి పారిశ్రామిక సరుకులను గుమ్మరించడానికి మార్గం ఏర్పాటు చేయడం అవసరం అయింది. బెంగాల్ పరిస్థితి దిగజారుతున్న కొద్దీ బ్రిటన్‌లో పెట్టుబడి పోగుబడడం పెరుగుతూ వచ్చింది.

ఇంతవరకూ చెప్పిన విషయాలు చాలామట్టుకు అందరికీ తెలిసినవే. అయితే జనాభా ఒక ప్రాంతం నుండి వలసలు పోయి మరొక ప్రాంతంలో సెటిల్ అయినందువలన ఏర్పడిన రాజ్యాలకి, ఒక దేశం మరొక దేశాన్ని లోబరుచుకోవడం వలన వలసలుగా మారిన దేశాలకి మధ్య తేడాను నేటికి కూడా సరిగా గుర్తించడం లేదు. అందుకే ఈ విషయాలను మళ్లీ చెప్పాల్సి వచ్చింది. మొదటి తరహా వలస దేశాలను, రెండో తరహా వలస దేశాలను కలిపి ఒకే గాటన కట్టి అంతా 'రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం'లో భాగమే అన్నట్టు వ్యవహరిస్తూంటారు. దీనివలన వాస్తవంగా జరిగిన దోపిడీ కనిపించకుండా పోతుంది. ఇంకో విషయం కూడా ఉంది. అమెరికా, కెనడా, తదితర సమ శీతోష్ణ దేశాలకు పారిశ్రామిక విస్తరణ ముందు జరిగిందని, ఇప్పుడు నయా ఉదారవాద వ్యవస్థలో గతంలో వలసలుగా ఉండిన ఉష్ణ దేశాలకు (భారత్ తదితర ఆసియా, ఆఫ్రికా దేశాలకు) పారిశ్రామిక విస్తరణ జరుగుతోందని, అందుచేత గతంలో అమెరికా, కెనడా వంటి దేశాలు అభివృద్ధి చెందినట్టే ఇప్పుడు ఇండియా, ఇండోనేషియా తదితర దేశాలు అభివృద్ధి చెందుతాయని నమ్ముబలుకుతున్నారు.

ఇక్కడ మూడు విషయాలను గుర్తు పెట్టుకోవాలి. మొదటిది: ఇండియా గాని, ఇండోనేషియా గాని సామ్రాజ్యవాద దేశాలకు వలసలుగా చాలాకాలం ఉన్న కారణంగానే అవి బాధిత దేశాలుగా ఉన్నాయి. వీటికి స్వాతం త్ర్యం వచ్చినా, గత వారసత్వంగా పేదరికాన్ని, నిరుద్యోగాన్ని పెద్ద మోతాదులో పొందాయి. ఇది ఆ వలస పాలన పుణ్యమే. అందుచేత అమెరికాలో, కెనడాలో జరిగిన విధంగా ఇక్కడ పారిశ్రామికాభివృద్ధి అదే తరహాలో చేసేయ వచ్చునని, అక్కడ వచ్చినట్టుగానే ఇక్కడ కూడా ఫలితాలు వచ్చేస్తాయని అనుకుంటే పొరపాటు. రెండవది: భారత్, ఇండోనేషియా వంటి దేశాల్లో ఇప్పటికీ పెద్ద సంఖ్యలో చిన్న, మధ్య తరహా ఉత్పత్తి వ్యవస్థలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఈ దేశాలలోకి విదేశాల నుండి పెట్టుబడుల ప్రవాహం వచ్చిపడితే జరిగేది అభివృద్ధి కాదు, పెద్ద సంఖ్యలో ఈ చిన్న మధ్య తరహా ఉత్పత్తుల వినాశనం మాత్రమే. సంపన్న దేశాల నుండి వచ్చే పెట్టుబడులు ఇక్కడ ఉన్న రిజర్వు సైన్యాన్ని (నిరుద్యోగులను) వినియోగించుకునే బదులు, ఇక్కడ మరింత ఎక్కువ సంఖ్యలో రిజర్వు సైన్యాన్ని తయారు చేస్తాయి. మూడవది: 19వ శతాబ్దంలో సమ శీతోష్ణ దేశాలకు యూరప్ నుండి పెట్టుబడులు తరలుతు న్నప్పుడు ఆ సమ శీతోష్ణ దేశాలు తమ ప్రయోజనాలను కాపాడుకోగలిగాయి. కాని ఇప్పుడు నయా ఉదారవాద వ్యవస్థలో ఏ దేశమూ ఆ విధంగా రక్షణాత్మక చర్యలు తీసుకోజాలదు.

మరొక విషయం కూడా చూడాలి. మూడవ ప్రపంచ దేశాలలో పారిశ్రామిక విస్తరణ ఫలితంగా ఉత్పత్తి అయిన సరుకులు తమ దేశీయ ఉత్పత్తులను మించిపోయే పరిస్థితే గనుక ఏర్పడితే ఈ సంపన్న దేశాలు చూస్తూ ఊరుకుంటాయా? దాని వలన తమ తమ దేశాల్లో నిరుద్యోగం పెరిగితే సహిస్తాయా? సంపన్న దేశాల నుండే ఆ పెట్టుబడి మూడవ ప్రపంచ దేశాలకు తరలి వెళ్ళి వుండొచ్చు. కాని తమ దేశీయ మార్కెట్‌లోకి ఆ మూడవ ప్రపంచ దేశాల సరుకులు వచ్చిపడితే సంపన్న దేశాలు ఊరుకోవు. ఇప్పుడు చైనా నుంచి తమ దేశానికి వచ్చిపడే సరుకుల తాకిడిని నియంత్రిస్తూ అమెరికా ఎటువంటి చర్యలు తీసుకుంటోందో మనం చూస్తూనే వున్నాం.

అందుచేత యూరప్ నుండి జనాభా వలసలు పోయి స్థిరపడిన సమ శీతోష్ణ దేశాల అభివృద్ధి క్రమం వేరు. యూరప్ దేశాలు తమ తంత్రం ద్వారా వలసలుగా మార్చి పెత్తనం చెలాయించిన ఉష్ణ మండల దేశాల అభివృద్ధి క్రమం వేరు. ఈ తేడా ఆడమ్ స్మిత్‌కు తెలియదు. అతడి కాలానికి ఈ తేడా స్పష్టంగా కనిపించే పరిస్థితులు లేవు. కాబట్టి ఆడమ్ స్మిత్‌ను మనం అర్థం చేసుకోవచ్చు. కాని ఇప్పుడు అన్నీ ఇంత స్పష్టంగా కనిపిస్తున్నా, ఇప్పుడు కూడా మన దేశం సైతం అమెరికా మాదిరిగానో, లేదా కెనడా మాదిరిగానో అభివృద్ధి చెందిపోతుందని, కేవలం పెట్టుబడులు వచ్చిపడితే చాలునని నమ్మేవారిని ఎలా అర్థం చేసుకోవాలి? వారి నమ్మకం పూర్తిగా తప్పు అని మాత్రమే చెప్పగలం.

(స్వేచ్ఛానుసరణ)

వ్యూహాత్మక స్వతంత్రత-అమెరికా ముప్పు

ప్రధాని నరేంద్ర మోడీ జులై 9, 10 తేదీలలో జరిపిన మాస్కో పర్యటనతో భారత రష్యాల మధ్య వార్షిక శిఖరాగ్ర సమావేశాల ప్రక్రియ తిరిగి మొదలైంది. 2021లో అధ్యక్షుడు పుతిన్ ఢిల్లీ సందర్శన సమయంలో గత పర్యాయం శిఖరాగ్ర సభ జరిగింది. ప్రస్తుత పర్యటనతో భారత రష్యాల వ్యూహాత్మక భాగస్వామ్యం దృఢతరం కావడానికి దారితీసింది. ఈ చర్చల తర్వాత వెలువడిన సంయుక్త విజన్ ప్రకటన గతంలో వలె గాక ఈసారి ఆర్థిక సహకారం, వాణిజ్యంపై దృష్టి కేంద్రీకరించింది. 2030 నాటికి వాణిజ్యాన్ని 10వేల కోట్ల డాలర్లకు పెంచాలని నిర్ణయమైంది. పాశ్చాత్య దేశాల ఆంక్షల నేపథ్యంలో రష్యా నుంచి రాయితీ రేట్లతో భారీ ఎత్తున దిగుమతి అవుతున్న చమురు తాలూకూ చెల్లింపుల దృష్ట్యా ఈ లక్ష్యం సాధ్యమయ్యేదే. దాంతో పాటే ఇరు దేశాల సైనిక, సైనిక సాంకేతిక సహకారానికి సంబంధించిన ఇరు ప్రభుత్వాల స్థాయి కమిషన్ తదుపరి సమావేశం ఈ ఏడాది ద్వితీయార్థంలో జరుగుతుందని కూడా ఈ సంయుక్త ప్రకటన వెల్లడించింది. సైనిక సహకారం సంయుక్త పరిశోధన, అభివృద్ధి దిశగా పునర్నిర్దేశితం అవుతుంది. అధునాతన రక్షణ సాంకేతిక పరిజ్ఞానం, వ్యవస్థలను కలసికట్టుగా అభివఅద్ధి పర్చడం, ఉమ్మడిగా ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ఇది కీలకమైన అడుగు. సైనిక పరికరాల కొనుగోలులో భారత్‌కు రష్యాతో సన్నిహిత బంధాలున్నాయి. ఉమ్మడి ఉత్పత్తి దిశగా ముందుకు పోవడంలో ఇది ముఖ్యమైన అడుగు అవుతుంది.

అమెరికా ప్రతికూల వ్యాఖ్యలు

మోడీ మాస్కో పర్యటన, పుతిన్‌తో శిఖరాగ్ర సమావేశంపై అమెరికా అధ్యక్షుడు బైడెన్ యంత్రాంగం, ప్రతినిధి నుంచి విమర్శలు ఎదురైనాయి. "ఆధారపడదగిన దీర్ఘకాల విశ్వసనీయ భాగస్వామిగా రష్యాపై పందెం కాయడం.. అంత మంచి పందెం కాదు" అని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సులివాన్ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో రష్యాను సమిష్టి లక్ష్యంగా పెట్టుకుని అంతర్జాతీయంగా అది ఏకాకి అయిపోతుందని చూపించడం కోసం వాషింగ్టన్‌లో నాటో సమావేశం జరుగుతున్న సమయంలోనే మోడీ మాస్కో సందర్శన అమెరికాకు ప్రత్యేకించి ఆగ్రహం తెప్పించింది.



నాటో సదస్సు ద్వారా అమెరికా ఏదైతే చాటదలచుకుందో దానికి మోడీ పర్యటన అవరోధం కలిగించింది. ఇండియా ఇప్పుడు తన వ్యూహాత్మక మిత్ర దేశం గనక తదనుగుణంగా ప్రవర్తించాలని అమెరికా సంకేతాలిస్తున్నది. "భారత అమెరికా రక్షణ రంగ భాగస్వామ్యం ప్రపంచాన్ని ప్రభావితం చేసే అతి ముఖ్యమైన అంశంగా వుంటుంది. అయితే ఏది ఎలా పోయినా అదే చెల్లుబాటవుతుందని మాత్రం అనుకోకూడదు" అని భారతదేశంలో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి హెచ్చరించారు. "భారత దేశం తన వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని ఇష్టపడుతుందని నాకు తెలుసు. కానీ సంఘర్షణ వేళల్లో వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తి అనేదేమీ వుండబోదు" అని ఆయన మరింత సూటిగా హెచ్చరిక చేశారు.

భారత దేశం తమతో పెట్టుకున్న వ్యూహాత్మక రక్షణ సంబంధాల పరంగా అనేక అంశాలకు కట్టుబడి వుండాలని మోడీ సర్కారును అమెరికా హెచ్చరిస్తున్నదన్నమాట. అందుకు అనుగుణంగా వ్యవహరించాలని గుర్తు చేస్తున్నది. 2003లో అమెరికా ఇరాక్‌ను దురాక్రమణ చేసినప్పుడు, ఆ దేశ సైనిక చర్యను ఇండియా విమర్శించిన కాలమొకటి వుంది. కానీ ఆ పరిస్థితులు మారిపోయాయి. ఆ సమయంలో భారత దేశం అమెరికాతో ఎలాంటి సైనిక, వ్యూహాత్మక ఒప్పందాలు కుదుర్చుకోలేదు. వ్యూహాత్మక భాగస్వామి కాలేదు. కానీ ఇప్పుడు అమెరికా చెప్పే ప్రకారం అమెరికా నాటో ఉక్రెయిన్‌కు సహాయం చేస్తున్నప్పుడు ఆ విషయంలో ఇండియా వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని ప్రదర్శించడానికి లేదు.

మోడీ సర్కారు నేర్వాల్సిన పాఠాలేంటి?

ఈ ఉదంతంలో మోడీ ప్రభుత్వం నేర్చుకోవలసిన పాఠాలు కొన్ని వున్నాయి. ఆయన పర్యటన ముగిసిన వెంటనే అమెరికా జాతీయ భద్రతా కార్యదర్శి సులివాన్ భారత దేశ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాట్లాడారు. క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జులై చివరలో టోక్యోలో జరపాలనీ, ఆ దేశాల నేతల శిఖరాగ్ర సమావేశం ఏడాది చివరలో నిర్వహించాలనీ ఉభయులూ మాట్లాడుకున్నట్టు వార్తలు వచ్చాయి. ఇండో పసిఫిక్ ప్రాంతంలో తాను పూర్తిగా అమెరికా నేతృత్వ కూటమికే కట్టుబడి వున్నానని మరోసారి భరోసా ఇచ్చేందుకు భారత దేశం ప్రయత్నిస్తున్నది. అమెరికాలో బైడెన్ పాలనా కాలం ప్రస్తుతం ముగింపునకు వచ్చింది. అయినా సరే ఆసియా పసిఫిక్ ప్రాంతంలో తమ వ్యూహాత్మక సైనిక లక్ష్యాలకు కట్టుబడి వుండేలా ఇంకా భారతదేశంపై ఒత్తిడి పెట్టాలని అమెరికా భావిస్తున్నది.

భారతదేశ విదేశాంగ విధానంలో వ్యూహాత్మక విజన్‌లో వైరుధ్యం ఇక్కడే వస్తుంది. ప్రస్తుతం విస్తరించబడిన బ్రిక్స్ కూటమిలోనూ, షాంఘై సహకార కూటమిలోనూ ఇండియా ముఖ్యమైన సభ్య దేశంగా వుంది. దక్షిణాది దేశాల అంతర్జాతీయ కూటములలో ప్రధాన వాణిగా వుండాలని ఇండియా కోరుకుంటూనే వుంది. కాని ఆసియాలో అమెరికా బండికి ముడి వేసుకోవడం ద్వారా దాని వ్యూహాత్మక స్వతంత్రం ఇప్పటికే చాలా వరకూ దెబ్బ తిన్నట్టయింది. ఇక అమెరికాకు సంబంధించినంత వరకూ ఉమ్మడి విలువలు, రెండు గొప్ప ప్రజాస్వామ్య దేశాలు ఒక చోటికి చేరడం వంటి మాటలు ఎన్ని చెప్పినా నిజంగా దాని దృష్టిలో వున్న విలువ ఒకటే. చైనాకు వ్యతిరేక శక్తిగా భారత్‌ను ఉపయోగించుకోవడమే దాని ఉద్దేశం.

చైనాతో పరిష్కారం జరిగితే

అమెరికాకు వున్న ఈ ఉద్దేశం మన జాతీయ ప్రయోజనాలకు అనుగుణమైంది కాదని మోడీ ప్రభుత్వం గుర్తించవలసి వుంది. భారత దేశ వ్యూహాత్మక స్వతంత్రత, స్వతంత్ర విదేశాంగ విధానం అనుసరించడంతో అది ముడిపడి వుంది. చైనాతో విభేదాలు పరిష్కరించుకోవడానికి, ప్రత్యేకించి సరిహద్దు సమస్యపై వున్నవాటిపై కేంద్రీకరించడానికి ఇండియా మరిన్ని చర్యలు తీసుకోవాలి. ఈ రంగంలో గనక ముందడుగు వేయగలిగితే తన వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడానికి ఇండియాకు మరింత సత్తా సమకూరుతుంది. తన జాతీయ ప్రయోజనాలకు దోహదం చేసే అనేక విధానాలను రూపొందించుకునే వీలు కలుగుతుంది. ఇది జరగాలంటే అమెరికాతో రక్షణ ఒప్పందాల నుంచి బయటకు రావలసి వుంటుందని కూడా చెప్పవలసి వుంది.

(జులై 17 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

కోవిడ్ మరణాలు-దాచేస్తే దాగని నిజాలు

మనదేశంలో 2020-21లో కోవిడ్-19 సెకండ్ వేవ్ సృష్టించిన మారణహోమం అంతాఇంతా కాదు. కుటుంబాలకు కుటుంబాలే తుడిచిపెట్టుకుపోయాయి. మానవ సంబంధాలు మంటగలిశాయి. కోట్లాది మంది ఉపాధ కోల్పోయారు. పరిశ్రమలు మూతపడ్డాయి. లాక్‌డౌన్ నేపథ్యంలో వలస కూలీల బాధలు వర్ణణాతీతం. స్వగ్రామాలకు వెళ్లేందుకు కాలినడకే దిక్కయింది. కొంతమంది మార్గమధ్యలోనే చనిపో యారు. పేదల నుంచి పెద్దలవరకు అందరూ ఆర్థిక నష్టాల్లో చిక్కుకున్నారు. దేశ ప్రధాని మోడీ మాత్రం కరోనా కట్టడిలో పూర్తిగా విఫలమయ్యారు. ఎంతో మంది మరణాలకు కారణమైన వారు బాధ్యత వహించకుండా ఇతర దేశాలతో పోలిస్తే మనదేశంలో తక్కువ మరణాలు సంభవించాయని చెప్పుకొచ్చారు. అయితే ఇది తప్పని, భారత్‌లో కోవిడ్‌తో మరణించినవారు సుమారు 11.9 లక్షల మంది అధికమని ఓ అంతర్జాతీయ సర్వే రిపోర్ట్ ఇటీవల వెల్లడించింది. కేంద్రం వెల్లడించిన అధికారిక లెక్కల కన్నా ఆ మరణాల సంఖ్య ఎనిమిది రెట్లు ఎక్కువ అని తెలిపింది. కోవిడ్ వచ్చిన మొదటి ఏడాది ఆదివాసీలు, దళితులు, ముస్లిం జనాభాలో ఎక్కువ శాతం మరణాలు సంభవించాయని వివరించింది. అందులో పురుషుల కన్నా మహిళలే ఎక్కువగా మరణించారని పేర్కొంది. యూనివర్సిటీ ఆఫ్ ఆక్స్‌ఫర్డ్ సోషియా లజిస్ట్, న్యూయార్క్ సిటీ యూనివర్సిటీకి చెందిన ఎకనామిస్ట్ నేతృత్వంలోని బృందం ఈ సర్వే చేపట్టింది. వయసు,లింగం, సామాజిక వ్యత్యాసం ఉన్న వారిపై కరోనా ప్రభావం ఎంతలా పడిందన్న కోణంలో ఈ అధ్యయనం చేపట్టింది. దీని ప్రకారం మహిళలు, అణగారిన వర్గాల ఆయుర్దాయం ఎక్కువగా తగ్గిందని పేర్కొంది. ఇందులో ముస్లింలు 5.4 ఏండ్లు, ఎస్టీలు 4.1ఏండ్లు, ఎస్సీలు 2.7 ఏండ్లు తగ్గినట్టు సర్వే బృందం ఆందోళన వ్యక్తం చేసింది. హిందువుల్లో ఉన్నత కులాలు, ఓబీసీల జీవితకాలం 1.3 ఏండ్లు మాత్రమే తగ్గిందని వివరించింది. ఇలాంటి మార్పులు వేరే ఏ దేశంలోనూ చోటుచేసుకోలేదని ఆ రిపోర్ట్ కుండలు బద్దలు కొట్టింది. మహిళల్లో 17 శాతం మరణాలు అధికంగా నమోదయ్యాయని కూడా ఈఅధ్యయనం వివరించింది.

నీటి అయోగ్ అభ్యంతరాలు నిజమేనా?

కోవిడ్ మరణాలపై వెల్లడించిన తాజా అధ్యయన రిపోర్ట్ పై భారత నీటి అయోగ్ సభ్యుడు వినోద్ పాల్ స్పందిస్తూ ఈ అధ్యయన రిపోర్ట్‌లో తెలిపిన అంశాలలో చాలా నిర్వహణా లోపాలు ఉన్నాయని చెప్పారు. ఈ సర్వే మెథడాలజీ సరిగ్గా లేదని, దానివల్లే తప్పుడు అంచనాలు రూపొందించారని వెల్లడించారు. సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టం ప్రకారం భారత్‌లో 99 శాతం మరణాలు రిజిస్టర్ అయ్యాయని వివరించారు. సాధారణంగా ఏదేశంలో, ఏ విషయంలోనైనా గణంకాల సేకరణ వందశాతం సాధ్యం కాదు. సేకరించిన సమాచారం డీకోడ్ చేసేటప్పుడు కొన్ని సాధారణ లోపాలు తలెత్తవచ్చు. ఆ డేటా ఆధారంగా పరిశోధనా బృందం చేసే విశ్లేషణలోనూ, ప్రతిపాదించే అంచనాల్లో నూ కొద్దిపాటి వేరియేషన్స్ ఉండవచ్చు. పరిశోధనా బృంద మెథడాలజీని రూపొందించే ముందే తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. అంతే కానీ స్థూల పరిశీలనతో చేసే ప్రతిపాదనలు పూర్తిగా అసంబద్ధం, అసత్య ఫలితాలు వెల్లడయ్యే అవకాశాలు చాలా తక్కువ. ఈ రోజుల్లో కంప్యూటర్ ఆధారిత ప్రమాణిక స్టాటిస్టికల్ సాఫ్ట్ వేర్స్ టూల్స్ ఎన్నో అందుబాటులో వచ్చాయి. గణాంకాల పర్సంటేజ్‌లు, గ్రాఫ్‌లు వంద శాతం కచ్చితంగా ఉంటాయి. ముఖ్యంగా అంతర్జాతీయంగా విద్య, పరిశోధనా రంగంలో ప్రతిష్ట కలిగిన ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ బృందం నిర్వహించిన పరిశోధనా మెథడాలజీలో లోపాలు వెతకటం, ఫలితాలు మన అంచనాలకు మించి కఠోర వాస్తవాలు వెల్లడైతే జీర్ణించుకోవడం మన పాలకులకు కష్టం కావచ్చు. అంత మాత్రం చేత 'నిజాలు' ఎప్పుడైనా 'నిజాలే' మన అవసరాల కోసం పరిశోధనా ఫలితాలను తప్పుపట్టటం 'ముఖం బాగోలేదని అద్దాన్ని పగలగొట్టిన' చందంగా ఉంటుంది.

సెకండ్ వేవ్‌లో మరణాలు,అనుభవాలు

మన దగ్గర వెల్లడైన కోవిడ్ మరణాల సంఖ్య విషయంలో భారత ప్రభుత్వం అధికారిక వెబ్ సైట్‌లో చెప్పే గణాంక వివరాలకు మన దేశ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా రికార్డ్ చేసిన మరణాల సంఖ్యకు కూడా పొంతన లేదు. మనం ఒక్కసారి నాలుగేండ్లు వెనక్కివెళ్తే శ్మశానవాటికల్లో స్థలం లేక కరోనాతో మరణించినవారి మృతదేహాలను ఒకదానిపై ఒకటి గుట్టలుగా పేర్చి సామూహిక శవదహనాలు చేయడం చూశాం. ఒకే గోతిలో అనేక శవాలను కుక్కి పూడ్చారు. గంగానదిలో అనేక శవాలు కాగితపు పడవల్లా నీటిలో తేలియాడుతూ కొట్టుకుపోయిన అనేక దృశ్యాలను మీడియా రికార్డ్ చేసి ప్రసారం చేస్తే మనం టీవీల్లో చూసి గుండెలు బాదుకున్నాం. మన కండ్ల ముందే మన మిత్రులు, బంధువులు పిట్టల్లా రాలిపోవడం చూసి వెక్కివెక్కి ఏడ్చాం. ఎక్కడబడితే అక్కడ రోడ్లపై అనాథ శవాలు దర్శనం కాలేదా? పత్రికలు ఆ ఫొటోలను ప్రింట్ చేయలేదా? ఇన్ని అనుభవాలు స్వయంగా మన పరిసరాల్లో చూసి అనుభవించిన నిజాలు ఉంటే కేంద్రం చెప్పిన గణాంక వివరాలే సరైనవని మొండిగా వాదించటం అర్థంలేనిది. ముఖ్యంగా కోవిడ్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహకారం అందించటానికి మన దేశంలో కోవిడ్ మరణాల సంఖ్య ఎంత? అని సుప్రీంకోర్టు ప్రశ్నిస్తే కేంద్ర ఆరోగ్యశాఖ సరైన లెక్కలు చెప్పలేక నీళ్లు నమిలింది. చివరకు అధికారిక లెక్కలు 5,33,570గా తెలిపింది. అవి ఎంత నమ్మదగ్గవో మన పాలకుల మనస్సాక్షికే తెలుసు!

- డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్,
9849328496

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

మండలిలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం (డీఏ)ను విడుదల చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనమండలి సమావేశంలో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఈ అంశంపై ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఒకటో తేదీన జీతాలు వస్తాయా? రావా? అన్న ఆందోళన ఉండేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 15వ తేదీ వరకు జీతాలొచ్చే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. మార్చి నుంచి ఒకటో తేదీన జీతాలివ్వడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పారు. ఈ-కుబేర్‌లో ఉద్యోగులకు సంబంధించిన వివిధ రకాల బిల్లులకు సంబంధించి రూ.40 వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని కోరారు. ఉద్యోగులకు జనవరి, డిసెంబర్‌లో ఏటా రెండు సార్లు డీఏలు రావాల్సి ఉంటుందని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డీఏలు వచ్చాయనీ, ఒక డీఏ పెండింగ్‌లో ఉందని అన్నారు. రాష్ట్రంలోని ఉద్యోగులకు నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటిని చెల్లించాలని కోరారు. డీఏలను ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు వాణీదేవి ప్రశ్నించారు. పెన్షనర్లకు డీఆర్‌ను ఇవ్వాలని ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు అడిగారు. వారికి నగదు రహిత వైద్యం అందించాలని సూచించారు.

త్వరలోనే డీఏలు చెల్లిస్తాం : భట్టి

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో త్వరలోనే ఉద్యోగులకు డీఏలను చెల్లిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ధనిక రాష్ట్రం ఉన్నపుడే ఏడు నెలల నుంచి రెండేండ్ల వరకు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తు చేశారు. తాము అంత సమయం తీసుకోబోమనీ, త్వరలోనే డీఏలను చెల్లిస్తామని అన్నారు. డీఏలు ఇవ్వాలనే నిర్ణయంతో ప్రభుత్వం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.ఏడు లక్షల కోట్లు అప్పులు చేసిందని వివరించారు. నాడు సకాలంలో జీతాలివ్వలేని పరిస్థితి ఉండేదనీ, 15వ తేదీ వరకు జీతాలిచ్చేదని గుర్తు చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామనీ, ఉద్యోగులకు మార్చి నుంచి ఒకటో తేదీన జీతాలిస్తున్నామని చెప్పారు. అందుకోసం రూ.ఐదు వేల కోట్లు ఇవ్వాలని వివరించారు. అప్పులు రూ.ఏడు వేల కోట్లు చెల్లించాలని అన్నారు. అప్పులు కట్టడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని విమర్శించారు. కాళేశ్వరం కడితే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల నిరుపయోగంగా మారాయని చెప్పారు. ఉద్యోగులకు సంబంధించి డీఏలతోపాటు వివిధ రకాల బిల్లులు రూ.40 వేల కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. జీతాలతోపాటు డీఏలను చెల్లించాల్సి ఉందన్నారు. కొద్దిరోజుల్లో వాటిని చెల్లిస్తామని అన్నారు.

మంత్రి పదవి కోసం పైరవీలు చేయను

లాబీల్లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తాను మంత్రి పదవి కోసం పైరవీలు చేయనని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేముల ప్రశాంత్‌రెడ్డి, మల్లారెడ్డి, గంగుల కమలాకర్, పల్లా రాజేశ్వరరెడ్డిలకు, రాజగోపాల్‌రెడ్డికి మధ్య బుధవారం అసెంబ్లీ లాబీల్లో సరదా సంభాషణ చోటు చేసుకుంది. ముందుగా ఒకరినొకరు కుశల ప్రశ్నలు వేసుకున్నారు. రాష్ట్రంలో అసలు గేమ్ ఇప్పుడే స్టార్టయ్యిందంటూ రాజగోపాల్‌రెడ్డి బీఆర్ఎస్‌నుద్దేశించి సెటైర్ వేశారు.ఆ గేమ్ కాంగ్రెస్ పార్టీలో ప్రారంభమైందా? లేక రాష్ట్ర ప్రభుత్వంలోనా అంటూ ఆయన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎద్దేవా చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మాజీ మంత్రి జైలుకుపోయే జాబితాలో మొదటి వ్యక్తిగా ఉన్నారని తెలిపారు. తాము కేసీఆర్ లాగా ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 20, 30 కోట్లిచ్చి కొనలేమంటూ తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.300 కోట్లు ఖర్చు చేసి కర్ణుడిని ఓడించినట్టు తనను ఓడించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రభావం బీఆర్ఎస్‌పై పడిందనీ, అందుకే కేసీఆర్ అధికారాన్ని కోల్పోయారని చెప్పారు. రాజగోపాల్ అన్నా...నీవెప్పుడు సీఎం ఎప్పుడవుతున్నావ్ అంటూ ఎమ్మెల్యేలు అడగ్గా, ముఖ్యమంత్రి అయ్యేదుంటే కావొచ్చు అంటూ ఆయన వ్యాఖ్యానించారు.

జాబ్ క్యాలెండర్ కోసం బీఆర్ఎస్ పట్టుపట్టడం హాస్యాస్పదం

మంత్రి సీతక్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పదేండ్లు అధికారంలో ఉండి నిరుద్యోగ సమస్యను పట్టించుకోకుండా బీఆర్ఎస్ ఇప్పుడు జాబ్ క్యాలెండర్ అడుగుతోందని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించబోతున్న తరుణంలో దాని కోసం బీఆర్ఎస్ పట్టుపట్టడం హాస్యాస్పదమన్నారు. బుధవారం అసెంబ్లీలో లాబీల్లో ఇష్టాగోష్టిగా మంత్రి మాట్లాడారు. బీఆర్ఎస్ హయంలో అసెంబ్లీలో నిరసన తెలిపితే తమ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు. పదేండ్ల తర్వాత అసెంబ్లీలో ప్రజాస్వామ్యం కనిపిస్తోందన్నారు. తమ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో ఉన్న చిక్కు ముడులను విప్పి ఉద్యోగ నియామకాలు చేపట్టామని తెలిపారు.

కార్మికుల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

- సాంబశివరావును మాట్లాడొద్దంటే ఎలా ?
- అలా అనటం నూటికి నూరుశాతం తప్పే
- హరీశ్‌రావుపై ఫైరైన సీఎం ఎ.రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



ఆర్టీసీ కార్మికుల సమస్యపై ప్రశ్న అడగని కూనంనేని సాంబశివరావును ఎలా మాట్లాడనిస్తారని హరీశ్‌రావు అనటం ముమ్మాటికి తప్పు అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం శాసనసభ సమావేశాల్లో క్వశ్చన్ అవర్‌లో ఆర్టీసీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల గుర్తింపు అనే అంశంపై హరీశ్‌రావు మాట్లాడే సమయంలో సీఎం జోక్యం చేసుకుని మాట్లాడారు. 'హరీశ్‌రావుకు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. చైర్‌మీద ఆరోపణలు చేయడం ఏ సభ్యునికీ తగదు. ఖమ్మం జిల్లాకు చెందిన డ్రైవర్ శ్రీనివాస్‌రెడ్డి తన పిల్లలు పెద్ద ఉద్యోగాల్లో ఉన్నా ఆనాటి ప్రభుత్వం 50 వేల కార్మికులున్న ఆర్టీసీ సంస్థ పట్ల వ్యవహరిస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఆత్మబలిదానం చేసుకున్నాడు. సమ్మె కాలంలో ఆర్టీసీ కుటుంబాలకు కమ్యూనిస్టులు అండగా నిలబడ్డారు. కార్మికుల పక్షాన పోరాడేదే కమ్యూనిస్టు పార్టీలు. సభలో కార్మికుల తరపున ఆ పార్టీ సభ్యుడు సాంబశివరావు మాట్లాడుతామంటే..కార్మికుల పక్షాన కొట్లాడే వారికి ప్రాధాన్యత ఇవ్వాలనీ, వారి సూచనలు బాగుంటే వాటి ద్వారా సమస్యలు పరిష్కరించాలని భావించి స్పీకర్ అవకాశమిచ్చారు. ప్రశ్న అడగకపోయినా ఆయనతో ఎలా మాట్లాడిస్తారు? అని హరీశ్‌రావు అడగటం చట్ట విరుద్ధం. సభలో ఏ ప్రశ్న అయినా ఆమోదం పొందినట్లయితే ఆ ప్రశ్న సభ ఆస్తి. ప్రశ్న అడిగిన వారికే అవకాశమివ్వాలనీ, మిగతావారిని మాట్లాడనివ్వొద్దని ఏ చట్టంలోనూ లేదు. స్పీకర్ అనుమతి ఇస్తే ఎవరైనా మాట్లాడొచ్చు. ఎవరికి అవకాశం ఇవ్వాలనేది స్పీకర్ విచక్షణ. సాంబశివరావుకు అవకాశమివ్వడాన్ని తప్పు బట్టడం నూటికి నూరు శాతం తప్పు. భవిష్యతులోనైనా హరీశ్‌రావు దీన్ని సవరించుకోవాలి. పదేపదే హరీశ్‌రావు రూల్ బుక్ గురించి మాట్లాడుతున్నారు అధ్యక్షా. అదే రూల్ బుక్కులో సభ్యులు చైర్‌ను వదిలి పోడియంలోకి వెళ్తే అదే సభ్యులను బయటకు పంపే నిబంధన కూడా ఉంది. కానీ, స్పీకర్ అది ఉపయోగించలేదు. చైర్‌కు ఆ సమస్య ప్రాధాన్యత తెలుసు కాబట్టి ఎక్కువ సేపు మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. ప్రభుత్వం నుంచి సమర్థవంతమైన సమాధానాన్ని మంత్రి ఇచ్చారు. అయినా, వారు సంతృప్తి చెందలేదు. ఎందుకంటే, పదేండ్లుగా వారు చేసిన తప్పులను ఈ ప్రభుత్వం కూడా చేయాలనే కోరిక ఉండవచ్చు. నిర్దిష్ట ప్రణాళికతో ఆర్టీసీ సంస్థను బతికించాలనీ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ఆర్థికంగా బలోపేతం చేయాలని అహర్నిషలు కృషి చేస్తుంటే ఏదేదో మాట్లాడుతున్నారు. ఆనాడు ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘానికి హరీశ్‌రావు గౌరవాధ్యక్షులుగా ఉన్నారు. ఆ పదవి నుంచి ఆయన్ను ఎలా తొలగించాలో అర్థం కాక అప్పటి సీఎం ఆర్టీసీలో కార్మిక సంఘాలనే రద్దు చేశారు. వాళ్లే ఆర్టీసీలో యూనియన్లకు అనుమతి ఇవ్వాలని మాట్లాడటం పాత తప్పులను కప్పిపుచ్చుకునేలా, ప్రస్తుత ప్రభుత్వంపై బురద జల్లేలా ఉంది. ఇది సమంజసం కాదు. సభలో 119 మంది సభ్యులుంటే 60 మందికిపైగా కొత్తవారే ఉన్నారు. హరీశ్‌రావురావుకు 20 ఏండ్ల అనుభవం ఉంది కాబట్టి ప్రశ్న వేసినవారే సప్లమెంటరీ ప్రశ్నలు వేయాలని కొత్త సభ్యులు అనుకునే అవకాశముంది. అందరికీ గుర్తు చేస్తున్నా... ఒక్కసారి ప్రశ్న హౌజ్‌లో అడ్మిట్ అయితే ఆ ప్రశ్న సభది. స్పీకర్ అనుమతిస్తే ఎవరైనా మాట్లాడే హక్కు ఉంటుంది. దయచేసి సభను పక్కదోవ పట్టించొద్దు హరీశ్‌రావు' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.



ఆర్టీసీలో యూనియన్లను ఎప్పటిలోగా పునరుద్ధరిస్తారు? : హరీశ్‌రావు

ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించేది లేదని ఉత్తర్వులు ఇచ్చినట్టు తమ దృష్టికి వచ్చిందనీ, ఉత్తర్వులు ఇచ్చారా? లేదా? ఎప్పటిలోగా యూనియన్లను పునరుద్ధరిస్తారు? అనే దానిపై నిర్దిష్ట సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు అడిగారు. కార్మికులు ఎవరైనా చనిపోతే వెంటనే రెగ్యులర్ ఉద్యోగాలివ్వాలని కోరారు. కార్మికులకు రూ.300 కోట్ల చెక్కు ఇస్తున్నామని సీఎం చెప్పారనీ, ఐదు నెలలు దాటినా ఆ చెక్కు నెక్లెస్ రోడ్డు నుంచి బస్‌భవన్‌కు చేరలేదని విమర్శించారు. ఎప్పుడిస్తారో చెప్పాలని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి ఇవ్వాల్సిన నిధులెన్ని? ఇప్పటిదాకా ఇచ్చినవెన్ని అనేదాన్ని చెప్పాలని అడిగారు. కార్మికుల పీఎఫ్, సీసీఎస్ డబ్బులను మళ్లించి కార్మికులకు జీతాలిచ్చిన మాట వాస్తవమా? కాదా? అని ప్రశ్నించారు. ఆ నిధులను ఎప్పటిలోగా ఇస్తారని అడిగారు. ఆర్టీసీలో కార్మికులను 14,16 గంటల పనిచేయించడం తగదన్నారు. కొత్త ఉద్యోగులను ఎప్పటిలోగా నియమిస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

గత ప్రభుత్వ తప్పులను ప్రస్తుత ప్రభుత్వం సరిదిద్దాలి



50 రోజుల పాటు జరిగిన ఆర్టీసీ కార్మికుల సమ్మె కాలంలో ఖమ్మంలో ఒక డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు గుర్తుచేశారు. గత ప్రభుత్వం ఆర్టీసీలో యూనియన్లను రద్దు చేసి వారు మాట్లాడలేని పరిస్థితి కల్పించిందని విమర్శించారు. కార్మికులకు సమస్య వస్తే మాట్లాడలేని పరిస్థితిని కల్పించిందని వాపోయారు. ఆనాటి ప్రభుత్వం చేసిన తప్పులను ఇప్పుడున్న ప్రభుత్వం సరిదిద్దాలని కోరారు. 'ప్రశ్నలో భాగస్వామ్యం లేని కూనంనేని సాంబశివరావు మాట్లాడటానికి సమయం ఇస్తారు? అందులో సమయం వృథాకాదా? మేం మాట్లాడితే వృథా అవుతుందా? ఇదేం పద్ధతి' అంటూ హరీశ్‌రావు మాట్లాడగా సీఎం జోక్యం చేసుకుని మాట్లాడారు.

కూనంనేని సాంబశివరావు

ఆర్టీసీ ఉంటదా? మూతపడుతుందా? అనే పరిస్థితి తెచ్చారు : పొన్నం

పదేండ్లుగా ఆర్టీసీని నిర్వీర్యం చేసి ఆ సంస్థ ఉంటదా? మూత పడుతుందా? అనే పరిస్థితిని తెచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, చర్చల్లేకుండా, ఆర్టీసీ యాజమాన్యానికి కూడా చెప్పకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని ప్రకటించి ఇప్పుడు దానికి రాజకీయ రంగు పులమాలని చూడటం దుర్మార్గమన్నారు. గవర్నర్ అనుమతిస్తలేరని కార్మికులతో రాజ్‌భవన్ ముందు ఆందోళన చేయించిన వీరి రాజనీతి ఏంటని ప్రశ్నించారు. ఆర్టీసీలో యూనియన్లను రద్దు చేసిన వారికి పునరుద్ధరించాలని మాట్లాడే హక్కులేదన్నారు. ముందు ఆర్టీసీ కార్మికులకు క్షమాపణ చెప్పాలని కోరారు. 50 రోజులు కార్మికులు సమ్మె చేస్తే పట్టించుకున్నారా? అని ప్రశ్నించారు. ఆర్టీసీకి 2013 నుంచి పెండింగ్‌లో ఉన్న రూ.280 కోట్ల పెండింగ్ బకాయిలను బాండ్ల రూపంలో ఇచ్చామనీ, ఇప్పటికే రూ.80 కోట్లు చెల్లించామని చెప్పారు. తమ ప్రభుత్వం కార్మికుల పీఎఫ్, సీసీఎస్ డబ్బులను ముట్టలేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నాలుగు వేల కోట్ల రూపాయలను వాడుకున్నదని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.300 కోట్ల చొప్పున రూ.2వేల కోట్లను ఇచ్చామని తెలిపారు. 3035 మంది ఉద్యోగులను నియమించామన్నారు. బస్సు సర్వీసులకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో కార్మికులపై ఓవర్‌లోడ్ పెరిగిన మాట వాస్తవమేనన్నారు. అయితే, కార్మికులకు అదనంగా చేసిన పనికి పేమెంట్ చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టీసీ ఆస్తులను గత ప్రభుత్వం ఆ పార్టీ నేతలకు కట్టబెట్టిన తీరును ఆయన ఉదహరణలతో చెప్పారు.



ఆరు గ్యారంటీలు అమలు చేసేవరకు పట్టుపడతాం

- బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్

నవతెలంగాణ- సిటీబ్యూరో



కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేసేలా కనపడటం లేదని, వాటిని అమలు చేసేవరకు పట్టుపడుతామని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం ఇతర బీజేపీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. తెలంగాణ రావడానికి కారణమైన బీజేపీని విమర్శిస్తున్నారన్నారు. ప్రజల నుంచి రాష్ట్ర ప్రభుత్వం వస్తున్న వ్యతిరేకతతో కేంద్రంపై నింద వేయడానికి శాసనసభలో తీర్మానం చేశారని విమర్శించారు. మిలటరీ ఆధ్వర్యంలో ఉన్న భూముల విషయం కేంద్రం పరిష్కారం చేసింది గుర్తులేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందని, ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి లేకనే.. కేంద్రం మీద నింద వేస్తున్నారని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేస్తున్నదని, కేంద్రం తెలంగాణకు ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు.

కేంద్రంపై ప్రతిపక్షం, పాలక పక్షం కక్ష : ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

కేంద్ర ప్రభుత్వంపై ప్రధాన ప్రతిపక్షం, పాలక పక్షం కక్ష బయటపడిందని, ఈ బడ్జెట్ దేశానికి సంబంధించినదని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు. కేంద్ర బడ్జెట్ మూడు జిల్లాలకు పరిమితమైనదని కాదని, ఇది వికసిత భారత్ బడ్జెట్ అని చెప్పారు. గడిచిన పదేండ్లు సిద్దిపేట, గజ్వేల్.. ఇప్పుడు కొడంగల్, మధిరకు బడ్జెట్ కేటాయింపులు అని, అన్ని నియోజకవర్గాలకు నిధులు కేటాయించాలని అన్నారు. సమస్యలు పక్కదారి పట్టించేందుకే తీర్మానాలు చేస్తున్నారని విమర్శించారు.

ఎకరాకు రూ.25వేల నష్ట పరిహారం ఇవ్వాలి

సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

అకాల వర్షాలు, వరదల వల్ల నీట మునిగిన జిల్లాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిర్పూర్ బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. పంటలు నీట మునిగిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టడం లేదన్నారు. ఉత్తర తెలంగాణలో పత్తి పంట నీట మునిగిందని, చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాల వల్ల రోడ్లు పూర్తి దెబ్బతిన్నాయని తెలిపారు. ఎకరానికి రూ.25వేల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై అసెంబ్లీలో చర్చించకపోవడం సరికాదన్నారు.

రెండు పంట సీజన్లలోనూ పీఎం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయని అసమర్థతత ప్రభుత్వం కాంగ్రెస్ అని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలు, వరదల మూలంగా గోదావరి పరివాహన ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని వెంటనే లెక్కించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి అసెంబ్లీలో తీర్మానాలు చేస్తోందని, గతంలో కేంద్రం సహకారంతో ఓఆర్ఆర్ నిర్మించుకున్నామని అన్నారు. ఆర్ఆర్ఆర్ కోసం రూ.30వేల కోట్లు ఇచ్చినా కేంద్రాన్ని తులనాడుతున్నారని అన్నారు. పదేండ్ల కిందట ఆదిలాబాద్ జిల్లాలో ఒక్క కేంద్రీయ విద్యాలయం ఉంటే.. తర్వాత నాలుగు మంజూరు చేశారన్నారు. కేంద్రం నుంచి నిధులు వస్తే వాటిని పక్కదారి పట్టిస్తున్నారన్నారు.

తెలంగాణలో క్రీడలకు ప్రాధాన్యత కరువు : ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా

కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తుంటే, తెలంగాణలో క్రీడలకు తగిన ప్రాధాన్యత కల్పించడం లేదని నిజామాబాద్ (అర్బన్) ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా అన్నారు.

జిల్లాల్లో క్రీడలకు సౌకర్యాలు లేవన్నారు. కోచ్‌లు లేకుండానే క్రీడాకారులు ప్రాక్టీస్ చేస్తున్నారని తెలిపారు. నిజామాబాద్‌లోని రాజారాం స్టేడియానికి సౌకర్యాలు కల్పించాలని, ప్రెస్‌క్లబ్ పక్కన ఉన్న రెండెకరాల్లో మినీ స్టేడియం నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో మినీ స్టేడియాలు ఏర్పాటు చేయాలని, మిగిలిన ఆటలకు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదల తట్టుకోలేక నిందలు వేస్తున్నారని, దేశంలో అన్ని రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇస్తుందని అన్నారు.

పూర్తిస్థాయి పద్దు రూ.2.90 లక్షల కోట్లు?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వాస్తవాలకు అనుగుణంగా బడ్జెట్‌ను ప్రవేశపెడతామంటూ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క చెప్పిన నేపథ్యంలో... రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2.90 లక్షల కోట్లతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను గురువారం శాసనసభ, మండలికి సమర్పించనుంది. ఈ పద్దుకు ఆమోదముద్ర వేసేందుకు వీలుగా ఉదయం 9 గంటలకు సీఎం రేవంత్ అధ్యక్షతన అసెంబ్లీలోని కమిటీ హాల్-1లో మంత్రివర్గం భేటీ కానుంది. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన మండలిలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆ తర్వాత ఉభయ సభలు వాయిదా పడనున్నాయి. శుక్రవారం సెలవు ఆ రెండింటికీ సెలవు ప్రకటించారు. శనివారం తిరిగి అసెంబ్లీ, మండలి ప్రారంభమవుతాయి. ఆ సందర్భంగా బడ్జెట్‌పై చర్చను చేపడతారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి విదితమే. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్‌కు వెళ్లాయి. రేవంత్ సర్కార్ ప్రతిపాదించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కాలపరిమితి ఈనెల 31తో ముగియనుంది.



అందువల్ల మిగిలిన ఏడు నెలలకు పూర్తిస్థాయి పద్దును ప్రతిపాదించాల్సి ఉంది. అందువల్ల ప్రభుత్వం బడ్జెట్‌ను సమర్పించేందుకు కసరత్తులు పూర్తి చేసింది. మరోవైపు ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ అప్పటి నుంచి ఇప్పటి వరకూ అయిన జమా ఖర్చులను ప్రభుత్వం తన పూర్తి స్థాయి బడ్జెట్‌లో చూపించాల్సి ఉంటుంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈసారి బడ్జెట్‌లో సింహభాగం వ్యవసాయం, సాగునీటి పారుదల రంగాలకే కేటాయించే అవకాశముంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులు, వాటికి వడ్డీలు, వివిధ కార్పొరేషన్ల పేరుతో తెచ్చిన రుణాలకు సంబంధించిన అంశాలను కూడా పద్దులో ప్రస్తావించనున్నారు. పేరుకు పోయిన రూ.40 వేల కోట్ల బకాయిలను కూడా పద్దులో ఏకరువు పెట్టనున్నట్టు తెలిసింది. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, సహాయాలపై గంపెడాశలు పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక మంత్రి నిర్మలమ్మ రిక్త హస్తమిచ్చారు. ఈ నేపథ్యంలో కీలక రంగాలు, పథకాలు, కార్యక్రమాలకు నిధులను సర్దుబాటు చేయటం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కత్తిమీద సామే కానుంది. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రతిపాదించబోయే పూర్తిస్థాయి బడ్జెట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

నేడు సభకు కేసీఆర్...?

ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఇప్పటి వరకూ శాసనసభకు హాజరు కాలేదు. గత డిసెంబరులో అనారోగ్య కారణాలతో సమావేశాలకు రాలేకపోయిన ఆయన, ఆ తర్వాత ఫిబ్రవరిలో నిర్వహించిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలకు సైతం డుమ్మా కొట్టారు.

దీంతో ఆయనపై తీవ్ర విమర్శలొస్తున్నాయి. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై రెండు రోజులైనా కేసీఆర్ జాడ లేదు. ఆయన గురువారం కచ్చితంగా సభకు హాజరవుతారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఆయన వస్తారా? లేదా? అన్నది వేచి చూడాలి.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు రూ.8 పైసలు కూడా రాలేదు

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 ఎంపీ సీట్లిస్తే, కేంద్ర బడ్జెట్ నుంచి రూ.8 పైసలు కూడా తీసుకురాలేకపోయారని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మాట్లాడారు. రెండు జాతీయ పార్టీలు తెలంగాణకు అన్యాయం చేశాయన్నారు. కాంగ్రెస్ బృందం కేంద్ర మంత్రులను కలిసినా బడ్జెట్‌లో తెలంగాణ పేరే ఎత్తలేదనీ, ఈ విషయంపై అసెంబ్లీలో తీర్మానం చేస్తామంటూ సీఎం రేవంత్‌రెడ్డి కొత్త నాటకానికి తెర లేపారన్నారు. రాజకీయ కుట్రలను ఎదుర్కోవడం బీఆర్ఎస్‌కు కొత్తేమీ కాదన్నారు. అఖిలపక్షం సమావేశంలో పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ వారి హక్కుల కోసం మాట్లాడితే, కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. గడిచిన పదేండ్లలో కేంద్రం తెలంగాణకు ఒక్క పైసా ఇవ్వకపోయినా, సీఎం కేసీఆర్ స్వశక్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి అనేక వాగ్దానాలు చేసి అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు.

తెలంగాణకు అన్యాయం : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు రూ.15వేల కోట్లిచ్చి, తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. రెండు జాతీయ పార్టీల ఎంపీలను తెలంగాణ ప్రజలు గెలిపిస్తే, నిధులు తీసుకురావడంలో వారు విఫలమయ్యారని, బడ్జెట్‌పై తెలంగాణ ఎంపీలు ఎందుకు నిరసన తెలియజేయలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో కాంగ్రెస్, బీజేపీని నిలదీస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో పర్యటించి సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి సరిపోయే నిధులను కూడా తీసుకురాలేకపోయారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు 'సున్నా' ఎంపీ సీట్లిస్తే, కేంద్ర బడ్జెట్‌లో కూడా తెలంగాణకు 'సున్నా' నిధులు వచ్చాయని, అదే 16 మంది బీఆర్ఎస్ ఎంపీలు ఉంటే అధిక నిధులు వచ్చేవన్నారు.

కాంగ్రెస్ డ్రామాలు బంద్ చేసి నిధుల కోసం కొట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని చెప్పారు. ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి.. చేయకుండా పేపర్ యాడ్స్ ఇచ్చారని విమర్శించారు. ఎప్పటికైనా మాజీ సీఎం కేసీఆరే తెలంగాణకు శ్రీరామ రక్ష అన్నారు.

సభలో నవ్వులు పూయించిన భట్టి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనసభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నవ్వులు పూయించారు. సమావేశాల రెండోరోజైన బుధవారం ప్రశ్నోత్తరాలు, ఆ తర్వాత కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధుల కేటాయింపులో జరిగిన అన్యాయాన్ని ముక్తకంఠంతో ఖండిస్తూ అధికార పార్టీ ప్రవేశ పెట్టిన తీర్మాణంపై వాడి వేడి చర్చ జరిగింది. సీఎం, మంత్రులు, కేటీఆర్, హరీష్‌రావుల మధ్య తీవ్ర వాదోపవాదాలు, వ్యక్తిగత విమర్శలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో వాతావరణాన్ని చల్లబర్చేందుకు డిప్యూటీ సీఎం భట్టి హరీష్‌రావుపై సభలో సెటైర్లు వేశారు. "ఇది మాట్లాడు..అది మాట్లాడు అంటూ హరీష్‌రావు చిట్టీలు అందిస్తున్నారు. అధ్యక్షా.. ఇదెక్కడి న్యాయం. నేను డిప్యూటీ సీఎం కాబట్టి, నాకు చిట్టీలు అందిస్తున్నారు అంటే ఒక అర్థముంది. బీఆర్ఎస్ సభ్యులతో పాటు డాక్టర్ హరీష్‌రావు బీజేపీ సభ్యులకు చిట్టీలు అందిస్తున్నారు" అని అనడంతో సభలో పెద్ద ఎత్తున నవ్వులు విరిశాయి.



రైతులకు రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యాదగిరి గుట్ట లడ్డూలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాసనసభ ఆవరణలో అందించారు.

తండాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

- ప్రశ్నోత్తరాల్లో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తండాల్లో తాగునీటి, రవాణా సౌకర్యాలు కల్పిస్తామనీ, పాఠశాలలు ఏర్పాటు చేయిస్తామని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రతి తండా నుంచీ మండల కేంద్రానికి బీటీ రోడ్లు వేయిస్తామని సభాముఖంగా హామీనిచ్చారు. మండలం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్లు, జిల్లాల నుంచి హైదరాబాద్‌కు నాలుగు వరుసల రహదారులను వేయిస్తామని ప్రకటించారు. బుధవారం అసెంబ్లీలో తండాలు గ్రామ పంచాయతీలుగా ఉన్నతీకరణ అనే అంశంపై క్వశ్చన్ అవర్‌లో సభ్యులు రామ్‌చందర్‌నాయక్, బీర్ల అయిలయ్య, వంశీకృష్ణ అడిగిన ప్రశ్నలకు మంత్రి సీతక్క సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..తన నియోజకవర్గంలోని బొమ్మరాసుపేట మండలంలో 72 తండాలుంటే చాలా వాటికి కనీసం రోడ్లు కూడా లేవనీ, విద్యుత్ సౌకర్యం లేనివి కూడా ఉన్నాయని ప్రస్తావించారు. రాష్ట్రంలోని తండాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి తమ ప్రభుత్వం ప్రణాళికాయుతంగా ముందుకెళుతుందని చెప్పారు.

పంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా మార్చేందుకు కృషి : సీతక్క



రాష్ట్రంలో 1936లో భూ సర్వే జరిగిందనీ, ఆ తర్వాత రెవెన్యూ జీపీలు ఏర్పడలేదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ(సీతక్క) తెలిపారు. కొత్త రెవెన్యూ గ్రామాల ఏర్పాటుపై రెవెన్యూ శాఖతో చర్చిస్తామన్నారు. రెవెన్యూ గ్రామాలుగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయాలనే విజ్ఞప్తులు వస్తున్నాయనీ, వాటినీ పరిశీలిస్తామని చెప్పారు. పంచాయతీలకు కేంద్ర గ్రాంట్లతో సమానంగా ఎస్ఎఫ్‌సి నుంచి నిధులు కేటాయిస్తున్నామన్నారు. ఐదు లక్షల రూపాయల లోపు ఆదాయమున్న పంచాయతీలకు అదనంగా రూ.5 లక్షలు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 1851 జనావాసాలు, తండాలను గ్రామపంచాయతీ మార్చారని తెలిపారు.

పాఠశాలల సమయాల్లో బస్సులను నడుపుతాం : పొన్నం



ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు వెళ్లివచ్చేందుకు అనుకూలంగా గ్రామాల్లో ఆర్టీసీ బస్సులను తిప్పేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హామీనిచ్చారు. పాఠశాలలు, కళాశాలల బస్సుల ఫిట్‌నెస్‌ను ప్రతిఏటా చేస్తున్నామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ప్రశ్నోత్తరాల సమయంలో 'పాఠశాలలు, కళాశాల బస్సుల ఫిట్‌నెస్ తనిఖీలపై సభ్యులు మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆది శ్రీనివాస్, వాకిటి శ్రీహరి అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానాలు చెప్పారు. విద్యాసంస్థల బస్సులపై ఆయా సంస్థల పేర్లు, ఫోన్ నెంబర్లు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సంతాప ప్రతిపాదనలు..రెండు నిమిషాల మౌనం

ఇటీవలి కాలంలో మరణించిన చెన్నూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు, నాంపల్లి మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ విరాసత్ రసూల్ ఖాన్, నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే ధర్మపురి శ్రీనివాస్, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రమేశ్ రాథోడ్‌లకు శాసనసభ సంతాపం ప్రకటించింది. సంతాప ప్రతిపాదనలను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చదివి వినిపించారు. నలుగురు మాజీ ఎమ్మెల్యేల మృతికి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సభ్యులంతా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

వాయిదా తీర్మానాలను తిరస్కరించిన స్పీకర్

రాష్ట్రంలో వర్షాలు, వరదలు, పంట నష్టం అంశంపై బీజేపీ సభ్యులు పాల్వాయి హరీశ్‌బాబు ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు.

నిరుద్యోగులు, జాబ్ క్యాలెండర్ అంశంపై బీఆర్ఎస్ సభ్యులు కేటీఆర్ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని కూడా ఆయన తిరస్కరించారు.



సామాజిక విప్లవ కవి జాషువా

- ఘనంగా వర్ధంతి వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సామాజిక సమానత్వం కోసం కలం యుద్ధం చేసిన విప్లవ కవి గుర్రం జాషువా నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు అన్నారు. బుధవారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జాషువా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గబ్బిలం, తిరదౌసి వంటి కావ్యాలు రాసి సమాజంలో వేల సంవత్సరాలుగా ఉన్న కుల అసమానతలపై యుద్ధం చేశారని కొనియాడారు. మూఢవిశ్వాసాలు, అసమానతలు సమాజంలో తరతరాలుగా కొనసాగడం వల్లే దేశంలో పేదరికం పెరిగిందని జాషువా పద్యాల్లో కనిపిస్తాయన్నారు. నేటికీ కొనసాగుతున్న కుల వివక్ష, అంటరానితనాన్ని రూపుమాపడానికి యువతరం ఒక సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్ రజనీకాంత్ రాష్ట్ర కమిటీ సభ్యులు జే రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు

అసమానతలపై గళమెత్తిన జాషువ

సమాజ సంస్కరణకు సాహిత్యాన్ని ఆయుధంగా ఎంచుకుని అసమానతలపై గళమెత్తిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని పలువురు వక్తలు కొనియాడారు. తెలంగాణ సాహితి - టీపీఎస్కే ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మహాకవి గుర్రం జాషువ 53వ వర్థంతి సభ తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తంగిరాల చక్రవర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ప్రముఖ కవి మాస్టర్‌జీ మాట్లాడుతూ తక్కువ కులంగా భావించబడ్డ కులంలో జన్మించినందున అనేక అవమానాలు ఎదుర్కొన్నారని వాఖ్యానించారు. ఛీత్కారాలు ఎదురైన చోటే తన కవిత్వం ద్వారా జాషువా సత్కారాలు పొందారని అన్నారు. తెలంగాణ ప్రాచ్య కళాశాల పూర్వ ప్రధానాచార్యులు మోతుకూరు నరహరి మాట్లాడుతూ తిరుపతి వేంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రి జాషువాకు గండపెండేరం తొడిగారని గుర్తు చేశారు. సామాజిక అసమానతలను, సాంఘిక దురాచాలను తన రచనల ద్వారా చీల్చి చెండాడారని అన్నారు. ఈ సభలో టీపీఎస్కే రాష్ట్ర నాయకులు జి.రాములు, భూపతి వెంకటేశ్వర్లు, తెలంగాణ సాహితి రాష్ట్ర నాయకులు అనంతోజు మోహన్ కష్ణ, సలీమ, రేఖ తదితరులు పాల్గొన్నారు.

గోదాంలో భారీ అగ్ని ప్రమాదం

- పరిస్థితి విషమించి తండ్రీ కూతురు మృతి
- మరో ఇద్దరి పరిస్థితి విషమం
- హైదరాబాద్ జియాగూడలో ఘటన

నవతెలంగాణ - ధూల్‌పేట్

హైదరాబాద్ జియాగూడలోని ఓ భవనంలోని గోదాములో మంగళవారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి తీవ్రగాయాలు కాగా.. వారిలో తండ్రీకూతురు పరిస్థితి విషమించి మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఈ ఘటన కూల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. ధనంజయ అనే వ్యక్తి సోఫా ఫర్నీచర్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. జియాగూడ వెంకటేశ్వనగర్‌లో 4 అంతస్తుల భవనంలో కింద గోడౌన్ ఉంది. అక్కడ సోఫా ఫర్నీచర్ తయారు చేసి నాంపల్లి ప్రాంతంలో ఉన్న దుకాణానికి తీసుకెళ్లి అమ్మేవాడు. ఈ తయారీ గోడౌన్‌లో పని చేస్తున్న శ్రీనివాస్(40), అతని భార్య నాగరాణి, 5వ తరగతి చదువుతున్న వారి కూతురు శివప్రియ(10), ఆరేండ్ల హరిణి అక్కడే గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఒక రూంలో నివాసం ఉంటున్నారు. సోఫాలో ఉపయోగించే మేటీరియల్‌ను యజమాని వారి రూంలోనే పెట్టాడు. అయితే, మంగళవారం అర్ధరాత్రి అందరూ నిద్రలోకి జారుకున్నాక ఆ భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న గోదాంలో ఒక్కసారిగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగాయి. దాంతో వారు కేకలు వేశారు. స్థానికులు శ్రీనివాస్ కుటుంబాన్ని కాపాడారు. అయితే, నలుగురికీ తీవ్రగాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అపార్టుమెంట్ మొదటి, రెండో అంతస్తుల్లో ఉన్న 20 మందిని రక్షించారు. గాయాలైన నలుగురిని ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా తండ్రీకూతురు శ్రీనివాస్, శివప్రియ పరిస్థితి విషమించి మృతిచెందారు. తల్లి, చిన్న కూతురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ముందు
కాంట్రాక్టర్ల ఆందోళన

- బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్
- అసెంబ్లీకి ముట్టడికి ప్రయత్నం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం హై టెన్షన్ నెలకొంది. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలంటూ కాంట్రాక్టర్లు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం ముందు ఆందోళనకు దిగారు. గత సంవత్సరం ఏప్రిల్ నుంచి ఈ సంవత్సరం మే వరకు చేసిన పనులకుగానూ రూ.1200 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా గత ఏడాది నవంబర్ 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన పనులు రూ.20 కోట్లు, ఇటీవల పార్లమెంటు ఎన్నికల సందర్భంలో చేసిన పనుల బిల్లులు మరో రూ.20 కోట్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. మొత్తం రూ.1240 కోట్లు వెంటనే చెల్లించాలంటూ మంగళవారం నుంచి కాంట్రాక్టర్లు ఆందోళన బాట పట్టిన సంగతి తెలిసిందే. బుధవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన కాంట్రాక్టర్లు జీహెచ్ఎంసీ నుంచి అసెంబ్లీ ముట్టడికి వెళ్లాలని నిర్ణయించారు. జీహెచ్ఎంసీలో ఉన్న కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అదే సమయంలో ఎదురుకావడంతో ఇరువురి మధ్య వాగ్వాదం, ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు వారికి నచ్చజెప్పారు.

వర్షం సహాయక చర్యలను సైతం బహిష్కరిస్తాం

పెండింగ్ బిల్లులను చెల్లించకపోతే వర్షం సహాయక చర్యలను సైతం బహిష్కరిస్తామని కాంట్రాక్టర్లు హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 14 నెలలుగా బిల్లులు క్లియర్ కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో కొంత మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. వడ్డీలకు తెచ్చి, బంగారం ఆభరణాలు సైతం తాకట్టు పెట్టి నగరంలో రూ. 1200 కోట్లకుపైగా విలువగల పనులను చేశామని, ఈ క్రమంలో చాలామంది కాంట్రాక్టర్లు అప్పుల్లో కూరుకుపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం తమ సమస్యను పట్టించుకోవట్లేదన్నారు. బకాయిలు వెంటనే చెల్లించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

రాష్ట్రానికి మొండి చేయి

కేంద్ర బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడీవేడిగా చర్చ

- సీఎం వర్సెస్ కేటీఆర్.. ఒకరిపై ఒకరు తీవ్ర స్థాయిలో విమర్శలు
- సబ్జెక్ట్‌కు పరిమితమై మాట్లాడాలని కేటీఆర్‌కు డిప్యూటీ సీఎం భట్టి సూచన

నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం మొండి చేయి చూపిందనీ, రాష్ట్ర విభజన చట్టంలో పొందుపర్చిన అంశాలకు భిన్నంగా కేటాయింపులు చేసిందనీ, ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎనిమిది మంది బీజేపీ ఎంపీలుండి కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించుకోలేక పోయామని ఇది ఫెడరల్ స్ఫూర్తికి పూర్తి విఘాతమని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై బుధవారం శాసన సభలో ఆయన చర్చ ప్రారంభించారు. ప్రజాస్వామ్యయుతంగా చర్చించిన అనంతరం అవసరాన్ని బట్టి తీర్మానం చేద్దామని చెబుతూ బడ్జెట్‌లో రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని వివరించారు. దీనిపై కేటీఆర్ మాట్లాడుతూ గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, మోడీ ప్రభుత్వం రాష్ట్రం పట్ల వ్యవహరించిన తీరును ఏకరువు పెట్టారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పదం లేకపోవటానికి అక్కడ బీఆర్ఎస్ ఎంపీలు లేకపోవటమేనని చెప్పారు. దీంతో ఎనిమిదీ ప్లస్ ఎనిమిది గుండుసున్నా అని తేలిందని విమర్శించారు. కాంగ్రెస్‌కు బీజేపీ తత్వం ఇప్పటికైనా బోధపడినందుకు సంతోషమని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి పట్ల మోడీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా అనేక పోరాటాలు చేశామని చెప్పారు.



ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య వాడీవేడిగా చర్చ జరిగింది. సీఎం మాట్లాడుతూ అవగాహనా రాహిత్యంతో కేటీఆర్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. కీలక చర్చ జరుగుతున్నప్పుడు బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ సభకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. దీనిపై కేటీఆర్ మాట్లాడుతూ ' మాకు జవాబు చెప్పండి చాలు..మీ స్థాయికి కేసీఆర్ అవసరం లేదు' అని వ్యాఖ్యానించటంతో సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రి పేరు చెప్పుకుని నేను సీఎం కాలేదని చెప్పారు. కింది స్థాయి నుంచి ఎదిగి సీఎంను అయ్యానన్నారు. కేటీఆర్ మేనేజ్‌మెంట్ కోటాలో వచ్చారని అనుకున్నాను. కానీ.. ఆయన అబ్సెంట్ ల్యాండ్ లార్డ్ అని తేలిందన్నారు. ఆ వెంటనే కేటీఆర్ స్పందిస్తూ 'రేవంత్ పేమెంట్ కోటాలో సీఎం అయ్యారని మేమూ అనొచ్చు' అని వ్యాఖ్యానించారు. దీనిపై రేవంత్ ఫైర్ అయ్యారు. మొన్న బీఆర్ఎస్ నేతలు ఢిల్లీ వెళ్లి చీకట్లో మాట్లాడుకుని వచ్చారని వ్యాఖ్యానించారు. పదేండ్ల పాలనలో రాష్ట్రం దివాళా తీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని దివాళా తీయించిన బీఆర్ఎస్.. దేశాన్ని దివాళా తీయించిన మోడీకి అన్ని సందర్భాల్లో మద్దతు పలికారని చెప్పారు. 2018లో పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానం పెడితే మోడీకి మద్దతిచ్చేందుకు సభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసిందని గుర్తు చేశారు. 2019లో ప్రవేశపెట్టిన ఆర్టీఐ సవరణ చట్టానికి మద్దతుగా బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సంతోష్ ప్రత్యేక విమానంలో వెళ్లి ఓటింగ్‌లో పాల్గొన్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. అసెంబ్లీ సాక్షిగా నోట్ల రద్దును కేసీఆర్ స్వాగతించారన్నారు. గొప్ప నిర్ణయమని పొగడ్తలతో ముంచెత్తింది మీరు కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రపతి ఎన్నిక, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బీజేపీకి అండగా నిలబడింది బీఆర్ఎస్ కాదా?అని నిలదీశారు. ట్రిపుల్ తలాక్ విషయంలోనూ బీజేపీకి అనుకూలంగా ఉండేలా



బీఆర్ఎస్ వ్యవహరించిందని గుర్తు చేశారు. రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ ఎన్నిక విషయంలోనూ బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు పలికింది నిజం కాదా? అని ప్రశ్నించారు. సాగు చట్టాల విషయంలోనూ బీఆర్ఎస్ బీజేపీకి అండగా నిలిచిందని చెప్పారు. కేంద్రం నుంచి నిధులు కాదు.. మోడీ ప్రేమ ఉంటే చాలు అని మెదక్ సభలో ఆనాడు తెలంగాణ ప్రజల సాక్షిగా మోడీ సమక్షంలో కేసీఆర్ మాట్లాడింది నిజం కాదా? అని ప్రశ్నించారు. అదానీ, అంబానీలతో చీకట్లో కుమ్మక్కయ్యే అవసరం మాకు లేదని చెప్పారు. సభ నిర్వహించేది గాలి మాటలు మాట్లాడటానికి కాదని ఫైర్ అయ్యారు. రాష్ట్రం దివాళా తీయడానికి కారణం బీఆర్ఎస్ పదేండ్ల పాలన అని విమర్శించారు. ప్రతీ శాఖలో బిల్లులన్నీ పెండిగ్‌లో పెట్టారన్నారు. విద్యుత్‌పై రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక విధానమే లేదన్నారు. రూ. ఏడు లక్షల కోట్లు అప్పు చేసి వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదన్నారు. అన్ని శాఖల పరిస్థితి అదే రకంగా ఉందన్నారు. దీన్ని చూసే ప్రజలు తీర్పునిచ్చారని గుర్తు చేశారు. ఇంకా అహంకారంతో ఇతరులను కించపరిచేలా మాట్లాడటం మంచిది కాదని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో గుండుసున్నా వచ్చినా మీ బుద్ధి మారకపోతే ఎలా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకుని తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం ముందుకు రావాలని కోరారు.

దీనిపై కేటీఆర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన చర్చను సమర్థిస్తున్నట్టు తెలిపారు. విభజన సమయంలో తెలంగాణ హక్కుల కోసం ఎంతగానో పోరాడామని చెప్పారు. రాష్ట్ర హక్కులు ఎవరు హరించినా వారి మెడలు వంచుతామన్నారు. యాచిస్తే ఏమీ రాదు.. శాసించి సాధించుకోవాలని ప్రొఫెసర్ జయశంకర్ చెప్పిన విషయాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఢిల్లీ తత్వం ఇంత కాలానికి కాంగ్రెస్‌కు బోధపడటం సంతోషమన్నారు. రాష్ట్రం పట్ల కేంద్రం వివక్షను ఎండగట్టడంలో బీఆర్ఎస్ సహకరిస్తుందని చెప్పారు. కేంద్రం సహాయం చేయకపోయినా రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. కేంద్రం తెచ్చిన అన్ని బిల్లులకు మేం మద్దతు ఇవ్వలేదన్నారు. చీకటి ఒప్పందాలు మాకు అలవాటు లేదన్నారు.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంతి భట్టి విక్రమార్క మాట్లాడుతూ కేటీఆర్ కేంద్ర బడ్జెట్‌పై మాట్లాడుతారనుకుంటే..ఈ సబ్జెక్ట్‌కు సంబంధం లేని విషయాలు మాట్లాడుతు న్నారని గుర్తు చేశారు. సభనే కాదు.. రాష్ట్ర ప్రజలను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికే పలు సార్లు గుర్తు చేశామని తెలిపారు. అయినా..తీరు మార్చుకోవటం లేదన్నారు. ఆవు కథలా పదేపదే చెప్పిందే చెబుతున్నారన్నారు. 'తమకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమ న్నారు. హైదరాబాద్ పవర్ సర్కిల్‌ను ప్రయివేట్ వాళ్లకు ఇస్తున్నట్టు ఎక్కడా చెప్పలేదన్నారు. ఎవరో పత్రికల్లో రాసిన దాన్ని పట్టుకుని సభలో మాట్లాడితే ఎలా? అని ప్రశ్నించారు. సింగరేణి అంశంపై చర్చించేందుకు మేం సిద్ధంగా ఉన్నామన్నారు.

సమాఖ్య వ్యవస్థకు విఘాతం

(మొదటిపేజీ తరువాయి)

వ్యవహారాల మంత్రిగా కూడా మీరు పని చేశారు. అయినా ఈ ప్రాక్టీస్ బాగా లేదంటూ వ్యాఖ్యానించారు. అయినా ఎమ్మెల్యేలు అలాగే ఉండటంతో సస్పెన్షన్‌కు రంగం సిద్ధం చేస్తుండగా హరీశ్‌రావు జోక్యం చేసుకుంటూ మీరిచ్చిన మాట మేరకు కూర్చుంటామంటూ వెనక్కి తగ్గడంతో వివాదం సద్దుమణిగింది.

యూపీకే నిధులెక్కువ :సీఎం

కేంద్ర బడ్జెట్‌పై సీఎం రేవంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు. భారతదేశం రాష్ట్రాల సమాహారమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తున్నదన్నారు. దేశ తొలిప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ దేశాభివృద్ధికి బాటలు వేశారని చెప్పారు. వారి స్ఫూర్తితోనే ఇందిరాగాంధీ ఎన్నో సంస్కరణలను తీసుకొచ్చారని అన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఉక్కుమహిళగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఆ తర్వాత సోనియాగాంధీ నేతృత్వంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా దేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలిపేందుకు కృషిచేశారని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి కావాల్సినవన్నీ విభజన చట్టంలో పొందుపరిచి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని తెలిపారు. కానీ విభజన హామీలు అమలు చేయడంలో మోడీ ప్రభుతం నిర్లక్ష్యం చేసిందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మేం అధికారంలోకి రాగానే కేంద్ర పెద్దలను కలిసి అనేక విజ్ఞప్తులు చేశామని గుర్తుచేశారు. ఎవరి దయాదాక్షిణ్యాలతో నాకు ముఖ్యమంత్రి పదవి రాలేదనీ, ఎవరినో పెద్దన్న అంటే నాకు ఈ పదవి రాలేదని చెప్పారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం మూడు సార్లు ప్రధానిని కలిశాననీ, 18 సార్లు కేంద్ర మంత్రులను కలిశామని వివరించారు. పదే పదే తెలంగాణకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య స్ఫూర్తితోనే కలిశాం తప్ప, ఎవరి దగ్గరో వంగిపోవడానికో, లొంగిపోవడానికో కాదని వ్యాఖ్యానించారు. తెలంగాణపై కేంద్రానిది వివక్ష మాత్రమే కాదనీ, కక్ష పూరిత వైఖరని గుర్తు చేశారు. తెలంగాణ ఒక రూపాయి పన్ను చెల్లిస్తే తెలంగాణకు కేంద్రం ఇచ్చేది 43 పైసలే , అదే బీహార్‌కు రూ.7.26 పైసలని చెప్పారు. తెలంగాణ నుంచి రూ. 3.5 లక్షల కోట్లకుపైగా పన్నుల రూపంలో చెల్లిస్తే, కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చింది 1.68 లక్షల కోట్లు మాత్రమేనని వివరించారు. మన హక్కులు మనకు ఇవ్వకపోవడం వల్లే ఈ అంశంపై సభలో చర్చించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఐదు దక్షిణాది రాష్ట్రాలు కేంద్రానికి పన్నుల రూపంలో చెల్లిస్తున్నది రూ.22.26 లక్షల కోట్లనీ, కేంద్రం మాత్రం ఐదు రాష్ట్రాలకు తిరిగి ఇచ్చేది కేవలం రూ.6.42 లక్షల కోట్లేనని వ్యాఖ్యానించారు. అదే ఉత్తరప్రదేశ్‌కు మాత్రం రూ. 6.91 లక్షల కోట్లని చెప్పారు. ఐదు రాష్ట్రాలకు ఇచ్చే నిధుల కంటే యూపీకి చెల్లించేది ఎక్కువని తెలిపారు. ఇదీ కేంద్రం వివక్ష అని చెప్పారు. దేశం ఐదు ట్రిలీయన్ల ఎకానమీ సాధించాలంటే హైదరాబాద్ అభివృద్ధికి నిధులు ఇవ్వాలని ప్రధానికి స్పష్టంగా చెప్పామన్నారు. మూసీ అభివృద్ధికి, మెట్రో విస్తరణకు, ఫార్మా అభివృద్ధికి నిధులు కోరామన్నారు. ఐఐఎం, సైనిక్ స్కూల్ ఇవ్వాలని కోరినా పట్టించుకోలేదన్నారు. సభలో పార్టీలు, వ్యక్తుల ప్రయోజనాల కోసమే కొంత మంది మాట్లాడటం దారుణమన్నారు. అందరం ఏకతాటిపై ఉంటే కేంద్రం మెడలు వంచి నిధులు సాధించుకోవడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. రాష్ట్రాలకు న్యాయంగా దక్కాల్సిన వాటా దక్కడం లేదని గుర్తు చేశారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆఖరి నిమిషం వరకు ప్రయత్నం చేశామని చెప్పారు. తెలంగాణ హక్కులకు భంగం కలిగించినందుకు, నిధుల కేటాయింపులతో జరిగిన అన్యాయానికి నిరసనగా ఈనెల 27న జరిగే నిటిఅయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని సభలో ప్రకటించారు. రాజకీయాల కోసం రాజీపడేది లేదన్నారు. 2018లో పార్లమెంటులో అవిశ్వాస తీర్మానం పెడితే మోడీకి మద్దతుగా నిలిచేందుకు బీఆర్ఎస్ సభ నుంచి వాకౌట్ చేసిందని గుర్తు చేశారు.

2019లో ఆర్టీఐ సవరణ చట్టానికి మద్దతుగా బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు సంతోష్‌కుమార్ ప్రత్యేకవిమానంలో ఢిల్లీ వెళ్లి ఓటేశారని వివరించారు. అసెంబ్లీ సాక్షిగా పొగడ్తలతో ముంచెత్తింది మీరు కాదా ? అని సీఎం బీఆర్ఎస్ సభ్యులను ప్రశ్నించారు. రాష్ట్రపతి ఎన్నిక, ఉపరాష్ట్రపతి ఎన్నికలో బీజేపీకి అండగా నిలబడింది బీఆర్ఎస్ కాదా ? అన్నింట్లో మద్దతు పలికి పోరాటాలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ట్రిపుల్ తలాక్‌తోపాటు రాజ్యసభ డిప్యూటీ చైర్మెన్ ఎన్నిక విషయంలోనూ బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇచ్చిందన్నారు. సాగుచట్టాల విషయంలోనూ అలాగే చేశారని చెప్పారు. కేంద్రం నుంచి నిధులు కాదు, మోడీ ప్రేమ ఉంటే చాలు అని ఆనాడు తెలంగాణ ప్రజల సాక్షిగా కేసీఆర్ మాట్లాడారని అన్నారు. అదానీ, అంబానీలతో చీకట్లో కుమ్మక్కయ్యే అవసరం మాకు లేదన్నారు. సభను నిర్వహించేది గాలి మాటలు మాట్లాడటానికి కాదనీ, రాష్ట్రం దివాళా తీయడానికి కారణం బీఆర్ఎస్ పదేండ్ల పాలన అని విమర్శించారు. ప్రతి శాఖలోనూ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. మీరేం చేశారో చూసే ప్రజలు తీర్పు ఇచ్చారనీ, ఇంకా అహంకారంతో ఇతరులను కించపరిచేలా మాట్లాడం మంచిది కాదన్నారు. గుండుసున్నా వచ్చినా మీ బుద్ధి మారకపోతే ఎలా ? అని ప్రశ్నించారు. ఇప్పటికైకా పద్ధతి మార్చుకుని తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం ముందుకు రావాలని కోరుతున్నానని అన్నారు.

కేంద్రం తీరుపై రాష్ట్రాల పునరాలోచన

హక్కుగా రావల్సిన నిధుల్నీ ఇవ్వట్లేదు

- అంతిమంగా రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం
- దానిపై ప్రతిపక్షాల నుంచి ఆశించిన మద్దతు రాలేదు : కేంద్రబడ్జెట్‌పై అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రాలు పన్నులు పంపిస్తే, హక్కుగా రావలసిన వాటాలు ఇవ్వకుండా, దానిలో రాజకీయ ప్రయోజనాలు చూసుకుంటున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాలు కేంద్రం వైఖరిపై పునరాలోచన చేస్తున్నాయని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తమకు రావల్సిన వాటాలపై రాష్ట్ర ప్రభుత్వాలు ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాలే అందరి అంతిమ లక్ష్యం అయిఉండాలని అన్నారు. బుధవారం కేంద్ర బడ్జెట్‌పై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావల్సిన న్యాయమైన వాటా కూడా ఇవ్వకుండా వ్యవహరిస్తే, దానిపై అత్యంత ప్రజాస్వామ్యయుతంగా ప్రభుత్వం శాసనసభలో పెట్టిన చర్చకు ప్రతిపక్షాల నుంచి ఆశించిన మద్దతు రాలేదనిపిస్తుందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, బీజేపీకి రాష్ట్ర ప్రయోజనాలకంటే రాజకీయ ప్రయోజనాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ద్వారా ఏపీకి రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరానికి కేంద్రం నిధులు ఇస్తున్నట్టు ప్రకటించిందని చెప్పారు. అదే చట్టం తెలంగాణకు కూడా వర్తిస్తుందనే వాస్తవాన్ని విస్మరిస్తే ఎలాగని ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రానికి నిధులు ఇచ్చినందుకు తాము బాధపడట్లేదనీ, కానీ తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదని మాత్రమే ప్రశ్నిస్తున్నామన్నారు. కేంద్ర వివక్షపై బీఆర్ఎస్ గట్టిగా వాదిస్తుందని ఆశించామనీ, కానీ వారికి రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమయ్యాయని చెప్పారు. విభజన చట్టం ద్వారా హక్కుగా రావల్సిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు జాతీయ హోదా, ఐటిఐఆర్, బయ్యారం ఉక్కు కర్మాగారం, ఐఏఎం, నవోదయ స్కూల్స్, వరంగల్-హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్, హైదరాబాద్- నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్, మూసి ప్రక్షాళన- అభివృద్ధి, మెట్రో రైల్ విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణాలకు నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని స్వయంగా వెళ్లి కోరినా బడ్జెట్‌లో పైసా కూడా కేటాయించకపోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు కే తారకరామారావు చేసిన వ్యాఖ్యల్ని ఆయన ఖండించారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీతో కలవడం ఏంటని ప్రశ్నించారు. పదేండ్లు అధికారంలో ఉండి బీజేపీతో కలిసింది మీరేనంటూ ఎదురుదాడి చేశారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలనే డిమాండ్‌కే తాము కట్టుబడి ఉన్నామన్నారు. బొగ్గు వేలంపై కేంద్రమంత్రితో వేదిక పంచుకున్నప్పుడు కూడా ఇదే డిమాండ్‌ను అక్కడ వినిపించామని గుర్తుచేశారు. పార్లమెంటులో ఎమ్ఎమ్‌బీఆర్ చట్టానికి బీఆర్ఎస్ మద్దతు ఇచ్చి, బొగ్గు గనుల వేలానికి కారకులయ్యారని ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం లేకుండా అప్పటి యూపీఏ ప్రభుత్వం విభజన చట్టం రూపొందించిందనీ, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక, కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా రెండు లక్షల ఎకరాలు ఉన్న ఏడు మండలాలను ఆంధ్రలో విలీనం చేస్తే పదేండ్లు అధికారంలో ఉండి పట్టించుకోకుండా గాలికి వదిలేశారని విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడైనా అఖిలపక్ష నేతల్ని ఢిల్లీకి తీసుకెళ్లారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సీతా రామ ప్రాజెక్టును కట్టిందని చెప్పడం అర్థరహితమని అన్నారు. అంతకు ముందే ఉన్న ఇందిరా, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులు రూ.1,450 కోట్లతో పూర్తయ్యేవనీ, రీడిజైన్ పేరిట రూ.20 వేల కోట్లకు అంచనాలు పెంచి, రూ.8వేల కోట్లు ఖర్చు చేసి, ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.70 కోట్లతో వైరా ప్రాజెక్ట్, ఎస్ఎస్‌పిఎల్ కెనాల్ కు లింక్ చేసి పంట పొలాలకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. అఖిల పక్షంగా ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసి నిధులు అడుగుదామనే కనీస ఆలోచన కూడాప్రతిపక్షాలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు.

ప్రమోషన్లు ఇవ్వండి...బదిలీలు చేయండి

సీఎమ్‌డీకి తెలంగాణ విద్యుత్ ఇంజినీర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ ఇంజినీర్లకు ప్రమోషన్లు ఇచ్చి బదిలీలకు విధివిధానాలు రూపొందించాలని తెలంగాణ విద్యుత్ ఇంజినీర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎమ్ నెహ్రూ, ఎస్ భాస్కర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం విద్యుత్‌సౌధలో టీజీఎస్‌జెన్‌కో, ట్రాన్స్‌కో సీఎమ్‌డీ రొనాల్డ్‌రోస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 1999-2004 మధ్యకాలంలో రిక్రూట్ అయిన విద్యుత్ ఉద్యోగులకు జీపీఎఫ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఆర్టీఎస్-బీ స్థానంలో టీజీఎస్ జెన్‌కో ఆధ్వర్యంలో



రామగుండంలో మరో 800 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ నిర్మించాలని కోరారు. తమ విజ్ఞప్తుల పట్ల సీఎమ్‌డీ సానుకూలంగా స్పందించారనీ, ప్రభుత్వంతో మాట్లాడి తుది నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.

నేడు కాళేశ్వరానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బృందం గురువారం సాయంత్రం కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. శాసనసభ, శాసనమండలిలో బడ్జెట్ ప్రసంగాలు ముగిసిన వెంటనే బయలుదేరనున్నారు. మొదట కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్ (ఎల్ఎండీ)ను పరిశీలిస్తారు. రామగుండంలో రాత్రికి బస చేయనున్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు కన్నెపల్లి పంపు హౌజ్, ఆ తర్వాత 11 గంటలకు మేడిగడ్డ రిజర్వాయర్‌ను పరిశీలించనున్నారు. రాత్రి 7.24 గంటలకు తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

ఏపీలో ప్రజాస్వామ్యం ఉందా?

ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఏపీలో ప్రతిపక్ష పార్టీలపై రోజు రోజుకు దాడులు పెరుగుతుంటే, అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అమలులో ఉందా?.. అని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలోని మంత్రి లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోందని విమర్శించారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు, వైసీపీ కార్యకర్తలపై దాడులను నిరసిస్తూ బుధవారం ఇక్కడి జంతర్ మంతర్‌లో వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ధర్నా చేపట్టారు. శాంతి భద్రతల క్షీణత, దాడుల్లో గాయాలు పాలైనవారు, మరణించిన వారి ఫోటో, వీడియో ఎగ్జిబిషన్ గ్యాలరీ ఏర్పాటు చేశారు. ఈ ఆందోళనకు ఇతర పార్టీలు మద్దతు తెలిపాయి. అఖిలేశ్ యాదవ్, రాంగోపాల్ యాదవ్ (ఎస్పీ), సంజయ్ రౌత్, అరవింద్ సావంత్, ప్రియాంక చతుర్వేది (శివసేన), నదిముల్ హక్ (టీఎంసీ), తంబిదొరై (అన్నాడీఎంకే), తిరుమా వలవన్ (వీసీకే), రాజేంద్రపాల్ గౌతమ్ (ఆప్), అబ్దుల్ వాహబ్, హ్యారిస్ (ఐయుఎంఎల్) పార్టీల నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతోంద న్నారు.

రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత, గత 45 రోజులుగా అరాచక, ఆటవిక పాలన కొనసాగుతోందన్నారు. అంతులేని దారుణాలు జరుగుతున్నాయని, శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని పేర్కొన్నారు. యథేచ్ఛగా హత్యలు, దాడులు, ఆస్తుల విధ్వంసం జరుగుతోం దని, వైసీపీని అణగదొక్కడమే ప్రభుత్వ లక్ష్యం అయిందని విమర్శించారు. అందుకే హత్యలు, దాడులు, అకృత్యాలను ప్రోత్సహిస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో గత 45 రోజుల్లో 30 పైగా హత్యలు జరిగాయని, 300 మందిపై హత్యాయత్నాలు జరిగాయని అన్నారు. 560 చోట్లకు పైగా ప్రయివేటు ఆస్తులు, 490 చోట్లకు పైగా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. యథేచ్ఛగా 1,000కి పైగా దౌర్జన్యాలు, దాడులు జరిగాయని, చివరకు పంట తోటలను కూడా విధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. మంత్రి నారా లోకేష్ రెడ్‌బుక్ పేరుతో హోర్డింగ్‌లు పెట్టిస్తున్నారని, ఎవరెవరి మీద దాడుల చేయాలి, ఎవరిని ఎలా వేధించాలి పేర్కొంటున్నారని, రాష్ట్ర పోలీసులకు కూడా స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారని విమర్శించారు.

గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు, ఇలాంటివేమీ చేయలేదని, హత్యలు, దాడులు, ఆస్తుల విధ్వంసం చేయలేదని అన్నారు. ఎవరి ఇండ్లలోకి చొరబడి, వారిని వేధించలేదని, వారిపై దాడి చేయలేదని పేర్కొన్నారు.

మహిళా సంక్షేమాన్ని పట్టించుకోని కేంద్ర బడ్జెట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఐద్వా

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో మహిళల సంక్షేమాన్ని విస్మరించిందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణజ్యోతి, మల్లు లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో విమర్శించారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను మోడీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించిందని తెలిపారు. సంపన్న వర్గాల ప్రయోజనాలే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందని విమర్శించారు.

నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-వనస్థలిపురం

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. వనస్థలిపురం డివిజన్ శక్తి నగర్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ పరిశీలించి మాట్లాడారు. రాజిరెడ్డి రెడ్డి నగర్, వెంకటరమణ కాలనీ, శక్తి నగర్ కాలనీలకు అనుసంధానం చేస్తూ ఈ సీసీ రోడ్డును నిర్మిస్తుందన్నారు. కార్పొరేటర్ వెంట కాలనీల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-నాగోల్

రజక వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు కోరుతూ బుధవారం సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరం కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. వినతి అందజేసిన వారిలో రజక వృత్తిదారుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, వృత్తి సంఘాల రాష్ట్ర బాధ్యులు బొమ్మగాని ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర పార్టీ బాధ్యులు కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. బాల మల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డీజీ సాయిలు గౌడ్, రాష్ట్ర నాయకులు గోరుగాంటి కృష్ణ, చంద్రమోహన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

రోడ్డుపై వేసిన ఇనుప కంచెను తొలగించండి

- సీపీఐ(ఎం) నాయకుల డిమాండ్



నవతెలంగాణ - ఎల్బీనగర్

వనస్థలిపురంలో కబ్జా చేసిన రోడ్డుపై వేసిన కంచెను తొలగించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కీసర నర్సిరెడ్డి, సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనస్థలిపురంలోని క్రాంతి హిల్స్ కాలనీ నుండి హిల్ కాలనీకి వెళ్లేదారిని కొంతమంది కబ్జాదారులు అక్రమంగా మూసివేశారని ఆరోపించారు. మూసివేసిన రోడ్డుపై ప్రభుత్వ ఖర్చులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాలను ప్రభుత్వ అధికారులు వేశారని గుర్తుచేశారు. రెండు కాలనీల లే ఔట్స్ వేరు అని, లే ఔట్స్ లో రోడ్ లేదని చెప్పి 30 సంవత్సరాల నుండి ఉన్న రోడ్‌ను ఇనుప కంచె వేసి మూసివేశారని చెప్పారు. కబ్జాదారులు భయపడకుండా అక్కడ ప్రజల్ని భయాందోళనకు గురిచేసి రోడ్డు కబ్జా చేశారని మండిపడ్డారు. ఫెన్సింగ్ వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు లేకపోవడంతో ఒక కాలనీ నుండి మరో కాలనీకి వెళ్లాలన్నా వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, రోడ్డుపై వేసిన తొలగించాలని కోరారు. లేనియెడల ప్రజలందరినీ సమీకరించి ప్రజా పోరాటాలతో కంచెను తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ సర్కిల్ కార్యదర్శి సిహెచ్ వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు ఎం. వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డును పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణదేవరాయ నగర్‌లో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అంతేకాకుండా ఎత్తు పల్లాలను సరిచూసుకొని రోడ్డు వేయాలన్నారు. త్వరగా రోడ్డు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు.ఈ పరిశీలనలో జీహెచ్ఎంసీ ఏఈ నరేందర్ తేజ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, కాలనీ జనరల్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, అమరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరమణ, టెంపుల్ వైస్ ఛైర్మెన్ కృష్ణారావు, అశ్విన్, బీజేవైఎం సెక్రెటరీ సురేష్ కుమార్, సాయి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్

చాంపియన్‌గా సన్ రేస్ స్కూల్ విద్యార్థి



నవతెలంగాణ-సిటీబ్యూరో


యూసుఫ్‌గూడ కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన మొదటి అంతర్జాతీయ మార్షల్ ఆర్ట్స్ కరాటే విభాగంలో సన్ రేస్ స్కూల్ విద్యార్థి మనీషా రాజ్ గోల్డ్ మెడల్ సాధించినట్లు స్కూల్ ఛైర్మెన్ గిరిధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనీష్ రాజ్ ఏడు సంవత్సరాల వయసులో జూకుమైట్ విభాగంలో రజిత పతకం సాధించినట్లు తెలిపారు. చిన్నప్పటి నుండి విద్యార్థులు ఆటలు, విద్య పట్ల ఇష్టంతో సాధన చేస్తే ఎలాంటి లక్ష్యాలైన సాధిస్తారని అన్నారు. దీనికి విద్యార్థులు కఠోర శ్రమ, తల్లీదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వలన సుదీర్ఘ లక్షణాలను సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ బి చంద్రరావు, సన్ పవర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆగస్టు 26న ఛలో అసెంబ్లీ : ఏఐటీయూసీ నాయకులు



నవతెలంగాణ-హయత్ నగర్

ఆగస్టు 26న నిర్వహించనున్న ఛలో అసెంబ్లీని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. భవన నిర్మాణ కార్మిక సంఘం హయత్ నగర్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి ఎం.కృష్ణ అధ్యక్షతన హయత్‌నగర్‌లోని కార్మికుల అడ్డా పైన బుధవారం నిర్వహించిన సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మండల నిర్మాణ బాధ్యులు శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రామావత్ సక్రు హాజరై మాట్లాడారు. అనేక పోరాటాల ద్వారా కార్మికుల కోసం సాధించుకున్న 46 చట్టాలను మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా రద్దుచేసి నాలుకోడ్లుగా చేసిందన్నారు. దేశంలోని కార్మికులందరినీ బానిసలుగా చేయడమే లక్ష్యంగా కేంద్రం పెట్టుకుందన్నారు. నిర్మాణ రంగంలోని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. హయత్ నగర్‌లో ఉన్నటువంటి నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు గోల్కొండ నాగరాజు, రామకృష్ణ, స్వరూప పార్వతి, మునేందరు, గోపి, మల్లేష్, కవిత, రామచంద్ర అడ్డా కార్మికులు పాల్గొన్నారు.



రాక్ టౌన్‌లో సంచరిస్తున్న వీధి కుక్కలను పట్టుకొని నాగోలు డివిజన్‌లోని జంతు సంరక్షణ కేంద్రానికి తరలించారు.

నవతెలంగాణ-నాగోల్


నీటి నిల్వలు ఉండకూడదు :మణి



నవతెలంగాణ -వనస్థలిపురం

వర్షాకాల దృష్టా ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని ఎల్బీనగర్ సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ మణి సూచించారు. వనస్థలిపురం డివిజన్‌లోని ఎఫ్‌సిఐ కాలనీలో వివిధ కాలనీల అధ్యక్షులు, కార్యదర్శులతో ఎంటమాలజిస్ట్ మణి, ఎఫ్‌సిఐ కాలనీ ఉపాధ్యక్షుడు నరసింహారావు అధ్యక్షతన బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. ఖాళీ కొబ్బరి బొండాలు, పాత టైర్లు, వాడని కూలర్లు, మొదలగు వాటిలలో నీటిని నిల్వ లేకుండా చేసుకోవాలని సూచించారు. దోమల కాటు వలన డెంగీ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి ప్రతాపరెడ్డి, క్రిస్టియన్ కాలనీ అధ్యక్షుడు హరిచంద్ర రెడ్డి, హస్తినాపురం ఈస్ట్ పేస్ 3 అధ్యక్షులు సతీష్ గౌడ్, ఎంటమాలజీ సూపర్వైజర్ ఎస్ పెంటయ్య ఫీల్డ్ వర్కర్స్ ఎం రామకృష్ణ, నరేష్ కుమార్, మహేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు : డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర ఐటీ, పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వచ్చిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలను తెలియజేశారు. స్పందించిన మంత్రి వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు, మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసినట్టు డిప్యూటీ మేయర్ తెలిపారు. మంత్రి ఆదేశం మేరకు మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్, మేయర్ పారిజాత నర్సింహారెడ్డిలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించినట్టు పేర్కొన్నారు. పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారని అన్నారు. గతంలో మున్సిపల్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో శానిటేషన్ నిర్వహణ కోసం రూ.25లక్షల నిధులు కేటాయించి తీర్మానం చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని డివిజన్లలోని సమస్యలను పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు.



'విద్యకు 15శాతం నిధులు కేటాయించాలి'

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు 15శాతం నిధులు కేటాయించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు, బాలాపూర్ మండల సీపీఐ కార్యదర్శి నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ ఉన్నత పాఠశాల ఎదుట బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం విద్యలో వెనుకబడి పోయిందని పలు నివేదికలు సూచిస్తున్నాయని, జూన్‌లో పాఠశాలలు ప్రారంభించిన నేటికీ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చి 15 ఏండ్లు కావస్తున్నా అధిక శాతం పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ రెడ్డి విద్యకు అధిక నిధులు కేటాయించి.. ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దుతామన్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. 475 కే.జీ.బి.వీలలో దాదాపు 1లక్ష 15వేల మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. కానీ ఇక్కడ విద్యార్థులకు కనీస వసతులు లేవన్నారు. 850 సంక్షేమ హాస్టల్స్, 1523 గురుకుల పాఠశాల ఉన్నాయన్నారు. కానీ అన్ని దయనీయంగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందులో ఎక్కువ భాగం అద్దె భవనాల్లో నడుస్తున్నాయని, అక్కడ యుద్ధ ప్రతి ప్రాతిపాదికన ఈ భవనాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లుల కమిటీ అధ్యక్షురాలు కవిత, ఎం.వి.ఫౌండేషన్‌సభ్యులు ముకుందం, వెంకట్ స్వామి పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ల పాత్ర గొప్పది : వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-హయత్‌నగర్

రోడ్డు ప్రమాదాల నివారణలో ఆర్టీసీ డ్రైవర్ల పాత్ర ఎంతో గొప్పదని వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. హయత్ నగర్ 1,2 డిపోలలో బుధవారం నిర్వహించిన ప్రమాద రహిత వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్టీసీ డ్రైవర్లు నిబద్ధతో ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా క్రమశిక్షణతో బస్సులు నడుపుతున్నారని అన్నారు. రోడ్డు మీద జరిగే ప్రమాదాలను ముందే పసిగట్టి, ఎలాంటి ప్రమాదాలకు తావు ఇవ్వకుండా డ్రైవర్లు ప్రయాణికులను సురక్షితంగా వారి వారి గమ్యాలకు చేరవేస్తారని కొనియాడారు. అనంతరం విధి నిర్వహణలో ఎలాంటి ప్రమాదాలు చేయని డ్రైవర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్లు విజయ్, శ్రీనివాస్ రావు, సహాయ మేనేజర్లు విజయ కుమారి, రమాదేవి, ఉద్యోగులు మైస.నరేష్ పాల్గొన్నారు.


'దళితుడిపై దాడి చేయడం హేయమైన చర్య'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

నేటి ఆధునిక సమాజంలో కూడా కుల వివక్ష కొనసాగిస్తూ దళితులపై దాడులు చేయడం హేయమైన చర్య అని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేపి శ్రీధర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ కార్పొరేషన్ పరిధిలోని గాంధీనగర్ నివాసి అంతేడ్పుల మహేందర్ పై మూడు రోజుల కిందట అదే కాలనీకి చెందిన వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఎల్బీనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహేందర్‌ను బుధవారం నాయకులతో కలిసి ఆయన పరామర్శించి మాట్లాడారు. మహేందర్ భార్య దాడి చేసిన వారి వివరాలను తెలుపుతూ సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటివరకు పోలీసులు ఒక వ్యక్తిపై మాత్రమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. నాలుగున్నర సంవత్సరాల కిందట జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ సీటులో దళిత నాయకుడు మహేందర్ తనపై పోటీ చేశాడని, అతనిపై కక్షపూరితంగా స్థానిక కార్పొరేటర్ అనేక సందర్భాలలో ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని ప్రశ్నించారు. దొరల పాలనలో ఉన్నట్లు రాష్ట్ర పోలీసులు అనేక కేసులలో వివక్షచూపిస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల మంథనిలో జరిగిన బాలిక కేసు, వరంగల్లో జరిగిన ఎస్సై ఆత్మహత్య సంఘటనను గుర్తు చేశారు. మహేందర్ పై దాడి చేసిన ఐదుగురిపై కేసు నమోదు చేసి, రిమాండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోలీసుల వివక్షకు నిరసనగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. న్యాయం జరగని పక్షంలో అవసరమైతే జాతీయ ఎస్సీ కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు గూడూరు అంబేద్కర్, కాశీపేట శివాజీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండ్రు పురుషోత్తం, రాష్ట్ర కోశాధికారి బచ్చిగల్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుంటి భాస్కర్, జిల్లా కార్యదర్శి గుండె నాగార్జున బాబు, కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి, పోలే రాజు, చిత్రం శ్రీనివాస్, మల్లేష్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

15 ఏండ్లలోపు పిల్లలకు మెదడు వాపు టీకాలు



నవతెలంగాణ-హయత్‌నగర్

9 నెలల నుండి 15 ఏండ్లలోపు పిల్లలకు మెదడు వాపు టీకాలు తప్పని సరిగా వేయించాలని రంగారెడ్డి జిల్లా వైద్య అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2,57,000 పిల్లలు ఉన్నారని, నేటి నుంచి ఆగస్టు 25 వరకు టీకాలు వేస్తారని తెలిపారు. సుమారు 2500మంది ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్ వాడీ సెంటర్లు, పల్లె దావాఖానాలలో మెదడు వాపు టీకాలు వేస్తారని చెప్పారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా కాటమయ్య కంఠ మహేశ్వర స్వామి, సూరమాంబ అమ్మవార్లను కాంటెస్టెంట్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జూకంటి సురేష్ గౌడ్ కృష్ణంరాజు గౌడ్, మల్లేష్ గౌడ్, అరవింద్ గౌడ్, ధనరాజ్ గౌడ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, అచన శ్రీనివాస్ పాల్గొన్నారు. **నవతెలంగాణ-బడంగ్‌పేట్**



తెలంగాణ సాధనలో

ఉద్యోగులు త్యాగాలు మరువలేనివి



- రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డాక్టర్ రియాజ్
- టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో మర్యాదపూర్వక భేటీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ సాధనలో ఉద్యోగుల త్యాగాలను మరువరానివని, ఉద్యోగుల వల్లనే తెలంగాణ ఆవిర్భావం జరిగిందని రాష్ట్ర గ్రంథాయ సంస్థ చైర్మెన్ డాక్టర్ రియాజ్ కొనియాడారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘానికి నూతనంగా ఎన్నికయిన అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనిని (ముజీబ్) బుధవారం జిల్లా సంఘం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమకాలంలో ఉద్యోగులతో కలిసి పని చేసిన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ నూతన అధ్యక్ష, కార్యదర్శులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ రియాజని జగదీశ్వర్, డాక్టర్ ముజీబ్ ఘనంగా సన్మానించారు. డాక్టర్ రియాజ్ హయాంలో గ్రంథాలయ సంస్థ పూర్తిగా అభివృద్ధి చెంది దేశంలోనే ఆదర్శంగా ఉండాలని వారు అభిలాషించారు. ఈ కార్యక్రమంలో కేంద్రం సంఘం సహ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామారావు, నగర శాఖ అధ్యక్షులు కె.శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, నాల్గవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం జ్ఞానేశ్వర్, గంగాధర్, ధనరాజ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు

పండుగల ప్రాముఖ్యతపై బోధించడం అభినందనీయం

- కార్పొరేటర్ భారతమ్మ శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బడంగ్‌పేట్

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ పాఠశాలల్లోని విద్యార్థులకు అన్ని మతాల పండుగల ప్రాముఖ్యతపై బోధించడం అభినందనీయమని మల్లాపూర్ 14వ డివిజన్ కార్పొరేటర్ జెనిగ భారతమ్మ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్‌లోని గ్లోబల్ ట్రీ థ స్కూల్‌లో బోనాల పండుగ దాని ప్రముఖ్యతపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. తర్వాత పాఠశాల విద్యార్థులు పోతురాజుల వేశాధారణలతో, విద్యార్థినులు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అంకెల గారడిగా కేంద్ర బడ్జెట్ : దెంది శశిధర్ రెడ్డి



నవతెలంగాణ-హస్తినాపురం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడిలా ఉందే తప్ప.. తెలంగాణ రాష్ట్రానికి ఏ విధంగా ఉపయోగం లేదని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం దేశంలో లేదనే విధంగా కేంద్ర ప్రభుత్వ తీరు ఉందన్నారు. వివక్ష పూరిత కక్ష సాధింపు చర్యలతో రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. రీ బడ్జెట్ ప్రవేశపెట్టి రాష్ట్రానికి తగిన నిధులు ఇవ్వాలని కోరారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని రంగాల ప్రజలకు ఆరు గ్యారెంటీలను దశల వారీగా అమలు చేస్తున్నారని శశిధర్ రెడ్డి అన్నారు.

పలు చోట్ల ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - మీర్‌పేట్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను మీర్ పేట్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ చౌరస్తాలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో ఎన్నో పరిశ్రమలను తీసుకొచ్చి.. ఐటీ పరిశ్రమలతో హైదరాబాద్ నగరాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిన లీడర్ కేటీఆర్ అని కొనియాడారు. భవిష్యత్ తెలంగాణ రాష్ట్ర సారథి కేటీఆర్ అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యం దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు భూపెష్ గౌడ్, జనరల్ సెక్రెటరీ శ్రీను నాయక్, వైస్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు సునీతా బాల్ రాజ్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్స్ పంపిణీ



నవతెలంగాణ-హయత్‌నగర్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఆ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్, స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్, సీనియర్ నాయకులు జగదీష్ గౌడ్, రుద్ర యాదగిరి, నాయకులు, ఉద్యమకారులు, వార్డ్ ఏరియా కమిటీ మాజీ మెంబర్లు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న వాది హే ముస్తఫా కాలనీ 21వ వార్డులో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను కౌన్సిలర్ షేక్ పమీద అప్జల్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు స్వీట్లు , పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఖుబా కాలనీలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు షర్ఫుద్దీన్ హమీద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం షాహిన్ నగర్, ఎర్రకుంట, పహాడిషరీఫ్‌లలోని కూలీల అడ్డాపై కార్మికులకు స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేరాజ్ ఖాన్, బర్కత్ అలీ, అలీ మన్సురి, హుస్సేని, ఆరిఫ్, మక్దుం, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-అల్వాల్

కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారులకు మల్కాజిరిగి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అల్వాల్ ఎమ్మార్వో కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వంలో పేదింటి ఆడపిల్లల వివాహాలకు ఆర్థికంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కల్యాణలక్ష్మీతో పాటు అదనంగా తులం బంగారం ఇస్తామని చెప్పారని పేర్కొన్నారు. దానిని త్వరగా అమలుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయ కుమార్, కార్పొరేటర్లు విజయశాంతి శ్రీనివాస్ రెడ్డి, మీనా ఉపేందర్ రెడ్డి, నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, రమేష్, ఉపేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్ యాదగిరి గౌడ్, పరమేష్, శరణగిరి, జావేద్, అఫ్జల్, సాజిద్ బషీర్, పవన్, రేవంత్, శోభన్, సరిత, సులోచన తదితరులున్నారు.

మేడ్చల్ ఆర్టీసీ డిపోలో ప్రమాద రహిత వారోత్సవాలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ ఆర్టీసీ డిపోలో బుధవారం ప్రమాదరహిత వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ ట్రాఫిక్ సీఐ హనుమాన్ గౌడ్ హాజరై డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ వారోత్సవాలు నేటి నుండి 30వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎ.సుధాకర్, అసిస్టెంట్ మేనేజర్ జి.రామారావు, అసిస్టెంట్ ఇంజినీర్ వి.స్నేహలత, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బోడుప్పల్ సమగ్రాభివృద్ధికి కృషి

- బోడప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ సమగ్రాభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పని చేస్తానని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాప న చేశారు. అనంతరం డివిజన్‌లో ఏర్పాటు చేసిన వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోడుప్పల్ కార్పొరేషన్ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేస్తానని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి అయ్యేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త శ్రవంతి కిషోర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ శోభారాణి వెంకటేష్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్త పడాలి



- బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్
- జలమండలి అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బోడుప్పల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అధికారులకు సూచించారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో జలమండలి అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అంశాలపై మాట్లాడారు. రోజు విడిచి రోజు నీటి సరఫరా చేయడంలో ఎలాంటి ఇబ్బందులున్నాయి.. వాటిని ఎలా అధిగమించాలో అధికారులు పరిశీలన చేయాలని సూచించారు. నూతన పైప్ లైన్ ఎక్కడ అవసరమో ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డివిజన్ జీఎం సునీల్ కుమార్, డీజీఎం నిర్మల, మేనేజర్ మమత, కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాక్స్ డ్రయినేజీ నిర్మాణ పనులు పరిశీలన



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్‌లో రూ.కోటి కొనసాగుతున్న బాక్స్ డ్రయినేజీ నిర్మాణ పనులను కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మధ్యలో ఉన్న ఎలక్ట్రిక్ పోల్స్ ను పక్కకు జరపాలని, కేబుల్ వైర్లను పక్కకు తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డీఈ యాదగిరి, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రజనీకాంత్, సంపత్ రావు, లైన్‌మన్‌లు పాల్గొన్నారు.

సీఐటీయూలో చేరిన డొమెస్టిక్ వర్కర్స్

- డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఏకలవ్య నగర్‌లో ఇండ్లల్లో పని చేస్తున్న మహిళలు (డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్) అనుబంధ యూనియన్‌లోని 90 మంది మహిళలు బుధవారం సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా ఇంటి పని మహిళలకు యూనియన్ గుర్తింపు కార్డులు అందజేశారు. అనంతరం ఇండ్లలో పనిచేసే మహిళ కార్మికులతో మల్కాజిగిరి చౌరస్తాలో ర్యాలీ నిర్వహించారు. మల్కాజిగిరి సీఐటీయూ ఆఫీసులో జనరల్ బాడీ సమావేశం నిర్వహించినట్టు సీఐటీయూ మల్కాజిగిరి మండల కార్యదర్శి బంగారు నర్సింగ రావు తెలిపారు. ఈ సమావేశానికి కుటుంబ న్యాయ సలహా సేవా కేంద్రం, వీరనారి ఐలమ్మ చారిటబుల్ ట్రస్ట్ మల్కాజిగిరి కన్వీనర్ పి. మీనా కుమారి హాజరై మాట్లాడుతూ... ఇండ్లల్లో పని చేసే మహిళలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులుగా గుర్తించి హెల్త్ కార్డులు, లేబర్ కార్డులు మంజూరు మంజూరు చేయాలన్నారు. పని ప్రదేశంలో వేధింపులు అరికట్టాలని, మహిళలకు రక్షణ కల్పించాలని, సంక్షేమ పథకాలు అమలు అందజేసి కార్మిక శాఖ నుంచి లేబర్ కార్డులు జారీ చేయాలన్నారు. అనంతరం గౌతమ్ నగర్ డివిజన్ డొమెస్టిక్ వర్కర్స్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షురాలుగా మీనా కుమారి, అధ్యక్షురాలు కుతాడి రేఖ, ఉపాధ్యక్షురాలు వై. బాలమణి, సదాలక్ష్మి, బి. కవిత, ప్రధాన కార్యదర్శి మంగరాయి శిరీష, సహాయ కార్యదర్శిలుగా ఎస్. పద్మ ఎస్. రజిత, సంయుక్త కార్యదర్శిగా టీ.స్పందన, అనురాధ, ఎస్ శాంత, సనా బేగం ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా కే. శాలిని, శారద, వై. బాలమణి, గోవిందమ్మ, భాగ్య, చంద్రకళ, సరిత, ఝాన్సీ, కవిత, లక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు.

స్వీయ నియంత్రణతోనే ప్రమాదాలను అరికట్టాలి



నవతెలంగాణ-బోడుప్పల్

ఆర్టీసీ డ్రైవర్లు స్వీయ నియంత్రణతోనే ప్రమాదాలను నివారించాలని చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. చెంగిచెర్ల డిపోలో ప్రమాద రహిత వారోత్సవాల ప్రారంభ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎక్కువ ప్రమాదాలు డ్రైవింగ్ నిర్లక్ష్యంతో జరుగుతున్నాయని, డ్రైవర్‌లు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. వర్షాకాలంలో వేగ నియంత్రణ ముఖ్యమని, మూలమలుపుల వద్ద ఓవర్ టేకింగ్ చేయొద్దని తెలిపారు. చెంగిచెర్ల డిపోను ప్రమాదరహిత తీర్చిదిద్దేందుకు ప్రతి డ్రైవర్ కృషి చేయాలన్నారు. ఘట్కేసర్ ఎస్సై నరసింహ మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు జరుగకుండ ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మానసిక ప్రశాంతత లేకుండా, నిద్రలేమితో విధులు నిర్వర్తించడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. బస్సును నడిపే ముందు కండిషన్ తప్పకుండా తనిఖీ చేసుకోవాలని, రోడ్డుపై ఎక్కిన తర్వాత నిబంధనల ప్రకారమే డ్రైవింగ్ చేయాలని కోరారు. నగరంలో డ్రైవింగ్ చేయడం కష్టతరమైనప్పటికీ ఓపిక, సహనంతో డ్రైవింగ్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమ, నిబంధనలను ఆర్టీసీ సిబ్బందికి వివరించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఆనందరావు, అసిస్టెంట్ మేనేజర్ (మెకానికల్) సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ (పర్సనల్) సత్యన్, సూపరిండెంట్ రత్నమ్మ, డిప్యూటీ సూపరిండెంట్ (ట్రాఫిక్) అరుణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు

ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలివ్వాలి

- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్ని కృష్ణన్
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి మల్లాపూర్ సర్కిల్‌లోని వారి ఆఫీస్ వద్ద అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి మాట్లాడుతూ ఆశా వర్కర్లు సమ్మె చేస్తున్న సందర్భంగా ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు, ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తామని కాంగ్రెస్ హామీనిచ్చిందని గుర్తు చేశారు. సమ్మె కాలంలో గత ప్రభుత్వం ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో వేసిన కమిటీ తమ సమస్యలను పరిశీలించి ఒక నివేదికను తయారు చేసి అమలు చేస్తామని చెపినట్టు తెలిపారు. ఆరోగ్య శాఖ కమిషనర్ కరోనా రిస్క్ అలవెన్స్, పీఆర్‌సీ, ఏరియర్స్, రూ.50 లక్షల ఇన్సూరెన్స్, మట్టి ఖర్చుల కోసం రూ.50 వేలు ఇస్తామని చెప్పిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.శ్రీనివాస్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు పైన ప్రవీణ, లలిత, శిరీష, భవాని, నీలిమ, రేణుకా, కవిత, తదితరులు పాల్గొన్నారు.

గోరటి వెంకన్నకు

దాశరథి ప్రజా సాహిత్య పురస్కారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

అభ్యుదయ కవి సామ్రాట్ డా. దాశరథి కష్ణమాచార్య శత జయంతి సందర్భంగా మా భూమి సాహితీ సాంస్కతిక వేదిక నుంచి మా భూమి-డా. దాశరథి ప్రజా సాహిత్య పురస్కారాన్ని నెలకొల్పారు. ఈ మేరకు తొలిసారిగా ప్రజాకవి గోరటి వెంకన్నకు గౌరవ జస్టిస్ శ్రీ నగేష్ భీమపాక చేతుల మీదుగా ఆ పురస్కారాన్ని అందచేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ నగేష్ భీమపాక మాట్లాడుతూ దాశరథి, గోరటి వెంకన్న ఇద్దరూ పీడితులు అని, పేదల పక్షాన ఉన్న వారేనని, ప్రజా సాహిత్య పురస్కారం నెలకొల్పి గోరటి వెంకన్నకు అందించడం సంతోష కరమైన విషయం అన్నారు. గోరటి వెంకన్న మాట్లాడుతూ తెలంగాణలో ఎందరో గొప్ప గొప్ప మహా కవులు, రచయితలు పుట్టారని సమాజంలో కళ్లెదుట ఉండేవే తన పాటలకు స్ఫూర్తి అని.. సంత మా ఊరి సంత పాట పాడి ప్రేక్షకులను అలరించారు. చింతలకుంటలోని వాసవి శ్రీ నిలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా అదనపు న్యాయమూర్తి కె. మురళి మోహన్ అధ్యక్షత వహించగా ,హైదరాబాద్ జిల్లా అదనపు జడ్జి మండ వెంకటేశ్వర రావు ఆత్మీయ అతిథిగా, సీనియర్ జర్నలిస్ట్ తాడి ప్రకాష్,రచయిత కూనపురాజు కుమార్ విశిష్ట అతిథులుగా హాజరై ప్రసంగించారు. దాశరథి గుండెల్లో రాసిన కావ్యాలన్నీ వెంకన్న రాయాలని మాభూమి సమన్వయ కర్త నరసింహ ప్రసాద్ గొర్రెపాటి కోరగా ఈ పురస్కారాన్ని ప్రతి సంవత్సరం అందిస్తామని సభ్యులు రఘునందన్, ఉదయ్ శంకర్,నాగిరెడ్డి, యన్.యస్. ఆర్. మూర్తి ప్రకటించారు. సభలో డా.దాశరథి, గోరటి వెంకన్నల పాటలను మహిళలు పాడి అతిథుల మన్ననలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో వాసవి శ్రీనిలయ వాసులు హాజరై దాశరథికి నివాళులు అర్పించారు.

సమస్య పరిష్కారానికి పోరాటం చేయాలి



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్

నవతెలంగాణ-మల్కాజిగిరి, అల్వాల్

రాష్ట్రంలో ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాల మల్లేష్ అన్నారు. బుధవారం యాప్రాల్‌లో డి.జంగయ్య అధ్యక్షతన నిర్వహించిన అల్వాల్ సీపీఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని, ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని ప్రజలకు హామీలు ఇచ్చిందన్నారు. ఆ హామీలను ప్రభుత్వం అమలు చేయాలని పేర్కొన్నారు. హామీలను అమలు చేయకపోతే ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మేడ్చల్ జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కౌకూరులోని సర్వేనెంబర్ 27లో ఇండ్లు లేని పేదలకు ప్రభుత్వం పట్టాలిచ్చి పొజిషన్ ఇవ్వలేదని విమర్శించారు. ఆ భూములు కబ్జాకు గురవుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. పేదలకు పొజిషన్ చూపకుంటే సీపీఐ ఆధ్వర్యంలో భూ పోరాటలు చేస్తామని పేర్కొన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి డీజీ సాయిలు గౌడ్ మాట్లాడుతూ.. పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. యాప్రాల్‌లోని సర్వే నంబర్ 171లో ఉన్న ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నా, కౌకూరులోని సర్వే నంబర్ 27లో ఉన్న ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నా అల్వాల్ ఎమ్మార్వో పట్టించు కోవడం లేదని ఆరోపించారు. అనంతరం సీపీఐ జాతీయ కౌన్సిల్‌కు ఎన్నికైన ఎన్. బాల మల్లేష్‌ను సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రొయ్యల కృష్ణమూర్తి, అల్వాల్ మండల కార్యదర్శి కె. సహదేవ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మల నర్సింహులు, మండల సహాయ కార్యదర్శిలు చంద్రయ్య, సల్మాన్ బేగ్, డి. జంగయ్య నరేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను తొందరగా పరిష్కరించాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం నాగారం పురపాలక సంఘ కార్యాలయంలో హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా జనరల్ మేనేజర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో తాగునీటిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మెన్ మాట్లాడుతూ..వార్డులలో గల తాగునీటి సమస్యను వెంటనే సుపరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్రకుమార్ ,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని వినియోగించుకోవాలి

- రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ ఎండీ. రియాజ్



నవతెలంగాణ-కీసర

గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ ఎండీ. రియాజ్ అన్నారు. నాగారం మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని బుధవారం గ్రంథాలయ డైరెక్టర్ రాజుతో కలిసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర గ్రంథాలయం పరిషత్ చైర్మెన్ మాట్లాడుతూ.. గ్రంథాలయంలో కావాల్సిన పుస్తకాలను ఎప్పటికప్పుడు పంపించేటట్టు కృషి చేస్తామన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, నిరుద్యోగులు, సీనియర్ సిటిజన్స్ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ జి. రాజేందర్ కుమార్, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ హరిబాబు, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ , కౌన్సిలర్ అనంత రెడ్డి, నాయకులు జగన్మోహన్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు అశోక్ గౌడ్, షఫీ, మేడ్చల్ మల్కాజిగిరి గ్రంథాలయ సెక్రటరీ సురేష్ పాల్గొన్నారు.

'అక్రమ నల్లా కనెక్షన్లపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని ఉమానగర్ కాలనీలో అక్రమ నల్లా కనెక్షన్లపై చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీకి చెందిన వెంకట్ రెడ్డి మున్సిపల్ అధికారులను కోరారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బట్టు నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో అక్రమ నీటి కనెక్షన్లు కొనసాగుతున్న ప్పటికీ మున్సిపల్ సిబ్బంది చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ సిబ్బంది సహకారంతోనే అక్రమ నల్లా కనెక్షన్లు కొనసాగుతున్నాయని విమర్శించారు. ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఇండ్లకు నల్లా కనెక్షన్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. సామాన్యుడికి నల్లా కనెక్షన్ కావాలంటే సవా లక్ష కారణలు చెప్పే మున్సిపల్ సిబ్బంది అక్రమ నిర్మాణదారుల నుంచి అందిన కాడికి డబ్బులు దండుకొని కొమ్ముకాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ నల్లా కనెక్షన్లు ఇస్తున్న సదరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సాయిబాబా నగర్‌లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-కాప్రా

కాప్రా పరిధిలోని సాయిబాబా నగర్ కాలనీ ప్రజల కోరిక మేరకు కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజు బుధవారం పలు కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గత నెల రోజులుగా బోరు పని చేయడం లేదని, మంచినీళ్లు సరిగ్గా రావడం లేదని కాలనీవాసులు కార్పొరేటర్‌కు తెలిపారు. బోరును రిపేరు చేయించాలని హెచ్ఎండబ్ల్యూ ఏఈ రోహిత్‌ను కార్పొరేటర్ ఆదేశించారు. కాలనీలోని పార్కులో చెత్త చెదారం ఉన్నదని, అధికారులతో మాట్లాడి పార్కును శుభ్రం చేయించాలని కోరారు. యువత వాలీబాల్ ఆడడానికి పార్కు చుట్టూ రక్షణగా నెట్లు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కార్పొరేటర్‌ను కోరారు. కాలనీలో వీధిలైట్లు వెలగడం లేదని కార్పొరేటర్‌కు తెలిపారు. రేపటికల్లా లైట్లు వేయాలని సంబంధిత అధికారులను స్వర్ణరాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

చికెన్, మటన్ వ్యర్థాలను బయటేస్తే కఠిన చర్యలు

- మేయర్ శాంతి కోటేష్ గౌడ్
- వ్యర్థాల కోసం ప్రత్యేక వాహనం ఏర్పాటు



నవతెలంగాణ-జవహర్‌నగర్

చికెన్, మటన్ వ్యర్థాలను బయటవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో చికెన్, మటన్ దుకాణాల యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చికెన్, మటన్ వ్యర్థాలను (వేస్ట్ మెటీరియల్)ను పరిసర ప్రాంతా ల్లో వేయవద్దని సూచించారు. చికెన్, మటన్ వ్యర్థాలను వేయడానికి ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో వేస్తే జరిగే అనర్థాలను వివరించారు. వీధి కుక్కలు వ్యర్థాలకు అలవాటు పడి మనుషులను కరుస్తున్నాయని పేర్కొన్నారు. ఇటీవల విహన్ అనే బాలుడు కుక్కల దాడిలో ప్రాణాలు కోల్పోయాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్ మోహన్‌రెడ్డి, ఆర్‌వో ప్రభాకర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్ప, కార్పొరేటర్లు గొడుగు వేణు, మేకల లలిత, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, జవహర్ నగర్ ఎస్సై రాములు, చికెన్ షాపుల యజమానులు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వారిపై కేసు నమోదు చేయాలి

- కుషాయిగూడ పోలీసులకు హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ-కాప్రా

ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా రిజిస్ట్రేషన్ చేసిన ప్రభుత్వ ఉద్యోగుల మీద క్రిమినల్ కేసులు నమోదు చేయడానికి ఎటువంటి ముందస్తు అనుమతి అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసిందని ప్రముఖ న్యాయవాది సుంకర నరేష్ స్పష్టం చేశారు. కాప్రా పూర్వపు తహశీల్దార్ ఎస్తేర్ అనిత, పూర్వపు సబ్ రిజిస్ట్రార్ రాజశేఖర్ రెడ్డి, పూర్వపు కాప్రా మండల సర్వేయర్ శ్రీష్మా, రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు శాలిని, పొనుగుబాటి విశ్వనాథ్ లపై కేసు నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ అంశంపై విచారణ జరిపి, అభియోగ పత్రం దాఖలు చేయాలని కుషాయిగూడ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను న్యాయవాది సుంకర నరేష్ బుధవారం వెల్లడించారు. కాప్రా మండలంలో సర్వే నెంబర్ 199లోని ప్రభుత్వ భూమిని సర్వే నెంబర్177లో పట్టా భూమిగా చూపిస్తూ కొంత మంది భూ ఆక్రమణదారులతో కలిసి అప్పటి కాప్రా మండల తహశీల్దార్ ఎస్తేర్ అనిత, మండల సర్వేయర్ శ్రీష్మా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శాలిని, పొనుగుబాటి విశ్వనాథ్‌లు తప్పుడు ధ్రువపత్రాలు జారీ చేసి, పూర్వపు రంగారెడ్డి కలెక్టర్ ఆదేశాలను తుంగలో తొక్కుతూ ఇష్టారీతిన లొకేషన్ స్కెచ్స్ మ్యాప్ జారీ చేశారు. అప్పటి సబ్ రిజిస్ట్రార్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ భూమిని ప్రయివేట్ భూమిగా రిజిస్ట్రేషన్ చేశారు. అధికారులు చేస్తున్న చట్ట వ్యతిరేక చర్యలను కుషాయిగూడకు చెందిన చప్పిడి కృష్ణారెడ్డి అనే సామాజిక కార్యకర్త ఈ విషయాన్ని పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ విచారణ జరిపి సదరు అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా సీసీఎల్‌ఏ కమిషనర్‌ను ఆదేశించారు. ఆ నివేదిక ఆధారంగా కృష్ణారెడ్డి కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో అవినీతి అధికారులపైన క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. కానీ పోలీసులు పట్టించుకోకపోవడంతో న్యాయవాది సుంకర నరేష్ ద్వారా మల్కాజిగిరి కోర్టులో కేసు వేశారు. ప్రభుత్వ అధికారుల మీద కేసు నమోదు చేయడానికి ముందస్తు అనుమతి తప్పనిసరి అని కింది కోర్టు ఆ కేసును తిరస్కరించింది. దీంతో న్యాయవాది సుంకర నరేష్ కింది కోర్టు ఉత్తర్వులు సుప్రీంకోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించే విధంగా ఉన్నాయని హైకోర్టును ఆశ్రయించారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని అడ్డుపెట్టుకొని విధుల్లో నేరానికి పాల్పడిన ప్రభుత్వ ఉద్యోగుల మీద క్రిమినల్ కేసు నమోదు చేయడానికి ఎటువంటి ముందస్తు అనుమతి అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. కింది కోర్టు ఆదేశాలను రద్దు చేస్తూ నిందితులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పోలీసులు ఆదేశించింది. విచారణ చేపట్టి కోర్టులో నేర అభియోగపత్రం దాఖలు చేయాలని హైకోర్టు కుషాయిగూడ పోలీసులను ఆదేశించిందని బాధితుడి తరుపు న్యాయవాది సుంకర నరేష్ తెలిపారు.

కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మర్రి రాజశేఖర్‌రెడ్డి



నవతెలంగాణ-మల్కాజిగిరి

బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి బీఆర్‌ఎస్‌ఎల్‌పీ కార్యాలయంలో కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
గురువారం | జూలై 25, 2024 | www.navatelangana.com

కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-జవహర్ నగర్

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో నాలుగేండ్ల బాలుడిపై 15 కుక్కలు దాడి చేసి పీక్కుతిన్న సంఘటన మరువకముందే గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో నాలుగేండ్ల పాపపై ఐదు కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ఒకపక్క గుండ్లపోచంపల్లి మున్సిపల్ సిబ్బంది కుక్కలను పట్టుకుంటుంటే మరోపక్క అదే మున్సిపల్ పరిధిలో నాలుగేండ్ల పాపపై ఐదు కుక్కలు దాడి చేశాయి. ఐదు కుక్కలు ముక్కుముడిగా బాలికపై దాడి చేసి చెవ్వు గొంతును కోరికాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు ప్రెస్టేజ్ గ్రీన్‌లో బుధవారం ఉదయం ఇంటి ముందు నాలుగేండ్ల పాప ఆడుకుంటుండగా ఐదు కుక్కలు ఒకేసారి దాడి చేశాయి.వెంటనే బాలికను స్థానిక ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా వైద్యుల సలహా మేరకు ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్టు తెలుస్తోంది.



మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు కుమారుడు మైనంపల్లి శివశాంక్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ ముద్దం సంపత్ యాదవ్ అధ్వర్యంలో నేరేడ్‌మెట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు 500 గోడుగులు అందజేశారు. అలాగే స్కూల్ లోని నీటి కొరత గురించి హెడ్ మాస్టర్ ద్వారా తెలుసుకున్న ముద్దం సంపత్ యాదవ్ స్కూల్‌లో 900 అడుగుల 6 1/2 బోర్‌వెల్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు ముద్దం సంపత్ యాదవ్‌కు స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల తరుపున ధన్యవాదములు తెలిపారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

జోనల్ కమిషనర్‌తో సమీక్ష సమావేశం



- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా నూతనంగా నియమితులైన అపూర్వ చౌహాన్‌ని జోనల్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియచేసి, పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్‌పల్లి (పార్ట్), వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్‌ల్లో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్‌తో చర్చించారు. పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని, అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలన్నారు. మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని తేలియజేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే తెలియజేయడంతో.. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

వివేకానంద నగర్‌లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నివాస కార్యాలయంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్‌పల్లి (పార్ట్), వివేకానంద నగర్ డివిజన్, ఆల్విన్ కాలనీ డివిజన్, హైదర్ నగర్ డివిజన్ పరిధిలో పలు సమస్యలు, చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులపై డీసీ కృష్ణయ్య, డీసీ మోహన్ రెడ్డి ఇంజనీరింగ్ విభాగం,జలమండలి, టౌన్ ప్లానింగ్, స్ట్రీట్ లైట్స్, శానిటేషన్ అన్ని విభాగాల అధికారులతో, సమీక్షా సమావేశం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జీహెచ్ఎంసీ అన్ని విభాగాల అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని, తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రజా సమస్యల పై స్పందించే అవసరం ఎంతైనా ఉందని సూచించారు.

ప్రజావసరాల దృష్ట్యా కాలనీలలో నెలకొన్న రోడ్డు సమస్యలను ప్రథమ ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకోని త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు. పెండింగ్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలని తేలియజేశారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా ఉండలని సూచించారు. మాన్‌సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడాలని, అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు, ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ. గోవర్ధన్, డిఈ.రమేష్, డిఈ.బాలకృష్ణ, ఏఈ రాజీవ్, ఏఈ.శివప్రకాశ్, ఏఈ.శ్రావణి, ఏఈ.ఆశా జలమండలి అధికారులు డీజీఎం నాగప్రియ మేనేజర్లు ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు నిరంతరం సేవలందిస్తా



- వి.వి.ఈ.ట్రాన్స్‌ఫార్మర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఇళ్ల వినోద్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు అండగా ఉంటూ నిరంతరం సేవలందిస్తానని వి.వి.ఈ. ట్రాన్స్ఫార్మర్స్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ సంఘ సేవకులు ఇళ్ల వినోద్ అన్నారు. తన తండ్రి వి.వి.ఈ ట్రాన్స్ఫార్మర్స్ వ్యవస్థాపకులు కీర్తిశేషులు ఇళ్ల నారాయణరావు సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గిరినగర్, గాంధీనగర్, రంగారెడ్డినగర్, చెన్నారెడ్డినగర్ ప్రాంతాలలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సుమారు 3 వేలకు పైగా నోట్ బుక్స్‌ను పరిశ్రమ సిబ్బందితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసే వయే మాధవసేవ అన్న నానుడిని సార్థకత చేస్తూ, ప్రార్థ న చేసే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని భావిస్తూ పలు విధాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి చేయూతగా పారితోషకాలు కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వి.వి.ఈ.ట్రాన్స్ఫార్మర్స్ ప్రతినిధులు టి.వెంకటేశ్వరరావు, వి.నాగేశ్వరరావు, కేఎస్.మూర్తి, ఎస్.శ్రీనివాస్ రావు, బి.వెంకన్న, జి.కోటేశ్వరరావు, కే.వీరేంద్ర,కే. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అలీ తలాబ్‌లోని గుర్రపు డెక్క తొలగించాలి



- సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అలీ తలాబ్‌లోని గుర్రపు డెక్కన్ తొలగించి దోమలను నివారించాలని సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కార్యదర్శి ఎం.శంకర్, బి.శ్రీనులు అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) కూకట్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో హైదర్‌నగర్ బస్తీలో స్థానిక సమస్యల పరిష్కారం గురించి సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదర్‌నగర్ హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలన్నారు. అలీ తలాబ్ వద్ద ఉన్నటువంటి హిందూ స్మశాన వాటికలో మంచినీళ్ల ట్యాంకు ఏర్పాటు చేయాలని విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేసి వీధిలైట్లు వేయాలని స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని బస్తీ రోడ్డు నుంచి స్మశాన వాటిక వరకు సిమెంట్ రోడ్డు వేయాలని తదితర మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. నిర్మించిన రూములకు తలుపులు తాళాలు పగలగొట్టి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని పోలీసు గస్తీని పెంచాలన్నారు. ఒక వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. బస్తీ దవాఖానాలో సిస్టర్ లేకపోవడంతో రక్త పరీక్షలు జరగడంలేదని కావున వెంటనే బస్తీగా కాలంలో సిస్టర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్ గౌడ్, వెంకటేష్, శ్రీరాములు, రాజు, మహేష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండుగకు ఎమ్మెల్సీకి ఆహ్వానం



నవతెలంగాణ-దుండిగల్

శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజునీ కత్బుల్లాపూర్‌కు చెందిన వివిధ కాలనీల ప్రజలు కలిసి బోనాల పండుగ వేడుకలకు రావలసిందింగా ఆహ్వానించారు.

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండి చేయి

- యూజీసీకి భారీగా తగ్గిన నిధులు
- గత బడ్జెట్‌లో ఇచ్చిన కేటాయింపుల ప్రస్తావన లేదు
- ఉన్నత విద్యను ప్రయివేటు పరం చేసి, కార్పోరేట్‌కు ఊడిగం చేసేందుకే ఈ బడ్జెట్
- నూతన విద్యావిధానం-2020 అమలు అంటూనే, కనీసం ఎన్.ఇ.పి ప్రస్తావించిన బడ్జెట్ కేటాయింపులు లేవు
- ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి కమిటీ



నవతెలంగాణ-బాలానగర్

ప్రగతినగర్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. మేడ్చల్ ఎస్ఎఫ్ఐ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.కార్తీక్, రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ కేంద్రం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ విద్యారంగానికి తీవ్ర మొండి చేయి చూపించిందని, దేశంలో విద్యాభివృద్ధి కోసం కనీసం కేటాయించాల్సిన నిధులను కేటాయించ లేదన్నారు. గత ఓటాన్ బడ్జెట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు ఇప్పుడు ప్రవేశ పెట్టిన బడ్జెట్‌కు కేవలం 0.1 మాత్రమే బడ్జెట్‌ను పెంచారని, బడ్జెట్ మొత్తంలో పెరిగినట్లు ఉన్న గతం కంటే విద్యారంగానికి బడ్జెట్ తగ్గిందని పేర్కొన్నారు. గత మొత్తం బడ్జెట్ రూ.45,03,638 కోట్ల నుంచి 48,21,000 కోట్లకు పెరిగిందంటే 7 శాతం బడ్జెట్ పెరిగిందని కానీ.. విద్యారంగానికి తీవ్రంగా నిధులను తగ్గింపు చేశారని తెలిపారు. గత ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.1,12,899(2.5శాతం) కోట్ల బడ్జెట్ కేటాయింపులు చేసిన కేంద్రంలో నాడు బడ్జెట్‌లో ప్రతిపాదించిన డిజిటల్ గ్రంథాలయం నిధులు, జాతీయ విద్యా మిషన్ నిధులు, ఏకలవ్య పాఠశాలలో టీచర్ పోస్టులు భర్తీ, 157 నర్సింగ్ కళాశాలలు, ఐటీఐలకు బడ్జెట్ వంటి అంశాలను ప్రస్తావనే లేదని, గత నిధులు పూర్తిగా ఖర్చు చేయకుండా పేపర్ పైనే బడ్జెట్‌ను చూపిస్తుందన్నారు. ఉన్నత విద్యా సంస్థలు కేంద్ర విశ్వవిద్యాలయాలు అభివృద్ధి కోసం నిధులు ఇచ్చే యూజీసీకి భారీగా నిధులు కోతపెట్టారు. గత బడ్జెట్లో యూజీసీకి 5360 కోట్లు కేటాయించగా క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తున్నారు. 2023లో యూజీసీకి రూ.6409 కోట్లు రూపాయలు మాత్రమే యూజీసీకి కేటాయించారని, కేంద్ర యూనివర్సిటీలకు గతం కంటే స్వల్పంగా నిధులు పెంచారు. గత బడ్జెట్లో రూ.14,903.87 కోట్లు కేటాయింపులు చేస్తే ప్రస్తుతం రూ.15,928 కోట్లు కేటాయించారు. సెంట్రల్ యూనివర్సిటీ నూతన భవనాలు ఫెలోషిప్ పెంపు హాస్టల్స్ నిర్మాణం గురించి అభివృద్ధికి నిధుల ప్రస్తావన లేదు. ఐఐటీలను గత బడ్జెట్లో రూ.9661.50 కోట్లు ఈ బడ్జెట్లో రూ.10,324.50 కోట్లు కేటాయింపులు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ గురించి, పరిశోధనలకు ప్రత్యేక నిధులు కేటాయింపులు గురించి, ఈ బడ్జెట్ ప్రస్తావన తీసుకొని రాలేదని అన్నారు. ఎన్ఐటీలకు గత సంవత్సరం రూ.4820.60 కేటాయిస్తే ఈ సంవత్సరం 5040 కోట్లు -ఐఐఎస్ ఆర్ గత సంవత్సరం 815.40కోట్లు కేటాయిస్తే...ఈ సంవత్సరం 918.27 కోట్లు కేటాయించారు. ఐఐఎస్ఆర్‌లకు గత సంవత్సరం 1462 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం 1540 కోట్లు కేటాయించాలని కోరారు. పరిశోధనలకు ప్రధాన కేంద్రాలైన ఈ విద్యా సంస్థలలో నిధులను అభివృద్ధికి మౌలిక సదుపాయాల కోసం కాకుండా వాటి నిర్వహణ కోసం మాత్రమే కేటాయిస్తుంది. దేశంలో పాఠశాల విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో ఉందని అనేక నివేదికలు చెబుతు న్నాయి. అసర్ రిపోర్ట్, అసోచామ్ రిపోర్టులు దేశంలో ఒక లక్ష టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సరైన మౌలిక సదుపాయాలు లేవని, టాయిలెట్స్, భవనాలు కనీసం కరెంట్ సౌకర్యం లేకుండా ఉన్నాయని నివేదికలు చెబుతుంటే, బడ్జెట్లో మాత్రం పాఠశాల విద్యకు గత బడ్జెట్లో 68,804.85 కేటాయిస్తే ఈ సంవత్సరం 71,50893 కోట్లు కేటాయించారు.

ఉన్నత విద్యకు గత బడ్జెట్లో 44,094.62 కోట్లు కేటాయిస్తే, ఈ బడ్జెట్లో 53,196.28.కోట్లు కేటాయించారు.

బీజేపీ ప్రభుత్వం ఈ దేశంలో "సమూల మార్పులు తెచ్చే, భవిష్యత్ మార్చే విద్యావిధానం అని తీసుకుని వస్తున్న నూతన విద్యావిధానం -2020" ఈ బడ్జెట్‌తో అమలు చేస్తారా అని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రశ్నించింది. నూతన విద్యావిధానం -2020, దాని ప్రతిపాదనలు ఈ దేశంలో అమలు చేయాలంటే కనీసం 6 శాతం నిధులు (4,82,100) కోట్ల నిధులు అవసరం అని చెబితే ప్రభుత్వం ప్రస్తుతం ఒక లక్ష కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంటున్నారు. దేశం విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలంటే జీడీపీలో 6 శాతం కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా విద్యావేత్తలు, మేధావులు, చెబుతున్న మోదీ ప్రభుత్వం క్రమంగా నిధులు తగ్గిస్తూ వస్తుంది. ఈ బడ్జెట్ నిధులతో భారత దేశం, ఇతర దేశాలతో ఎలా పోటీపడుతుంది. ప్రతి యేటా భారత దేశం నుంచి అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా లాంటి దేశాలకు వలసలు పోతున్న కనీసం ఆలోచన లేని మోదీ ప్రభుత్వం దేశ విద్యారంగాన్ని కార్పోరేట్ కోసం మాత్రమే పెడుతుందని ఎస్. ఎఫ్. ఐ ఆరోపిస్తుంది. రానున్న కాలంలో 1000 ఐటిఐలను అభివృద్ధి చేస్తామని, విద్యారుణాలను పెంచుతూ రూ.10 లక్షల వరకు ఇస్తామని,20 లక్షల మంది నైపుణ్య శిక్షణా అందిస్తామని చెబుతూనే కార్పోరేట్ శక్తుల ఉత్పత్తికి గుమాస్తాల తయారీకి చర్యలు తీసుకుంటుందనే చెప్పిందని విమర్శించారు. బడ్జెట్‌ను సవరించి, విద్యా అభివృద్ధికి ప్రభుత్వ రంగంలో ఉన్నత విద్య అభివృద్ధి కోసం చర్యలు తీసుకుని నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ కోరింది.

నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఇంజినీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి..

- జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

న్యాక్, ఎఐసీటీఈ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ఇంజినీరింగ్ కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలని జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వెంకటేశ్వర్ రావును జేఎన్‌టీయూహెచ్ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరం 2024 - 2025 ప్రారంభం కానున్నడంతో చాలా కాలేజీలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. పుస్తకాలు, ప్లేస్‌మెంట్ సెల్, శిక్షణా కేంద్రాలు, ఫీజు అనే పేర్లతో ఒక్కో విద్యార్థి నుంచి దాదాపు 15,000-50,000 వరకు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. నిబంధనల ప్రకారం ప్రతి విద్యార్థి కేవలం రూ.5500 మాత్రమే చెల్లించాలన్నారు. ఏ ఒక్క కాలేజ్ కూడా మార్గ దర్శకాలను అనుసరించక పోవడం బాధాకరమన్నారు. జేఎన్‌టీయూహెచ్ విసి, రిజిస్ట్రార్, రెక్టార్ దీనిపై సరైన చర్యలు తీసుకోవాలన్నారు. అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలలకు అధిక ఫీజుకి సంభందించిన సర్క్యులర్‌ను అన్ని, కళాశాలల చైర్మెన్, ప్రిన్సిపల్‌కు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాహుల్, రామకృష్ణ, చందు, శివకృష్ణ, స్నేహిత్, రోహిత్, సాయి, అరవింద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులను కించపరిచిన ఐఏఎస్ స్మితా సభర్వాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

శాంతి వితంతు,వికలాంగుల సంఘం అధ్యక్షురాలు జి.భ్రమరాంబ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

దివ్యాంగులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారిని స్మిత సబర్వాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని శాంతి వితంతు వికలాంగుల వయవృద్ధుల సంఘం అధ్యక్షురాలు జి.బ్రమరాంబ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఆమె కార్యాలయంలో మాట్లాడారు.

వికలాంగుల హక్కుల చట్టం 2016 సెక్షన్ 92 సైబర్ చట్టం ప్రకారం శిక్షించాలనీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యావత్ వికలాంగులను కించపరిచిన ఆమెను ఐఏఎస్ అనర్హురాలిగా ప్రకటించాలని, తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలన్నారు. రాష్ట్ర ఆర్థిక సంస్థ సభ్య కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ఆమె వికలాంగులను కించపరిచే విదంగా జులై 21న ట్విట్టర్‌లో పోస్ట్ ఆమె పెట్టిన పోస్ట్ సైబర్ నేరాల చట్టం, ఉద్యోగుల సర్వేసు నియమావళి ప్రకారం చట్ట వ్యతిరేక మన్నారు.ఐఏఎస్ హోదాల్లో దివ్యంగులు శారీరికంగా సరిగ్గా పని చేయగలరా అని దేశ స్థాయి వికలాంగుల మనోభావాలు దెబ్బతినేలా,మానసిక ధైర్యం కోల్పోయేలా వికలాంగుల పట్ల చిన్న చూపు,వచ్చేల ఆమె ట్వీట్ చేయడం అన్యాయమని పేర్కొన్నారు.వెంటనే క్షమాపణ చెప్పకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.

లైఫ్‌స్పాన్ బ్రాండ్ అంబాసిడర్‌గా షూటర్ ఈషా సింగ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరానికి చెందిన లైఫ్‌స్పాన్ ప్రయివేటు లిమిటెడ్ తమ బ్రాండ్ అంబాసిడర్‌గా భారతీయ ప్రొఫెషనల్ షూటర్ ఈషా సింగ్‌తో సంతకం చేసినట్టు ప్రకటించింది. ఈ నెల 26 నుంచి ఆగస్టు 11వ తేదీ వరకు పారిస్‌లో జరిగే ఒలింపిక్స్‌లో పిస్టల్ ఈవెంట్‌లో ఈషా సింగ్ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. లైఫ్‌స్పాన్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నరేంద్రరామ్ మాట్లాడుతూ 'క్రీడాకారుల కోసం లైఫ్‌స్పాన్ క్రీడా పోషకాహార ఉత్పత్తులు, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్, ఆయుర్వేద ఉత్పత్తులతో సహా ప్రత్యేక ఉత్పత్తుల శ్రేణిని కలిగి ఉంది. లైఫ్‌స్పాన్‌లోని శాస్త్రవేత్తలు స్పోర్ట్స్ న్యూట్రిషన్‌ను అభివద్ధి చేయడానికి శాస్త్రీయ పరిశోధన, నాణ్యమైన వ్యవస్థలను మిళితం చేశారు. క్రీడల్లో శక్తిని పెంచే, పనితీరును మెరుగుపరిచే, ఉత్పత్తులు, వివిధ క్రీడల్లో అథ్లెట్లకు మద్దతు ఇవ్వడానికి లైఫ్‌స్పాన్ కట్టుబడి ఉంది' అని పేర్కొన్నారు. ఈషా సింగ్ మాట్లాడుతూ లైఫ్‌స్పాన్ వంటి కంపెనీల మద్దతు వల్లనే భారత అథ్లెట్లు అంతర్జాతీయ వేదికలపై మెరుగైన, పతకాలు సాధించగలుగుతున్నారని తెలిపారు.

రత్నాలయం ఆలయంలో చోరీ



- బంగారు ఆభరణాలు, వెండి, పంచలోహాలు అపహరణ
- శామిర్‌పేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

నవతెలంగాణ-శామిర్‌పేట

శామిర్‌పేట మండలం అలియాబాద్ క్రాస్ రోడ్డులో గల రత్నాలయ ఆలయంలో చోరీ జరిగింది. మంగళవారం అర్ధరాత్రి 1 గంటల సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆలయం వెనుక ఉన్న డోర్ ఐరన్ గ్రిల్‌ను విరిచి లోపలికి ప్రవేశించి.. బంగారు ఆభరణాలు, వెండి, పంచాలోహ ఆభరణాలను ఎత్తుకెళ్లారు. శామిర్‌పేట ఎస్‌హెచ్ఓ శ్రీనాథ్ వివరాల ప్రకారం ఆరు బంగారు మంగళసూత్రాలు (5 తులాలు), వెంకటేశ్వర స్వామి మెడలోని లక్ష్మి అమ్మవారి లాకెట్ (4.5 తులాలు), సిల్వర్ ఖడ్గం (3 కిలోలు), రెండు సిల్వర్ షత గోపురాలు (కిలో) వెండి దండకం (700 గ్రాములు), సిల్వర్ యజ్ఞపవీతం (50 గ్రాములు), భోగ శ్రీనివాసమూర్తి వెండి విగ్రహం (1.551 కిలోలు), వెండి సత్యనారాయణ స్వామి విగ్రహం (3.770 కిలోలు), వెండి కిరీటాలు (820 గ్రాములు), వెండి వడ్డాణం (1.8 కిలోలు), రెండు వెండి నాగపడిగెలు (600 గ్రాములు), శ్రీదేవి, భూదేవి, నాలుగు శ్రీనివాస ఉస్తావమూర్తి పంచలోహ విగ్రహాలు (55 కిలోలు), పంచలోహ సుదర్శన చక్రం (5 కిలోలు)లతో కలిసి మొత్తం బంగారు ఆభరణాలు 100 గ్రాములు (10 తులాలు), మొత్తం వెండి ఆభరణాలు 13.5 కిలోలు, మొత్తం పంచ లోహ విగ్రహాలు 60 కిలోలు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో దర్యాప్తు చేస్తున్నట్టు శామీర్‌పేట పోలీసులు తెలిపారు. ఎల్అండ్ఓ, క్రైమ్స్ సీసీఎస్, ఎస్ఓటీ ఆఫీసర్లతో ఐదు టీంలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను సైతం పరిశీలిస్తున్నట్టు తెలిపారు.

సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆధునిక బోధనపై సదస్సు



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఐక్యూ ఏసీ సహకారంతో బుధవారం వాద్వానీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆధునిక బోధనా సాధనాలు వాటి ఉపయోగాలు గురించి అధ్యాపకులకు శిక్షణ సదస్సు నిర్వహించారు. ఈ శిక్షణ సదస్సు 21 సెంచరీ పెడగోగి ఆఫ్ ఎక్స్‌పీరియంటల్ లర్నింగ్ అనే అంశంపై గత మూడు రోజులుగా నిర్వహించారు. ఈ ఆర్యశిఖా అధ్యాపకులకు గూగుల్ క్లాస్ రూమ్‌లో ఫ్యాకల్టీ సపోర్ట్ మెటీరియల్, లర్నింగ్ మెనేజ్‌మెంట్ సిస్టం గురించి వివరించారు. చివరి రోజు ఆన్ లైన్‌లో అధ్యాపకులకు పరీక్ష నిర్వహించారు. అధ్యాపకులు మంచి ఫలితాలు సాధించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీలత మాట్లాడుతూ వాద్వాని ఫౌండేషన్ ద్వారా మెంటర్ మెంటీ ప్రోగ్రాం విద్యార్థులకు ఎలాంటి ట్రెండ్ అప్ చేయాలి, అని ప్రస్తుతం విద్యార్థులు నేర్చుకోవాలనే దానికి చాలా రకాల టూల్స్ ఉన్నాయని దానికి తగినట్లుగా అధ్యాపకులు కూడా ఉండాలని అని తెలిపారు. అత్యాధునిక టూల్స్, మెథడాల జీలు చక్కగా ఉంటే విద్యార్థులు చక్కగా తరగతి గదిలో ఉంటారని తెలిపారు. ముఖ్యఅతిథి యోగేష్ మోహన్ జోషి జాతీయ మేనేజర్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఛానల్, వాద్వాని ఫౌండేషన్ మాట్లాడుతూ లర్నింగ్ ఇస్ ఏ లైఫ్ లాంగ్ ప్రాసెస్ అని క్లాస్‌లో మీ యాక్టివిటీ బాగా ఉన్నప్పుడే విద్యార్థులు చక్కగా ఉత్సాహంగా వినడానికి ఇష్టపడతారని సూచించారు. టీచర్ విద్యార్థులను అర్థం చేసుకొని చెప్పాలని ఇక్కడ నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో చక్కగా ఉపయోగించుకోవచ్చుని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ టివి.రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె శ్రీలత, అకడమిక్ డైరెక్టర్ సరోజ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ అనురాగ్ రెడ్డి, ఎఫ్ డిపి.కోఆర్డినేటర్ డా.ఎం. సరిత, పిఆర్వో రవి.సుధాకర్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీదల బస్తీలో డ్రయినేజీ ఓవర్ ఫ్లోకు స్వస్తి



నవతెలంగాణ-ఓయూ

కొద్ది రోజుల నుండి బీదల బస్తీ గ్రౌండ్ పక్కన నిరంతరం డ్రయినేజీ ఓవర్ ఫ్లో ఉందని స్థానికులు సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమకు ఫిర్యాదు చేయగా బుధవారం అధికారుల తో కలిసి వారు పరిశీలించి వెంటనే చర్యలు తీసుకున్నారు. పాత డ్రయినేజీ లోపల చెట్టు వేర్లు పాతుక పోవడంతో పైపులకు పగుళ్ల వచ్చాయని తెలిపారు. వాటి స్థానంలో నూతన పైపులు వేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఉండటం కోసమే త్వరితగతిన చర్యలు తీసుకు న్నట్టు తెలిపారు. స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఇన్చార్జి మేనేజర్ వరుణ్, బీఆర్ఎస్ నాయకులు శేఖర్,మురళీ,కుమార్ పాల్గొన్నారు.



సనత్ నగర్ అశోక్ కాలనీ ఓల్డ్ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించిన ఉచిత యూనిఫామ్‌లను కార్పొరేటర్ కొలను లక్ష్మి చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మార్తా, ప్రైమరీ హెడ్మాస్టర్ ఫహీం ఫాతిమా, ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి అశోక్, కాలనీ ప్రెసిడెంట్ జి రాజు, సెక్రటరీ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-బేగంపేట



ఫలహార బండ్ల నిర్వాహకులకు ఇన్‌స్పెక్టర్ కౌన్సిలింగ్

నవతెలంగాణ-ఓయూ

ఫలహారం బండ్ల నిర్వాహకులకు బుధవారం లాలగూడా ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఫలహార బండ్ల ఊరేగింపులో పోలీస్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. బోనాల పండుగను, ఫలహార బండ్ల ఊరేగింపును శాంతియుతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఊరేగింపులో డీజే లకు, ఆర్కెస్ట్రాలకు అనుమతి లేదన్నారు. అసాంఘిక చర్యలకు పాల్పడితే బండ్ల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు.భక్తి శ్రద్ధలతో పండుగ జరుపుకోవాలని సూచించారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. రూల్స్ అతిక్రమణ చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఫలహారం బండ్ల నిర్వాహకులు కిషోర్ యాదవ్ (ఎస్‌కేవై) ,శంకర్ ,ఊర్మిల , సాగర్ గౌడ్ పాల్గొన్నారు.



ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కంటోన్మెంట్

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భాగ్యశ్రీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు మహిళా నాయకురాళ్లతో తోలుత మొక్కలు నాటారు. అనంతరం కేక్ కట్ చేసి 1000 మందికి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికీ కేటీఆర్ ఆరోగ్యాలతో ఉండాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, కర్రీ లావణ్య, జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, హరినాథ్, మన్నే ఉదయ్ యాదవ్ మల్లేష్ యాదవ్ మిరాజ్ భాయ్, లలిత గౌడ్, మట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఓయూ : కేటీఆర్ జన్మదినం పురస్కరించుకొని కార్పొరేటర్ సామల హేమ సితఫలమండి ప్రభుత్వ పాఠశాలలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గిఫ్ట్ ఎ స్మైల్ గా పాఠశాలకు క్యారం బోర్డ్స్, చెస్,రింగ్స్, షటిల్ బ్యాట్స్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేటీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఎల్లపుడూ ప్రజా సేవలో ఉండాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపల్ రమేష్, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు పాల్గొన్నారు



కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

బోరబండ కాంగ్రెస్ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా పసియుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతులమీదుగా పలువురు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. బోరబండకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ వనజ గౌడ్ భర్త,బోరబండ గౌడ సంఘం అధ్యక్షులు జినుకుంట్ల లక్ష్మణ్ గౌడ్, బోరబండ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, వినాయక నగర్ ప్రెసిడెంట్ ఆనంద్ కుమార్, రాజ్ నగర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్, బోరబండ పోచమ్మ టెంపుల్ అధ్యక్షులు రవీందర్, బీఆర్ఎస్వి యూత్ సీనియర్ నాయకుడు కిరణ్ గౌడ్, వినాయక రావు నగర్ సీనియర్ నాయకులు పి ఆనంద్ కుమార్, బోరబండ డివిజన్ చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు. పార్టీడివిజన్ అధ్యక్షులు అశోక్ గౌడ్ నరసింహ, మహేష్ కాసుల తదితరులు పాల్గొన్నారు



స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్రీడలలో పాల్గొంటున్న విద్యార్థినీలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంపన్న ప్రతాప్, బుధవారం స్పోర్ట్స్ కిట్‌లు, ట్రాక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కు మండల తరపున ఆటల పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పారు. జంపన ప్రతాప్, స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ప్రకాష్ భాటియా, పవన్ పాల్గొన్నారు. విద్యార్థినీలకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేయడంపై పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ విష్ణువర్ధన్ రెడ్డిలు జంపన్న ప్రతాప్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బాలికల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేడా ఆశీర్వాదం, సీనియర్ ఉపాధ్యాయులు జి షద్రక్, సామాజిక కార్యకర్త బాలాజీ, కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిరాజు కార్యక్రమంలో పాల్గొన్నారు

మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళా శక్తి పథకం ద్వారా వచ్చే ఐదు సంవత్సరాలలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్లో యూసీడి ప్రాజెక్ట్ ఆఫీసర్లు, టీఎల్ఎఫ్ లీడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూసీడీ జాయింట్ కమిషనర్, పరిశ్రమల శాఖ జేడీ, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారులు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ఎల్ డీఎంలు, మెప్మా స్టేట్ మిషన్ నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూసీడీ అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మహిళా శక్తి పథకం కింద క్యాంటీన్స్, క్యాటరింగ్ యూనిట్స్, తెలంగాణా పిండి వంటలు, బొటిక్స్, పిండి గిర్ని, డీటీపీ జిరాక్స్ సెంటర్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ యూనిట్స్ తదితరాలు ఏర్పాటు చేసుకునేలా ఎస్.హెచ్.జీ మహిళలకు అవగాహన కల్పించి పథకం అమలు చేయడంలో ఆయా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. టీఎల్.ఎఫ్, ఎస్.ఎల్.ఎఫ్ సమావేశాలను రెండు రోజులలోగా పూర్తి చేసి ఎస్‌హెచ్‌జి మహిళలకు సమగ్రంగా అవగాహన కల్పించాలని సూచించారు. మేజర్ గ్రూప్ ఎంటర్ప్రైజెస్‌గా క్యాంటీన్స్, ఫుడ్ ట్రాక్స్, కోల్డ్ స్టోరేజ్ ,క్యాటరింగ్ సర్వీసెస్, మీసేవ సెంటర్స్, కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ తదితరాలను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం (పీఎంఎఫ్ఎం)ఈ కింద వ్యక్తిగత మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పుటకు అందిస్తున్న రుణం, రాయితీ, ఆహార తయారీ రంగంలో ఉన్న ఎస్.హెచ్.జి సభ్యులకు అందిస్తున్న రుణం, నిబంధనల గురించి రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రతినిధి శ్రీరామ్ వివరించారు. జీహెచ్ఎంసీ పరిధిలో ఏఏ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయవచ్చో గుర్తించాలని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించిన ముందస్తు ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో యూసీడీ ప్రాజెక్ట్ జాయింట్ కమిషనర్ వెంకటరెడ్డి, పీ.డీ సౌజన్య రంగా రెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల లీడ్ బ్యాంక్ అధికారులు, టౌన్, స్లామ్ లెవెల్ స్థాయి మహిళ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

- మొక్కలు నాటిన విద్యార్థులు
- పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-ఓయూ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా ఓయు ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో బీఆర్ఎస్వీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ తుంగ.బాలు హాజరై విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి అనంతరం ఓయులో ఉద్యోగాల నిమిత్తం పోటీ పరీక్షలకు సన్నదమవుతున్న విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేశారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కను నాటి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. తదనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తుంగ బాలు మాట్లాడుతూ యావత్ విద్యార్థి లోకం తరపున కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ యాదాద్రి "శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులతో నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మునుముందు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి రాష్ట్ర రాజకీయాలతో పాటు దేశ రాజకీయాలను శాసించే స్థాయికి కేటీఆర్ ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు తుంగ బాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ మెంబర్ బోయిల్ల డాక్టర్ విద్యాసాగర్ , బీఆర్ఎస్వీ నాయకులు శిగా వెంకటేష్,పెదమ్మ రమేష్ శశిపల్ బూరుగు నవీన్ కుమార్ , జిడి అనిల్, రాజేష్ నాయక్, షోయబ్, కురువ పల్లయ్య,మేకల రవి, కొంపల్లి నరేష్, వల్లమల్ల సూర్యప్రకాష్ ,అశోక్, చిరంజీవి, మహేష్, వెంకటేష్, భారత్ పరమేష్ శివ కుమార్ రమేష్ వినయ్ పాల్గొన్నారు.

నేను ప్రభుత్వ అధికారిని.. నాకే నోటీసులు జారీ చేస్తావా ...

- టౌన్‌ప్లానింగ్ అధికారులతో భవన యజమాని వాగ్వివాదం

నవతెలంగాణ-బేగంపేట్

బేగంపేట్ సర్కిల్‌లో అనుమతులకు మించి అక్రమంగా భవన నిర్మాణాలు నిర్మిస్తే కూల్చివేస్తామని బేగంపేట్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ క్రిష్టఫర్ తెలిపారు. బేగంపేట్ ఇండియన్ ఎయిర్లైన్స్ కాలనీలో రెండు అంతస్తులకు అనుమతి తీసుకోని మరో మూడు అంతస్తులు ఎక్కువగా నిర్మించిన ఓ వ్యక్తి భవనాన్ని రెండు నెలల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చి వేశారు. అనంతరం ఇదే భవనాన్ని సదరు వ్యక్తి తిరిగి నిర్మిస్తున్నాడు. ఈ క్రమంలో సమాచారం అందుకున్న టౌన్‌ప్లానింగ్ ఏసీపీ క్రిష్టఫర్ సిబ్బందితో కలిసి బుధవారం మరోమారు కూల్చి వేయడానికి నోటీసులు జారీ చేసేందుకు అక్కడకు వెళ్లారు. అక్కడ భవన యజమాని అధికారులతో వాగ్వివాదానికి దిగారు. "నేను ప్రభుత్వ అధికారిని (సీఎల్పీఏ రెవెన్యూ విభాగం) భవనాన్ని కూల్చివేసి నాకే నోటీసులు జారీ చేస్తారా" అంటూ నానా హంగామా చేశాడు. అయితే భవనాన్ని తిరిగి నిర్మిస్తే ఎట్టి పరిస్థితిలో కూల్చివేస్తామని ఏసీపీ హెచ్చరించారు. అలాగే రాంగోపాల్‌పేట్ డివిజన్‌లోని కళాసీగూడ గ్రాండ్ మినర్వా వెనకభాగంగా దినేష్ అనే బిల్డర్ తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా మరిన్ని అంతస్తులు, సెల్లార్ తదితర విభాగాల్లో భవనాన్ని



అక్రమంగా నిర్మించాడు. ఫిర్యాదు స్వీకరించిన టౌన్‌ప్లానింగ్ అధికారులు ఆ భవనాన్ని కూడా కూల్చి వేశారు. నిబంధనలకు విరుద్ధంగా భవనం తిరిగి నిర్మిస్తే చర్యలు తప్పవని సదర్ బిల్డర్ దినేష్‌ను అధికారులు హెచ్చరించారు.

అక్రమ భవనాలను కూల్చివేస్తాం

బేగంపేట్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ కాలనీలో అక్రమంగా భవనాలు నిర్మిస్తే ఖచ్చితంగా కూల్చివేస్తాం. ఇప్పటికే రెండు భవనాలను కూల్చివేశాం. మరో రెండు భవనాలు కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్నట్టు ఫిర్యాదులు వచ్చాయి. వాటికి కూడా నోటీసులు జారీ చేసి కూల్చి వేస్తాం. పలు అక్రమ భవనాల నిర్మాణాల వెనక స్థానిక ప్రజా ప్రతినిధులే ప్రోత్సహిస్తున్నట్టు తెలిసింది. అలాంటి వాటిని కూడా కూల్చివేస్తాం

ఉచిత కరెంటు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జోన్ కన్వీనర్ జి. నరేష్
- బన్సీలాల్ పేట్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బస్తీ బాట



నవతెలంగాణ-బేగంపేట్

గృహ జ్యోతి దరఖాస్తుదారులకు ఉచిత కరెంటు 200 యూనిట్లు అమలు చేయాలని సీపీఐ(ఎం) జోన్ కన్వీనర్ జి. నరేష్ డిమాండ్ చేశారు. బన్సీలాల్ పేట్ డివిజన్ కృష్ణానగర్ బస్తీలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. బుధవారం పార్టీ జోన్ నాయకులు పి. మల్లేష్‌తో కలిసి జి.నరేష్ బస్తీలో ప్రజలను కలిసి సమస్య లను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత కరెంటు కోసం దరఖాస్తులు ఇచ్చి 7 నెలల అయినప్పటికీ నేటికీ కరెంటు బిల్లులు భారీగా వస్తున్నాయని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు రావడం లేదని, వాటర్ బిల్లులు కూడా వేలాది రూపాయలు చెల్లిస్తున్నామని బస్తివాసులు వారి సమస్యలను సీపీఐ(ఎం) నాయకత్వానికి తెలియజేశారన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇండ్లు, స్థలం కేటాయించాలని, వెంటనే సంబంధిత అధికారులు ప్రజా పాలన దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన వారందరికీ 6 గ్యారంటీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వర్గీకరణ సాధనకు ఆగస్టు 1, 2 తేదీలలో చలో ఢిల్లీ



నవతెలంగాణ - బంజారాహిల్స్...

కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటు ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 1,2 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మాదిగ హక్కుల దండోరా (ఎం.హెచ్.డి) తెలిపింది. బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని దండోరా జాతీయ అధ్యక్షులు దండు సురేందర్,రాష్ట్ర అధ్యక్షులు కొంగరి శంకర్ మాదిగలు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ ఇదిగో అదిగో అని దళితులను మభ్యపెడుతూ వస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ.. మాదిగలను నయవంచన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఎన్నికల సమయంలో వర్గీకరణ అంశాన్ని లేవనెత్తుతూ అనంతరం ఆ అంశాన్ని పక్కన పెడుతున్నారని తెలిపారు. పాలకులకు మాదిగల ఆత్మగౌరారం తెలియజేసినందుకే చలో ఢిల్లీ అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎం హెచ్‌డీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు భారీ ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింత శ్యామ్, ప్రకాష్, నరేష్, లక్ష్మయ్య, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు బిల్లుల సమస్య పరిష్కారానికి చర్యలు

- కార్పొరేటర్ సామల హేమ

నవతెలంగాణ-ఓయూ

కరెంటు బిల్లుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ సామల హేమ అన్నారు. ప్రజాపరిపాలనలో కరెంట్ బిల్లులు పేరుతో ప్రభుత్వం నమ్మించి మోసం చేసిందని డివిజన్ పరిధిలో కొంతమంది కార్పొరేటర్ దృష్టికి తీసుకపోయారు. ఆదివారం బోనాల పండుగ ఉన్న సందర్భంలో కరెంటు బిల్లు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని.. వారం రోజులు గడువు ఇవ్వండి అని అడిగిన లెక్కచేయకుండా కరెంట్ అధికారులు కరెంట్ కట్ చేసి వెళుతున్నారని తెలిపారు. కరెంటు బిల్లులో సగం అమౌంట్ కడతామని బతిమాలిన పార్సిగుట్ట ఏఈ వినటం లేదని వాపోయారు. బాధితులు సీతఫలమండి డివిజన్‌లోని పార్సిగుట్ట, శ్రీనివాస్ నగర్, సీతాఫల్మండి ప్రాంతంలో రెండు మూడు నెలల్లో అధిక మొత్తంలో కరెంటు బిల్లు రావడంతో ఒకేసారి కట్టలేక ఇబ్బంది పడుతున్నారు. దాంతో కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడగా పభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయని అధికారులు చెప్పారు. కార్పొరేటర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 3 నెలల పాటు అధికారులు ప్రజల దగ్గర నుండి ఎలాంటి దరఖాస్తులు స్వీకరించలేదని దీనివల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అన్నారు. డిసెంబర్ నుండి 200 యూనిట్లు ఉచిత కరెంట్ అని చెప్పి ఇప్పుడు కొత్తగా ఆన్‌లైన్ చేసుకున్న వారికి మాత్రమే 200 యూనిట్లు ఉచిత కరెంట్ అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజల తరుపున పోరడానికి కార్యాచరణ రూపొందించుకుంటం అని తెలిపారు. విద్యుత్ అధికారి సమస్యను పరిష్కరించాలని కోరారు.

బోనాల పండుగ ఏర్పాట్లు పరిశీలన



సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ చిలకలగూడ శ్రీ కట్ట మైసమ్మ పోచమ్మ ఆలయంలో ఆదివారం జరిగే బోనాల పండుగ ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్టు తెలిపారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్షలు చేశామని ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకొని బోనాల పండుగను విజయవంతంగా పూర్తి చేసి అమ్మవారి కృపకు పాత్రులు అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, ఆలయ ఈవో మహేందర్, బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు,సాయి యాదవ్,మురళీ పాల్గొన్నారు.

లాల్ బజార్ మహంకాళి ఆలయంలో బోనాలు ప్రారంభం






నవతెలంగాణ-కంటోన్మెంట్

తిరుమలగిరి లాల్ బజార్ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో బుధవారం ఆలయ ఈవో చంద్రరెడ్డి, చైర్మెన్ మురళి ముదిరాజ్ పర్యవేక్షణలో ఘనంగా బోనాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దాంతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవటానికి భక్తులు బారులు తీరి ఆల యానికి చేరుకున్నారు. భక్తులతో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖులకు చైర్మెన్ మురళి ముదిరాజ్, ఈవో చంద్ర రెడ్డిలు ఘనంగా సన్మానాలు చేశారు. ఆల యంలో భక్తులకు ఎలాంటి ఆటకం రాకుండా ఆలయ కమిటీ సభ్యులతో కలిసి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హను మంతరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే దర్శనం చేసుకుని పూజలు చేశారు. ఇక ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గాను తిరుమలగిరి పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. గురువారం నాడు రంగం నిర్వహించేందుకు కూడా ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు సిద్ధం చేశారు



వృద్ధులలో దృష్టి లోపంతో పాటు మేధా క్షీణత

- ఎల్వీపీఈఐ సైంటిస్ట్ సామాజిక ఆరోగ్య పరిశోధకులు డాక్టర్ శ్రీనివాస్ మర్మముల



నవతెలంగాణ-బంజారాహిల్స్

వద్ధాశ్రమాలలో ఉంటున్న 60 ఏండ్లు పైబడినవారిలో మేధో సామర్థ్యాల వైకల్యంతో పాటు దృష్టి వైకల్యం మధ్య గాఢమైన సంబంధాన్ని గుర్తించిన ఎల్వీపీఈఐ పరిశోధనా బృందం నలుగురిలో ఒకరికి మేధా క్షీణత ఉన్నదనీ దృష్టిలోపం ఉన్నవారికి మతిభ్రమణం వచ్చే అవకాశాలు 4 రేట్ల ఎక్కువగా ఉన్నాయని దానికి సంబంధించిన పేపరు హైదరాబాద్ ఆక్యులర్ మోర్బిడిటీ ఇన్ ది ఎల్డర్లీ స్టడీ (హెూమ్స్)లో భాగంగా ఉంటుందని ఎల్విపీఈఐ సైంటిస్ట్ సామాజిక ఆరోగ్య పరిశోధకులు డాక్టర్ శ్రీనివాస్ మర్మముల తెలిపారు. బుధవారం ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపీఈఐ) లోని సామాజిక ఆరోగ్య నిపుణులు వారి అంతర్జాతీయ సహకారులతో కలిసి బీఎంజె ఓపెన్ యాక్సెస్ అనే శాస్త్రీయ పత్రికలో ప్రచురించిన ఒక కొత్త పేపర్ దృష్టి లోపం ఉన్న వృద్ధులలో మేధో సామర్థ్యాల వైకల్యం అధిక ప్రాబల్యాన్ని వెల్లడిస్తున్నదన్నారు. దాని కోసం వద్ధులలో నలుగురిలో ఒకరు మేధో సామర్థ్యాల వైకల్యంతో జీవిస్తున్నారని పేపర్ కనుగొన్నదన్నారు. నిజానికి దృష్టిలోపం లేనివారితో పోలిస్తే దృష్టిలోపం ఉన్నవారికి మేధో సామర్థ్యాల వైకల్యం ఉండే అవకాశం 4 రేట్లు ఉన్నదన్నారు. మరింత దృష్టిలోపంఉన్న వద్ధులు మేధో సామర్థ్యాల వైకల్యానికి గురయ్యే అవకాశం ఉందని పేపర్ కనుగొన్నట్టు సమీప దృష్టి వైకల్యం (అంటే కళ్లద్దాలు లేకుండా ఫోన్ లేదా పుస్తకాలు చదవలేని స్థితి) కూడా మేధో సామర్థ్యాల వైకల్యంతో సంబంధం కలిగి ఉన్నట్లు ఇది ప్రతి నలుగురు వ్యక్తులలో ఒకరిని సమీప దృష్టి వైకల్యంతో ప్రభావితం చేస్తున్నదని వివరించారు. తేలిక పాటి దృష్టి లోపం ఉన్న వద్ధులలో 30 శాతం కంటే తక్కువమందికి మేధో సామర్థ్యాల వైకల్యం ఉండగా, దృష్టి వైకల్యం మరింత దిగజారుతున్న కొద్దీ ఈ శాతం క్రమంగా పెరుగుతుందన్నారు. అధ్యయనంలో అంధత్వం ఉన్నవారు 15 మంది ఉన్నారనీ అందులో 60 శాతం కొలవగల మేధో సామర్థ్యాల క్షీణతను అదేవిధంగా,వయసుతో పాటు మానసిక క్షీణతకూడా పెరిగిందని తెలిపారు. పురుషులకంటే మేధో సామర్థ్యాల వైకల్యం మహిళలకు 2 రేట్లు ఎక్కువగా ఉంటుందని ఈ అధ్యయనం కనుగొన్నట్టుచ మేధో సామర్థ్యాల వైకల్యం తీవ్రరూపాలు మతిభ్రమణానికి (డిమెన్షియా) దారితీస్తాయని తెలిపారు. భారతదేశ వద్ధ జనాభాలో అత్యధికంగా మతిభ్రమణం ఇతర రకాల మేధా క్షీణతను అరికట్టడంలో దష్టిలోపాన్ని పరిష్కరించడం కీలకం కావచ్చని అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయని చెప్పారు.

వెల్కం ట్రస్ట్/డిబి ఇండియా అలయన్స్ ద్వారా నిధులు సమకూర్చిన డా శ్రీనివాస్ మర్మముల నేతత్వంలో చేసిన హైదరాబాద్ ఆక్యులర్ మోర్బిడిటీ ఇన్ ది ఎల్డర్లీ స్టడీ (హెూమ్స్) లో భాగంగా ప్రచురితమైన 16 పేపర్లలో ఈ పేపర్ ఒక భాగం అన్నారు. హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమాలలో నివసిస్తున్న 1,500 మందికి పైగా వద్ధులు ఈ సముదాయంలో సుమారు 965 మందినీ ఈ పేపరులో చేర్చారు. వారిలో 60 శాతానికి కొద్దిగా ఎక్కువమంది స్త్రీలు. పాల్గొన్నవారిలో దాదాపు 27% మందికి మేధో సామర్థ్యాల వైకల్యం ఉన్నది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ (నిమ్హాన్స్), బెంగళూరు సహ-రచయితలు డా సువర్ణ అల్లాడి,యూఎస్ఎ నుంచి డా డేవిడ్ బ్లూమ్,హార్వర్డ్ మెడికల్ స్కూల్ హార్వర్డ్ యూనివర్సిటీ డా డేవిడ్ ఫ్రీడ్‌మాన్, యూనివర్సిటీ ఆఫ్ మిచిగన్ డా"జొషువా ఎర్లిచ్ లు పాల్గొన్నారు.

11

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్
HMDA

గురువారం | జూలై 25, 2024 | www.navatelangana.com

'మల్కాజిగిరి' డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్కాజిగిరి డివిజన్ డివిజనల్ స్థాయి సమీక్షా సమావేశం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శోభ, జిల్లా ప్రోగ్రాం అధికారులతో కలిసి నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్, ఎన్‌టీఈపీ, ఎన్ఎల్ఈపీ, ఎంహెచ్ఎన్, ఎన్‌సీవీబీడీసీ, టీ-డయాగ్నోస్టిక్స్, హెచ్ఎంఐఎస్, ఐహెచ్ఐపీ సహా జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా డీఎంఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన ప్రోగ్రామ్-సంబంధి త మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలనీ, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని వైద్యాధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలం కారణంగా సీజనల్, వెక్టర్ ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని డివిజన్‌లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అధికారులకు సూచించారు. సాధారణంగా బ్రెయిన్ ఫీవర్ అని పిలువబడే జపనీస్ ఎన్సెఫాలిటిస్ సోకిన వ్యాధి దోమ కాటు ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. జేఈ సాధారణ లక్షణాలు తలనొప్పి, జ్వరం, గందరగోళం, మతిమరుపు అనీ, ఈ వ్యాధి ప్రాథమికంగా పిల్లల ను ప్రభావితం చేస్తుందని చెప్పారు. జేఈ నివారణకు టీకా అవసరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 25వ తేదీ నుంచి జిల్లాలో జేఈ టీకా వేసే కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు. ఈ కార్యక్రమం 1-5 ఏండ్ల వయస్సు వారికి పాఠశాలలు, అంగన్‌వాడీ ఆధారితంగా ఉంటుందని తెలిపారు. అంగన్ వాడీల్లో సంబంధిత పీహెచ్‌పీ/యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు తమ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన పిల్లలందరినీ లెక్కించి, జేఈ వ్యాక్సిన్‌ను అందించాలని సూచించారు. మొత్తం జిల్లాలో 4,86,037 మంది చిన్నారులు ఉన్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు టీకాలు వేయించుకోవాలని కోరారు.

పాఠశాలల అభివృద్ధికి పోటీపడి బాధ్యతగా పనిచేయాలి



- ఉమ్డా బజార్ స్కూల్‌లో భవితా సెంటర్‌లో పిల్లలకు స్పీచ్ థెరపీ
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధనతో పాటు పాఠశాల అభివృద్ధికి పోటీపడి బాధ్యతగా పనిచేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం బహదూర్‌పూరలోని ఉమ్డా ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా పాఠశాలలలో చేపట్టిన టాయిలెట్, ఫ్లోరింగ్, కలర్ పెయింటింగ్, నల్లాల ఫిట్టింగ్, పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలకు హెచ్ఎండబ్ల్యూఏ ద్వారా నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాల వెనకవైపు చెత్త చెదారం ఉండటాన్ని గమనించి పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై ఆగ్రహం వ్యక్తం చేసి.. వెంటనే చెత్తను తొలగించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పాఠశాలలో హాజరు రిజిస్టర్, పరిశీలించి రికార్డులు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. పిల్లలందరికీ నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫారాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఐఎస్ఎంఎస్ పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు డేటా అప్‌డేట్ చేయాలని డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని ల్యాబ్, ఆరో సెంటర్ స్టోర్ రూమ్ పరిశీలించి పాఠశాలలో ఉన్న స్క్రాప్ ను తొలగించాలని సూచించారు. పాఠశాల ఆవరణలోని భవిత సెంటర్‌లోని పిల్లలతో ముచ్చటించి వారి పేర్లను అడిగి తెలుసుకున్నారు. ఫిజియోథెరపీ డాక్టర్, ఉపాధ్యాయురాలి సేవలు బాగున్నాయని ప్రశంసించారు. భవిత సెంటర్‌లో బాగా వెలుతురు ఉండేలా అదనంగా 4 ట్యూబ్ లైట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోజులు వారంలో రెండు రోజులు స్పీచ్ థెరపి డాక్టర్ సేవలు అందేలా ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల అభివృద్ధికి పోటీపడి పనిచేసి పాఠశాలను అందంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆర్.రోహిణి, జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఆశన్న, డిప్యూటీ ఈవో ఏ.సత్యవతి, డిప్యూటీ ఐవోఎస్ ఖలీల్, డీఈ రాజన్న, హెడ్‌మాస్టర్ మహమ్మద్ రఫీ, తహసిల్దార్, ఏఈ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ నేత పిడమర్తి రవికి నామినేటెడ్ పదవి ఇవ్వాలి : బూదాల బాబూరావు

నవతెలంగాణ-బాలానగర్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సబండ వర్గాల గొంతుక ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవికి రాష్ట్ర ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని నేషనల్ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బాబూరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఉద్యమ నేత పిడమర్తి రవికి ఎమ్మెల్యే టికెట్ ఎంపీ టికెట్ ఇవ్వకపోగా అతనికి పార్టీలో సరైన స్థానం కల్పించలేదని ఆవేదన అన్నారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన పిడమర్తి రవికి సముచిత స్థానం ఇవ్వాలన్నారు. అగ్ర వర్ణాల కులాలైన వారికే పెద్ద పీట వేస్తున్నాయని అన్నారు. మాదిగ సామాజిక వర్గంలో మంత్రి పదవి లేకపోవడం, రాష్ట్ర ప్రభుత్వ నియమించిన చైర్మెన్ జాబితాలో మాదిగలకు సంచిత స్థానం లేకపోవడం బాధాకరమని అన్నారు. మాదిగలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, అలాంటి పెద్ద కులానికి సముచిత స్థానం కల్పించి మాదిగలను ఆత్మ గౌరవంతో ఉంచాలంటే ఉద్యమ నేత పిడమర్తి రవికి సముచిత స్థానం కల్పించాల్సిందేనని అన్నారు. 12శాతం రిజర్వేషన్ కావాలని మాదిగల కోసం నిరంతర పోరాడుతున్న యోధుడని మాదిగ సామాజిక వర్గం పిడమర్తి రవి వెంట ఉంటుందని బాబూరావు స్పష్టం చేశారు.

ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన డీఈవో రోహిణీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

బహదూర్‌పూరలోని ఉమ్డా ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను బుధవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి డీఈవో ఆర్.రోహిణి తనిఖీ చేశారు. అనంతరం మండలంలోని జీహెచ్ఎస్ జహనుమా, జీహెచ్ఎస్, జీపీఎస్ గల్బుల్‌గూడ షిఫ్ట్ సిస్టమ్ స్కూళ్లను ఆమె సందర్శించారు. జీహెచ్ఎస్ జహనుమాలో ఉపాధ్యాయుల నిష్పత్తి విద్యార్థుల కన్నా ఎక్కువగా ఉండడంతో ఇద్దరు టీచర్లను అవసరమున్నా పాఠశాలలకు డిప్యూటేషన్ వేయమని డిప్యూటీ ఈవోను ఆదేశించారు. ఆ తర్వాత అద్దెభవనంలో కొనసాగుతున్న జీహెచ్ఎస్, జీపీఎస్ గల్బుల్ గూడ షిఫ్ట్ సిస్టమ్ పాఠశాలలకు వెళ్లారు. స్కూల్ భవనంతో పాటు గదులను పరిశీలించారు. కొద్దిసేపు పిల్లలతో ముచ్చటించారు. పిల్లలందరికీ నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, యూనిఫారాలు అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ భవనంలో విద్యార్థులకు సరిపోను గదులు ఉండటంతో షిఫ్ట్ సిస్టమ్‌లో కొనసాగుతున్న ఈ పాఠశాలలను జనరల్ స్కూల్‌గా మార్చాలని డిప్యూటీ ఈవోకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో సత్యవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



యాక్సిడెంట్ ఫ్రీ వీక్ కార్యక్రమంలో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ట్రాఫిక్ సీఐ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఆర్‌టీసీ డిపోలో డిపో నూతన మేనేజర్ డి.హరి ఆధ్వర్యంలో, యాక్సిడెంట్ ఫ్రీ వీక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముక్తి యాదవ్, కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బస్ డ్రైవింగ్ సమయంలో ప్రమాదాలు జరగకుండా భద్రతా జాగ్రత్తల గురించి డ్రైవర్లను ఉద్దేశించి ప్రసంగించారు. బస్ నడిపే సమయంలో సెల్ ఫోన్ డ్రైవింగ్ నివారించాల న్నారు. పూర్తిగా దృష్టి డ్రైవింగ్ పైనే కేంద్రీకరించి, బస్‌లో ఉన్న ప్రయాణికులకు ,రోడ్డు పై ప్రయాణించే వారికి ప్రమాదాల నుంచి కాపాడే బాధ్యత పూర్తిగా డ్రైవర్‌ల బాధ్యత అని వారికి అవగాహన కల్పిస్తూ జాగ్రత్తలు సూచించారు. అనంతరం ట్రాఫిక్‌ను శాలువాతో సత్కరించిన డిపో మేనేజర్,ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, ఎంఎఫ్ రాజేశ్వరి, కార్మికులు పాల్గొన్నారు.

చలో ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చెయ్యాలి



- ఏఐటీయూసీ నాయకుల పిలుపు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నెల 26న నిర్వహిం చే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద భవన నిర్మాణ కార్మికుల అడ్డ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. అడ్డ గౌరవ అధ్యక్షులు, సీపీఐ నియోజకవర్గ కార్యద ర్శి ఈ.ఉమామహేష్, ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు వి. హరి నాధరావు, వంగాల శ్రీనివాస్ లతో కలిసి భవన నిర్మాణ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు లేనిదే భవనాలు లేవని కానీ.. ఆ భవనాలు నిర్మించే కార్మికులకు స్వంత ఇండ్లు లేకపో వడం వల్ల అనేక ఇబ్బందులకు పడుతున్నారని అన్నారు. గత 15 సంవత్సరాల క్రితం సీపీఐ,ఏఐటీయూసీ పోరాటాల వల్ల తెచ్చుకున్న సంక్షేమ చట్టలే నేటికి కొనసాగుతున్నాయని పెరిగిన అవసరాల కోసం చట్టాలలో మార్పులు రావాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల కోసం వసూలు చేస్తున్న సెస్ ద్వారా వస్తున్న నిధులను భవన నిర్మాణ కార్మికులకు ఖర్చు చేస్తే ప్రతి ఒక్కరికి ఉచిత విద్య, వైద్యం అందించవచ్చని అన్నారు. ప్రమాదవ శాత్తు మరణించిన కార్మికులకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలని, సహజ మరణానికి రూ.5 లక్షలకు పెంచాలని, 58 సంవత్సరాలు పైబడిన వారికి రూ.4 వేల పెన్షన్ ఇవ్వాలని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. సంబంధిత డిమాండ్‌తో ధర్నా నిర్వహిస్తు న్నామని ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సామెల్, ముసలయ్య, రవి,ఆశప్ప, యాదగిరి, రాములు, ఆరోగ్యం, వెంకటేష్, యాకయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కొరత తీర్చాలి



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్, సూరారం కాలనీ, ఎస్ ఆర్ నాయక్ నగర్ నగర్, భగత్ సింగ్ నగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల హెడ్మాస్టర్లతో కలిసి స్థానిక కార్పొరేటర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరిస్తానని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి హామీ ఇవ్వడంతో నిరసన విరమించి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. కరోనా అనంతరం పరిణామాలు తీవ్రంగా మారాయి. స్కూలు పునః ప్రారంభించిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న తగినంతమంది టీచర్లు లేకపోవడంతో బోధన కుంటుపడుతున్నది. ప్రధానంగా ఒకటి నుంచి ఐదో తరగతి వరకు నడిపించే ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో నాణ్యమైన విద్య అందరిని దాక్షంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా సంవత్సరం పరమమైన 45 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమిం చకపోవడం బాధాకరమన్నారు. ఇక నైనా ప్రభుత్వం, అధికారులు చొరవ చూపి ఉపాధ్యాయులు లేదా విద్యా వాలంటీర్లలను భర్తీ చేసేలా చర్యలు తీసుకోలాని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, యూత్ అధ్యక్షులు జాంగిర్, విజయ్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HONLBE IX ADDL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT:L.B.NAGAR
O.S. No.1549 of 2022

Between:
G. ANUSUJA and another ... Plaintiff
and
B. Kamalamma and others ...Defendants

NOTICE

TO.
1. Smt. Nami Reddy Kavitha ,w/o Surender Reddy, Aged About: 35 Years, Occ: House wife, R/o H-No 8-1-21/19/A, Opposite D.P.S School, Karmanghat X Road, Hyd . ...Defendant no. 13
2. Rizwan Ahmed, S/o Mohammed Abdul Razack, Aged About: 47 Years, Occ:business, R/o Flat no. 102,A.J Mansion, Shanthi Nagar, Hyderabad 500057. ... Defendant no. 33

Please take notice that the above Suit filed for partition and separate possession over the suit lands against you and others. The said OS No 1549 Of 2022 is posted for your appearance Defendant No 13,and 33 on 31-7-2024 at 10:30 A.M. If you do not appear in person or through your counsel on the said date, the case will be heard and determined in your absence.

(BY THE ORDER OF THE COURT)
BOYENI SRINIVAS ADVOCATE
Office # H.No.9-1-43/53/17/c, Prashanth Nagar,Langarhouse, Hyderabad, Telangana.- 500008, Ph no. 9848797792

IN THE COURT OF THE HON'BLE PRINICIPAL DISTRICT JUDGE AT: MALKAGIRI DISTRICT
C.M.A.No. 32 OF 2023

BETWEEN:
S.Ramya Laxmi ...Appellant
AND
S.Yadagiri & & another ...Respondents

To,
(Respondant No. 2)
Survi Satish, S/I S.Yadagiri Aged about 37yrs., Occ: Pvt. Employee R/o H.No.3-18-127, Prasanthi Nagar, Ramanthpur, Uppal, Medchal Malkajgiri District Hyderabad 500 013.

Take notice that in the above-named Appellant has filed an Appeal along with I.A., i.e. I.A. No. 805 of 2023 against you for Setting aside the order and Decreental order dated 01.09.2023 passed in I.A.No.136 of 2022 in O.S.No.1635 of 22 on the File of the Principle Jurnior Civil Judge, cum IV Metropolitant Magistritrate at Medchal Malkajgiri District, Uppal at L.B. Nagar. The Appeal is posted for your Appearance **on dated 04.09.2024 at 10.30. a.m.** before The Honble Principle District Judge at Malkagiri Court, Medchal Malkagiri District. Therefore, that you are hereby direct to appear before the above mentioned court on or before dated **04.09.2024 at 10:30 A.M** either in person or through your counsel, other wise the matter will be decided as per law.

\\BY ORDER OF THE COURT
KOLA ANNAPURNA
Advocate
Mobile: 9848935403
Counsel for Appellant

BEFORE THE NATIONAL CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT: NEW DELHI
RP No.1074/2023

Between:
Mr.V.Munisamy ...RevisionPetitioner
AND
Sai Priya Constructions &others ...Respondents

To
Sai Priya Constructions Rep.by its Managing Partner, R Devender Rao Flat No.401-Sai Priya Residency 17-1-391/S/370, Singareni Colony Saidabad, Vaishalinagar (PO) Hyd-500 079

Sub: RP No. 1074/2023 before the Hon'ble National Consumer Disputes Redressal Commission, New Delhi

The above Revision Petition is posted for your appearance and reply **by 19.09.2024 at 10:30 am**, either personally or through advocate, otherwise the matter will be decided in your absence.

//By order of the National Commission //
Smt.Anita Ahuja, Advocate
6-3-1219/3, Street No.2, Umanagar Begumpet,Hyd. 09440055845.
Counsel for Petitioner

IN THE COURT OF THE HON'BLE III SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: SECUNDRABAD
O.S.No.103 OF 2024

BETWEEN:
Vijaya Laxmi & Others ...PLAINTIFFS
AND
The Tahsildar MRO Secunderabad Mandal & Another ...DEFENDANTS

To,
1)The Tahsildar Mandal Revenue Officer, Secundrabad Mandal, secunderabad,
2)All Concerned

Please take notice that the Plaintiffs filed Suit in O.S.No.103/2024 against the Defendants, for declaring Plaintiffs are the Legal heirs of Late. Sri.D.Mohan Reddy from this Hon'ble Court and the said case is posted **on 08-08-2024** for hearing and any objections, the concerned person/s shall be directed to appear before this Hon'ble Court or through any Counsel on the above said date **at 10.30.A.M.** failing which the case will be heard and determined as per the law.

(BY THE ORDER OF HON'BLE COURT)
Sd/
M/s.V.Anoop Kumar, T.Vandana, Rithivika, Advocates
Office at:Flat No.601, 6 th floor, H.N.o 7-1-67/1, Legend Solitaire Appartments D K Road,Ameerpet, Hyderabad. Cell: 9948096279.

IN THE COURT OF THE HON'BLE II ADDL.CHIEF JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
A.S.No.185 of 2023

Between:-
P.Praveen Kumar & others. ...APPELLANTS
AND
P.Shravan Kumar & others. ...RESPONDENTS

NOTICE

To:
1)P.Shravan Kumar s/o late P.Balakrishna, aged about 56 yrs Occ: Pvt, H.No.18-3-465/5/3 Shiva Ganga Nagar, Hyd-053. (R-1)
2)P.Prathibha W/o M.K.Sudha rshan D/o.late P.Balakrishna aged about 53yrs.Occ: House-wife, R/o 10-243/A/1 vasanthapuri colony, Malkajgiri, Hyderabad-047 (R-3)

Please take notice that the above named appellants have filed the above appeal as against the orders passed in O.S.No.643/2020 on the file of Hon'ble XX Jr.Civil Judge, City Civil Court, Hyderabad-T.S. and the said appeal stands posted to 13-08-2024 for your appearance either in person or through counsel **on 13-8-2024 at about 10.30 AM** before the above said court. Failing which the matter will be heard in your a bsence.

//BY ORDER OF THE COURT//
M/s.A.MANIK PRABHU GOUD RANI ANANTHALAXMI Advocates.
OFF: 18-6-636.LALDARWAZA Hyd-500053, Ph.No.9391350841

PUBLIC NOTICE

LOSS OF ORIGINAL DOCUMENT

The General Public are hereby informed that my client **Smt. Renukunta Suguna W/o Late Renukunta Narsaiah,** aged about 73 years, Occ: Housewife, R/o H.No. 2-2- 1109/2/A, Bhagha mberpet, Amberpet, Hyd-500013, Telangana informs that she is the absolute owner and peaceful possessor of the house property bearing No. 2-2-892, Amberpet, Hyderabad and she lost link registered Document No. 3820/1966 Dated: 30.12.1966, of SRO, Hyderabad, pertaining to the said property.

If any person founds/possess the said document are requested to contact the undersigned with the Original Document. If anybody/any person /Bank/Financial Institute has/have any objections/claim/interest, dispute or whatsoever of nature, in respect of the above said property may contact the undersigned the documentary proof to substantiate his/her/their Title, objections/claim/interest, dispute within Seven (7) days from the date of publication of this notice, failing which my client will deem as if there are no objections/claim/interest, dispute by anybody/any person/Bank etc. Thereafter any such objections/claim/interest, dispute will not be entertained.

(K.V.SUBBA REDDY) ADVOCATE.
B-20/F1, South to Community Hall Vijayanagar Colony, Hyderabad. Mobile: 9848055453.,9440205959.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL MM AT: HAYATHNAGAR.
O.S.No.530 of 2024

Between:
KOLLI PHANI DEEPAK SRIHARSHA & ANOTHER ...Plaintiffs
AND
1.VELLANKI SIREESH CHANDRA & ANOTHER
2.All Concerned ...Defendants

NOTICE

To,
All Concerned ...Defendant No.2

Please take notice that the above named plaintiffs filed a suit for declare the plaintiffs are the absolute owner and possessor of the SUIT SCHEDULE 'A' PROPERTY: All that piece and parcel of the Open Land bearing Plot No. 30 and 31, admeasuring 446 Sq.Yards or its equivalent to 372.85 Sq. Meters in Survey Nos: 176, 177, 178, 179, 180, 181, 182, 184, 185, 188, 189, 190, 191, 192, 193, 194, 195, 196, 197, 198, 199, 201, 234, 246, 374, 375 and 376/AA situated at PASUMAMLA Village, Abdulla purmet Revenue Mandal, Under Pedda Amberpet Municipality, Ranga Reddy District and bounded by: North: Plot Nos. 29 and 18, South : 33' Feet Wide Road, East: Plot No 17, West: 60' Feet Wide Road. SUIT SCHEDULE'B' PROPERTY: All that piece and parcel of the Open Land bearing Plot No. 107, admeasuring 311 Sq.Yards or its equivalent to 259.99 Sq.Mtrs., JVS HEIGHTS, situated in Survey No.92 &93/1, Toopranpet Village, Chout uppal Revenue Mandal, Yadadri-Bhongir District and bounded by:North: Plot No 108, South: Plot No 106, East: 40' Feet Wide Road, West: Plot No 64. SUIT SCHEDULE 'C' PROPERTY: All that piece and parcel of the Open Land bearing Plot No. 68, admeasuring 202 Sq.Yards, in the name and style of "S.V.GOLDEN CITY-III", in Survey No. 321/2/A, situated at Kadthal Revenue Village, Under Grampanchayat of Gangu marla Thanda, Kadthal Mandal, Ranga Reddy District and bounded by: North: Plot No 69, South: Plot No 67, East: 40' Feet Wide Road, West: Plot No 56. SUIT SCHEDULE'D' PROPERTY: All that piece and parcel of the Open Land bearing Plot No.26, admeasuring 389 Sq.Yards, in Survey Nos. 149, 150, 151, 153 & 154 situated at Thum maluru Village and Gram panchayat, Maheswaram Mandal, Ranga Reddy District and bounded by: North: Neighbors Land, South: Plot No 25, East: Plot No 27, West: 33' Feet Wide Road.

If any persons are having objection or right, title, interest and claim whatsoever in and over the aforementioned properties and the legal heir of Late KOLLI UMA RANI W/o KOLLI RAMESH BABU they may appear before the Hon'ble Court **on Dt: 12/08/2024 at 10:30 A.M.**, if you fails to appear before the Hon'ble Court on the above said date and time, the case will be decided in your absence as per Law.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
M/s. CH.SURESH, K.RAMA MURTHY Advocates,
Plot No.149, H.No.4-13-86/11, Huda Sai Nagar Colony, Vanasthalipuram, Hyderabad-70. Cell:9848597228.
Counsel for the Plaintiffs

PUBLIC NOTICE

Notice 1s hereby given to the public that my client, Sri UDAY KUMTA, aged 72 years, Occ: Retd. Bank Employee, R/o H. No. 7-1-28, Park Avenue Colony, Flat No. 209, Ashwini Apartments, Ameerpet, Hyderabad as a nominee of agreement holder purchased the plot bearing No.22 admeasuring 267 Sq. yards equivalent to 223.21 Sq. meters in Sy. No. 385, situated at Kanajiguda, Alwal Mandal, Medchal-Malkajgiri Dist, Telangana, more fully described in schedule of property hereunder written from the original owner, Sri SYED AKBAR NIZAMUDDIN HUSSAINI S/o Late Syed Kutubuddin Hussaini, aged 68 years, Occ: Land Lord, R/o Dargha Shah Kamoshi, Nampally, Hyderabad, represented through his GPA holder, Sri N.R. PANDU S/o Rameshwar, aged 58 years, Occ: Business, R/o H. No. J/11, Ramgopalpet, Nallgutta, Secunderabad with sale deed Doc. No. 1810/89 registered at SRO, Vallabh Nagar, in the year 1989 investing his life savings.

My client states that some unlawful persons are targeting the vacant plots which are unused for long time as the owners of the properties are living in different cities. If any person/s have any interest whatsoever in nature in or upon the schedule property or any part thereof, the same may be brought to the notice of undersigned in writing together with all details and documents in support of such claim within 15 days from the date of this notice, failing which it shall be deemed that my client has a absolute, clear and marketable title to the schedule property, whatever the claims of such persons will be considered waived and/or abandoned.

When one or a group of people try to encroach my client's plot and to take physical possession without any lawful right, title or interest and interfere with my client's privacy will be punished according to penal law. My client will also be constrained to lodge complaint before Municipality and police against them. Therefore, no one has any right, title or interest or claim whatsoever in nature in respect of schedule property. Hence, this notice is a warning to the trespassers.

SCHEDULE OF PROPERTY

All that the residential plot bearing No. 22 in Sy. No. 385 admeasuring 267 Sq. yards or 223.21 Sq. meters situated at Kanajiguda, Alwal Mandal, Medchal-Malkajgiri Dist. Telangana, and bounded on the:
NORTH by: 25' WIDE ROAD
SOUTH by : PLOT No. 12
EAST by : PLOT No.22/ 1
WEST by: PLOT No. 21

Sd/-
TENE PANDU RANGA RAO (Advocate)
H. No. 3-6-584 /3/A, Advocates Colony, St. 8, Himayathnagar, Hyderabad
Cell No. 9849534839
Place: Hyderabad
Date: 25-07-2024

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.No.5665 OF 2023

Between:
1)A.Om Ramesh Krishna Rep, by its GPA Holder, Smt.Manda Venkata Sridevi, W/O Mr.A.Om Ramesh Krishna, aged 40yrs, Occupation: Music Educator, R/o, Flat No.107, First Floor, SVH Plaza, Friends Colony, Indiranagar Near Shankar Netralaya Miyapur, Hyderabad, Telangana State-500049 ...Plaintiff
AND
1)Adala Nagaraju S/o.Adala Prabakar Reddy.Sri Krishna Nagar Main Road, Tara-1, Near-1503 Metro Pillar, Back Side Of Srinivasa Village, Vacant Land Inside Room, Yusufguda, Hyd, Telangana. Pin Code-500045
2)Srisailam Yadav Ccph+ Jcg. Yadagiri Nagar, Jawahar Nagar Road, Yusufguda, Hyderabad, Telangana. Pin Code: 500045.
3)M.Devi, D/o.M.Parasuram, W/o, Manoj Acharya, H.No.8-3-228/12 88/203A, Manju Nilayam, Yousufguda, Hyderabad. Telangana State-500045 Or M.Devi,D/o.M.Parasuram, W/o. Manoj Acharya, A-1201, Altis Ocea nique, ECR, Muttukadu, East Coast Road Chennai, Tamilnadu-603112 ...Defendants

Please take notice that the plaintiff herein has filed a Perpetual Injunction suit vide O.S.No.5665/2023 in the above Hon'ble XXI Junice Civil Judge, City Civil Courts. Hyderabad against Defen dants to direct to restrain the Defendants to not to interfere with the peaceful possession and enjoyment of the schedule of property ie Property bearing Survey No.149/3 (New Survey No.16/1 & 16/2) admeasuring 10 Aeres-20 gts out of Ac.16-27 guntas situated at Yousufguda, Krishnakanth park, Hyderabad.

The Hon'ble Court has ordered to serve the notice through the substitute services to Defendant No.3 through Paper Publication in Daily News Paper, Nava Telangana. Hence the Defendant No.3 should appear in person , or through her counsel before the above Hon'ble Court **on 13th August, 2024** failing which the matter will be decided according to the law

//By order of the Hon'ble Court
Mukunda Rama Murty D.Shailaja, Advocates,
Miyapur, R.R.Dist, Mob.9347037605

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE - CUM - III ADDL. METROPOLITAN MAGISTRATE, AT: KUSHAIGUDA
O.S. No. 716 OF 2024

Between:
1) **Mahankali Manjulatha,** W/o. Late M. Prasad, Aged about 53 years, Occ: Household,
2) **Mahankali Pruthvi Sai,** S/o. Late M. Prasad, Aged about 32 years, Occ: Pvt. Employee,
3) **Aditya Mahankali,** S/o. Late M. Prasad, Aged about 31 years, Occ: Pvt. Employee,
4) **Narendar Mahankali,** S/o. Late M. Prasad, Aged about 28 years, Occ: Pvt. Employee,
All are R/o. H.No. 30-237, Old Safilguda, Moula-Ali, Neredmet, Malkajgiri, Medchal-Malkajgiri District. **...Plaintiffs**
A N D
1) **The Tahsildar,** Malkajgiri Mandal, Office at Neredmet X Roads, Beside Neredmet Police Station, Medchal-Malkajgiri District.
2) **All Concerned ..Defendants**
To,
All Concerned (D2)

Whereas the plaintiffs herein above have filed the above Suit for Declaration of legal status to declare them as legal heirs of **Late M. Prasad**. Anyone having any objection has to appear either in person or through pleader with defense if any on **09.08.2024** at 10:30 am on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/- **Y.V. RAMANA MURTHY,**
Advocates,
Opp: Sub Registrar Office, Vajpayee Nagar, Neredmet X Road, Secunderabad.
Mob: 9849727030

IN THE COURT OF THE HON'BLE III ADDITIONAL DISTRICT JUDGE :: MEDCHAL MALKAJGIRI DISTRICT :: AT KUKATPALLY
M.V.O.P.No.24 of 2021

Between:
Smt. Nakka Lakshmi @ Tirupathamma ...Petitioners.
And
Sri NenelliRamulu ...Respondants

To,
1.Sri NenelliRamulu S/o Nenelli Aagmaiah, Aged about Major, R/o.1-27-208, 209, Bapuji Nagar, New Bowenpally, Tirumalagiri, Secunderabad. (Owner of Vehicle No.TS10UB1806). BOLERO MAXI TRUCKPLUS 2WD PS BSIV
2.Chandu Yadav S/o.M.Kumar, aged 24yrs, Occ: Driver, R/o. Rented House, Kavadiguda, Secunderabad-500080. (Driver of Vehicle No.TS10UB1806). BOLERO MAXI TRUCKPLUS 2WD PS BSIV
3.Sri Kandukuri Mohan Reddy S/o.K.Gopal Reddy, Aged about Major, R/o.H.No.11-3-517/3, Upper Basti, Mohamoodguda, Secundera bad, Hyderabad, Telangana- 5000 61.(Owner of Vehicle No.AP10W2 325). TATA ACE HT-SEATER-BS III.
4.Sri Mohammed Azhar S/o Mohammed Anwar, Aged about 19yrs, R/o.6-6-426/114/A, Cha ChaNehru Nagar, Bansilalpet, Secunderabad,Hyderabad-500003. (Driver of the vehicle No.AP10W2325)

Sirs/Madams,

Please take notice that in the above said M.V.O.PNo.24 of 2021 against the respondentsNo.1 to 4 of you for the compensation and the said case stands posted to 21.08.2024 for your appearance. Therefore, you are directed to appear before the this Hon'ble III Addl District Court, Medchal Malkajgiri District At Kukatpally court **at 10.30 A.M., on 21.08.2024** either in person or through Advocate, failing which the matter will be heard and decided in your absence.

//BY ORDER OF THIS HON'BLE COURT//
KEPA SRINIVASARAO ADVOCATE

ఫీవర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.జయలక్ష్మికి సత్కారం

నవతెలంగాణ-అంబర్‌పేట



ఫీవర్ ఆస్పత్రి ఇన్‌చార్జీ సూపరింటెండెంట్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డా. జయలక్ష్మిని బుధవారం వైరాలజీ విభాగం డాక్టర్ హరిత పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వైరాలజీ విభాగం శ్రీకాంత్, జోషి, గదరాజు, మాజీదు, రాజ్కుమార్, జ్యోతి, సుజాత, సురేందర్, సోమేష్, ఆయేషా, స్వాతి, బాలరాజు, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బడ్జెట్ నిరాశజనకం : ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ సామాన్య ప్రజలకు నిరాశ కలిగించిందని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వదేశీ, విదేశీ సంస్థల కోసం కార్పొరేట్ పన్నులు భారీగా తగ్గించబడ్డాయని, వ్యవసాయ ఉత్పత్తులకు ఎంఎస్పీ చట్టపరమైన హామీ ఇప్పటికీ సుదూర కలగానే మిగిలిందని వారు వాపోయారు. రక్షణ రంగానికి రూ.4,54,773 కోట్లు కేటాయించగా వ్యవసాయం, విద్యా రంగానికి వరుసగా రూ.1,51,851 కోట్లు, రూ.1,25,638 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఐదేళ్లలో 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించే కొత్త ఉపాధి నైపుణ్య పథకం గురించిన వాగ్దానాలు ఇప్పటికే ఉన్న 'స్కిల్ ఇండియా' విఫలమైనట్లు చూపుతున్నాయన్నారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాల సృష్టి మోదీ హామీ ఇప్పటికీ అబద్ధాల మాటలు జుమ్లాగానే మిగిలిపోయిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగాలు, పబ్లిక్ సెక్టార్ లలో దాదాపు 30 లక్షల ఖాళీలను భర్తీ చేయడం గురించి ప్రస్తావించలేదన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చెయ్యి

- సీపీఐ(ఎం) నగర కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్

నవతెలంగాణ-అంబర్‌పేట



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపించిందని సీపీఐ(ఎం) పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్ అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) అంబర్‌పేట జోన్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై అంబర్ పేట్ బతుకమ్మ కుంట లేబర్ అడ్డా వద్ద నిరసన కార్యక్రమం చేస్తూ బడ్జెట్ పత్రాలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం) పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్ మాట్లాడుతూ వడ్డించేవాడు మనవాడైతే ఏ వరుసలో కూర్చున్నా మనకు దక్కాల్సింది దక్కుతుంది. మనవాడు కాకుంటే ముందు వరుసలో కూర్చున్నా పచ్చడి మెతుకులే దిక్కంటారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ పట్ల బీజేపీ సర్కార్ అనుసరించిన తీరు, ప్రాజెక్టుల నుంచి మొదలుకుని పరిశ్రమల వరకు నిధుల కేటాయింపులో చాలా అన్యాయం జరిగిందని బడ్జెట్‌లో ఏపీ పునర్విభజన చట్టం గురించి పలుమార్లు ప్రస్తావించినప్పటికీ ఎక్కడా తెలంగాణ ఊసేత్తలేదు. అక్కున చేర్చుకుని ఎనిమిది సీట్లు కట్టబెట్టినందుకు రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందని, పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన రూ. 48 లక్షల 20 వేల 512 కోట్ల బడ్జెట్‌లో నయా పైసా కేటాయించలేదని, తెలంగాణ ఒక్క కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదని మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, రీజినల్‌రింగ్‌రోడ్ నిర్మాణంపై రాష్ట్రం చేసిన విజ్ఞప్తికి స్పందించలేదు. ఉత్తర తెలంగాణ జిల్లా వాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉండే హైదరాబాద్, నాగ్‌పూర్ పారిశ్రామిక కారిడార్‌కు నిధుల ప్రస్తావన లేదు. ఖాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, నవోదయ విద్యాలయాలు, రైల్వే లైన్లు తదితర అంశాలను పట్టించు కోలేదు. ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, సాగునీటి ప్రాజెక్టుల జాతీయ హెూదాపై ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఐఐఎం సహా నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ వంటి కేంద్ర సంస్థల ప్రస్తావన లేదు. మొత్తంగా చూస్తే 2024 కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మోడీ సర్కార్ అన్యాయం చేసిందని తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలను గెలిపించినా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి శఠగోపం పెట్టింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించినా, ఆ చట్టం పరిధిలోకి వచ్చే తెలంగాణ పేరును మాత్రం ప్రస్తావించలేదు. అక్కున చేర్చుకుని అందలం ఎక్కిస్తే మోడీ సర్కార్ తెలంగాణ ప్రజలకు మంచి పాఠం చెప్పారని, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లు తమ పదవుల కోసం లాలూచి పడ్డారే తప్ప రాష్ట్ర ప్రయోజనాల గురించి పట్టించుకున్న పాపానపోలేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట జోన్ కమిటీ నాయకులు జి.రాములు, బి సుబ్బారావు, గారు ధన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఏకు కాసుల వర్షం..!

- మరోసారి రికార్డు ధర పలికిన ఆల్‌నైన్స్
- ఒక్కరోజే 51.17 లక్షల ఆదాయం
- జేటీసీ రమేష్





నవతెలంగాణ-సిటీబ్యూరో

రవాణాశాఖలో మరోసారి ఆల్ నైన్స్ నంబర్ రికార్డు ధర పలికింది. బుధవారం ఖైరతాబాద్ ఆర్టీఏలో నిర్వహించిన ఫ్యాన్సీ నెంబర్ల ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో టీజీ 09 ఏ 9999 నంబర్‌కు అనూహ్యమైన పోటీ కనిపించింది. హానర్ డెవలపర్స్ ప్రయివేటు లిమి టెడ్ సంస్థ ఈ నంబర్ కోసం ఏకంగా 19.51లక్షలు చెల్లించి సొంతం చేసుకుంది. ఫలితంగా ఆ శాఖకు ఒక్కరోజే ఫ్యాన్సీ నెంబర్ల ఈ వేలం ద్వారా సుమారు 51.17లక్షలకుపైగా ఆదాయం సమకూరిందని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) సి.రమేష్ తెలిపారు.

ఇదిలావుంటే ఆన్‌లైన్ ఈ-వేలంలో ఎన్‌జీ మైండ్ ఫ్రేమ్ ప్రయివేట్ లిమిటెడ్ తమ విలువైన కారు కోసం రూ.8.25లక్షలు వెచ్చించి టీజీ09 బీ 0001 నంబర్‌ను దక్కించుకుంది. అదే విధంగా టీజీ09 బీ 0009 నంబర్‌ను అమరం అక్షర రెడ్డి తమ ఖరీదైన కారు కోసం రూ. 6.66లక్షలు చెల్లించి సొంతం చేసు కున్నారు. కాగా టీజీ09 బీ 0006 నంబర్‌ను ఎఎంఆర్ ఇండియా లిమిటెడ్ సంస్థ రూ.2.91 లక్షలు, టీజీ09బీ 0005 నంబర్‌ను గ్రేటర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ 2.50లక్షలు చెల్లించి కైవసం చేసుకున్నాయి. అదేవిధంగా టీజీ09బీ 0019 నంబర్‌ను మోల్డ్ టెక్ టెక్నాలజీస్ లిమిటెడ్ రూ.1.30లక్షలు వెచ్చించి సొంతం చేసుకుంది. ఫలితం గా ఒక్కరోజులో రవాణాశాఖ ఖజానాకు రూ.51,17, 514 ఆదాయం చేకూరినట్టు జేటీసీ రమేష్ తెలిపారు.

జాతరలోనూ వదల్లేదు..

- రెండు రోజుల్లో 117 మంది పోకిరీల అరెస్టు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ మహంకాళీ ఉజ్జాయినీ బోనాలల్లోనూ పోకిరీలు రెచ్చిపోయారు. నగరంలో బోనాల సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతతో పాటు పోకిరీల ఆగడాలను అరికట్టేందుకు షీ బృందాలను రంగంలోకి దింపినా పోకిరీలు వెకిలి చేష్టలు మానలేదు. మహిళలు, అమ్మాయిలపట్ల అసభ్యంగా తాకడం, వెకిలిచేష్టలకుపాడ్డారు. బోనాలల్లో ప్రత్యేక నిఘా వేసిని షీ బృందాలు పోకిరీల ఆగడాలను చిత్రీకరించారు. ఈ నెల 22, 23 తేదీలల్లో 117 మంది పోకిరీలను రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. వారిని కోర్టులో హాజరు పరుస్తామని డీసీపీ డీ.కవిత తెలిపారు. ఎక్కడైనా పోకిరీలు, ఆకతాయిలు వేధింపులకు గురిచేస్తే భయాందోళనకు గురికాకుండా షీ బృందాలకు సమాచారం ఇవ్వాలన్నారు. లేదా 9490616555 వాట్సాప్ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.



దారుల్ షిఫా అంధ పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ... పదోన్నతి పొంది వెళ్తున్న ఉపాధ్యాయులకు ఆ పాఠశాల విద్యార్థులు వీడ్కోలు పలికారు. నవతెలంగాణ-సిటీబ్యూరో

నవయుగ కవి చక్రవర్తి, కవికోకిల గుర్రం జాషువా



నవతెలంగాణ-ముషీరాబాద్

నవయుగ కవి చక్రవర్తి, కవికోకిల శ్రీ గుర్రం జాషువా అని కవి గాయకుడు మాష్టార్జీ అన్నారు. బుధవారం తెలంగాణ సాహితీ సంయుక్తంగా బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కవి గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవి గాయకుడు మాష్టార్జీ మాట్లాడుతూ.. కులమతాలు పుట్టుకతో దళితుడైన వారు పట్టుదలతో కవిశేఖరుడై, నవయుగ కవి చక్రవర్తిగా, తన కవితాప్రతిభతో తెలుగు సాహితీ లోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి, విశ్వమానవుడు శ్రీ గుర్రం జాషువా అని అన్నారు. తెలుగు పండితులు మోత్కురు నరహరి మాట్లాడుతూ.. ఆధునిక తెలుగు కవుల్లో ప్రముఖ స్థానం పొందిన కవి గుర్రం జాషువా సమకాలీన కవిత్వ వరవడియైన భావ కవిత్వపు రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేశాడని తెలిపారు. భవిష్యత్తు తరాలకు జాషువా సాహిత్యం చదవడం అవసరమని తెలిపారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం గౌరవాధ్యక్షులు జి. రాములు మాట్లాడుతూ.. కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు జాషువా, అని ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు. టీపీఎస్‌కే రాష్ట్ర అధ్యక్షులు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆయన కవిగా, వ్యక్తిగా విరాట్రూప ప్రదర్శనకు నేపథ్యాలు వెంకటగిరి రాజావారి ఆహ్వానంపై రైలుబండిలో నెల్లూరు వెళ్తుతుంటే, తోటి ప్రయాణికుడైన మరోకవితో పరిచయమై, ఆయన కోరిక మేరకు తన స్వీయ కవితాగానం చేయగా, ముగ్ధుడైన ఆ కవి కవిత్వం అద్భుతంగా ఉందని అంటూ, వారి కులం గురించి అడిగి తెలుసుకొని వెంటనే అక్కడనుంచి లేచివెళ్లి పోయాడట, ఆ కవి పుంగవుడు అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు అయినా భవిష్యత్తు తరాలకు గుర్తుండిపోయే కవిత్వాన్ని ఆయుధంగా అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ కోశాధికారి అనంతోజు మోహన కృష్ణ, తంగిరాల చక్రవర్తి,సలిమా, పిఓడబ్ల్యు ఝాన్సీ, తదితరులు పాల్గొన్నారు.

ఆషాఢం బోనాల జాతరకు రాష్ట్ర మంత్రులకు ఆహ్వానం

- లోయర్ ట్యాంక్ బండ్ శ్రీ కనకాల కట్ట మైసమ్మ ఆలయ కమిటీ

నవతెలంగాణ-ముషీరాబాద్





లోయర్ ట్యాంక్ బండ్ శ్రీ కనకాల కట్ట మైసమ్మ ఆలయంలో ఆషాఢ మాసం అమ్మవారి బోనాల జాతర అత్యంత వైభవంగా నిర్వహిస్తామని జాతర మహెూత్సవానికి హాజరు కావాల్సిందిగా బుధవారం ఆలయ కమిటీ సభ్యులు రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహను వారి కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మెన్ గౌతమ్ కుమార్, ఆలయ కార్యనిర్వాహక అధికారి సాంబశివరావు, ప్రధానార్చకులు సాత్విక్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబర్‌పేట నియోజకవర్గం కాచిగూడలో డాక్టర్ శిరీష ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, సదానందు, బబ్లు సింగ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

తిలక్ నగర్‌లో..

కేటీఆర్ జన్మదిన వేడుకలు తిలక్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోనే ప్రదీప్ రావు, జనార్ధన్, రాజు, శంకర్, అరుణ్, రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై పీఓడబ్ల్యూ బహుముఖ పోరాటాలు

- పీఓడబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ మహాసభలలో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్



గత ఐదు దశాబ్దాలుగా ప్రగతి శీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ) రెండు తెలుగు రాష్ట్రాలలో మహిళా సమస్యలపై బహుముఖ పోరాటాలు చేస్తూ మహిళలకు బాసటగా నిలుస్తున్నదని జర్నలిజం కళాశాల ప్రిన్సిపాల్ గౌరీ, విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘ కార్యదర్శి కమల అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పిఓడబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జి.అనసూయ అధ్యక్షతన పీఓడబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలలో జర్నలిజం కళాశాల ప్రిన్సిపాల్ గౌరీ, విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘ కార్య దర్శి కమల వక్తలుగా హాజరై మాట్లాడుతూ.. నేడు సమాజంలో స్త్రీలపై అనేక రూపాలుగా జరుగుతున్న దోపిడీ, అణిచివేత, వివక్ష, భౌతిక ఆర్థిక సామాజిక దాడులు హింస నిరవధికంగా కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ప్రశ్నించే గొంతుకల మీద ఉక్కుపాదం మోపడం సత్యాలు మాట్లాడినందుకు ట్రోలింగులకు, వేధింపులకు, బెదిరింపులకు గురి కావడం మహిళా ఉద్యమకారులపై ఊపా వంటి చట్టాలను ప్రయో గించి నిర్బంధం చేయడం, ప్రజా ఉద్యమాలను అణిచి వేయడానికి మణిపూర్‌లో మహిళను నగ్నంగా ఊరేగించడం వంటి అనాగరికంగా, నీచ చర్యలు ప్రభుత్వాలకు మహిళల పట్ల ఎంతటి చులకన భావం ఉందో తెలియజేస్తుంది. మహిళా లోకాన్ని సంఘటిత పరిచి సాధికారత సాధన కొరకు పీఓడబ్ల్యూ గ్రేటర్ హైదరాబాద్ మహాసభలు నిర్వహించుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ , ప్రధాన కార్యదర్శి అందే మంగ, జిల్లా కార్యదర్శి కావేరి, కమిటీ సభ్యులు సంతోష, పుష్ప, నవ్య, సుజాత, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం మరోసారి తీవ్ర అన్యాయం

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ-ముషీరాబాద్



కేంద్ర ప్రభుత్వ బడ్జెట్, తెలంగాణ రాష్ట్రానికి దేశంలోని యావత్ బీసీలకు మరోసారి తీరని అన్యాయం చేసిందని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యకుడు ఎర్ర సత్యనారాయణ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై విద్యానగర్ బీసీ భవన్‌లో బీసీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎర్ర సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ 48 లక్షల కోట్ల బడ్జెట్‌లో 85 కోట్ల బీసీలకు కేవలం 3300 కోట్లు కేటాయించడం దుర్మాగ్గమని ఆయన తెలిపారు. ఒకవైపు పక్క రాష్ట్రం ప్రత్యేకంగా 50 వేల కోట్లు పరోక్షంగా 1,50,000 కోట్లు తరలించుకుని పోతుంటే దాని కంటే 6 సీట్లు ఎక్కువ ఇచ్చిన తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ దీనికి ప్రతిస్పందనగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తక్షణమే తన మంత్రి పదవికి, పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రపరంగా విభజన చట్టంలో నాటి ప్రాణహిత చేవెళ్ల (నేడు కాళేశ్వరం) ప్రాజెక్టుకు మొత్తం నిధులను సమకూర్చాల్సి ఉండగా దాన్ని విస్మరించి, ఉత్తర తెలంగాణ వెనుక బాటుతనం నిర్మూలనకై నిధులు ఇవ్వాల్సిన విధిని విస్మరించి, ప్రపంచ హబ్ గా, ఫార్మసీ హబ్ గా, హైదరాబాదు రూపొందుతున్న తరుణంలో ఐటీ కారిడార్ నిధులు ఇవ్వటాన్ని విస్మరించి, ఉక్కు ఫ్యాక్టరీ, సింగరేణి విద్యుత్ ప్రాజెక్టులు, అదిలాబాద్- నిజాంబాద్ ఎయిర్ పోర్టులు తదితర అంశాలను పూర్తిగా విస్మ రించటానికి తక్షణమే సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం 25 లక్షల కోట్లకు పైగా బీసీలకు కేటాయించి వారి వెనుకబాటుతనం సమూలంగా నిర్మూ లించాల్సిన రాజ్యాంగ బాధ్యత కలిగిన కేంద్ర ప్రభుత్వం ఆ విషయాన్ని పూర్తిగా విస్మరించటం దుర్మార్గమని అన్నారు.ఈ సమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, గోరిగే మల్లేష్ యాదవ్, కోలా జనార్ధన్, నీలం వెంకటేష్ ముదిరాజ్, జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు మాత్రమే తీసుకోవాలి

ఫీజులు వసూళ్లు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-సిటీబ్యూరో/సుల్తాన్‌బజార్

పాలిటెక్నిక్ విద్యార్థులకు గత సంవత్సరం చేర్చుకునే సమయంలో ఫీజు చెల్లించేందుకు రూ. 15,600లతో అలాట్మెంట్ ఇచ్చింది. ఒక్క సంవత్సరం చదువు పూర్తి అయిన తర్వాత మా కళాశాల ఫీజులు పెరిగాయని హైకోర్టు ఆర్డర్ ఉందని ఒకేసారి ఫీజు రూ. 15800ల ఫీజు నుండి పెంచిన ఫీజు రూ. 40,000, మిగతా ఫీజు రూ.15,600, మొత్తం 65, 800 ఫీజులు చెల్లించాలని పేద విద్యార్థులపై ప్రయివేటు పాలి టెక్నిక్ కళాశాలలు తీవ్ర ఒత్తిడి చేస్తున్నాయని ఎస్ఎఫ్ఐ నేతలు అన్నారు. ఫీజులు చెల్లించకుంటే తరగతులకు హాజరు కానివ్వకుండా పరీక్షలు రాయినివ్వకుండా విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తు న్నారు. ప్రథమంగా తీగల కృష్ణారెడ్డి పాలిటెక్నిక్ కళాశాల హైకోర్టు ఆర్డర్ ఉందనే పేరుతో విద్యార్థుల నుండి ముక్కు పిండి మరీ ఫీజులు వసూలు చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కారం చేయాలని అధికారుల దగ్గరకు విద్యార్థులు వస్తే కూడా కళాశాల వారికే వత్తాసు పలు కుతున్నారు. గత సంవత్సరం ప్రవేశాలు పొందిన విద్యా ర్థులకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజునే తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ సమస్యను పరిష్కారం చేసి విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్ ఆధ్వర్యంలో టెక్నికల్ విద్య జేడీ శ్రీనాథ్‌కు వినతిపత్రం అందజేశారు. విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న, తరగతులకు పరీక్షలకు హాజరుకానివ్వకుండా చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యమంలో నగర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, కాలేజ్ విద్యార్థులు గురుప్రీత్, అబ్దులా జ్ఞానేశ్వర్, ఆనంద్, అఫాన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



బాగ్ అంబర్‌పేట మైసమ్మ ఆలయంలో నిర్వహించే బోనాల వేడుకలకు రావాలని ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ రోహిన్ రెడ్డికి ఆహ్వానం పత్రికను అందజేసిన ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల శివకుమార్, నాయకులు కోట్ల కిరణ్ కుమార్, గౌరీ శంకర్, నరేష్ తదితరులు నవతెలంగాణ-అంబర్‌పేట

బోనాల జాతరకు ప్రజలకు అధికారులు సహకరించాలి

- గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్



నవతెలంగాణ-ముషీరాబాద్

బోనాల జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రజలకు సహకరించాలని గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ తెలిపారు. బోనాల జాతర సందర్భంగా బుధవారం జోహార్ నగర్ కమిటీ హాల్‌లో అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. అన్ని డిపార్టుమెంట్ అధికారులు సమన్వయంతో ప్రజలు ప్రశాంతంగా బోనాల పండుగ జరుపుకునేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా డివిజన్ వ్యాప్తంగా అమ్మవారి దేవాలయాల వద్ద గుంతలు పడ్డ రోడ్లకు ప్యాచ్ వర్క్, చెట్ల కొమ్మల తొలగింపు, మట్టి కుప్పలు, చెత్తా చెదారం తొలగింపు త్వరగా పూర్తి చేయాలన్నారు. దేవాలయాల వద్ద ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయాలని భక్తుల రద్దీ నియంత్రించడానికి భారీ కేట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రశాంత వాతావరణంలో పండుగ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశానికి బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు రత్న సాయి చంద్, శ్రీకాంత్, సత్తి రెడ్డి, ఆనంద్ రావు, కుమార్ పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- కింగ్ కోఠి క్లస్టర్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ వి.సాయి బాబా

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలని కింగ్ కోఠి క్లస్టర్ ఎస్‌పిహెచ్‌ఓ డాక్టర్ వి.సాయి బాబా అన్నారు. బుధవారం డిఎంహెచ్ఎస్ క్యాంపస్ ఆవరణలో గల క్లస్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కింగ్ కోఠి క్లస్టర్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులు, మెడికల్, పారామెడికల్ సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు వైద్య సేవలు అం దించాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మాతా శిశు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీల వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. గర్భిణీ అని తెలిసిన వెంటనే ఆశా కార్యకర్త లేదా ఆరోగ్య కార్యకర్త వద్ద పేరు నమోదు చేసి ప్రతి నెల క్రమం తప్పకుండా గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి బుధ, శనివారల్లో వ్యాధి నిరోధక టీకాలు చిన్నపిల్లలకు ఇవ్వాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత వైద్యాధికారులపై ఉందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు ఉంటాయని తెలిపారు. రోగులకు వైద్యం అందించడంలో అలసత్వం ఉండవద్దని సూచిం చారు. రోగులకు అవసరమైన రక్త పరీక్షలు, మందులు అందించాలన్నారు. వైద్య సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఫోటోగ్రాఫర్‌లను ఆదుకోవాలి

- తెలంగాణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-ముషీరాబాద్



రాష్ట్ర ప్రభుత్వం ఫోటోగ్రాఫర్స్‌లను ఆదుకోవాలని తెలంగాణ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సెంట్రల్ జోన్ అధ్యక్షులు జగదీష్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్ సిటీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సెంట్రల్ జోన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం అదే విధంగా ఎల్బీనగర్ కేబీఆర్ కన్వెన్షన్ లో ఈనెల 26 నుండి 28 వరకు జరుగు ఫోటో గ్రాఫర్స్ ఎగ్జిబిషన్ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, సెంట్రల్ జోన్ అధ్యక్షులు జగదీష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఫోటో గ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్‌ల పరిస్థితి దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వాలు వచ్చిన కూడా తమకు హామీలు ఇవ్వడమే తప్ప ఆదుకోవడం లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలను ఇచ్చి మరిచిందని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారినపోవడం విడ్డూరంగా మారిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ రెండు లక్షలకు పైగా జనాభా ఉన్నామని మమ్మల్ని ఆదుకోకపోతే ప్రభుత్వాలు తీవ్ర మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమను గుర్తించి ఆదుకోవాలని అర్హులైన ఫోటోగ్రాఫర్స్‌కు ప్రభుత్వ గుర్తింపు కార్డులను అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ వైస్ ప్రెసిడెంట్ నితిన్, సెక్రెటరీ చంద్రమోహన్, ట్రెజరర్ సాంబశివరావు, జాయింట్ సెక్రెటరీ ఆషీర్, విజయ్ ,విశ్వనాథ్, జావిద్, నర్సింగ్ రావు, అర వింద్, జిన్నా రెడ్డి, జావిద్, నాయకులు పాల్గొన్నారు.

కోఠి ఈఎన్‌టీ ఆస్పత్రి ఆర్ఎంవోగా డా. అనిల్ కుమార్ బాధ్యతలు

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



కోఠి ప్రభుత్వ ఈఎన్‌టీ (చెవి, ముక్కు, గొంతు) ఆస్పత్రి ఆర్ఎంవోగా డాక్టర్ అనిల్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. బుధవారం ఆయన చాంబర్‌లో మాట్లాడుతూ.. ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తాన న్నారు. ఆస్పత్రి వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని చిక్కడపల్లికి చెందిన బి.రాజుకు రాజ్య సభ సభ్యులు ఎం. అనీల్ కుమార్ యాదవ్ సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.2 లక్షలఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అరవింద్ కుమార్ యాదవ్ చెక్కును రాజుకు అందజేశారు.

పాలు పొంగిపోతున్నాయా?



స్టౌదగ్గర ఉన్నంతసేపు ఎలాంటి చలనం లేకుండా ఉండే పాలు.. అలా ఒక్కనిమిషం పక్కకు తిరగగానే పొంగిపోతుంటాయి.

రోజూ కాకపోయినా వారానికి రెండు, మూడుసార్లు తప్పనిసరిగా ప్రతీ ఇంట్లోనూ ఈ పొంగుడు కార్యక్రమం మామూలే. అవి పొంగడం, ఆ తరువాత స్టౌ శుభ్రం చేసుకోవడం..ఇదంతా పెద్ద తలనొప్పి. పాలు ఒక చుక్కకూడా కింద పడకుండా కాగబెట్టడం ఎలా..? అంటే దానికి కొన్ని టిప్స్ ఉన్నాయి.

పాలు కాగబెట్టే ఆ గిన్నెలో ఓ గరిటె పెట్టండి. దీనివల్ల పాలు కాగినప్పుడు అందులోని ఆవిరి బైటికి పోవడానికి దారి ఏర్పడడం వల్ల పొంగకుండా ఉంటాయి.

పాల గిన్నె అంచులకు నెయ్యి రాయడం వల్ల పొంగకుండా చూడొచ్చు. నెయ్యిలోని గ్రీజ్ లాంటి స్వభావం పాలను పొంగనివ్వదు.

పాల గిన్నె మీద అడ్డంగా చెక్క స్పూన్‌ను ఉంచితే కూడా పాలు పొంగవు. అయితే ఈ స్పూన్ పాలగిన్నె రెండు అంచులను దాటేలా ఉండేలా చూసుకోవాలి.

కలబందలో....

పెరట్లో పెంచుకునే కలబంద సౌందర్య సంరక్షణకు ఎంతో సహాయపడుతుంది. మీ బ్యూటీ కేర్‌లో కలబందను ఎలా యాడ్ చేసుకోవాలో



చూద్దాం. ఇందులో చిటికెడు పసుపు, ఒక స్పూను పాలు, కొంచెం రోజ్‌వాటర్, స్పూను తేనె.. వీటన్నింటినీ బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమానికి కలబంద గుజ్జును జోడించి బాగా మిక్స్ చేసుకోవాలి. దీన్ని ముఖానికి, మెడకు పట్టించి ఓ అరగంట ఉంచుకోవాలి. ఆ తర్వాత శుభ్రంగా కడిగేసుకుంటే ముఖం కాంతివంతమవుతుంది.

పొడి చర్మం ఉన్నవారు..

పొడి చర్మం ఉన్నవారి ముఖం డల్‌గా కనిపిస్తుంది. తేమ శాతాన్ని పెంచుకోవాలంటే కొద్దిగా కలబంద గుజ్జులో కాస్త ఆలివ్ ఆయిల్‌ని వేసి మెత్తటి పేస్ట్‌లాగా కలుపుకోవాలి. తర్వాత ముఖానికి, మెడకు రాసుకోవాలి. అరగంట తర్వాత చల్లటి నీటితో కడుక్కోవాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. మీ చర్మానికి తేమ అందుతుంది.

మృదువైన చర్మం కోసం..

కలబంద చర్మానికి తేమను అందించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. టేబుల్‌స్పూన్ కలబంద గుజ్జులో, రెండు టేబుల్‌స్పూన్ల వెన్న, చిటికెడు పసుపు వేసి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. ఇప్పుడు దీన్ని ముఖం, మెడపై అప్లై చేసుకొని అరగంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకోండి. ఈ ప్యాక్ వారానికి రెండు సార్లు చేస్తే.. మృదువైన చర్మం మీ సొంతం అవుతుంది.

ట్యాన్‌ను తొలగించుకోవాలంటే..

చర్మంపై ఎండ పడి ట్యాన్ సమస్య రావడం సర్వసాధారణం. కాస్త కలబంద గుజ్జు తీసుకుని అందులో కొంచెం నిమ్మరసం, పసుపు వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉండే ప్రదేశంలో రాసుకోవాలి. పదినిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. దీనివల్ల కేవలం ట్యాన్ మాత్రమే కాదు.. మొటిమలు కూడా తగ్గిపోతాయి.

వేడివేడిగా...



వర్షాకాలంలో వేడి వేడి పకోడీలు తినాలని అందరికీ ఉంటుంది. మధ్యాహ్నం లంచ్ చేసిన తరువాత... లేదంటే వీకెండ్‌లో సాయంత్రం ఏం తినాలో తోచనప్పుడు మన ముందు పకోడీలు వుంటే ఆ ఆనందం మాటల్లో చెప్పలేం. అవి ఏ పకోడీ అయినా మంచి టైమ్ పాస్ అవుతుంది. ఉల్లిపాయ పకోడీ, ఆలు, పాలకూర ఇలా.. చాలా వెరైటీలనే చేస్తుంటారు. అలాంటివే కొన్ని వెరైటీ పకోడీలు నేటి మానవిలో...

పాలక్ పన్నీర్‌తో..

పాలకూర, పన్నీర్ రెండూ ఆరోగ్యకరమైనవి. ఎప్పుడూ చేసే పకోడీల కన్నా కొత్తగా అనిపిస్తాయి. పిల్లలైనా, పెద్దలైనా ఇష్టంగా తింటారు.

కావలసిన పదార్థాలు : పాలకూర - రెండు కప్పులు, పన్నీర్ - 200 గ్రాములు, శెనగపిండి - అరకప్పు, అల్లం - చిన్న ముక్క, పచ్చిమిర్చి -



నాలుగు, జీలకర్ర పొడి - పావు టీ స్పూను, ధనియాల పొడి - పావు టీ స్పూను. గరం మసాలా - పావు టీ స్పూను, నూనె - వేయించడానికి సరిపడా.

తయారీ విధానం : పాలకూరను శుభ్రంగా కడిగి, నీటిని పూర్తిగా పిండేయాలి. పన్నీర్‌ను చిన్న చిన్న ముక్కలుగా కోసుకోవాలి. ఒక గిన్నెలో శెనగపిండి, అల్లం తురుము, వెల్లుల్లి రెబ్బలు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, జీలకర్ర పొడి, ధనియాల పొడి, గరం మసాలా, సన్నగా తరిగిన పాలకూర, ఉప్పు వేసి బాగా కలపాలి. ఆ తర్వాత కొద్దిగా నీరు పోస్తూ మొత్తం మిశ్రమాన్ని పకోడీల పిండిలా కలుపుకోవాలి. పిండి గట్టిగాగానీ, లేదా మరీ పలుచగా ఉండకూడదు. ఒక బాండీలో నూనె వేడి చేసి, పన్నీర్ ముక్కలను పిండిలో ముంచి వేయించాలి. పకోడీలు గోధుమ రంగులోకి వచ్చే వరకు వేయించుకోవాలి. వీటిని వేడి వేడిగా టొమాటో సాస్ లేదా చట్నీతో తింటే ఎంతో రుచిగా ఉంటాయి.

దొండకాయతో

ఒకసారి దొండకాయ పకోడి ట్రై చేయండి. కూరగాయలతో చేసినవి కాబట్టి చాలా రుచిగా ఉంటాయి. వీటిని చేయడం చాలా సులువు. పిల్లలు కూడా చాలా ఇష్టంగా తింటారు.

కావలసిన పదార్థాలు : దొండకాయలు - పావు కిలో, శెనగపిండి - ఒక కప్పు, కార్న్ ఫ్లోర్ -



ఒక స్పూను, పచ్చి మిర్చి - మూడు, జీలకర్ర - ఒక స్పూను, కొత్తి మీర - ఒక కట్ట, నూనె - వేయించడానికి సరిపడా

తయారీ విధానం : దొండకాయల్ని శుభ్రంగా కడిగి నిలువుగా, సన్నగా కోసుకొని ఒక గిన్నెలో వేసుకోవాలి. అందులో శెనగపిండి, పచ్చిమిర్చి తరుగు, కార్న్ ఫ్లోర్, ఉప్పు, కొత్తిమీర తరుగు, జీలకర్ర వేసి బాగా కలపాలి. అందులో అవసరమైతే కొద్దిగా నీళ్లు కలుపుకోవచ్చు. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. నూనె బాగా వేడెక్కాక దొండకాయల మిశ్రమాన్ని పకోడీల్లా వేసుకోవాలి. వీటిని సాస్‌తో తింటే చాలా రుచిగా ఉంటాయి. సాయంత్రం పూట వీటిని వేడివేడిగా తింటే టేస్టీగా ఉంటాయి.

రాగి పిండితో...

రాగి పిండితో మనకు తెలియని ఎన్నో రెసిపీలు వున్నాయ్. రాగిలో పోషకాలు మెండుగా వుంటాయన్న విషయం తెలిసిందే. రాగి అనగానే కేవలం రాగి అంబలి, రాగి సంగటి మాత్రమే కాదు రాగి పకోడీ లాంటి టేస్టీ వంటకాలు కూడా చేసుకోవచ్చు.

కావలసిన పదార్థాలు : రాగిపిండి - రెండు కప్పులు, ఉల్లిపాయలు - రెండు పెద్దవి, నూనె - వేయించడానికి, ఉప్పు - రుచికి సరిపడ, బియ్యపు పిండి - అర కప్పు, పల్లీలు - పావు కప్పు, పచ్చిమిర్చి - నాలుగు, అల్లం - చిన్న ముక్క, సోంప్ - ఒక స్పూను, ఇంగువ - పావు టీస్పూను,



కొత్తిమిర, కరివేపాకు - రుచికి సరిపడ.

తయారీ విధానం : రాగి పకోడీని తయారు చేసుకోవడానికి రెండు పెద్ద ఉల్లిపాయలను సన్నగా తరిగి ఒక బౌల్‌లో వేసుకోవాలి. దీంట్లో రెండు టేబుల్ స్పూన్ల కాచిన వేడి నూనె పోసుకోవాలి. తగినంత ఉప్పును వేసుకొని బాగా కలుపుకోవాలి. రెండు కప్పుల రాగిపిండిని, అరకప్పు బియ్యపు పిండిని కూడా అందులో వేసుకోవాలి. పావు కప్పు పల్లీలను, సన్నగా కట్ చేసుకొన్న పచ్చిమిర్చిని వేసుకోవాలి. అల్లం ముక్కలను కూడా చిన్నగా కట్ చేసుకొని వేసుకోవాలి. బౌల్‌లో కొంచెం కొత్తిమీర, కరివేపాకును కూడా కలుపుకోవాలి. ఒక టీ స్పూన్ సోంప్ వేసుకోవడం వల్ల పకోడీలు మరింత రుచిగా వస్తాయి. పావు టీ స్పూన్ ఇంగువను కూడా వేసుకొని కొద్దికొద్దిగా నీళ్లు పోసుకొని పకోడీలు వేసేందుకు అనువుగా కలుపుకోవాలి.

ఇప్పుడు కడాయిని స్టవ్‌పైన పెట్టుకొని పకోడీలు వేయించడానికి తగినంత ఆయిల్‌ను పోసుకోవాలి. రాగి పిండిని చిన్న ముద్దలుగా చేసుకొని కడాయిలోని నూనెలో వేయించాలి. గోల్డెన్ కలర్‌లో వచ్చే వరకూ వేయించుకోవాలి. పకోడీలు మాడిపోకుండా జాగ్రత్తపడాలి.

క్యాబేజీతో

క్యాబేజీలో విటమిన్ ఏ, ఫోలేట్, విటమిన్ బి అధికంగా ఉంటాయి. కాబట్టి దీన్ని తినడం వల్ల జీర్ణ క్రియ సమస్యలురావు. క్యాబేజీ తరచూ తినేవాళ్లలో గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువ. కాబట్టి వారానికి కనీసం రెండు నుంచి మూడుసార్లు క్యాబేజీని తినడం అలవాటు చేసుకోండి. క్యాబేజీ పకోడీని అప్పుడప్పుడు చేసుకుంటే మంచిది. పిల్లలకి స్నాక్స్ గా ఉపయోగపడుతుంది.

కావలసిన పదార్థాలు : క్యాబేజీ తరుగు -



పావు కిలో, పుదీనా - ఒక కట్ట, కరివేపాకులు - గుప్పెడు, అల్లం తరుగు - ఒక స్పూను, ఉప్పు - రుచికి సరిపడా, వాము - ఒక స్పూను, శెనగపిండి - ఒక కప్పు, నూనె - సరిపడినంత

తయారీ విధానం : క్యాబేజీని సన్నగా తరిగి ఒక గిన్నెలో వేయాలి, పచ్చిమిర్చిని, అల్లం, పుదీనా, కరివేపాకులను కూడా సన్నగా తరిగి క్యాబేజీలో కలపాలి. తర్వాత వాము, శెనగపిండి, రుచికి సరిపడా ఉప్పును కూడా వేసి బాగా కలపాలి. అవసరమైతే కొద్దిగా నీళ్లు వేయవచ్చు. నీరు మరీ ఎక్కువగా వేసేస్తే అవి నూనె పీల్చుకుంటాయి. నీరు చూసి వేసుకోవాలి. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేడి చేయాలి. ఆ నూనెలో క్యాబేజీ మిశ్రమాన్ని పకోడీల్లా వేసుకోవాలి. అంతే టేస్టీ క్యాబేజీ పకోడీ రెడీ అయినట్టే. సాస్‌లో ముంచుకుని తింటే టేస్టీగా ఉంటాయి.

మొక్కజొన్నతో

స్వీట్ కార్న్ ఇప్పుడు అన్ని సీజన్‌లలో దొరుకుతున్నాయి.. వీటితో ఎన్నో రకాల వెరైటీలను తయారు చేసుకోవచ్చు.. గారెలు, రైస్, ఉడకపెట్టి సలాడ్స్ ఇలా ఎన్నో చేసుకోవచ్చు.. అందులో స్వీట్ కార్న్ తో చేసుకోదగిన రుచికరమైన చిరుతిళ్లల్లో కార్న్ పకోడా కూడా ఒకటి.. స్నాక్స్ గా తినడానికి ఇవి చాలా చక్కగా ఉంటాయి.

కావలసిన పదార్థాలు : స్వీట్ కార్న్ గింజలు - రెండు కప్పులు, బియ్యం పిండి - అర కప్పు, తరిగిన ఉల్లిపాయ ముక్కలు - ఒక కప్పు,



పచ్చిమిర్చి - నాలుగు, తరిగిన కొత్తిమిర - కొద్దిగా, అల్లం - ఒక చిన్న ముక్క, కరివేపాకు - ఒక రెమ్మ, ఉప్పు - తగినంత, కారం - అర టీ స్పూన్, జీలకర్ర - అర టీస్పూన్, నూనె -ఫ్రైకు సరిపడా..

తయారీ విధానం : ముందుగా కండీల నుంచి గింజలను తీసుకోవాలి.. అందులో కప్పున్నర గింజలను మిక్సీలో వేసుకోవాలి. అందులో కరివేపాకు, అల్లం, పచ్చిమిర్చి, జీలకర్ర వేసి మరీ మెత్తగా కాకుండా మిక్సీ పట్టుకుని గిన్నెలోకి తీసుకోవాలి. అందులో బియ్యం పిండి, ఉల్లిపాయ ముక్కలు, కొత్తిమీర, ఉప్పు, కారం, మిగిలిన అరకప్పు స్వీట్ కార్న్ గింజలు వేసి కలపాలి. తరువాత కళాయిలో నూనె పోసి వేడి చేయాలి. నూనె వేడయ్యాక కొద్ది కొద్దిగా పిండిని తీసుకుని పునుగుల్లా వేసుకోవాలి. ఈ పకోడీలను ఒక నిమిషం పాటు వేయించిన తరువాత గరిటెతో అటూ ఇటూ కదుపుతూ వేయించాలి. మంటను సిమ్‌లో పెట్టి ఎర్రగా క్రీస్పీగా వచ్చేవరకు చెయ్యాలి.. అంతే ఎంతో రుచిగా ఉండే స్వీట్ కార్న్ పకోడీలు రెడీ అయినట్లే.. పిల్లలు ఎంతో ఇష్టంగా తింటారు.

పీఎంఓ పోర్టల్‌కు దండిగా ఫిర్యాదులు

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి కార్యాలయానికి చెందిన పబ్లిక్ గ్రీవియన్స్ పోర్టల్‌కు దండిగా ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రభుత్వశాఖల్లో ఏర్పాటు చేసిన పోర్టల్స్ పనితీరు అంతంతే ఉంటోంది. పీఎంఓ పోర్టల్ అయినా సకాలంలో ఫిర్యాదులు పరిష్కమవుతాయని ప్రజలు భావించటం కామన్. కానీ వివిధ కేంద్ర ప్రభుత్వ విభాగాలకు చెందిన 12 వేలకు పైగా ఫిర్యాదులు అపరిష్కృతంగా ఉన్నాయి. ఈ విషయాన్ని కేంద్ర సిబ్బంది శాఖ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో తెలియజేశారు. కేంద్ర మంత్రులు, శాఖలతో పాటు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన ఫిర్యాదులను కూడా ఈ కేంద్రీకృత పోర్టల్‌లో నమోదు చేయవచ్చు. ఫిర్యాదుల్లో చాలా వరకూ 30 రోజుల లోపే పరిష్కారం అవుతాయని మంత్రి తెలిపారు. జనవరి-జూన్ మధ్యకాలంలో 58,612 ఫిర్యాదులు అందాయని, వీటికితోడు గత సంవత్సరం వచ్చిన 12,758 ఫిర్యాదులను ఈ ఏడాదిలో కలిపామని వివరించారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించి జనవరి-జూన్ మధ్యకాలంలో 46,694 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఇవి కాకుండా గత సంవత్సరం వచ్చిన 25,724 ఫిర్యాదులు ఉన్నాయని, మొత్తంమీద 26,201 ఫిర్యాదులు పెండింగులో ఉన్నాయని తెలియజేశారు.

మోడీ పాలనలో ఉద్యోగ సంక్షోభం

(మొదటిపేజి తరువాయి)

ఆర్థిక వృద్ధి, కార్మిక ఉత్పాదకత మధ్య ప్రతికూల సంబంధాన్ని హైలైట్ చేస్తుందని అంటున్నారు. "ఆర్థిక మాంద్యంలో పెట్టుబడి కంటే కార్మిక ఉత్పాదకత తగ్గుతున్నది. మరో మాటలో చెప్పాలంటే, భారత్ నయా ఉదారవాద ప్రాజెక్ట్ చట్రంలో పనిచేస్తున్నంత కాలం, ఆర్థికవృద్ధి రేటుతో ముడిపడి ఉన్న విధానపరమైన జోక్యం ఉద్యోగాల సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి అనుమతించదు. ప్రత్యామ్నాయమేమిటంటే, కార్మిక ఉత్పాదకతను ప్రభావితం చేసే విధానాన్ని అనుమతించటం. ఇటీవల, చిన్న తరహా రంగంలోని సంస్థలకు ఉపాధి లింక్డ్ ఇన్సెంటివ్ (ఈఎల్ఐ) పథకాన్ని అమలు చేయాలనే ప్రతిపాదనపై ప్రధాన స్రవంతి మీడియాలో చర్చ జరిగింది. ఈ పథకంలో ప్రత్యక్ష, పరోక్ష ప్రభావం ద్రవ్య విలువకు తగ్గించబడే విధాన మద్దతును కలిగి ఉన్నట్టు కనిపిస్తున్నది. ఈ విధాన మద్దతు చిన్న తరహా రంగంలో ఉపాధి పరిమాణాన్ని పెంచటానికి ప్రయత్నిస్తుంది" అని నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు.మోడీ పాలనలో అస్తవ్యస్త ఆర్థిక విధానాలతో కార్మికుల ఆదాయంలో తక్కువ పెరుగుదల, వేతనేతర ఖర్చులలో అధిక పెరుగుదలకు దారి తీస్తున్నదని చెప్తున్నారు. "నైపుణ్యం కలిగిన కార్మిక శక్తి ద్వారా జరిగే ఉత్పత్తికి తగిన డిమాండ్ ఉంటేనే నైపుణ్యం కలిగిన కార్మిక శక్తి అధిక ఉత్పత్తి ఉపాధిని పెంచుతుంది. కానీ, మోడీ పాలనలో ఇలాంటి పరిస్థితులు కనిపించటం లేవు. ఎగుమతి ఆధారిత వృద్ధి ఉద్యోగాల సంక్షోభాన్ని పరిష్కరించగలదనే అంచనా కూడా తప్పుదారి పట్టించింది. కేంద్ర విధానాలు ఉద్యోగాల సంక్షోభాన్ని పరిష్కరించటంలో తీవ్రంగా విఫలమైందని నిపుణులు, విశ్లేషకులు చెప్తున్నారు. పబ్లిక్ పాలసీ తప్పనిసరిగా స్థూల ఆర్థిక డిమాండ్‌ను మెరుగుపరచటం, ఇతర సహాయక విధానాలతో పాటు నైపుణ్యం కలిగిన కార్మికులను తయారు చేయటంపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని సూచిస్తున్నారు.

సింగరేణిని ప్రయివేటీకరించం

(మొదటిపేజి తరువాయి)

కేటాయించిందని గుర్తు చేశారు. కానీ నాటి నుంచి అటవీ అనుమతులు సహా వివిధ కారణాలతో ఈ మైన్ పని ముందుకు సాగలేదని చెప్పారు. తాను బొగ్గు, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత.. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంఝీతో మాట్లాడి సహకార సమాఖ్య విధాన స్ఫూర్తితో త్వరగా నిర్ణయాలు తీసుకోవాలని కోరినట్లు వివరించారు. దీంతో.. 643 హెక్టార్ల అటవీ భూమిని సింగరేణికి బదిలీ చేస్తున్నట్లు ఒడిశా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ నిర్ణయంతో తెలంగాణలో ఎనర్జీ సెక్యూరిటీ మరింత బలోపేతం కానుందని తెలిపారు.

బడ్జెట్‌లో పేదల సబ్సిడీలకు కోతలు

(మొదటిపేజి తరువాయి)

ఎర్రజెండా ఔన్నత్యాన్ని పెంచేలా పనిచేస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం రూ.48 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ గతేడాదితో పోలిస్తే పెరిగినా పేదలకు ఉపయోగపడే విధంగా లేదన్నారు. అత్యధిక శాతంగా ఉన్న పేద, మధ్యతరగతి ప్రజల వల్ల కేంద్ర ప్రభుత్వానికి ఏటా రూ.26 లక్షల కోట్ల ఆదాయం వస్తున్నప్పటికీ.. ఆ వర్గ ప్రజలకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ కేటాయిం పుల్లేవని అన్నారు. అతి తక్కువ శాతంగా ఉన్న పెట్టుబడి దారులకు ఉపయోగపడే విధంగా ఉందన్నారు. రైతులకు ఇచ్చే ఎరువులపై ఈ రెండేండ్ల కాలంలో రూ.లక్ష కోట్ల సబ్సిడీలు తగ్గించింద న్నారు. ఆహార సబ్సిడీలను రూ.70 వేల కోట్లు తగ్గించిం దన్నారు. రాబోయే కాలంలో రేషన్ షాపుల ద్వారా బియ్యం కూడా పంపిణీ చేయకుండా నగదు బదిలీ చేస్తామనడం సరికాదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం కంపెనీ వ్యవసాయాన్ని తెచ్చేందుకు ప్రయత్నిస్తోందని చెప్పారు. నరేంద్ర మోడీ ప్రజావ్యతిరేక పాలనకు ఉద్యమాల ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఎర్రజెండా పోరాటాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీ కమ్యూనిస్టు ఉద్యమాల ఫలితంగా వచ్చినవే అని చెప్పారు.

ప్రజా పోరాటాలే కమ్యూనిస్టుల ఆయుధం
సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

ప్రజా పోరాటాలే కమ్యూనిస్టుల ఆయుధమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. అమరుల జ్ఞాపకార్థం ఎంఎస్ఆర్ ట్రస్ట్, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన, ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. అరాచకాలకు పాల్పడిన హంతకులే నేడు ఉనికి లేకుండా పోయారే తప్ప అమరుల ఆశయాలు ఆగిపోలేదన్నారు. స్థానిక సీపీఐ(ఎం) నాయకులు అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నందుకు అభినందనలు తెలిపారు. కమ్యూనిస్టులకు ఓట్లు రాకున్నా, సీట్లు లేకుండా నిజాయితీగా నికరంగా ప్రజల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

ప్రజల్లో కమ్యూనిస్టులకు ఉన్న విలువ డబ్బులతో పదవులు కొనుక్కున్న నాయకులకు ఉందా అని ప్రశ్నించారు. అంతకు ముందు గ్రామంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సీనియర్ నాయకులు దొంతగాని పెద్దులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, మండల కార్యదర్శి దొడ యాదిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జి.శ్రీనివాసచారి, స్థానిక మాజీ ఎంపీటీసీ మర్రి వసంత, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, ప్రధాన కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, గాయకులు చింతల యాదగిరి, పి.వెంకటరెడ్డి, రాచకొండ రమేష్, నాంపల్లి చంద్రమౌళి, పీఎస్ఎం జిల్లా కార్యదర్శి ముత్యాలు, జర్నలిస్ట్ మర్రి మహేందర్, నాయకులు పిట్ట రాములు, ఐతరాజు గాలయ్య, పుట్టపాక ఉపసర్పంచ్ చంద్రశేఖర్, అమరుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

కేంద్రం వివక్ష వీడాలి

(మొదటిపేజి తరువాయి)

స్టాలిన్ నుంచి ప్రధాని మోడీ సలహా తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని తాను భావిస్తున్నానని చెప్పారు. కేవలం తనకు ఓటు వేసిన వారి కోసమే కాక తనకు ఓటు వేయని వారి కోసం కూడా పనిచేస్తానని స్టాలిన్ చెబుతారని, ఇది తన బాధ్యతని ఆయన అంటుంటారని దయానిధి మారన్ గుర్తు చేశారు. కానీ ప్రధాని మోడీ మాత్రం తనకు ఓటు వేసిన ప్రజలనూ విస్మరిస్తున్నారని, కేవలం తనకు మద్దతిచ్చే పార్టీల బాగోగులనే పట్టించుకుంటున్నారని దుయ్యబట్టారు.

రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి పి. చిదంబరం మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న నాలుగు ప్రధాన సవాళ్లను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. నిరుద్యోగం దేశ ఆర్థిక వ్యవస్థకు పెను సవాల్ విసురుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సీఎంఐఈ గణాంకాల ప్రకారం ఈ ఏడాది జూన్‌లో నిరుద్యోగిత రేటు 9.2 శాతంగా ఉందని అన్నారు. తగినంతగా ఉపాధి అవకాశాలను సృష్టించడం ఆర్థిక వ్యవస్థ ముందున్న సవాల్ అని చెప్పారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల పథకం (పీఎల్ఐ) ఆశించిన మేర ఉద్యోగాలను కల్పించడం లేదని వెల్లడవుతోందని అన్నారు. ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాల (ఈఎల్ఐ) పథకం ప్రభావం చూపడం లేదని పేర్కొన్నారు. ఇది మంచి ఆలోచనే అయినా ఈ పథకం కింద ఆశించినట్టు 2.9 లక్షల మందికి ఉద్యోగాలను అందుబాటులోకి తీసుకురాలేక పోయిందని పేర్కొన్నారు. 2024లో 4.67 కోట్ల ఉద్యోగాలు లభించాయన్న ఆర్‌బీఐ నివేదికపైనా చిదంబరం ప్రశ్నలు గుప్పించారు. యూపీలో 60,000 పోలీస్ ఉద్యోగాలకు 50 లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ దేశంలో ఉపాధి సంక్షోభం లేదని ఆర్‌బీఐ ఏ ప్రాతిపదికన అంచనా వేసిందో చెప్పాలని ఆయన సవాల్ విసిరారు.

రాజ్యసభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ బడ్జెట్‌లో ఏ రాష్ట్రాన్నీ విస్మరించలేదని అన్నారు. బడ్జెట్ ప్రసంగంలో అన్ని రాష్ట్రాల పేర్లను చెప్పలేమంటూ పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగానే ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. "కేంద్రం ప్రవేశపెట్టే ప్రతీ బడ్జెట్‌లో దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లనూ ప్రస్తావించే అవకాశం రాదు. నేను చాలా రాష్ట్రాల పేర్లు చెప్పలేదని.. కేవలం రెండు రాష్ట్రాల గురించే మాట్లాడానని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్ పార్టీ చాలా కాలం అధికారంలో ఉంది. వాళ్లు చాలా భిన్నమైన బడ్జెట్‌లను సమర్పించారు. ప్రతి బడ్జెట్ ప్రసంగంలోనూ దేశంలోని అన్ని రాష్ట్రాల పేర్లూ ప్రస్తావించే అవకాశం లభించదని వారికి స్పష్టంగా తెలుసు' అని నిర్మలా సీతారామన్ అన్నారు.

కేంద్రం మస్తిచ్చింది...

మోడీకి పాలాభిషేకం చేయాలి

తీర్మానానికి వ్యతిరేకంగా బీజేపీ వాకౌట్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రధాని నరేంద్రమోడీ గడచిన పదేండ్లలో రాష్ట్రానికి లక్షల కోట్ల నిధులు ఇచ్చారనీ, అందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఆయనకు పాలాభిషేకం చేయాలన బీజేపీ శాసనసభాపక్షనేత మహేశ్వరరెడ్డి అన్నారు. రాష్ట్రంలో కేంద్ర నిధులతో కొనసాగుతున్న అనేక ప్రాజెక్టులు ఉన్నాయని చెప్పారు. కేంద్ర బడ్జెట్ కేటాయింపులపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. రీజినల్ రింగ్‌రోడ్ కోసం కేంద్రం రూ.26వేల కోట్లు ఇచ్చిందనీ, తాగునీటి కోసం ఉద్దేశించిన అమృత్ పథకం ద్వారా రూ.3,500 కోట్లు ఇచ్చారని చెప్పారు. బీఆర్ఎస్ కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో అవినీతి చేస్తే, మూసీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ పేరుతో కాంగ్రెస్ మరో లక్ష కోట్ల అవినీతికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. కేవలం బీజేపీని బదనాం చేయడం కోసమే కేంద్రంపై విషం చిమ్ముతున్నారని అన్నారు. ఆదిలాబాద్, నిర్మల్‌లో కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేస్తే, ఇప్పటి వరకు భూములు చూపలేదని ఆక్షేపించారు. డిక్లరేషన్ల పేరుతో సాధ్యంకాని హామీలు ఇచ్చి, అవి అమలు చేయడం చేతకాక, కేంద్రంపై నిందలు వేస్తున్నారని అన్నారు. కేంద్రం అన్యాయం చేసిందని భావిస్తే కాంగ్రెస్‌పార్టీకి చెందిన 8 మంది ఎంపీలు రాజీనామా చేసి, మళ్లీ గెలవాలని సవాలు విసిరారు. ఈ వ్యాఖ్యలపై శాసనసభ విప్ ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తీవ్ర ఆక్షేపణ వ్యక్తం చేశారు. దీనితో సభలో కొంతసేపు గందరగోళం ఏర్పడింది. బీజేపీ నుంచి గెలిచిన 8 మంది ఎంపీలు రాజీనామా చేస్తే, కేంద్రం దిగి వస్తుందని, రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుందని వారు అన్నారు. అమృత్ స్కీం ద్వారా కేంద్రం ఇచ్చిన రూ.3,500 కోట్లను గుత్తేదార్లు పంచుకున్నారని బీజేపీ శాసనసభాపక్షనేత మహేశ్వరరెడ్డి చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. ఈ గొడవ మధ్యే మహేశ్వరరెడ్డి సభ నుంచి వాకౌట్ చేస్తున్నామని చెప్పి సహచర ఎమ్మెల్యేలతో కలిసి బయటకు నుంచి వెళ్ళిపోయారు.

ఇదేం తీరు ?



(మొదటిపేజి తరువాయి)

పరిస్థితుల్లో రైతులు, ప్రభుత్వం మధ్య విశ్వాసం కలిగించే ఓ తటస్థ అంపైర్ కావాలి. అలాంటి వ్యక్తిని మీరు ఎందుకు పంపించట్లేదు?" అని ధర్మాసనం కేంద్రాన్ని ప్రశ్నించింది. శంభూ సరిహద్దు పరిస్థితులపై హర్యానా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

అంతేకాక రైతుల డిమాండ్ల పరిష్కారం కోసం ఓ స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని ధర్మాసనం ప్రతిపాదించింది. ఈ కమిటీ సభ్యుల పేర్లనివ్వాలని పంజాబ్, హర్యానా ప్రభుత్వాలకు సూచించింది. దీనిపై వారం రోజుల్లోగా నిర్ణయం తీసుకోవాలని, అప్పటిదాకా శంభూ సరిహద్దుల్లో యథాతథ స్థితిని కొనసాగించాలని తెలిపింది. సరిహద్దులోని బారికేడ్లను తొలగించి ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలని రెండు రాష్ట్రాలను ఆదేశించింది. సమస్యల పరిష్కారం కోసం రైతులు చేపట్టిన ఉద్యమం సందర్భంగా హర్యానాలోని అంబాలాకు సమీపంలోని శంభూ సరిహద్దు వద్ద ఏర్పాటు చేసిన అడ్డంకులను వారంలోగా తొలగిం చాలని ఇటీవల పంజాబ్-హర్యానా హైకోర్టు ఆదేశించిన విషయం విదితమే. దీన్ని సవాల్ చేస్తూ హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం.. రాష్ట్ర ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. "హైవేను ఒక రాష్ట్రం ఎలా దిగ్బంధిస్తుంది? ట్రాఫిక్‌ను నియంత్రించడం దాని బాధ్యత. జాతీయ రహదారిని తెరవండి.. రాకపోకలను నియంత్రించండి" అని ధర్మాసనం ఆదేశించింది.

రన్‌వేపై అదుపు తప్పి...


ఖాట్మండు : నేపాల్ రాజధాని ఖాట్మండులో బుధవారం జరిగిన విమాన ప్రమాదంలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఖాట్మండులోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి బయలుదేరిన విమానం రన్‌వే పైనే అదుపు తప్పింది. శౌర్య ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఈ విమానంలో ఇద్దరు సిబ్బంది, 17 మంది టెక్నీషియన్లు ప్రయాణిస్తున్నారు. నిర్వహణకు సంబంధించిన సాంకేతిక తనిఖీల కోసం వీరు పొఖారా నగరానికి వెళ్లాల్సి ఉందని విమానాశ్రయ ప్రధాన భద్రతాధికారి అర్జున్ చంద్ తకూరీ రాయిటర్స్ వార్తాసంస్థకు తెలియజేశారు. ప్రమాదం నుంచి బతికి బయటపడిన పైలట్ మనీష్ షంఖ్యాను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆయన తలకు గాయమైంది. ఘటనా స్థలంలో నేపాల్ సైన్యం సహాయక చర్యలు చేపట్టింది. విమానం టేకాఫ్ అవుతుండగా రెక్క కొన నేలకు తాకిందని, దీంతో విమానం అదుపు తప్పిందని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. ఆ వెంటనే విమానంలో మంటలు చెలరేగాయని, రన్‌వే తూర్పు వైపు ఉన్న వాగులో పడిందని వారు చెప్పారు. కాగా ఈ విమానం స్థానిక శౌర్య ఎయిర్‌లైన్స్‌కు చెందినది. ఇది డొమెస్టిక్ సర్వీసులు నడుపుతుంది.

సభాపర్వం..గరం గరం..

(మొదటిపేజి తరువాయి)

సలహానివ్వగా... మాజీ సీఎం కేసీఆర్ కూడా తనతోపాటు వస్తే, హస్తినలోని జంతర్ మంతర్ వద్ద నిరసన దీక్ష చేపట్టటానికి తనకెలాంటి అభ్యంతరమూ లేదంటూ రేవంత్ వ్యాఖ్యానించటంతో అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. మొత్తం మీద ఒకవైపు గరంగరంగా కొనసాగిన సభ, మరోవైపు నేతల సెటైర్లతో నవ్వుల పువ్వుల్లో తేలిపోయింది. ఈ వాడీవేడి సంభాషణల మధ్యే 'తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ' అసెంబ్లీ తీర్మానం చేసింది. హీటెక్కిన ఆ సభలోనే సీఎం, డిప్యూటీ సీఎం సహా పలువురు మంత్రులు... బర్త్‌డే బాయ్, మాజీ మంత్రి కేటీఆర్‌కు శుభాకాంక్షలు చెప్పటం కొసమెరుపు.

ఆది జ్వాల..అనంత జ్వాల.. వైర జ్వాల



సూర్య

హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'కంగువ'. దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు ఈ సినిమా వస్తోంది. మంగళవారం సూర్య పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'ఫైర్ సాంగ్' రిలీజ్ చేశారు. ఈ పాటలో యుద్ధ వీరుడిగా సూర్య మేకోవర్, ఫెరోషియస్ లుక్స్ అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. దేవిశ్రీ ప్రసాద్ 'ఫైర్‌సాంగ్'కు ఫైర్ ఉన్న పవర్‌ఫుల్ ట్యూన్ కంపోజ్ చేశారు. శ్రీమణి ఆకట్టుకునే లిరిక్స్ అందించగా, అనురాగ్ కులకర్ణి ఎనర్జిటిక్‌గా పాడారు. 'ఆది జ్వాల..అనంత జ్వాల..వైర జ్వాల.. వీర జ్వాల..దైవ జ్వాల..దావాగ్ని జ్వాల..' అంటూ ఈ పాట సాగుతుంది. ఈ సినిమాకి ఈపాట స్పెషల్ అట్రాక్షన్ కానుంది.

ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు.

ఈ సినిమాను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషర్స్ తెలుగులో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ జోనర్‌లో ఇప్పటిదాకా తెరపైకి రాని ఒక కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతోందీ సినిమా. పది భాషల్లో తెరకెక్కుతున్న ఈ సినిమా త్రీడీలోనూ ప్రేక్షకులను అలరించనుంది. పలు అంతర్జాతీయ భాషల్లోనూ ఈ సినిమాను భారీగా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



బహిష్కరణకు విశేష ఆదరణ

అంజలి నటించిన వెబ్ సిరీస్ 'బహిష్కరణ'. జీ5, పిక్సల్ పిక్చర్స్ ఇండియా బ్యానర్స్‌పై రూపొందిన ఈ వెబ్ సిరీస్‌కు ముఖేష్ ప్రజాపతి దర్శకత్వం వహించారు. విలేజ్ రివేంజ్ డ్రామా జోనర్‌లో రూపొందిన ఈ వెబ్ సిరీస్ ఈనెల 19 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. దీనికి అద్భుతమైన స్పందన లభిస్తున్న నేపథ్యంలో మంగళవారం మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు.

అంజలి మాట్లాడుతూ, 'ఏదైనా కొత్తగా ట్రై చేయాలనే క్రమంలోనే పుష్ప అనే పాత్రను ఎంచుకున్నాను. ఈ క్యారెక్టర్ నాతో ఏడాదిన్నరకు పైగా ట్రావెల్ చేసింది. ఈ పాత్రను నేను అంత ఈజీగా వదిలి పెట్టలేను. పుష్ప ఆడియెన్స్ అందరికీ నచ్చింది. నటిగా నేను బెస్ట్ ఇవ్వాలని అనుకుంటాను. కానీ ఇలాంటి పాత్రలు రాయడం గొప్ప. బహిష్కరణను ఇంత గొప్పగా రాసిన ముఖేష్‌కి థ్యాంక్స్. ప్రసన్న విజువల్స్ గురించి అందరూ చెబుతున్నారు. సిద్దార్థ్ ఆర్‌ఆర్ అదిరిపోయింది. రవీంద్ర విజయ్ వంటి ఆర్టిస్ట్‌తో పని చేయడం కిక్కిస్తుంది. శివయ్య పాత్రను రవీంద్ర తప్ప ఇంకెవ్వరూ ఇంత బాగా పోషించలేరు. దర్శిగా శ్రీతేజ్ బాగా నటించారు. నిర్మాత ప్రశాంతి సహకారం లేకుంటే ఇంత బాగా వచ్చేది కాదు. ఇంత మందికి మా చిత్రం రీచ్ అయిందంటే దానికి కారణం జీ5. మా వెబ్ సిరీస్‌ను చూడని వాళ్లంతా కూడా చూడండి.. అందరికీ నచ్చుతుంది' అని అన్నారు.

'జీ5, ప్రశాంతి వల్లే నా ప్రాజెక్ట్ ఇక్కడి వరకు వచ్చింది. అంజలికి ఇది గేమ్ ఛేంజర్. ఆమె ఇచ్చిన సపోర్ట్‌ను ఎప్పటికీ మర్చిపోలేను. రవీంద్ర శివయ్య పాత్రకు న్యాయం చేశారు. ప్రసన్న విజువల్స్ అద్భుతంగా వచ్చాయి. సిద్దార్థ్ ఆర్‌ఆర్ బాగుంది. మా వెబ్ సిరీస్‌ను ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు థ్యాంక్స్' అని దర్శకుడు ముఖేష్ ప్రజాపతి చెప్పారు. రవీంద్ర విజయ్ మాట్లాడుతూ, 'ఇంత మంచి పాత్ర ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్. మా వెబ్ సిరీస్‌కి రెస్పాన్స్ అదిరిపోయింది' అని తెలిపారు.

పురుషోత్తముడు రిలీజ్‌కి రెడీ

రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమా 'పురుషోత్తముడు'. ఈ చిత్రాన్ని శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై డా.రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో హాసిని సుధీర్ హీరోయిన్‌గా పరిచయం అవుతున్నారు.

రామ్ భీమన దర్శకుడు. ప్రకాష్‌రాజ్, మురళీ శర్మ, రమ్యకృష్ణ, బ్రహ్మానందం, ముకేష్ ఖన్నా వంటి స్టార్ కాస్టింగ్‌తో రూపొందిన ఈ సినిమా ఈ నెల 26వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మంగళవారం చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు. నిర్మాత డా.రమేష్ తేజావత్ మాట్లాడుతూ, 'ఫ్యామిలీ మెంబర్స్ అంతా కలిసి చూసే ఒక మంచి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ చేశామని గర్వంగా చెప్పగలను.



మా మూవీ కోసం రాజ్ తరుణ్ 100కి 101 పర్సెంట్ తన ఎఫర్ట్ పెట్టారు. అలాగే హీరోయిన్ హాసిని 104 ఫీవర్‌లో కూడా షూటింగ్ చేసింది. మా డైరెక్టర్ రామ్ భీమన డెడికేషన్ ఉన్న డైరెక్టర్. ఈ చిత్రాన్ని మీ అందరికీ నచ్చేలా అందంగా రూపొందించారు' అని తెలిపారు.

'రామాయణం అంత రమణీయంగా, భారతం అంత భారీగా మన సినిమా ఉండాలని మా నిర్మాత చెప్పారు. ఆయన చెప్పినట్టే ఈ సినిమా రూపొందించాను. నా గత రెండు సినిమాలు 'ఆకతాయి', 'హమ్‌తుమ్' అంతగా ఆదరణ పొందలేదు. ఈ మూవీని ఖచ్చితంగా బిగ్ హిట్ చేయాలనే పట్టుదలతో వర్క్ చేశాను. అందరూ చూసే కలర్‌ఫుల్ మూవీ' అని డైరెక్టర్ రామ్ భీమన చెప్పారు.

PARIS 2024

రేపటి నుంచి పారిస్ ఒలింపిక్స్

నేడు ఆర్చరీలో భారత్ ప్రదర్శన

ఒలింపిక్స్‌లో నేడు

ఆర్చరీ
మ. 1.00 : దీపిక కుమారి, అంకిత భకత్, భజన్ కౌర్
సా. 5.45 : బి. ధీరజ్, తరుణ్‌దీప్, ప్రవీణ్ జాదవ్

పారిస్: పారిస్ ఒలింపిక్స్ ప్రారంభోత్సవ వేడుకలు శుక్రవారం జరగనుండగా.. ఒకరోజు ముందే ఫుట్‌బాల్, ఆర్చరీ పోటీలు ప్రారంభమైపోయాయి. ఇక మహిళల ఆర్చరీ వ్యక్తిగత ర్యాంకింగ్స్ రౌండ్‌లో భారత ఆర్చర్లు గురువారం తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. భారత ఆర్చర్లు దీపిక కుమారి, అంకిత భగత్, భజన్ కౌర్ తమ తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. ఇక పురుషుల వ్యక్తిగత ర్యాంకింగ్ రౌండ్‌లో బి. ధీరజ్, తరుణ్‌దీప్, ప్రవీణ్ జాదవ్ పోటీపడనున్నారు. శనివారం నుంచి బ్యాడ్మింటన్, రోయింగ్, షూటింగ్, హాకీ పోటీల బరిలో తలపడనున్నారు. ఇక పురుషుల హాకీ జట్టు 2020 టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించింది. దీంతో 41ఏళ్ల తర్వాత ఒలింపిక్స్‌లో భారత్ ఈ క్రీడాంశంలో పతకం కొట్టి రికార్డు నెలకొల్పింది. ఇటీవలికాలంలో భారత పురుషుల హాకీ జట్టు అద్భుత విజయాలనునమోదు చేసుకొని



టాప్-5ర్యాంక్‌లో నిలవడంతో ఈసారి పతకం ఖాయంగా కనబడుతోంది.



హాకీలో క్వార్టర్‌ఫైనల్‌కు చేరడం ఖాయం

గ్రూప్-బిలో భారత పురుషుల హాకీ జట్టు క్వార్టర్‌ఫైనల్‌కు చేరడం ఖాయంగా కనబడుతోంది. ఈ గ్రూప్‌లో ఉన్న భారత్ లీగ్ దశలో ఐదు మ్యాచ్‌లు ఆడనుండగా.. మూడు మ్యాచుల్లో గెలిస్తే క్వార్టర్స్ బెర్త్ ఖాయం కానుంది. భారత్ ఉన్న గ్రూప్‌లోనే న్యూజిలాండ్, అర్జెంటీనా, ఐర్లాండ్ జట్లు ఉన్నాయి. ఈ మూడు మ్యాచుల్లో భారత్‌కు పెద్ద ప్రతిఘటన ఎదురుకాక పోవచ్చు. చివరి రెండు మ్యాచ్‌లలో తన కంటే మెరుగైన ర్యాంకు కలిగిన ఆస్ట్రేలియా, బెల్జియంతో తలపడనుంది. ప్రతి గ్రూప్‌లో టాప్-4లో నిలిచిన జట్లు క్వార్టర్‌ఫైనల్‌కు చేరనున్నాయి. ఇక గ్రూప్-ఎలో బ్రిటన్, స్పెయిన్, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, జర్మనీ జట్లు ఉన్నాయి.

ఒలింపిక్స్ హాకీలో భారత్‌కు దక్కిన పతకాలు

1928	స్వర్ణం
1932	స్వర్ణం
1936	స్వర్ణం
1948	స్వర్ణం
1952	స్వర్ణం
1958	స్వర్ణం
1960	రజతం
1964	స్వర్ణం
1968	కాంస్యం
1972	కాంస్యం
1980	స్వర్ణం
2020	కాంస్యం



షూటర్లపైనే ఆశలు..

పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌నుంచి ఈసారి అత్యధికంగా షూటర్లు అర్హత సాధించారు. గతంలో అభినవ్ బింద్రా, రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్(ట్రాప్) విభాగాల్లో పతకాలు సాధించగా.. ఆ తర్వాత ఈ విభాగంలో భారత్‌కు పెద్దగా పతకాలు దక్కలేదు.

అర్జెంటీనా-మొరాకో మ్యాచ్ డ్రా

పురుషుల ఫుట్‌బాల్‌లో భాగంగా అర్జెంటీనా-మొరాకో జట్ల మధ్య జరిగిన గ్రూప్ లీగ్ మ్యాచ్ 2-2గోల్స్‌తో డ్రా అయ్యింది. గ్రూప్-బి ఉన్న అర్జెంటీనా జట్టు చివరి నిమిషంలో ఒక గోల్ కొట్టి మ్యాచ్‌ను డ్రా చేసుకొని ఊపిరి పీల్చుకుంది. ఇక గ్రూప్-సిలో స్పెయిన్ జట్టు 2-1గోల్స్‌తో ఉజ్బెకిస్తాన్‌పై గెలుపొందగా.. గ్రూప్-ఎలో గునియా-న్యూజిలాండ్, గ్రూప్-సిలో ఈజిప్ట్-ద.కొరియా జట్ల మధ్య జరిగిన గ్రూప్ లీగ్ మ్యాచ్‌లు 0-0తో డ్రాగా ముగిసాయి.

జర్నలిస్టులను ప్రేరణగా తీసుకోవాలి!

- హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు
- నేడు జేపీఎల్ సెమీఫైనల్ మ్యాచులు

నవతెలంగాణ-హైదరాబాద్ : కేఎస్‌జీ జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) టీ20 టోర్నమెంట్ ఐపీఎల్‌ను తలపించేలా ప్రొఫెషనల్‌గా నిర్వహించటం అభినందనీయం. పాత్రికేయులు మైదానంలో క్రీడాస్ఫూర్తి చూపిస్తూ పోటీపడటం సంతోషంగా ఉంది. సామాజిక అంశాలు, సమాజ శ్రేయస్సు సహా క్రీడాస్ఫూర్తిలోనూ జర్నలిస్టులను ప్రేరణగా తీసుకోవాలని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్‌రావు అన్నారు. జేపీఎల్ క్వార్టర్‌ఫైనల్ మ్యాచులకు ముఖ్య అతిథిగా హాజరైన జగన్‌మోహన్ రావు టాస్ వేసి మ్యాచ్‌ను ఆరంభించారు. హెచ్‌సీఏ సీనియర్ క్లబ్ సెక్రటరీ పురుషోత్తం అగర్వాల్‌తో కలిసి బ్యాటింగ్, బౌలింగ్‌తో క్రికెట్



టాస్ వేసి మ్యాచ్‌ను ఆరంభిస్తున్న హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు

నైపుణ్యాలను బయటపెట్టారు!. విజయానంద్ గ్రౌండ్‌లో బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో వెలుగు జట్టుపై ఎన్ రైజర్స్ 99 పరుగుల తేడాతో గెలుపొందింది. మరో మ్యాచ్‌లో నమస్తే తెలంగాణపై థండర్స్ 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. నేడు సెమీఫైనల్లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎన్ రైజర్స్.. బిగ్ టీవీతో థండర్స్ జట్టు తలపడనున్నాయి.

వీరపనేని రామదాసు

స్ఫూర్తితో ఉద్యమించాలి

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రామదాసు స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య పిలుపునిచ్చారు. బుధవారం వీరపనేని రామదాసు వర్ధంతి సందర్భంగా ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలోని కమ్మ ఫంక్షన్ హాల్‌లో పొదిల్ల చిట్టిబాబు అధ్యక్షతన నిర్వహించిన రామదాసు, వెంకట సుబ్బమ్మ దంపతుల నాలుగో వర్ధంతి సభలో ఆయన పాల్గొన్నారు. ముందుగా సీనియర్ నాయకులు గుండు సత్యనారాయణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు రామదాసు, వెంకట సుబ్బమ్మ దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలుకెళ్లిన సమరయోధుడు రామదాసు అని కొనియాడారు. జైలుకు వెళ్ళేటప్పుడు కాంగ్రెస్ కార్యకర్తగా వెళ్లి తిరిగి సంపూర్ణ స్వాతంత్రం నినాదంతో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా బయటకు వచ్చారని గుర్తుచేశారు. అప్పటి నుంచి జీవితం అంతం వరకూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు. మంగళవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం



జరిగిందని తెలిపారు. ములుగు గిరిజన యూనివర్సిటీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని అన్నారు. సింగరేణి బొగ్గు బావులను ప్రయివేటుకు వేలం వేస్తున్నారని తెలిపారు. అదానీ, అంబానీ లాంటి వారికి వేల కోట్ల రాయితీలు ఇస్తూ దేశ సంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధి కల్పనపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని అన్నారు. ప్రభుత్వ ఆదాయం 14.5 శాతం పెరిగితే ఖర్చులు మాత్రం 5.94 శాతం మాత్రమే పెరిగాయని బడ్జెట్ గణాంకాలు చెబుతున్నాయని తెలిపారు. పెరిగిన ఆదాయాన్ని ఆర్థిక కార్యకలాపాల విస్తరణకు వినియోగించకుండా కార్పొరేట్ల రాయితీలకు వినియోగిస్తున్నారని ఆరోపించారు. బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎలాంటి చోటు ఇవ్వని కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించలేని స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట రెడ్డి, రామదాసు కుమారులు డాంగే, కృచేవ్, చంద్రశేఖర్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రత్నం రాజేందర్, బీరెడ్డి సాంబశివ, కొప్పుల రఘుపతి, తీగల ఆగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ల వయోపరిమితి 63 ఏండ్లకు పెంచాలి


- మండలిలో నర్సిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ప్రొఫెసర్ల వయోపరిమితిని 63 ఏండ్లకు పెంచాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనమండలి సమావేశంలో బుధవారం ఈ అంశంపై ఆయన పిటిషన్ సమర్పించారు. విశ్వవిద్యాలయాల్లో దశాబ్ద కాలం నుంచి ప్రొఫెసర్ల నియామకాల ప్రక్రియ ఆగిపోయిందని చెప్పారు. ప్రస్తుతం వర్సిటీల్లో 60 శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. నియామకాలను చేపట్టకుంటే రాబోయే రెండేండ్లలో ఎక్కువ మంది ఉద్యోగ విరమణ పొందే అవకాశముందన్నారు. ప్రొఫెసర్ల వయోపరిమితి ప్రస్తుతం 60 ఏండ్లు ఉందనీ, దాన్ని 63 ఏండ్లకు పెంచాలని కోరారు.

కేజీబీవీ ఉద్యోగులకు మినిమం టైంస్కేల్ ఇవ్వాలి

రాష్ట్రంలో కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైం స్కేల్‌ను వర్తింపచేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసనమండలి సమావేశంలో బుధవారం ప్రత్యేక ప్రస్తావన కింద ఈ అంశం గురించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలతోపాటు ఐదు రకాల గురుకులాలున్నాయని చెప్పారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు సరైన వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు.

వారికి మినిమం టైంస్కేల్‌ను వర్తింపచేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో మిగిలిపోయిన కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు అధ్యాపకులను కూడా క్రమబద్ధీకరించాలని చెప్పారు.

గ్రూప్-1లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం : తీన్మార్ మల్లన్న

గ్రూప్-1కు సంబంధించి 1:50 నిష్పత్తి చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేశారని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. అయితే ఎస్సీ,ఎస్టీ,బీసీ అభ్యర్థులు మెరిట్‌లో ఉన్నా ఓపెన్ కేటగిరీలో కాకుండా రిజర్వేషన్ జాబితాలో ఎంపిక చేశారంటూ తనకు ఫిర్యాదులు అందాయని చెప్పారు. దీంతో వారికి అన్యాయం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో ఎంపిక చేస్తే ఎస్సీ,ఎస్టీ,బీసీ అభ్యర్థులకు న్యాయం జరుగుతుందన్నారు.

చెంచులను తరలించొద్దు : గోరటి వెంకన్న

నల్లమల అడవుల నుంచి చెంచులను బలవంతంగా తరలించొద్దని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు. యురేనియం తవ్వకాలను చేపట్టొద్దని సూచించారు. నల్లమల అడవుల్లో పర్యావరణాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం

- సీపీఐ(ఎం), ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..

పలు జిల్లాల్లో నిరసనలు

నవతెలంగాణ-విలేకర్లు

కేంద్ర బడ్జెట్‌తో సామన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదని, ముఖ్యంగా తెలంగాణకు ఎలాంటి కేటాయింపులు ఇవ్వలేదని, విభజన హామీలను అస్సలు పట్టించుకోలేదని సీపీఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం పలు జిల్లాల్లో బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. హన్మకొండ జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు విభజన హామీలైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, సైనిక స్కూల్, మామునూరు విమానాశ్రయం ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. కాళోజీ సెంటర్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. పరకాలలోని బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించి ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి, భద్రాచలం ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిన కేంద్ర ప్రభుత్వ విధానాలను ఖండిస్తూ రైతు సంఘం, వ్యవసాయ



కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గట్టుసెంటర్‌లో నిరసన తెలిపారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొత్తగూడెంలో బస్టాండ్ సెంటర్‌లో బడ్జెట్ పత్రాలు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పాల్గొన్నారు. భద్రాచలంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి ప్రధాన రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య, ఎంబీ నర్సారెడ్డి పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్ద సీపీఐ నాయకులు నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసే విధంగా ఉందని అన్నారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి కళ్లుండీ చూడలేని కబోదిల్లా వ్యవహరిస్తున్నారని, వారితో పాటు రాష్ట్రానికి చెందిన బీజేపీ పార్లమెంట్ సభ్యులు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

'గిఫ్ట్ ఏ స్మైల్'లో భాగంగా..

విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందించిన కేటీఆర్

నవతెలంగాణ-తూప్రాన్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా తూప్రాన్ విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందించారు. బుధవారం కేటీఆర్ స్వగృహంలో రాష్ట్ర



టెక్నాలజీ సర్వీసెస్ మాజీ చైర్మెన్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ పాటిమీది జగన్మోహన్ రావు, నాని వెంకట్ మర్యాదపూర్వకంగా కలిసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నాని వెంకట్ సోదరి మమతకు ఉన్నత చదువుల కోసం కేటీఆర్ చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌ను అందజేశారు. అనంతరం మమతను కేటీఆర్ ఆశీర్వదించారు. ఉన్నత చదువులు చదువుకుని మంచి ఉద్యోగంలో స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

గ్రూప్ 2, 3 ఉద్యోగాల సంఖ్య పెంచాలి

- ఇష్టాగోష్టిలో మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గ్రూప్ 2, 3 ఉద్యోగాల సంఖ్య పెంచాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. బుధవారం అసెంబ్లీ లాబీల్లోని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చాంబర్‌కు వచ్చిన ఆయన...విక్రమార్క అందుబాటులో లేకపోవడంతో తనను కలిసి విలేకర్లతో మాట్లాడారు. గ్రూప్1 విషయంలో జీవో 55 తీసేసి, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా జీవో నెంబర్ 29 తెచ్చిందన్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు 1:50 పద్ధతిలో నియామకం చేపట్టారని తెలిపారు. ఉమ్మడి ఏపీలో వైఎస్సార్ ప్రభుత్వం, ఏపీలో వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 1:100 పద్ధతిలో నియామకాలు చేపట్టిందని గుర్తు చేశారు. 2015లో తాము, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్లకు, సప్లిమెంటరీ నోటిఫికేషన్లు ఇచ్చి అదనపు ఉద్యోగాలిచ్చామని తెలిపారు. అప్పుడు తలెత్తని సమస్యలు ఇప్పుడెందుకు వస్తున్నాయని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఐఐఐటీ బాసరలో మత్తు మందు దురదృష్టకరం

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రతిష్టాత్మకమైన బాసర ఐఐఐటీలో మత్తు మందు దొరకడం దురదృష్టకరమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అసెంబ్లీలోని తన చాంబర్‌లో తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ నుంచి మూడోతరగతి వరకు నిర్వహించనున్న నేపథ్యంలో ఉపాధ్యాయులు కూడా వేర్వేరుగా ఉంటారని స్పష్టత ఇచ్చారు. మండలానికో మూడు చొప్పున పాఠశాలలు, సెమీ అండ్ రెసిడెన్షియల్ ఏర్పాటు చేస్తామన్నారు. అందులో నాలుగో తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యా బోధన జరుగుతుందన్నారు. ప్రతి మండలానికో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుపై ప్రభుత్వం సమాలోచన చేస్తున్నదని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రాన్ని కోరినట్టు చెప్పారు. అయినప్పటికీ కేంద్ర బడ్జెట్‌లో మన రాష్ట్రానికి అన్యాయం జరిగిందని తెలిపారు.

విద్యకు 20 శాతం నిధులు కేటాయించాలి

- తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొ. హరగోపాల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్



రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. బుధవారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో కమిటీ ఆధ్వర్యంలో మేధావులు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులు పెంచలేదన్నారు. అలాగే చాలా కాలంగా విద్యకు మూలధన వ్యయం ఒక శాతం కూడా పెంచలేదంటే కొత్త పాఠశాలలు, కళాశాలలు, విశ్వ విద్యాలయాలను స్థాపించలేదనేది అర్థమవుతున్నదని అన్నారు. కేటాయించిన కొద్దిపాటి నిధులు అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్ల వేతనాలకు సరిపోతుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం 20 శాతం నిధులు కేటాయిస్తే తప్ప ఇంత వరకు విద్యారంగానికి జరిగిన నష్టాన్ని పూడ్చలేమన్నారు. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ కె.చక్రధరరావు, కార్యనిర్వాహక కార్యదర్శి, ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ, టీపీటీఎఫ్ అధ్యక్షులు అశోక్ కుమార్, పీడీఎస్‌యూ అధ్యక్షులు పి.మహేష్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రదీప్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ చెల్లింపుల ప్రోత్సాహకాలకు కోత



న్యూఢిల్లీ : డిజిటల్ చెల్లింపులకు ఇచ్చే ప్రోత్సాహకాలకు కేంద్రం కోత పెట్టింది. రూపే డెబిట్ కార్డ్‌లు, యూపీఐ ద్వారా చేసే చెల్లింపుల ప్రోత్సాహానికి బడ్జెట్ 2024-25లో కేటాయింపులను రూ.1,441 కోట్లకు తగ్గించింది. ఇంతక్రితం ఫిబ్రవరిలోని మధ్యంతర బడ్జెట్‌లో రూ.3,500 కోట్లను ప్రతిపాదించగా.. తాజాగా సగానికి పైగా కోత పెట్టడం గమనార్హం. 2023-24 బడ్జెట్‌లో రూ.2,485 కోట్లను కేటాయించింది. మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనల్లో భారీగా పెంచి.. తాజాగా తగ్గించడంతో ఫిన్‌టెక్, బ్యాంకింగ్ పరిశ్రమపై ప్రతికూల ప్రభావం చూపనుం దని ఆ రంగం నిపుణులు భావిస్తున్నారు. గడిచిన జూన్ మాసంలో దేశంలో 1380 కోట్ల యుపిఐ లావాదేవీలు నమోదయ్యాయి. విలువ పరంగా మేలో రూ.20.45 లక్షల కోట్ల లావాదేవీలు జరగ్గా.. జూన్‌లో రూ.20.07 లక్షల కోట్లకు తగ్గాయి.

బీఎస్ఎన్ఎల్‌కు తగ్గిన నష్టాలు

న్యూఢిల్లీ : ప్రభుత్వ టెల్కో బీఎస్ఎన్ఎల్ నష్టాలు తగ్గాయని కేంద్రం ప్రభుత్వం పార్లమెంట్‌కు తెలిపింది. ఆర్థిక సంవత్సరం 2023-24లో సంస్థ నష్టాలు రూ.2,164 కోట్లకు తగ్గినట్లు ఐటి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి పి చంద్ర శేఖర్ తెలిపారు. ఇంతక్రితం ఏడాది రూ.8161 కోట్ల నష్టాలు నమోదయ్యాయని అన్నారు. కేంద్రం తీసుకుంటున్న చర్యలు, ఇస్తున్న ప్యాకేజీల కారణంగా బీఎస్ఎన్ఎల్, ఎంటిఎన్ఎల్ సంస్థలు నిర్వహణ లాభాల్లోకి వచ్చాయని పేర్కొన్నారు.

బీఎండబ్ల్యూ నుంచి ఎలక్ట్రిక్ బైక్

- ధర రూ.14.90 లక్షలు



న్యూఢిల్లీ : లగ్జరీ బైకుల తయారీ కంపెనీ బీఎండబ్ల్యూ మోటారోడ్ ఇండియా భారత మార్కెట్లోకి తన కొత్త బీఎండబ్ల్యూ సిఇ విద్యుత్ బైకును విడుదల చేసింది. దీని ధరను రూ.14.90 లక్షలుగా నిర్ణయించింది. 8.5 కిలోవాట్ బ్యాటరీ ప్యాక్ కలిగి ఉంటుంది. ఇది ఒక ఫుల్ చార్జితో 130 కిలోమీటర్ల వరకు ప్రయాణించగలదని ఆ కంపెనీ తెలిపింది. 6.9 కిలోవాట్ చార్జర్ ద్వారా గంట 40 నిమిషాల్లో ఫుల్ ఛార్జ్ అవుతుందని తెలిపింది. ఇది 2.6 సెకన్లలో 0 నుంచి 50 కిలోమీటర్ల వరకు వేగాన్ని అందుకుంటుందని.. గంటకు గరిష్ఠంగా 120 కిలోమీటర్లు ప్రయాణించగలదని పేర్కొంది.

మా గోస వినిపించండి

- రాహుల్ గాంధీని కలిసిన రైతు నేతల బృందం
- మోడీ సర్కార్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలు
- ఆగస్టు 15 నుంచి ఉద్యమ ప్రణాళిక ఖరారు



న్యూఢిల్లీ : లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని బుధవారం రైతు నేతల బృందం పార్లమెంట్ హౌస్ కాంప్లెక్స్‌లో కలిసింది. పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు చట్టపరమైన హామీ వంటి తమ దీర్ఘకాలిక డిమాండ్ల పరిష్కారానికి ప్రయివేట్ మెంబర్ బిల్లును పార్లమెంటులో ప్రతిపాదించాలని కోరినట్టు తెలుస్తోంది. పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన12 మంది రైతు నాయకులు ఆయా రాష్ట్రాల్లోని రైతాంగ సమస్యల్ని రాహుల్‌కి వివరించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్, పంజాబ్ మాజీ సీఎం చరణ్‌జింత్ సింగ్ చన్నీ, పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ అమరీందర్ సింగ్ రాజా వారింగ్, కాంగ్రెస్ నేతలు సుఖ్జిందర్ సింగ్ రంధావా, గుర్జీత్ సింగ్ ఔజ్లా, ధరమ్‌వీర్ గాంధీ, అమర్‌సింగ్, దీపేందర్ సింగ్ హుడా, జై ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనను ప్రారంభిస్తామని సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా నాయకులు ప్రకటించారు. ఇందులో భాగంగా దిష్టిబొమ్మలను దహనం చేస్తారు. ప్రతిపక్షాలు ప్రతిపాదించిన ప్రయివేట్ బిల్లులకు మద్దతుగా లాంగ్‌మార్చ్ నిర్వహిస్తామని రైతు సంఘాలు ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రకటించాయి. తమ నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆగస్టు 15 భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజున దేశవ్యాప్తంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించాలని రైతులు యోచిస్తున్నారు. ర్యాలీ సందర్భంగా కొత్త క్రిమినల్ చట్టాల కాపీలను దహనం చేస్తారు.

ఆగస్టు 31 నాటికి రైతుల 'ఢిల్లీ చలో' పాదయాత్ర 200వ రోజుకు చేరుకుంటుందని సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా నాయకులు తెలిపారు. దీనికి మద్దతుగా ఖనౌరీ, శంభు వంటి ప్రాంతాల ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

సెప్టెంబర్ 1న ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్ జిల్లాలో భారీ ర్యాలీతో ప్రారంభమయ్యే భారీ ర్యాలీల శ్రేణికి కూడా ఈ సంస్థలు ప్రణాళికలు ప్రకటించాయి. దీని తర్వాత హర్యానాలోని జింద్ జిల్లాలో సెప్టెంబర్ 15, 2024న పిప్లిలో 22న ర్యాలీలు జరుగుతాయి. ఈ సంవత్సరం ప్రారంభంలో, ఫిబ్రవరిలో, కనీస మద్దతు ధర కోసం చట్టపరమైన హామీతో సహా వివిధ డిమాండ్లకు మద్దతుగా రైతు సంఘాలు ఢిల్లీకి మార్చ్‌ను ప్రకటించడంతో హర్యానా ప్రభుత్వం అంబాలా-న్యూఢిల్లీ జాతీయ రహదారిపై బారికేడ్లు వేసింది. కొద్దిరోజులుగా హర్యానా సరిహద్దుల్లో వారిని నిలిపివేసినప్పటికీ, రైతుల నిరసన రెండో దశ ఇప్పటికే ప్రారంభమైంది.

చట్టవ్యతిరేకంగా తయారీ, నిల్వలు

- రూ.96 లక్షల మందులు సీజ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

చట్టవ్యతిరేకంగా తయారీ చేసి, నిల్వ చేసిన రూ.96 లక్షల విలువైన ఔషధాలను డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు సీజ్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ముడుచింతలపల్లి గ్రామంలో అస్పెన్ బయోఫార్మాకు చెందిన గోదాములో వీటిని నిల్వ ఉంచారు. అస్పెన్ బయోఫార్మాకు చెందిన కడారి సతీష్ రెడ్డిపై గతంలోనూ డీసీఏ కేసులు నమోదు చేసింది. సీజ్ చేసిన మందుల్లో యాంటీ క్యాన్సర్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, యాంటీ కోగలెంట్స్, యాంటీ డిప్రెసెంట్స్ తదితర రకాల ఔషధాలున్నాయి. గతేడాది డిసెంబర్‌లో మచ్చబొల్లారంలో పట్టుబడిన యాంటీ క్యాన్సర్ మందుల కేసులోనూ కడారి ముద్దాయి. అదే నెలలో ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, అన్నారుగూడెం గ్రామంలో నమోదు చేసిన అక్రమ తయారీ కేసులోనూ ఆయన అనుమానితునిగా ఉన్నారు.

మెడికల్ షాపు లైసెన్స్ రద్దు

చట్టవిరుద్ధంగా మందులను అమ్ముతున్న ఒక మెడికల్ షాపు లైసెన్స్‌ను డ్రగ్ కంట్రోల్ అధికారులు రద్దు చేశారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ కమిషనర్ ఇచ్చిన సమాచారంతో అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వ్యసనపరులకు షెడ్యూల్ హెచ్ 1, షెడ్యూల్ ఎక్స్ పరిధిలోకి వచ్చే మందులను పలు మెడికల్ షాపులు అమ్ముతున్నట్టు గుర్తించారు. డాక్టర్లు ఇచ్చే ప్రిస్క్రిప్షన్ తప్పనిసరిగా తీసుకుని మాత్రమే వీటిని రోగులకు విక్రయించాలనే నిబంధనలను ఈ మెడికల్ షాపులు ఉల్లంఘించాయి. హైదరాబాద్ వాయుపురి కాలనీలోని లక్ష్మీ నర్సింహ మెడికల్ అండ్ జనరల్ స్టోర్‌ను రద్దు చేయగా, మరో 20 మెడికల్ షాపుల్లో అమ్మకాలపై రెండు రోజుల నుంచి 60 రోజులకు వరకు నిషేధం విధించారు.

బదిలీలతో సరోజినీ ఆస్పత్రి పరేషాన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బదిలీలు ప్రభుత్వాస్పత్రుల సేవలపై ప్రభావం చూపిస్తున్నాయి. కొన్ని ఆస్పత్రుల్లో బదిలీ అయినవారు వెళ్లిపోగా అక్కడ చేరాల్సిన వారు రాకపోవడంతో రోగులకు అందే సేవలకు విఘాతం కలుగుతున్నాయని తెలుస్తున్నది. హైదరాబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆస్పత్రి ప్రభుత్వాధ్వర్యంలో నడిచే ఏకైక పెద్ద ఆస్పత్రి. బదిలీల్లో భాగంగా ఈ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వి.రాజలింగంతో సహా ఐదుగురు ప్రొఫెసర్లు, నలుగురు అసోసియేట్స్ ప్రొఫెసర్లు, 11 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఫార్మసిస్ట్, ముగ్గురు ల్యాబ్ టెక్నీషియన్లు, సిస్టర్స్, హెల్త్ ఇన్స్పెక్టర్, గ్లకోమా అండ్ కార్నియాకు సంబంధించిన సిబ్బంది బదిలీపై వెళ్లిపోయారు. అయితే సరోజినీ ఆస్పత్రికి బదిలీపై రావాల్సిన వారంతా వచ్చి చేరకపోవడంతో బుధవారం ఆస్పత్రికి వచ్చిన రోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ ఆస్పత్రికి రాష్ట్రంలోని నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా రోగులు పెద్ద ఎత్తున వస్తుంటారు. బదిలీల ప్రక్రియలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో రోగులు ఇక్కట్ల బారిన పడుతున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు.

నేడు డీసెట్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఐఈడీ), డిప్లొమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ (డీపీఎస్ఈ) కోర్సుల్లో 2024-26 బ్యాచ్ ప్రవేశాల కోసం డీసెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన ఫలితాలు గురువారం విడుదల కానున్నాయి. ఈ మేరకు డీసెట్ కన్వీనర్, మోడల్ స్కూల్ అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డీసెట్‌కు 17,655 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 15,150 (85.96 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారని తెలిపారు. తెలుగు మాధ్యమంకు 9,698 మంది దరఖాస్తు చేస్తే, 8,189 (84.44 శాతం) మంది హాజరయ్యారని వివరించారు. ఇంగ్లీష్, ఉర్దూ మీడియంకు 7,957 మంది దరఖాస్తు చేయగా, 6,961 (87.48 శాతం) మంది పరీక్ష రాశారని పేర్కొన్నారు. డీసెట్ మెరిట్ జాబితా, ర్యాంకు కార్డులను గురువారం ప్రకటిస్తామని తెలిపారు. ధ్రువపత్రాల పరిశీలన, వెబ్‌ఆప్షన్ల నమోదు ప్రక్రియకు సంబంధించిన తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాలకు www.deecet.cdse.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

స్టేట్ హెూంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు

- 100 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌ల అందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన పుట్టిన రోజు సందర్భంగా మరోసారి గొప్ప మనసు చాటుకున్నారు. తన బర్త్‌డే రోజున 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం పేరిట పలువురికి సాయం చేయాలని ఐదేండ్ల క్రితం నిర్ణయించారు. ఈ క్రమంలో ఈ ఏడాది తన పుట్టిన రోజును హైదరాబాద్ స్టేట్ హెూం విద్యార్థినుల సమక్షంలో కేటీఆర్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్టేట్ హెూంలోని 100 మంది విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు. అలాగే రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న 13 మంది నేత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతేడాది తన జన్మదినం సందర్భంగా స్టేట్‌హెూమ్ విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలని నిర్ణయించుకున్నా, ఎన్నికల వల్ల సాధ్యం కాలేదని చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు వాటిని అందించినట్టు చెపారు. ఈ కార్యక్రమంలో కేటీఆర్ సతీమణి శైలిమ, కుమారుడు హిమాన్షు, కూతురు అలేఖ్యతో పాటు స్టేట్ హెూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు పలువురి శుభాకాంక్షలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పలువురు పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలు హరీష్‌రావు, ముఠాగోపాల్, కాలేరు వెంకటేష్, చామకూర మల్లారెడ్డి, చింతా ప్రభాకర్, ఎమ్మెల్సీలు మధుసూధనాచారి, శంభీపూర్ రాజు, తాత మధు బుధవారం అసెంబ్లీ ఆవరణలో ఆయనకు విషెస్ చెప్పారు. మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గొంగడి సునితతో పాటు పలువురు పార్టీ నేతలు కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ రైల్వే అభివృద్ధికి రూ. 5,336 కోట్లు



- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ. 5, 336 కోట్లు కేటాయించినట్టు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 32, 946 కోట్ల విలువైన 20 ప్రాజెక్ట్‌లకు సంబంధించి 2,298 కి.మీల కొత్త ట్రాక్‌ల పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. బుధవారం నాడిక్కడ రైల్వే భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 2009 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సరాసరిగా ఉమ్మడి ఏపీ (ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు కలిపి) కేవలం రూ. 886 కోట్లు కేటాయించిందని చెప్పారు. కానీ తాజా బడ్జెట్‌లో కేవలం తెలంగాణ రాష్ట్రానికే మోడీ సర్కార్ రూ. 5,336 కోట్లు కేటాయించిందని వివరించారు. కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 17 కి.మీల రైల్వే ట్రాక్ నిర్మాణం పూర్తయితే, ప్రస్తుతం 65 కి.మీ నిర్మాణం జరుగుతుంద న్నారు. ఈ ట్రాక్ నిర్మాణంలో 4 శాతం వద్ధి కనిపిస్తోందన్నారు. అలాగే రాష్ట్రంలో 100 శాతం రైల్వే ట్రాక్ విద్యుద్దీకరణ పూర్తైనట్టు చెప్పారు. అమృత్ స్టేషన్స్ స్కీం కింద రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరించినట్లు తెలిపారు. గత పదేండ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 437 ఫ్లై ఓవర్ బ్రిడ్జీలు, అండర్ పాస్ లు నిర్మించినట్లు చెప్పారు. కాగా, ఈ ఏడాది ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్‌లో తెలంగాణకు రూ. 5, 071 కోట్లు కేటాయించినట్లు గతంలో అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ లెక్కన చూస్తే... కేవలం రూ. 265 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయింపులు పెరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు ఏడాదికి సరాసరిగా 142 కి.మీ రైల్లే కొత్త ట్రాక్‌ల నిర్మాణం చేస్తున్నట్లు అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. ఈ ట్రాక్ నిర్మాణంలో 8.5 శాతం వృద్ధి కనిపిస్తోందని చెప్పారు.

రేపు బీఆర్క్ ప్రవేశాల నోటిఫికేషన్

- ఆగస్టు 1 నుంచి రిజిస్ట్రేషన్ షురూ
- షెడ్యూల్ విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఆర్క్-2024 ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ శుక్రవారం విడుదల కానుంది. బుధవారం బీఆర్క్ ప్రవేశాల కమిటీ సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ప్రొఫెసర్ పి రమేష్‌బాబు, బీఆర్క్ ప్రవేశాల కన్వీనర్ ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం షెడ్యూల్‌ను విడుదల చేశారు. వచ్చేనెల ఒకటి నుంచి ఎనిమిదో తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆన్‌లైన్‌లో ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రత్యేక కేటగిరీ అభ్యర్థుల (ఎన్‌సీసీ, సీఏపీ, వికలాంగులు, స్పోర్ట్స్)కు అదేనెల తొమ్మిదిన భౌతికంగా ధ్రవపత్రాల పరిశీలన ఉంటుందని పేర్కొన్నారు. 16న ర్యాంకులను కేటాయిస్తామని తెలిపారు. అదేనెల 17,18 తేదీల్లో వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని సూచించారు. 21న సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. 22,23 తేదీల్లో కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు. 24న ఖాళీ సీట్ల వివరాలను కాలేజీలు కన్వీనర్‌కు పంపిస్తాయని వివరించారు. అదేనెల 25,26 తేదీల్లో రెండో విడతలో వెబ్‌ఆప్షన్లను నమోదు చేయాలని తెలిపారు. 29న సీట్లు కేటాయిస్తామని పేర్కొన్నారు. 30,31 తేదీల్లో కేటాయించిన కాలేజీల్లో రిపోర్టు చేయాలని వివరించారు. ఇతర వివరాలకు https://barchadm.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

జులై 21 రికార్డు

- 84 ఏండ్లలో అత్యంత వేడి రోజుగా నమోదు

న్యూఢిల్లీ : జులై 21 చరిత్రలో తనకంటూ ఒక రోజును లిఖించుకున్నది. యూరోపియన్ యూనియన్ కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ (సీ3ఎస్) ప్రకారం జులై 21న ప్రపంచ సగటు ఉష్ణోగ్రత రికార్డు స్థాయిలో 17.09 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకోవటంతో భూమి కనీసం 84 ఏండ్లలో అత్యంత వేడిగా ఉండే రోజును చవిచూసింది. జూన్‌లో గ్లోబల్ ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీల సెల్సియస్ థ్రెషోల్డ్‌కు చేరుకోవడం లేదా మించిపోవడం వరుసగా 12వ నెలగా గుర్తించబడింది. గతేడాది జూన్ నుంచి ప్రతి నెలా అత్యధిక ఉష్ణోగ్రత నమోదవుతున్నది. సీ3ఎస్ ప్రాథమిక డేటా ప్రకారం.. జులై 21 రికార్డు స్థాయి ఉష్ణోగ్రతను నమోదు చేసింది. ఇది.. కనీసం 1940 నుంచి అత్యంత వేడిగా ఉండే రోజు. గతేడాది జులై6 నాటి 17.08 డిగ్రీల సెల్సియస్ మునుపటి రికార్డును ఇది అధిగమించింది. సీ3ఎస్ డైరెక్టర్ కార్లో బ్యూంటెంపో మాట్లాడుతూ.. గత 13 నెలల ఉష్ణోగ్రతలు, మునుపటి రికార్డుల మధ్య వ్యత్యాసం అస్థిరమైనదన్నారు. "మనం ఇప్పుడు నిజంగా నిర్దేశించబడని భూభాగంలో ఉన్నాం. వాతావరణం వేడెక్కుతున్నందున, రాబోయే నెలలు, సంవత్సరాల్లో మనం కొత్త రికార్డులను చూడాల్సి ఉంటుంది" అని చెప్పారు.

మిమ్మల్ని ఓడించిన వారిపై ప్రతీకారం తీర్చుకోవద్దు

- ప్రధాని మోడీకి స్టాలిన్ విజ్ఞప్తి



చెన్నై : ఇటీవల ఎన్నికల్లో బిజెపిని ఓడించినవారిపై ప్రతీకారం తీర్చుకోవాలని అనుకోవద్దని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. తాజా కేంద్ర బడ్జెట్‌లో తమిళనాడును విస్మరించిన విషయాన్ని ప్రస్తావిస్తూ స్టాలిన్ ఈ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం సోషల్ మీడియాలో స్టాలిన్ ఒక పోస్టు చేశారు. పాలనపై దృష్టి పెట్టకుండా ప్రత్యర్థుల్ని టార్గెట్ చేయడాన్ని కొనసాగిస్తే.. ఒంటరిగా మిగిలిపోతారని విమర్శించారు. "ఎన్నికలు అయిపోయాయి.. ఇప్పుడు మనం దేశం గురించి ఆలోచించాలి' అని మీరే అన్నారు కదా. కానీ, నిన్నటి బడ్జెట్-2024 మీ ప్రభుత్వాన్ని కాపాడుతుంది గానీ.. ఈ దేశాన్ని కాదు. ప్రభుత్వాన్ని నిష్పక్షపాతంగా నడపండి. మిమ్మల్ని ఓడించిన వారిపై ప్రతీకారం తీర్చుకోవాలని అనుకోవద్దు. రాజకీయ ఇష్టాయిష్టాల ప్రకారం సర్కారును నడిపితే మీరు ఒంటరి అయిపోతారు" అని స్టాలిన్ పేర్కొన్నారు.

చెన్నై మెట్రో రైల్ రెండో దశ, కోయంబత్తూరులో అభివృద్ధి కార్యక్రమాలు వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రస్తావన కేంద్ర బడ్జెట్‌లో లేదని తమిళనాడు ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఆవరణలో ఇండియా వేదిక ఎంపిలు నిరసన ఫోటోను స్టాలిన్ షేర్ చేశారు.

అలాగే, మంగళవారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తమిళనాడులోని అధికార డిఎంకె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. చెన్నై, దక్షిణాది జిల్లాల్లో వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ పనుల కోసం తాము రూ. 37,000 కోట్లు అడిగితే ఇప్పటివరకు రూ. 276 కోట్లు మాత్రమే అందిందని డిఎంకె విమర్శించింది. కేంద్ర బడ్జెట్‌లో తమ రాష్ట్రానికి ప్రత్యేక ప్రాజెక్టులు ఏమీ లేవని మండిపడుతోంది. డిఎంకె నేత శరవణన్ మాట్లాడుతూ.. బిహార్ కంటే తమిళనాడు పది రెట్లు అధికంగా కేంద్రానికి అధికంగా పన్నులు చెల్లిస్తుందని తెలిపారు.

బఫర్ జోన్ తేల్చండి

- ప్రభుత్వానికి హైకోర్ట్ ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



హెచ్ఎండీఏ పరిధిలోని చెరువులన్నింటికీ మూడు మాసాల్లో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లను తేల్చాలని హైకోర్టు ఆదేశించింది. బఫర్ జోన్లు, ఎఫ్‌టీఎల్‌లను నిర్ధారించి నీటి వనరులను రక్షించాలని హెచ్ఎండీఏ కమిషనర్‌ను ఆదేశించింది. తమ పరిదిలోని 3500 చెరువుల బఫర్ జోన్లను గుర్తించి నోటిఫై చేసి స్టేటస్ రిపోర్టు ఇవ్వాలని పేర్కొంది. కేసు విచారణను నవంబర్ నాలుగుకు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది.

లా అడ్మిషన్లు గడువులోగా జరిగేలా చర్యలు

లా అడ్మిషన్ల ఆలస్యంపై హైకోర్ట్ స్పందించింది. ఈ ఏడాది సత్వరమే అడ్మిషన్లు జరిగేలా చేయాలని సర్కార్‌ను ఆదేశించింది. వచ్చే ఏడాది నుంచి అడ్మిషన్లు నిర్దిష్ట కాలంలో జరిగేలా గైడ్‌లైన్స్ జారీ చేస్తామని చీఫ్ జస్టిస్ అలోక్ అరాథే ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ ప్రకటించింది. లా అడ్మిషన్ల ఆలస్యంపై లాయర్ భాస్కర్‌రెడ్డి వేసిన పిల్‌ను బుధవారం బెంచ్ విచారించింది. రెండు వారాల్లోగా అడ్మిషన్లు జరిగేలా చేస్తామని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చెప్పింది.

కోకాపేటలో బీఆర్ఎస్‌కిచ్చిన భూమి మాదే

కోకాపేటలో బీఆర్ఎస్ పార్టీకి గత ప్రభుత్వం ఇచ్చిన భూమి తమదంటూ సికింద్రాబాద్‌కు చెందిన కొంతమంది వ్యక్తులు హైకోర్ట్‌ను ఆశ్రయించారు. తమ వారసత్వ భూమంటూ దాఖలైన కేసులో ప్రతివాదిగా ఉన్న బీఆర్ఎస్‌కు నోటీసులిచ్చింది. ప్రభుత్వం వెంటనే వివరాలివ్వాలని జస్టిస్ కె.లక్ష్మణ్ ఆదేశించారు. ఆ భూమిలో ఏవిధమైన నిర్మాణాలకు అనుమతి కోరలేదనీ, ఈ పరిస్థితుల్లో మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదని చెప్పారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేటలో సర్వే నెం 230, 240లో 11 ఎకరాలను బీఆర్ఎస్‌కు కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సికింద్రాబాద్‌కు చెందిన జె అశోక్‌దత్, జయశ్రీ ఇతరులు వేసిన పిటిషన్‌పై విచారణను ఆగస్టు 2కు వాయిదా వేశారు. అలాగే హన్మకొండలో బీఆర్ఎస్‌కు కేటాయించిన ఎకరం భూమి వివాదంపై హైకోర్ట్ తీర్పును రిజర్వు చేసింది. ఈ నెల 30న తీర్పు చెబుతామని న్యాయమూర్తి ప్రకటించారు.

పార్టీ ఫిరాయింపులపై స్పష్టత కోసం సుప్రీం తలుపు తట్టండి

బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలనే వివాదంపె స్పష్టత కోసం సుప్రీంకోర్ట్ తలుపు తట్టాలని వాదప్రతివాదులకు హైకోర్ట్ సూచన చేసింది. స్పీకర్‌కు కోర్టులు ఆదేశాలు జారీ చేయాలో లేదో అనే వ్యవహారంపై భిన్నమైన తీర్పులున్న నేపథ్యంలో సుప్రీంను ఎందుకు ఆశ్రయించకూడదని ప్రభుత్వంతోపాటు పిటిషనర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించింది.ఖైరతాబాద్, స్టేషన్ ఘన్‌పూర్, భద్రాచలం నియోజవర్గాల నుంచి బీఆర్ఎస్ తరఫున గెలుపొంది కాంగ్రెస్‌లో చేరి పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని దాఖలైన కేసుల విచారణ గురువారానికి వాయిదా పడింది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావులపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఉత్తర్వులు ఇవ్వాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద, ఇతరులు వేర్వేరుగా వేసిన వ్యాజ్యాలను జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి మరోసారి విచారణ చేపట్టారు. విచారణను ఈ నెల 25కి వాయిదా వేసింది.

ఫోన్ ట్యాపింగ్ కేసు ఆగస్టు 20కి వాయిదా

ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తి వివరాలతో కౌంటర్ వేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్ట్‌కు తెలిపింది. ఇప్పటికే పోలీసులు వేసిన కౌంటర్‌లోని విషయాలను అన్వయించుకోబోమని స్పష్టం చేసింది. ఇంటిలిజెన్స్ అదనపు ఎస్పీ (సస్పెన్షన్) భుజంగరావు హైకోర్ట్ న్యాయమూర్తుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేసినట్టు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా చేసుకుని పత్రికల్లో వచ్చిన వార్తలను హైకోర్ట్ సుమోటో పిటిషన్‌గా స్వీకరించింది. విచారణను ఆగస్టు 20కి వాయిదా వేస్తున్నట్లు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాథే, జస్టిస్ టి.వినోద్‌కుమార్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ప్రకటించింది. ఈ కేసులో అధికారాలన్నీ హెూం శాఖ కార్యదర్శికే ఉన్నందున ఆయన కౌంటర్ వేస్తారని ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ చెప్పారు. కేంద్రం తరఫున కూడా కౌంటర్ వేస్తామని అదనపు సొలిసిటర్ జనరల్ నరసింహశర్మ చెప్పారు. కాగా తన ఫోన్‌ను బీఆర్ఎస్ నేత టి.హరీష్‌రావు ట్యాపింగ్ చేయించారంటూ గత అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నుంచి బీఎస్పీ తరఫున పోటీ చేసి ఓడిపోయిన చక్రధర్‌గౌడ్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి మంగళవారం విచారించారు. జూన్ 19న డీజీపీకి వినతి పత్రం ఇచ్చినా చర్యలు తీసుకోలేదనే పిటిషన్‌పై ప్రభుత్వ వివరణ నిమిత్తం విచారణ ఆగస్టు 6కి వాయిదా వేశారు.

జగన్ ఆస్తుల కేసులు రోజువారీ విచారణ

వైఎస్ జగన్ ఆస్తుల వ్యవహారంపై నమోదైన కేసులను రోజు వారీ విచారణ చేపట్టాలని సీబీఐ కోర్టును మరోసారి హైకోర్ట్ ఆదేశించింది. ఈ నెల 3న ఇచ్చిన ఉత్తర్వుల అమలుపై నివేదిక సమర్పించాలని ఆదేశించింది. జగన్ ఆస్తుల కేసును సత్వర విచారణ పూర్తి చేయాలంటూ ఏపీకి చెందిన మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య వేసిన పిల్‌ను మంగళవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాథే, జస్టిస్ టి.వినోద్ కుమార్లతో కూడిన ధర్మాసనం విచారించింది. విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది.